5220

సంపుటము – II
నెం. 5.

25 జనవరి, 1995.
బుధవారం,
(శక సం. 1916,
మాఘం 5.)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు
## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము. | 407 |
| 2. | సభా సమక్షములో ఉంచిన పత్రములు. | 407 |
| 3. | ప్రభుత్వ బిల్లులు: | 408 |
| | 1. 1995 ఆంధ్రప్రదేశ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు (1995 సం.పు 3వ నెం.ఎల్.ఎ.బిల్లు) – (ఆమోదించబడినది) | |
| 4. | గవర్నరు నుండి సందేశము. | 445 |
| 5. | సభా కార్యక్రమము. | 445 |
| 6. | ప్రభుత్వ బిల్లులు: | 452 |
| | 2. 1995 ఆంధ్రప్రదేశ సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) బిల్లు (1995 సం.పు 4వ నెం. ఎల్.ఎ. బిల్లు) – (ఆమోదించబడినది) | |


LEGISLATIVE ASSEMBLY
04 SEP 2003
HYDERABAD.

(తరువాయి 3వ కవరలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉపసభాపతి | : | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి |
| | : | శ్రీ ఎం. రాజయ్య |
| | : | శ్రీమతి వై. సీతాదేవి |
| | : | శ్రీ డి. అప్పలసూర్యనారాయణ |
| | : | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | : | శ్రీ డి. రాజగోపాల్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.డి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. కైలాస్ |
| | : | శ్రీ టి. సుబ్బారావు |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. శర్మ |
| | : | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |
| | : | శ్రీ కె. తుల్జానంద్‌సింగ్ |
| | : | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| | : | శ్రీమతి టి. అంజనీబాయి |
| | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | : | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | : | శ్రీ ఎస్. సువర్ణరాజు |
| | : | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | : | శ్రీ ఇ. నరసయ్య |
| | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. కాశిరాజు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక
(పదవ శాసనసభ)
(మొదటి సమావేశము : పదవ రోజు)

---

బుధవారము, 25 జనవరి, 1995.

---

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది).

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఆర్.టి.సి. ప్రైవేటీకరణ గురించి నోటీసు ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్:- నోటీస్ చూసాను. రూల్ 63 క్రింద రవాణా రంగం, ఇంకా వివిధ రంగాల ప్రైవేటీకరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడాన్ని తీవ్రమైన అంశంగా పరిగణించాలని ఇచ్చిన నోటీసును రిజెక్ట్ చేశాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ప్రాధాన్యత కలిగిన అంశంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ప్రభుత్వం తన అభిప్రాయం చెప్పవచ్చుగదా?

మిస్టర్ స్పీకర్:- నిన్న కూడా రిజెక్ట్ చేశాము. ఆ సబ్జెక్ట్ అయిపోయింది. మరల మీరు నోటీసు ఇచ్చారు కాబట్టి అది చదివాను. దయచేసి కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒక సబ్మిషన్ సర్.

Mr. Speaker:- I will give opportunity to you after the Municipal Bill. All Papers are deemed to have been laid.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. Report of the Commission of Inquiry on disappearance of Gopagoni Iyalaiah Alis Mahesh and Burra Rajamallu alis Vijay

---

"A copy of the Report of the Commission of Inquiry in the matter of alleged disappearance of Sarvasri Gopagoni Iyalaiah alis Mahesh and Burra Rajamallu alis Vijay together

---

*An asterisk before the name indicates confirmation by the Member.

with the memorandum of action taken thereon in accordance with Section 3 (4) of the Commissions of Inquiry Act, 1952."

2. <u>32nd Annual Report of A.P. Mineral Development Corporation</u>

"A copy of the 32nd Annual Report on the working and affairs of the A.P. Miineral Development Corporation Limited, Hyderabad for the year ended 31-3-1993 and the Audit Report with the comments thereon of the Comptroller and Auditor-General, in compliance with Section 619 (A) of the Companies Act, 1956."

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఈ సభా సమయన్నీ వృథా గాకుండా బిల్స్ అన్నీ తీసుకుంటున్నారు. బిల్స్ అన్నీ ప్రభుత్వ పరంగా వస్తున్నాయి. ఈరోజు మనం ఇక్కడ కూర్చున్నప్పుడు ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఏదో ఒక ఇస్యూరెన్స్ ఇస్తామని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా 22 వేలకు పైగా వున్న టీచర్స్ అప్పాయింట్‌మెంట్‌ను డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ వేయడం లేదు. దాని మీద ముఖ్యమంత్రిగారు ఈ సభలో ఏదయినా ఎస్యూరెన్స్ ఇస్తే వారికి ఊరట కలుగుతుంది. ఈ శాసనసభ స్పందించింది, మాకు రిలీఫ్ దొరుకుతుందనే భావం వారికి కలుగుతుంది కాబట్టి అన్ని పార్టీలకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- మున్సిపల్ బిల్ అయిన తరువాత ఒకరిద్దరికి ఇస్తాను.

### ప్రభుత్వ బిల్లులు:

### 1. 1995 ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు. (1995 సం. పు 3వ నెం. ఎల్.ఎ. బిల్లు).

Sri B.V. Mohan Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1995 be taken into consideration."

Mr. Speaker:- Motion moved. Discussion.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మంత్రిగారిని ఎక్స్‌ప్లెయిన్ చేయమనండి.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారూ, ఔట్‌లైన్స్ చెప్పండి.

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి:- అధ్యక్షా, 1992వ సంవత్సరపు 74వ రాజ్యాంగ చట్టం సవరణ బిల్లు ద్వారా మున్సిపల్ చట్టాలను 1994వ సంవత్సరంలో సవరించడం జరిగింది. ముఖ్యంగా నగరాలలో, పట్టణాలలో కూడా జనాభా విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా వారి కోసం ఏదయినా కార్యక్రమాలు, సౌకర్యాలు చేయాలనే ఉద్దేశ్యంతో మున్సిపల్ సంస్థను పటిష్ఠం చేయాలనే, దానిని పునరుజ్జీవం చేయాలనే సంకల్పంతో కేంద్రం రాజ్యాంగ సవరణ చట్టం చేయడం జరిగింది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత, తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో మన ముఖ్యమంత్రి రామారావుగారి నాయకత్వం క్రింద మున్సిపల్ చట్టం పెట్టాలని నిర్ణయం చేయడం జరిగింది. ఈ మున్సిపల్ చట్టాలను ఆర్డినెన్స్ ద్వారా తేవడం కూడా జరిగింది. త్వరలో ఎన్నికలు జరపాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 2-1-1995వ తేదీన ఆర్డినెన్స్ తేవడం జరిగింది. ప్రస్తుతం ఆర్డినెన్స్ స్థానే బిల్లును సభ ముందు వుంచడం జరిగింది. మున్సిపల్ పద్ధతిలో ఎన్నికలు జరపడం ఇందులోని ముఖ్య ఉద్దేశ్యం. మున్సిపాలిటీలో ఛైర్మన్‌లు మరియు కౌన్సిలర్ పదవులకు జరుగు ఎన్నికల్లో, రాజకీయ పార్టీల తరఫున పోటీ చేయు అభ్యర్థులకు వారి పార్టీ గుర్తు కేటాయించబడును. 1993వ సంవత్సరంలో పార్టీ పద్ధతి లేకుండా మున్సిపల్ ఎన్నికలు జరపవలయునని మున్సిపల్ చట్టం సవరించబడింది. కానీ ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల ఉనికిని విస్మరించలేము. కాబట్టి రాజకీయ పార్టీల సిద్ధాంతం, మరియు వాటి ప్రణాళికను అనుసరించి ప్రజల అభిమతం సులభంగా వ్యక్తపరచుటకు పార్టీ పద్ధతిప్కైన ఎన్నికలు జరపాలని ఈ బిల్లులో ఏర్పాటు చేయడం జరిగింది. 1987-88వ సంవత్సరంలో తెలుగుదేశ ప్రభుత్వం మున్సిపాలిటీలకు పార్టీ ప్రతిపదికప్కైన ఎన్నికలు కూడా జరపడం జరిగింది. అదే విధంగా ప్రస్తుతం మూడు గ్రేడ్‌లుగా మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. 74వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని అనుసరించి మూడు గ్రేడ్‌లుగా చేయడం జరిగింది. అందులో మొదటిది మార్పులు చెందుతున్న ప్రాంతాలు నగర పంచాయతీలు, పట్టణాలను మున్సిపాలిటీలుగా, మరి పెద్ద పట్టణాలను మున్సిపల్ కార్పొరేషన్‌గా మూడు రకాలుగా చేయడం జరిగింది. ముఖ్యంగా నగర పంచాయతీలను ఒక క్రైటీరియాగా తీసుకుని నిర్ణయించడం జరిగింది. అదే విధంగా ఇవన్నీ కూడా రుల్స్‌లో పొందుపరుస్తున్నాము. మూడు అంచెలుగా నగర పంచాయతీలు చేయడం ద్వారా మూడవ గ్రేడ్ మున్సిపాలిటీని కూడా నగర పంచాయతీలలో చేర్చడం జరుగుతుంది. అదే విధంగా కార్పొరేషన్ మేయర్‌కు డైరెక్టు ఎలక్షన్ పెట్టడం జరుగుతుంది. 1980వ సంవత్సరంలో కార్పొరేషన్‌కు ఆ రోజు ఇన్‌డైరెక్టు ఎలక్షన్ పార్టీ బేసిస్‌లేకుండా చేయడం జరిగింది. మరి ఇందులో డైరెక్టు ఎలక్షన్ పెట్టాలని మేము పొందుపరచడం జరిగింది. అదే విధంగా 1987వ సంవత్సరంలో మున్సిపల్ కార్పొరేషన్లలో, విజయవాడ, తరువాత విశాఖపట్టణంలో కూడా డైరెక్టు ఎన్నికలు మా తెలుగుదేశ ప్రభుత్వం వున్నప్పుడు జరిగాయి. అంతేగాకుండా వెనుకబడిన తరగతుల జనాభా లెక్కలు సేకరించడానికి సంబంధించి నిబంధనలను మున్సిపాలిటీ చట్టంలో

తొలగించడం కూడా జరిగింది. 1956వ సంవత్సరంలో మున్సిపల్ చట్టం సవరించినప్పుడు అందులో కొంత పొందుపరిచారు. ఏదయినా బ్యాక్‌వర్డ్ క్లాస్ వాళ్ళకు రిజర్వేషన్ చూసేప్పుడు వారికి కావలసిన జనాభా లెక్కలు తీసుకుని తద్వారా చేయాలనే నిబంధనలు వున్నాయి. ఇప్పుడు ఎన్నికలు మార్చి లోపల చేసే పరిస్థితి వున్నది కాబట్టి ఆ నిబంధనలను తొలగిస్తున్నాము. ఆ నిబంధనలు తొలగిస్తున్నప్పుడు బ్యాక్ వర్డ్ క్లాస్ లెక్కలు ఏ విధంగా చేస్తారనే సమస్య కూడా ఉత్పన్నం కావచ్చు. మరి ఆంధ్రప్రదేశ్ బ్యాక్‌వర్డ్ క్లాస్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 1982వ సంవత్సరం నుంచి 1988వ సంవత్సరం వరకు లెక్కలుసేకరించడం జరిగింది. తద్వారా పాపులేషన్ గ్రోత్ తీసుకుని, 3-1-1991 నాటి లెక్కలు కూడా తీసుకుని మున్సిపాలిటీల్లో రిజర్వేషన్ చేయాలనది పరిశీలనలో వున్నది. మున్సిపల్ సంస్థలు ప్రస్తుతం వాటి సంఖ్యను ఎన్నికలు అయ్యేవరకు కొనసాగింపు చేయాలి. ప్రస్తుతం హైదరాబాద్ మున్సిపల్ చట్టం ప్రకారం ప్రకటించబడిన జనాభా లెక్కల ప్రకారం వార్డ్ డివిజన్ చేయవచ్చు. ఇప్పుడు వార్డ్ డివిజన్ చేయాలంటే మూడు నెలల కాలం పడుతుంది. ఎన్నికలు త్వరలో పెడుతున్నాం కాబట్టి ఎలాంటి ప్రతిపాదన లేకుండా వున్న సంఖ్యను ఆ విధంగానే పొందుపరుస్తున్నాము. అదేవిధంగా మున్సిపాల్ సంస్థలో ప్రస్తుతం వున్న వార్డ్‌ల సంఖ్యను ఎన్నికల వరకు కొనసాగించాలి. అదేవిధంగా కౌన్సిలర్ పదవికి అనర్హత అనేది ఇక్కడ వున్నది. ఏదయినా కానీ గతంలో కౌన్సిలర్‌లు క్రిమినల్ కోర్టులో శిక్షకు అర్హులు అయితే చట్ట ప్రకారం సంవత్సరంకు పైగా వారికి శిక్ష ఇచ్చే వారు. మరి ప్రస్తుతం చట్టంలో ఆ కాలపరిమితిని తీసివేసి వెంటనే ఎఫెక్ట్ అయ్యేటటుల పొందుపరుస్తున్నాము. కాబట్టి మొత్తం మీద దీనిలో క్రొత్తగా మేము ఏమీ చేయలేదని చెబుతున్నాను. ఎన్నికలు సకాలంలో, మార్చి లోపల జరపాలనే ఉద్దేశ్యంతోనే ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. అందచేత గౌరవ సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

8.40 ఉ. శ్రీ.ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, బిల్లు నెం. 3 -1955 ను గౌరవ పురపాలక శాఖా మాత్యులు సభ ముందు పెట్టడం జరిగింది. ఈ బిల్లులో కొన్ని ఉదేశ్యాలను కూడా మంత్రిగారు చెప్పడం జరిగింది. ఇది ముఖ్యంగా ఆనాడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు దివంగత నాయకుడు రాజీవ్‌గాంధీగారు పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ఒక సమగ్రమైన పరిపాలనాభివృద్ధి జరగాలనే ఉద్దేశ్యంలో ప్రతి 5 సంవత్సరాలకు విధిగా ఎన్నికలు జరగాలని ఆర్థికంగాపుష్టి పెరగాలని, మున్సిపాలిటీల్లో కనీస అవసరాలకు నిధులు సమకూర్చుకోడానికి వాటికి పూర్తి అధికారాలు వుండాలని ఒక మంచి ఉద్దేశ్యంతో నగర పాలిక బిల్లును 74వ రాజ్యాంగ సవరణ ద్వారా తేవడం జరిగింది. కొన్ని కారణాల వల్ల ఒక మంచి ఉదేశ్యంతో అనాడు రాజీవ్‌గాంధీగారు చాలా ఆలోచన చేసి ఈ రాజ్యాంగ సవరణ ద్వారా ఆ బిల్లును తీసుకురావడం జరిగింది. తరువాత కేంద్రంలో ప్రభుత్వం మారింది. కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారానికి వచ్చింది. ఆ బిల్లు అదేవిధంగా పెండింగ్‌లో వుండినది. మరల కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి

వచ్చిన తరువాత, పి. వి నరసింహారావుగారు ప్రధానమంత్రి అయిన తరవాత ఈ బిల్లును ఆమోదించి రాజ్యాంగ సవరణ చేసి ఆయా రాష్ట్రాలకు కొన్ని అధికారాలు ఇచ్చి, ఈ బిల్లును ఆయా శాసనసభలలో చర్చించుకొని రూపొందించాలని చెప్పడం జరిగింది. తమరికి కూడా బాగా తెలుసు. తమరు ఆనాడు 9వ శాసనసభలో ప్రతిపక్షంలో సభ్యుడిగా వున్నారు. ఆ సమయంలో ఈ బిల్లును మన 9వ శాసనసభ పెట్టినప్పుడు మనం అంతా కూడా బాగా దీర్ఘంగా చర్చించుకోడానికి అవకాశాలు లేక ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించడం జరిగింది. ఈ బిల్లును పంచాయతీ రాజ్ బిల్లు, మున్సిపల్ కార్పొరేషన్ బిల్లు అని వేరు, వేరుగా రెండు సెలెక్ట్ కమిటీలు ఏర్పాటు చేసి అధ్యయనం చేయడం జరిగింది. ఆనాడు ఆ సెలెక్ట్ కమిటీలో ఈనాడు అధికారంలో వున్న తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు కూడా వుండి ఎన్నో సమావేశాలు ఏర్పాటు చేసి ఒక్క ఆంధ్ర రాష్ట్రమేగాకుండా బొంబాయి లాంటి పెద్ద, పెద్ద నగరాలను కూడా సందర్శించి అక్కడ ఏ విధంగా వట్టాలు వున్నాయి, ఏ విధంగా పరిపాలన సాగుతున్నది, ఏ విధంగా వనరులు సమీకరించుకుంటున్నారు, ఏ విధంగా ప్రజలకు సేవ చేస్తున్నారనేది కూడా బాగా అధ్యయనం చేసి తరువాత సెలెక్ట్ కమిటీ ఒక రిపోర్టును సభ ముందు పెట్టింది. తద్వారా ఒక బిల్లు కూడా చేసుకోవడం జరిగింది. ఏది ఏమయినా మరల ఎన్నికలు జరపాలి, ప్రజాస్వ్యవస్థ బాగుండాలనేది కాంగ్రెస్ పార్టీ ఉద్దేశ్యం. అందువల్లనే దీనిని తొందరపాటు చర్యగా గాకుండా సమగ్రంగా ఆలోచన చేసిన తరువాతనే బిల్లును చేయడం జరిగింది. మరల ఈ మధ్య కాలంలో 1994వ సంవత్సరం డిసెంబర్ ఒకటి మరియు అయిదు తేదీలలో రాష్ట్రంలో ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలు జరిగిన తరువాత మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు విధిగా ఎన్నికలు జరపాలి. అందువల్ల ఇప్పుడు ఈ ప్రభుత్వం ఎన్నికలు జరపాలనే ఉద్దేశ్యంతోనే ఇందులో కొన్ని సవరణలు చేస్తూ ఒక బిల్లును ఇప్పుడు సభ ముందు పెట్టడం జరిగింది. ముఖ్యంగా మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే దీనిలో రెండు, మూడు సవరణలు తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా మేయర్‌కు డైరెక్ట్ ఎన్నిక జరపాలని కూడా ఇందులో చెప్పడం జరిగింది. వాస్తవానికి ఆనాడు సెలెక్ట్ కమిటీలో అన్ని పార్టీలకు చెందిన సభ్యులు కూడా ఒక అభిప్రాయానికి రావడం జరిగింది. ఒక అభిప్రాయానికి రావడమే గాకుండా పెద్ద పట్టణాలు అయిన విజయవాడ, విశాఖపట్టణం మాజీ మేయర్లను కూడా ఆ సమావేశాలకు ఆహ్వానించి వారి, వారి అభిప్రాయాలను సేకరించడం జరిగింది. నాకు తెలిసినంతవరకు ఆ కమిటీలో అందరు కూడా ఏకాభిప్రాయం వెలిబుచ్చడం జరిగింది. మేయర్‌కు అది గౌరవానికి పెద్ద పదవి కానీ అధికారాలు మాత్రం మేయర్‌కు పెద్దగా లేవు. అందుకని మేయర్ ఎన్నికలు డైరెక్ట్ ఎన్నిక అనేది, నేరుగా ప్రజల చేత ఎన్నుకోబడడం అనేది ఎంతవరకు సమంజసం? ఇది మంచి నిర్ణయం కాదని అనుభవరీత్యా పెద్దలంతా చెప్పడం జరిగింది. ఉదాహరణకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి తీసుకుంటే ఇది కంటోన్మెంట్‌ను మినహాయిస్తే — 12 శాసన సభా నియోజకవర్గాలు కలిగిన పెద్ద పట్టణం. ఈ మధ్యనే గౌరవ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు, కూడా ఒకటి, రెండు సందర్భాలలో హైదరాబాద్ నగరం చుట్టు ప్రక్కల వున్న కొమ్మిన్స్ప

మున్సిపాలిటీలను కూడా ఈ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిపి ఒక మెగాసిటీగా ఏర్పాటు చేస్తాము, దాని తరువాత ఎన్నికలు జరుపుతామని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా నేను మనవిచేసేది ఏమిటంటే ఇంత పెద్ద పట్టణం, ఇంత జనాభా కలిగిన పట్టణం, ఇప్పటికే వంద డివిజన్స్ వున్న ఈ పెద్ద పట్టణానికి ఈ తొమ్మిది మున్సిపాలిటీలకు కూడా కలిపి ఒక పెద్ద మోగాసిటీగా ఏర్పాటు చేసి ఎన్నిక జరపడం అనేది ఎంతవరకు సమంజసం. అదే గాకుండా ఇక్కడ ఒక మాట కూడా తమరికి గుర్తు చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు, మొన్న కోట్ల విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు వారు కేంద్రాన్ని ఒప్పించి, ప్లానింగ్ కమీషన్‌ను ఒప్పించి, హైదరాబాద్ నగరానికి సంవృద్ధిగా వనరులు లేవని, డబ్బు లేదని, జనాభా పెరుగుతున్నది కాబట్టి ఇతర పట్టణాలతో పాటు మద్రాసు, బొంబే, కలకత్తా, ఢిల్లీ పట్టణాలతో పాటుగా ఈ నగరం కూడా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ప్రజాశికా కమిటీలను ఒప్పించి మెగాసిటీగా దీనిని తీర్చిదిద్దడం జరిగింది. కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి తద్వరా వచ్చిన నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాము. నెక్‌లెస్ రోడ్డు కానీ, ఉద్యానవనాలు కానీ, రోడ్లు కానీ, బ్రిడ్జెస్ కానీ దాదాపుగా ఈ రు. 1230 కోట్లు ఒక్క ప్లానింగ్‌లో పెట్టి సంవత్సరానికి రు. 700 కోట్లు చొప్పున హైదరాబాద్ నగరానికి కేంద్ర ప్రభుత్వ ప్లానింగ్ కమీషన్ ఇస్తున్న డబ్బును ఖర్చు పెడుతున్నాము. హైదరాబాద్ సిటీని మరియు ప్రక్కల ప్రాంతాలు కలిపి ఒక పెద్ద కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తామని చెప్పారు. మహా రాష్ట్రలో బొంబే ఒక పెద్ద పట్టణం. ఆ పట్టణం జనాభా దాదాపుగా ఒక కోటివున్నది. ఒకగ్రేటర్ బొంబే మున్సిపల్ కార్పొరేషన్ గాకుండా, ఒక కోటి జనాభా కలిగిన కార్పొరేషన్‌గాకుండా కళ్యాన్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటి వున్నది. అంతే
8·50 గాకుండా థాణే మున్సిపల్ కార్పొరేషన్ కూడా ఒకటి వున్నది. ఒకవేళ ఏదయినా ఇంత పెద్ద
ఉ· పట్టణాన్ని అభివృద్ధిచేయడానికి మంచి తలంపు ఏదయినా ఉంటే, హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కాకుండా, ఈస్టు, వెస్టు, నార్తు, సౌతీలలో గల 9 మునిసిపాలిటీలను కలపాలి. బొంబే, కలకత్తాలతో కూడా కొన్ని మునిసిపాలిటీలను కలిపారు. వెస్టు బెంగాల్‌లో కలకత్తా కార్పొరేషన్ ఉంది. హౌరా కార్పొరేషన్ ఉంది. ఈ రకంగా పెద్ద పట్టణాలలో ఎక్కడా కూడా పరిపాలనా పరంగా కానీ, అభివృద్ధిపరంగా కానీ ఇబ్బందులు వస్తున్నాయనే ఆలోచనతో గ్రేటర్ కార్పొరేషన్స్ కాకుండా, చిన్న కార్పొరేషన్స్‌ను పెట్టుకోవడం జరిగిన సందర్భాలున్నాయి. మంత్రిగారిని నేను కోరేదేమంటే, అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంటే, పరిపాలనాపరంగా బాగుంటుందని అనుకుంటే బొంబే, కలకత్తాలను గురించి కూడా దృష్టిలో ఒకసారి ఆలోచించి, ఏదైనా ఆలోచనను హైదరాబాద్ కార్పొరేషన్‌కి కూడా వర్తింపచేస్తే బాగుంటుందని నా ఆలోచన. డైరెక్టు ఎలక్షన్స్ గురించి మంత్రిగారు చెప్పారు. మంత్రిగారికి మళ్ళీ మనవి చేస్తున్నాను, మీరు ఆలోచించండి. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో గతంలో గల మేయర్స్ కానీ, రెటైర్ అయిన అనుభవం గల అధికారులు కానీ, విజయవాడ మాజీ మేయర్‌కానీ, విశాఖపట్నం మాజీ మేయర్‌కానీ; కొంత మంది అనుభవం గల వారున్నారు వారందరితో సమావేశం ఏర్పాటు చేసి, చర్చించాలి. మేయర్‌కు గల అధికారాలు చాలా పరిమితం. ఎక్కడయినా వారు ప్రజలకు ఏదయినా మేలు

చెయ్యాలని అనుకున్నా. ఎక్కడయినా వారు ఇన్‌స్పెక్షన్‌కి వెళ్ళినా, ఎవరయినా వినతిపత్రం ఇచ్చినా, ఫలానా పని చెయ్యమని చెప్పగలరే కానీ అంతకంటే ఎక్కువ అధికారాలు లేవు. ఏదయినా అధికారం ఉంటే, కమీషనర్‌కు ఉంటుంది. అందువల్ల హైదరాబాదులోని 12 శాసన సభా నియోజకవర్గాలలోకానీ, లేదా విజయవాడలోని రెండు శాసనసభా నియోజకవర్గాలు కానీ, విశాఖపట్నంలో గల 2 శాసనసభ నియోజకవర్గాల కంటే ఎక్కువ పరిధి ఉంటే – ఇంత పెద్ద పరిధికి ఒక మేయర్ ఉంటే, ఇబ్బందులు వస్తాయి కానీ ప్రజలకు ఏ విధంగానూ మేలు జరగదు. వెనుకబడిన తరగతుల జనాభాను సేకరించే విషయంలో ఇబ్బందులు వచ్చాయి. దానివల్ల పట్నంలో మినహాయించామని అన్నారు. నిన్న కూడా పంచాయతీరాజ్ మంత్రిగారు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల క్రింద రిజర్వేషన్ ఎట్లా పెట్టాలి, ఏ ప్రాతిపదికగా పెట్టాలి. కాలమానం ఏమిటనే అనుమానం వస్తుందని వారు కూడా కొన్ని సూచనలు చేశారు. పంచాయతీరాజ్ మంత్రిగారు ఏ విధంగా ఆలోచించారో అదే విధంగా వెనుకబడిన తరగతుల ఫైనాన్స్ కార్పొరేషన్ సేకరించిన సమాచారం ప్రకారం దానిని కాలమానంగా తీసుకుంటామని స్పష్టంగా చెప్పారు. నిన్న చాలా మంది అనుభవం గల గౌరవ సభ్యులు వారి వారి అనుమానాలు సభలో ప్రస్తావించారు. అందువల్ల వెనుకబడిన తరగతులకు ఏ విధంగా కూడా అన్యాయం జరగకుండా ఏదయినా న్యాయం చెయ్యడానికి మునిసిపల్ కార్పొరేషన్‌లో కానీ, మునిసిపాలిటీలలో కానీ ప్రాతినిధ్యం సక్రమంగా జరిగేట్లుగా, సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని, చెయ్యాలని మంత్రిగారిని కోరుతున్నాను. డివిజన్స్ విషయంలో కూడా పాత డివిజన్స్‌ని కొనసాగిస్తామనే విషయంలో మునిసిపాలిటీలలో వార్డ్స్. మునిసిపల్ కార్పొరేషన్స్‌లో డివిజన్స్ విషయంలో సెలెక్ట్ కమిటీలో కూడా శాసన సభ్యులు చాలా సందర్భాలలో నాతో పాటు ప్రతిపక్ష సభ్యులు కూడా చెప్పడం జరిగింది. మునిసిపల్ వార్డ్స్ కానీ, డివిజన్స్ కానీ సక్రమంగాలేవు. ఉదాహరణకు ఒక డివిజన్‌లో 15 వందల ఓటర్స్ ఉంటే (హైదరాబాదులో) మరొక డివిజన్‌లో 22 వందల ఓటర్స్ ఉన్నారు. ఈ విధంగా వార్డ్స్‌లో కూడా ఉంది. ఒక పద్ధతిగా లేవు. కొన్ని చోట్ల తక్కువగానూ, మరికొన్ని చోట్ల ఎక్కువగానూ ఉన్నారు. అభివృద్ధి పరంగా ఇబ్బందులుంటాయి. అందువల్ల ఏదయినా వార్డ్స్‌ని కానీ డివిజన్స్‌ని కానీ పునర్వ్యవస్థీకరించకుండా ఎన్నికలు జరిపితే, అభివృద్ధి సక్రమంగా జరగదు. ఉదాహరణకు చెప్పాలంటే విశాఖపట్నంలో కానీ విజయవాడలో కానీ హైదరాబాద్‌లోకానీ ఈ మధ్య కార్పొరేషన్స్‌గా చేసిన కర్నూలు, రాజమండ్రి, ఇతర పట్టణాలలో వార్డ్స్‌ని పునర్వ్యవస్థీకరించి, వాటి గురించి ఆలోచన చెయ్యకపోతే చాలా ఇబ్బంది వస్తుంది. ఇందుకు చాలా సమయం పడుతుందన్నారు. అట్లా సమయం పట్టడానికి వీలు లేదు. ఇది చాలా సులభమయిన పని. ఇది చెయ్యకుండా పాత వార్డ్స్, పాత డివిజన్స్ ప్రకారమే ఎన్నికలు చేస్తే, ముఖ్యంగా పేదలకు అన్యాయం జరుగుతుంది. స్లమ్ ఏరియాలో అభివృద్ధి జరగలేదు. డ్రయినేజీ, డ్రింకింగ్ వాటర్, రోడ్లు, ముఖ్యంగా వీధి దీపాలు కనీసం కమ్యూనిటీ హెల్త్ కూడా లేకుండా చాలా ప్రాంతాలు ఇబ్బందికి లోనవుతున్నాయి. వార్డ్స్, డివిజన్స్ పునర్వ్యవస్థీకరణ తప్పకుండా చెయ్యాలి.

రిజర్వేషన్ విషయంలో బ్యాక్‌వర్డ్ తరగతుల గురించి పంచాయతీరాజ్ బిల్లులో ప్రస్తావన వచ్చినప్పుడు, మునిసిపాల్ కార్పొరేషన్ బిల్లు వచ్చినప్పుడు చెప్పారు. మంత్రిగారికి ఒక మాట గుర్తు చేస్తున్నాను. బి.సి.లతో సమానంగా స్త్రీలకు కూడా రిజర్వేషన్ చేయ్యడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 33.33 శాతం పెట్టింది. నేను అడగదలుచుకున్నాను. నిన్న గౌరవ పంచాయతీరాజ్ మంత్రిగారు రిజర్వేషన్ 33.33 శాతం కంటే లెక్కలకు ఇబ్బంది కనుక 34 శాతం చేశామన్నారు. అదే విధంగా ఇక్కడ కూడా స్త్రీలకు వేస్తే మంచిది. స్త్రీలకు రిజర్వేషన్ తప్పకుండా ఎప్పటికప్పుడు రొటేషన్ పద్ధతిలో పెట్టవలసిన అవసరముంది. ఎస్.సి. ఎస్.టి.లకు ఏ విధంగా రిజర్వేషన్ మొదటి నుంచీ ఉన్నాయో రాజ్యాంగం ప్రకారంగా దానిని సక్రమంగా అమలు చెయ్యకపోతే అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్ సక్రమంగా అమలు జరగడానికి ఎప్పటికప్పుడు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మైనారిటీ ముస్లిమ్స్‌కు రిజర్వేషన్ పెట్టడానికి చాలా ఇబ్బంది ఉంది. అందువల్ల చాలా తక్కువ జనాభా ఉంటారు కనుక మునిసిపాలిటీలలో కానీ కార్పొరేషన్స్‌లో కాని మైనారిటీ ముస్లిమ్స్‌కు రిజర్వేషన్ అమలు చెయ్యడానికి సెలక్టు కమిటీలో ఒక సూచన చేశాము. అన్ని రాజకీయ పక్షాలూ ఏకాభిప్రాయానికి వచ్చాయి. మునిసిపాలిటీలో ఒక స్థానము, మునిసిపల్ కార్పొరేషన్స్‌లో రెండు స్థానాలను రిజర్వేషన్ క్రింద పెట్టాలని కోరడం జరిగింది. మునిసిపల్ కార్పొరేషన్స్ కానీ, మునిసిపాలిటీలలో కానీ అభివృద్ధి కుంటు పడింది. నేను ఇక్కడ ఒక మాట చెప్పక తప్పదు. ఓవర్ సీస్ డెవలప్‌మెంట్ అథారిటీ డబ్బు కానీ, రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చుకున్న నిధులు కానీ ప్రభుత్వం ఇచ్చిన నిధులు కానీ ఉన్నాయి. ప్రజలకు వేసిన పన్నులు కాకుండా ప్రాపర్టీ టాక్స్ కాకుండా ప్రభుత్వం కూడా అప్పుడప్పుడు అవసరం మేరకు హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ వంటి పెద్ద పెద్ద పట్టణాలకు, చిన్న మునిసిపాలిటీలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం అవసరాలకు గుర్తించి, అభివృద్ధి చెయ్యడానికి నిధులు సమకూర్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సమాకుర్చడం జరిగింది. ఇప్పుడు తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. సంతోషం. మీరు కూడా అదే విధంగా పెద్ద మనసుతో చిన్న మునిసిపాలిటీలలో, కార్పొరేషన్స్‌లో అభివృద్ధి కుంటుపడకుండా, అభివృద్ధి కార్యక్రమాలు ఆపకుండా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బు – మెగాసిటీ గురించి ఇచ్చే డబ్బు సక్రమంగా అభివృద్ధి చెయ్యడానికి, రాజకీయాలకు అతీతంగా మెలగవలసిన అవసరం ఎంతైనా ఉంది. పౌర సదుపాయలు ఏర్పాటు చేసేటప్పుడు రాజకీయాలకు అతీతంగా కృషి చేయ్యాలి. ప్రజలు ఇబ్బంది పడతారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి నిధులు సమకూర్చాలి. ఒక్క మాట ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. 1986లో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కి ఎన్నికలు జరిగిన తరువాత – అప్పటికి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది, హైదరాబాద్ పట్టణానికి అభివృద్ధి డబ్బు లేక ఇబ్బంది పడుతుంటే, నగర మేయర్ చార్మినార్ వద్ద
9-00 సత్యాగ్రహం చేశారు. ఆనాటి మరియు ఈనాటి ముఖ్యమంత్రి గౌరవనీయులు
ఉ. రామారావుగారు ఆ మేయర్‌ను ఓదార్చి, ఏదో కొంత డబ్బు ఇస్తామని చెప్పి కొంత డబ్బు కేటాయించడం జరిగింది. అటువంటి పరిస్థితులు రాకుండా ఉండాలి.

హైదరాబాద్ సిటీ జనాభా పెరిగిపోయింది. విశాఖపట్టణం, విజయవాడ పట్టణాలు కూడ చాలా పెద్ద పట్టణాలు అయిపోయాయి. అదే విధంగా ఈనాడు వరంగల్, రాజమండ్రి కాకినాడ పట్టణాల జనాభా కూడ పెరిగిపోయింది. ఆ విధంగా పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ఆయా మున్సిపల్ కార్పొరేషన్లు చేపట్టాలి. కోటి మంది జనాభా ఉన్న బొంబాయి నగరంలోని ప్రజలకు కావలసిన విద్య, రవాణా, వైద్య, ఆరోగ్య, విద్యుత్ అవసరాలన్నింటినీ బాంబే మున్సిపల్ కార్పొరేషనే సమకూరుస్తున్నది. అయితే హైదరాబాద్‌కు వచ్చేసరికి మంచి నీళ్ళ సరఫరా కోసం ఒక ప్రత్యేక బోర్డును పెట్టుకొన్నాము. అందుకు కారణం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వాటర్ సప్లయ్ అండ్ సివరేజ్ బోర్డు ఉంటే లాభాలు రావు కాబట్టి లాభాలు వచ్చే సంస్థకే మేము రుణాలిస్తామని వరల్డ్ బ్యాంక్ షరతు విధించినందువల్ల వరల్డ్ బ్యాంక్ నుండి డబ్బులు రాబట్టుకోవడానికి, ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో వాటర్‌సప్లయ్ అండ్ సివరేజ్ బోర్డును ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. అందువల్ల మీరు కూడ హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు మంచి నీటిని తీసుకుని వచ్చేందుకు పెద్ద మనస్సుతో ఆలోచించండి. మేము కూడా ఇందులో పూర్తి సహకారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. కొంతకాలం మేము అధికారంలో ఉన్నాం, కొంత కాలం మీరు అధికారంలో ఉన్నారు. ఏది ఏమైనా ప్రజలకు మేలు చేసేందుకు వరల్డ్ బ్యాంక్ నుండి, కేంద్రం నుండి ఎక్కువ నిధులు రాబట్టుకోవడానికి అవసరమైన మార్గాలు గురించి ఆలోచించండి. ఈనాడు హైదరాబాద్‌కు ఇబ్బందులు వస్తే, రేపు కర్నూలు, విజయవాడ, వరంగల్ పట్టణాలకు రావచ్చు. చిన్న చిన్న పట్టణాలకు ఇబ్బందులు రావచ్చు.

ఏది ఏమైనప్పటికీ, హైదరాబాద్, విశాఖపట్టణం, విజయవాడ వంటి కార్పొరేషన్లను మినహాయిస్తే, మిగతా మున్సిపాలిటీలకు ఇన్‌డైరక్టు ఎలక్షన్స్ పెట్టాలని బాగా తెలిసిన అనుభవజ్ఞులు చెప్పారు. అందువల్ల నేను మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి, పురపాలక శాఖ మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే, మీరు తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దు. డైరెక్టు ఎలక్షన్స్ జరపడం వల్ల ప్రజల అవసరాలు అంతగా తీరవు. అభివృద్ధి జరగదు. రాజకీయపరంగా తగాదాలు వస్తాయి.

హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందలేదన్నారు. నేను ఇక్కడ ఒక మాట మనవి చేస్తాను. 25 కోట్ల రూ.ల వ్యయంతో ఉగాది నాడు నెక్లస్ రోడ్డుకు ప్రారంభం చేశాం. ఆ పనులు ఇప్పుడు ముమ్మరంగా జరుగుతున్నాయి. అదే విధంగా నేను 'హుడా' చైర్మన్‌గా ఉన్నప్పుడు కేవలం 5 మాసాల్లోనే లుంబిని పార్క్‌ను నిర్మించి, ప్రారంభించడం జరిగింది...

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్ష, బిల్లు మీద మాట్లాడమనండి. అది ఎందుకు?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఇది సబ్జెక్టు కాదా? ఇది అందరికి సంబంధించినది. నేను మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– బిల్లు మీద మాట్లాడండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– ఇదేమిటీ సార్? మంచి పనులు చేశామని చెప్పడం ఇష్టం లేదా మీకు? నేను ముఖ్యమంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను.

(శ్రీ పి. ఇంద్రారెడ్డి నుండి అంతరాయం)

మీ నియోజకవర్గంలో కూడా ఎన్నో పనులు చేసి పెట్టాం. అధ్యక్షా, నేను రెండు మాటలు మాట్లాడి ముగిస్తాను.

గత అయిదు సంవత్సరాల్లో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను కేటాయించినారు. చెన్నారెడ్డిగారు, జనార్ధన్‌రెడ్డిగారు, విజయభాస్కరరెడ్డిగారూ, ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు రోడ్లు బాగా అభివృద్ధి చెందాయి. కాబట్టి మీకు కూడా డ్రైనేజ్ సిస్టమ్‌ను పెంచి, నీటివసతులను పెంచి, గతంలో మేము చేపట్టిన పనులను ఆపకుండా, నిధులను ఏ మాత్రం కొరత రాకుండా చూడండి. హైదరాబాద్‌కు కానీ, మిగతా పట్టణాలకుగానీ, నిన్న మొన్న కార్పొరేషన్లు అయిన కర్నూలు, రాజమండ్రి గుంటూరు కార్పొరేషన్స్‌కు నిధులు ఇవ్వండి.

హైదరాబాద్ సిటీలో తెలుగుదేశం పార్టీకి చెందిన నల్గురు శాసనసభ్యులున్నారు. వాళ్ళలోనే హైదరాబాద్ శివారులోని 9 మున్సిపాల్టీలను కలిపి గ్రేటర్ హైదరాబాద్ చేయాలా వద్దా అనే విషయంలో భిన్నాభిప్రాయాలు వచ్చాయి. కాంగ్రెస్ పక్షాన నేను ఒక స్పష్టమైన అభిప్రాయాన్ని తెలుపుతున్నాను. చిన్న ప్రాంతాలుగా ఉంటే, అభివృద్ధి చేసుకోవడానికి, పరిపాలనకు సులువుగా ఉంటుంది. పెద్ద పెద్ద పట్టణాలను చేస్తే అభివృద్ధి జరగక, పరిపాలనా పరంగా సవ్యంగా ఉండదు. కాబట్టి మేము చెప్పిన విషయాలను కూడా మీరు పరిగణనలోకి తీసుకొని, గతంలో మేము చేపట్టిన అభివృద్ధి పనులను సక్రమంగా నిర్వహించాలని మీ ద్వారా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ – పశ్చిమ):– అధ్యక్షా, గౌరవ మున్సిపల్ శాఖా మంత్రి ప్రవేశపెట్టినటువంటి మున్సిపల్ కార్పొరేషన్ సవరణ చట్టాన్ని మేము హృదయపూర్వకంగా ఆమోదిస్తున్నాం. ప్రజాస్వామ్య రీతిలో మేయర్లకు, ఛైర్మన్లకు డైరెక్టు ఎలక్షన్స్ పెట్టాలనే విషయాన్ని మేము హర్షిస్తున్నాం. దాదాపు 10 సంవత్సరాల పాటు మేము విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారాన్ని, ప్రతిపక్షాన్ని నిర్వహించిన సందర్భంలో ఈ రంగానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన సూచనలను ఈ సభ దృష్టికి తీసుకొని రావలసిన అవసరం ఉందని భావిస్తున్నాను.

గౌరవ శాసనసభ్యులు కోదండరెడ్డిగారు చెప్పినటువంటి దానిలో అవాస్తవమైన అంశం ఒకటి ఉంది. మున్సిపల్ కార్పొరేషన్స్‌కు చెందిన బిల్లును సెలక్ట్ కమిటీకి పంపినప్పుడు, విజయవాడ నగర పాలక సంస్థ తరఫున అక్కడ ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన వారు, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కూడా అంతా ఇక్కడకు వచ్చి 18 అంశాలతో కూడిన ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించడం జరిగింది. కాని దురదృష్టకరమైనది ఏమిటంటే, మేము చెప్పిన 18 అంశాల్లో ఏ ఒక్క అంశాన్ని కూడా వారు పరిగణనలోకి తీసుకోకపోవడం. మేయర్లకు ప్రత్యక్ష ఎన్నికలు జరపాలని మా యొక్క నినాదం. అప్పుడు ఈ విషయంలో మాకు వేరే అభిప్రాయం ఉందని వారు చెప్పారు. కాబట్టి కోదండరెడ్డిగారు చెప్పింది అవాస్తవం.

అల్లాగే ఈ సందర్భంగా నేను మనవి చేసేది గత 12 సంవత్సరాలుగా మున్సిపల్ కార్పొరేషన్లుగాని, మున్సిపాలిటీలు గాని అప్రజాస్వామ్య పద్ధతిలో ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అయితే గత అయిదు సంవత్సరాల్లో మున్సిపాలిటీల, మున్సిపల్ కార్పొరేషన్ల ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. ఇప్పుడు వారు (కాంగ్రెస్ పార్టీ) స్థానిక స్వపరిపాలనే అని చెబుతున్నారు. స్థానికం లేదు, స్వపరిపాలన లేదు. ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే తప్ప, లోకల్‌గా నిర్ణయాలు తీసుకోనే పరిస్థితి లేదు. అది దురదృష్టకరమైనదిగా నేను భావిస్తున్నాను. ఈనాడు ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లు మున్సిపాలిటీల్లో 50 శాతం పైగా కనీసం వాళ్ళ సిబ్బందికి జీతాలు చెల్లించడానికి కూడా వీలు లేనటువంటి ఆర్థిక పరిస్థితులు ఉన్నాయి. ఇంత దిగజారుడు పరిస్థితికి కారణం గత ప్రభుత్వమే ఆలోచించవలసిన అవసరం ఉంది.

అల్లాగే ఈనాడు మేయర్లకు ప్రత్యక్ష ఎన్నికలంటున్నారు. అది చాలా బాగానే ఉందని నేను మనవి చేస్తూ, దాంట్లో కూడా ఒక విషయం చెప్పాలి. "కొప్పు లేని స్త్రీలకు పూలు ఎందుకు" అన్నట్లు ఈవేళ మేయర్ల పరిస్థితి ఉంది. మేయర్లకు గౌరవమైన హోదా ఉంది. కాని అధికారాలు లేవు. మేయర్లకు అధికారాలు కావాలని అనేకసార్లు అడుగుతున్నప్పటికీ ఈనాటివరకూ పట్టించుకోకపోవడం దురదృష్టం. ఈనాటి ముఖ్యమంత్రి ఆనాడు 1984 ఫిబ్రవరి 17వ తేదీన వున్నపుడు మేము నగరపాలక సంస్థ తరఫున ఒక విజ్ఞాపన పత్రం యిస్తూ, మేయరుకు పవర్సు కావాలని అడిగినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక "త్రీ మేన్ కమిటీ" వేయగా ఆ కమిటీ ఒక్కసారి కూడా ఫంక్షన్ చేయకుండా, కనీసం ఆ విషయాలను కూడా పట్టించుకోకుండా చేయడం దురదృష్టకరమైన విషయం. ఆనాడు మునిసిపల్ మంత్రిగా ఉన్నప్పుడు తమ దృష్టికి కూడా తెచ్చాము. కళా వెంకటరావుగారి దృష్టికీ, ఆనాటి మునిసిపల్ మంత్రి మోహనరెడ్డిగారి దృష్టికి కూడా తెచ్చాము. కలకత్తా, కర్నాటకల మునిసిపల్ కార్పొరేషన్లు ప్రజాస్వామ్య బద్ధంగా చేపడుతున్న చర్యల గురించి తమ దృష్టికి తెచ్చాము.

వాటిని స్టడీ చేసి కొన్ని మౌలికమైన మార్పులు తేవాలని చెప్పాము. ఇటీవల వరకూ గత 5 సంవత్సరాలుగా అనేక సార్లు తెలియజేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరం. ఇంకొక ప్రధానమైన విషయం చెప్పాల్సిన అవసరం ఉంది. యాక్టులో మేయర్లకు, కౌన్సిలర్లకు కనీసం ప్రమాణస్వీకరం చేసే అవకాశం కూడా లేదు. అది సరైనది కాదు. అలాగే ఎ.పి.ఎం. 1965 నుంచి వున్నది. హైదరాబాదు కార్పొరేషను యాక్టు 1956 నుంచి వున్నది. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, వరంగల్లు కార్పొరేషన్లు తరువాత వచ్చాయి. కాని దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, 1956 నుంచి ఉన్న హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను యాక్టునే మిగతా ఈ కార్పొరేషన్లకు కూడా వర్తింపజేయడం సరికాదు. ఇది లోపభూయిష్టమైన విషయం. ఆంధ్రప్రదేశ్‌కు కార్పొరేషను యాక్టు తయారుచేయాల్సిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. తదుపరి, ఈవేళ, కార్పొరేషను యాక్టు అంతా ఇంగ్లీషులోనే వుంది కాని తెలుగులో లేదు. మునిసిపల్ యాక్టు తెలుగులో వుంది. తెలుగు తెల్సిన వారే అధికంగా వుంటారు కాబట్టి తెలుగులో కార్పొరేషను యాక్టు తీసుకురావాలని కార్పొరేషన్లు తీర్మానం చేసిన తదుపరి, ప్రభుత్వం యిటీవల తెలుగులో తెస్తామని అన్నారే తప్ప తీసుకురాలేదు. ఈవేళ కమీషనర్లకు పూర్తి అధికారాలు యిచ్చి మేయరు అనేవాడికి కనీస అధికారాలు లేని పరిస్థితులలో వుంది. కేవలం సమావేశాలకు అధ్యక్షత వహించడం తప్ప దేనికీ ప్రాధాన్యత మేయరుకు లేదు. కేవలం 500 లేక 600 ఓట్లు గల గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్లకు ఉన్న అధికారాలు 20 లేక 30 వేల ఓట్లు గల నగర మేయర్లకు లేవు. మేయర్లకు కనీస అధికారాలు కల్పించవలసిన అవసరం వుంది. ఈరోజు కార్పొరేషను నుంచి వచ్చే కరస్పాండెన్సులో కార్పొరేషన్లు ఏమి చేస్తున్నాయో కూడా మేయర్లకు తెలియని పరిస్థితి వుంది. ఈవేళ కలకత్తా, కర్నాటక కార్పొరేషన్లు వంటివి అన్ని రాష్ట్రాలలో మేము చూశాము. కేరళ కరస్పాడెన్సు మేయరు ద్వారా వెళ్లాల్సిన పరిస్థితి వుంది. ఈ విధంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈరోజు ఓ.డి.ఎ. ప్రాజెక్టు వుంది. బ్రిటిషు ప్రభుత్వం కోటానుకోట్ల రూపాయలు యిచ్చారు. కాని విజయవాడ నగరంలో గత సంవత్సర కాలంలో ఆ ప్రాజెక్టు క్రింద పనులు, అభివృద్ధి కార్యక్రమాలు ఏమీ జరగలేదు. గత మూడు మసాల నుండి రూ. 6 కోట్లకు సంబంధించిన టెండర్లను పరిష్కరించలేని పరిస్థితిలో వున్నారు. కనీసం అభివృద్ధి పనులు లేకుండా, వందలాదిమంది ఆందోళన చేయాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాల్సిన అవసరం వుంది. వెంటనే ఆ టెండర్లను పరిష్కరించవలసిన అవసరం వుంది. ఈరోజు మైనారిటీలకు కార్పొరేషనులో, మునిసిపాలిటీలలో ప్రత్యేక రిజర్వేషను కల్పించాల్సిన అవసరం వుంది. కార్పొరేషన్లు, మునిసిపాలిటీలకు సంబంధించి రిజర్వేషను కల్పించే విషయంలో లాటరీ సిస్టం అన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించి, అందరియొక్క సమక్షంలో రిజర్వేషను ఏర్పాటు చేయడం అవసరమని అభిప్రాయపడుతున్నాను. ఈరోజు మునిసిపల్ ఛైర్మను హైదరాబాదుకు రావాలంటే, హైదరాబాదులో వున్న సెక్రటరీగారి పర్మిషను తీసుకోవాల్సిన

అవసరం వుంది.- ఇటువంటి లొసుగులు, లోపాలు వున్న పరిస్థితిలో ఈ చట్టాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో రూపొందించి, మేయర్లకు విశేషమైన అధికారాలు కల్పించాల్సిన అవసరం వుందని, వీటన్నిటిని స్టడీ చేసి శాసనసభ ఒక ఉన్నతమైన కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, మంత్రివర్యులు ఈ సభకు సమర్పించిన మునిసిపల్ బిల్లును మా పార్టీ సంపూర్ణంగా బలపరుస్తున్నదని మనవి చేస్తున్నాను. మేము ఒక ఎమెండుమెంటును చేర్చడం జరిగింది. దానిని సభ ఆమోదించవలసిందిగా మనవి చేస్తున్నాను. ఆ ఎమెండుమెంటు ఫోటో గుర్తింపు కార్డుల గురించి. మునిసిపాలిటీలకు ఫోటో గుర్తింపు కార్డులతో ఎన్నికలు జరిపించారు. ఈసారి కూడా వాటిలో పెట్టాలని మా అభిప్రాయం. ఎందుకంటే దొంగ ఓట్లు, ఇంపెర్సనేషన్‌తో ఓట్లు పట్టణాలలో బాగా వేసే అవకాశం వుంది. ప్రజాస్వామ్యబద్ధంగా సక్రమంగా ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ఫోటో గుర్తింపు కార్డులు చాలా బాగా ఉపయోగపడుతాయని మా అభిప్రాయం. ఈ ఎమెండుమెంటును సభ ఆమోదం కోసం ప్రవేశపెడుతున్నాము. గత ఎన్నికలలో డబ్బు ప్రభావం చాలా వుంది. డబ్బు ప్రభావం తగ్గించి, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం. అట్లాగే, గత ప్రభుత్వం 5 సంవత్సరాల వ్యవధిలో జరపాల్సిన ఎన్నికలను జరపకుండా 7 సంవత్సరాలు అయినప్పటికీ వేయలేదు. గతంలో హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు 18 సంవత్సరాలుగా ఎన్నికలు జరపలేదు. ఈ రకంగా స్థానిక సంస్థలలో ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించకపోవడం వల్ల అనేక సమస్యలు పెరిగిపోయాయి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన పరిస్థితి ఉంది. మునిసిపాలిటీలలో, పట్టణాలలో చాలా అధ్వాన్న పరిస్థితి వుంది. జీతాలు కూడా యివ్వలేని పరిస్థితులున్నాయి. ఉదాహరణకు, నల్గొండలో విద్యుత్ బిల్లును కూడా కట్టలేక బకాయిలు రూ. 80 లక్షల వరకూ పెరిగింది. మొత్తం మునిసిపాలిటీ ఆస్తి అమ్మినా యిది తీర్దే కాదు. దీనికి ప్రధానమైన కారణం, రక్షిత మంచినీటి పథకం క్రింద మంచినీరును 30 కిలోమీటర్ల దూరం నుంచి నల్గొండకు తీసుకురావడానికి విద్యుత్తుకు అయ్యే ఖర్చు యిది. మునిసిపాలిటీలు విద్యుత్ బిల్లులు కూడా కట్టలేని పరిస్థితికి వచ్చాయి. జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో వున్నాయి. దాదాపు అనేక మునిసిపాలిటీలలో సగానికి పైగా ఉద్యోగులకు జీతాలు యివ్వలేని పరిస్థితిలో వున్నాయి. గత ప్రభుత్వం ఉద్యోగుల్ని ప్రొవిన్షియలైజు చేయాలని ఆందోళన చేస్తే అంగీకరించి, కార్మికులతో ఒప్పందం చేసుకుని, దానిని ఉల్లంఘించిన పరిస్థితి వుంది. దాని వల్ల మునిసిపాలిటీలు దివాళా తీసి నడవలేని స్థితిలో వున్నాయి. అట్లాగే మంచినీటి సమస్య కూడా తీవ్రంగా వుంది. ఇది నల్గొండలో చాలా తీవ్రంగా వుంది. 30 కిలో మీటర్ల నుంచి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి వుంది. దివాళా తీసే పరిస్థితి వుంది. నెలకు, రెండునెలలకు కమీషనర్లు మారుతున్నారు.

దీనిని కూడా సభ దృష్టికి తెస్తున్నాను· నల్గొండలో లక్ష జనాభా వుంటే మంచినీరు 30 వేల వరకూ సరిపోతోంది· ఎక్స్‌టెండు కాకుండా మంచినీటి పథకం విఫలమయ్యింది· దానికి ప్రభుత్వం గ్రాంటు యివ్వాలి· మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితిని పరిపుష్టం చేయడానికి ప్రభుత్వం ఎక్సైజు, సేల్సుటాక్సుల నుంచి ఆదాయాన్ని మునిసిపాలిటీలకు కూడా యివ్వాలి· ఆ విధంగా వాటిని ఆర్థికంగా పరిపుష్టం చేయాలని కోరుతూ ఈ ఎమెండుమెంటును సంపూర్ణంగా బలపరుస్తున్నాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చేక కార్పొరేషను ఎన్నికలు పెడుతుందనే నమ్మకం మాకు కలుగుతూ వుండేది· కాని కార్పొరేషను ఎన్నికల విషయం మాకు స్పష్టంగా అర్థం కావడం లేదు· ఒక దిక్కు గ్రేటర్ హైదరాబాదు అని, ఒక దిక్కు 74వ సవరణ భారత రాజ్యాంగం ప్రకారం 92లో బిల్లును ప్రవేశపెట్టి సెలక్టు కమిటీకి తీసుకువెళ్ళి, అందులో చర్చించిన విషయాలను యిందులో పొందుపరచకుండా రెడ్డొచ్చి మొదలాడె అనే ధోరణిలో చేయడం వల్ల దీని గురించి మాకు 9·20 ఉ· అర్థం కావడం లేదు· ఒకటి స్పష్టంగా చెప్పదలచుకున్నాను· నరసింహారెడ్డి వెళ్ళారు, మోహన్‌రెడ్డి వచ్చి మొదలుపెడుతున్నారు· ఏదన్నా వుంటే స్పష్టంగా వుండాలి· కార్పొరేషన్ ఎన్నికలు పెట్టాలనే చిత్తశుద్ధి మీకుందా? ఒకవైపు గ్రేటర్ హైదరాబాద్ అంటారు· దానిని పూర్తిగా తేవచ్చుకదా మీరు· ఆ మాట రాలేదు· కార్పొరేషన్ ఎన్నికలు పెడతామంటున్నారు· మీ చిత్తశుద్ధికి ధన్యవాదాలు చెబుతాను· గ్రేటర్ హైదరాబాద్ అని కాలయాపన చేసి సరౌండింగ్ 9 మునిసిపాలిటీలను కలపకుండా హుడా క్రింద చుట్టుప్రక్కల వున్న గ్రామాలను కలుపుతామని చెబుతూ కార్పొరేషన్ ఎన్నికలు ఏవిధంగా పెడతారు? వున్న సీట్లను పెంచవలసిన అవసరం ఉంది· గ్రేటర్ హైదరాబాద్ వస్తే సుమారు 150, 180 లేకపోతే 200 అనో మీరు ఆలోచించాలి· ప్రక్కనే వున్న మహారాష్ట్రను చూడండి· సెలక్టు కమిటీలో నేను సభ్యునిగా వున్నప్పుడు బొంబే వెళ్ళడం జరిగింది· అక్కడి గ్రేటర్ బొంబే విషయంగా హైదరాబాద్‌కు అటువంటి ఆలోచన వచ్చిందా లేదా? అక్కడ సెలక్టు కమిటీ వాళ్ళు సూచించడం జరిగింది· గ్రేటర్ హైదరాబాద్ ఆలోచన ఏ పరిస్థితిలో వుంది· బొంబేను దృష్టిలో పెట్టుకొని చేస్తారా లేదా అని అడుగుతున్నాను·

ఇక మూడవది వార్డు సిస్టం వచ్చినప్పుడు – ఒక్కోవార్డులో 10 వేల మంది, ఇంకో వార్డులో 35 వేల మంది వున్నప్పుడు దానిని ఏ విధంగా చేస్తారు? ఇప్పుడు వున్న జనాభా 40 లక్షల మంది వున్నారు· దానికి ఎన్ని సీట్లు కేటాయిస్తారు అనేది నిర్దిష్టంగా చెప్పవలసిఉంది· బీ·సీ· రిజర్వేషన్ విషయంలో ఆలోచిస్తున్నారు· 1981 జనాభా ప్రకారం గతంలో మీరు ఈ రిజర్వేషన్‌ను నిర్ణయించడం జరిగింది· 1991 సెన్సెస్ ప్రకారం మీరు రిజర్వేషన్ నిర్ణయించాలంటే ఇందులో లెక్కలు సరిగా లేవని ఒప్పుకోవడం జరిగింది· ఎస్·సి·లు బి·సి·లు ఎంతమంది వున్నారో కనుక్కోవడం ఇబ్బందిగా వుంది· 1981 సెన్సెస్ ప్రకారం కార్పొరేషన్ వార్డులకు రిజర్వేషన్ కేటాయిస్తామని చెబితే 1991 సెన్సెస్ ప్రకారం

ఈ "వెనుకబడిన తరగతుల జనాభా సంఖ్యను సేకరించడానికి సంబంధించిన నిబంధనను మూడు చట్టాలనుండి తొలగించడం అనేదానికి తెస్తున్నాను". కాబట్టి 1991 సెన్సెస్ ప్రకారం చేస్తారా లేదా? 1991 ప్రకారం చేసేటప్పుడు నిర్దిష్టంగా రిజర్వేషన్ గురించి చెప్పడం మంచిది. లేకపోతే మీకు అనుకులంగా, ప్రతిపక్ష పార్టీలు గెలుస్తాయనే చోట రిజర్వేషన్ చేసి స్వార్థం గురించి ఉపయోగించుకోవడం మంచిది కాదు. ఏదన్నా కొలత అనేది వుండాలి. అంతేగాని మీ ఇష్టం వచ్చినట్లు చేసే పరిస్థితి లేదు. మెజారిటీ ఉందని మీ ఇష్టం వచ్చినట్లు చేస్తామని అంటే మేము ఊరుకోము. మేము ప్రతిపక్షంలో ఉండి మా సంఖ్యాబలం తక్కువగా వున్నా గొంతెత్తి మాట్లాడే హక్కు మాకుంది. మీరు ఇష్టం వచ్చినట్లు బిల్లు తెస్తే సమర్థించవలసిన అవసరం మాకు లేదు. అయితే విమర్శిస్తూనే మిమ్ములను సమర్థించవలసిన బాధ్యత మాకుంది. ఎందుకంటే డైరెక్ట్‌గా మేయర్‌ఎన్నికలు తెస్తున్నందుకు అభినందిస్తున్నాము. మేయర్‌కు డైరెక్టు ఎలక్షన్స్ పద్ధతిని ఆహ్వానిస్తున్నాము.

ముఖ్యమయిన ఇంకొక విషయం ఏమిటంటే, మీ ప్రభుత్వం అధికారానికిరాగానే కార్పొరేషన్ పనులన్నీ ఆపాలని జి.వో. ఇచ్చారు. అక్టోబరు నుండి ప్రారంభించిన పనులు 31 మార్చివరకు పూర్తి అవుతాయన్న నమ్మకం లేదు. కోట్లాది రూపాయలు కంట్రాక్టర్లకు రావలసి ఉంది. శాంక్షన్ అయిన రోడ్ల పనులు ఆగినాయి. డ్రైనేజ్ ఆగిపోయింది. సిటీ అంతా అస్తవ్యస్తంగా చేసిన ఈ జి.వో.ను ఉపసంహరించుకొని వెంటనే పనులు కొనసాగించవలసిందిగా ఉత్తరువులు జారీచేయాలని కోరుతున్నాను. ఎలక్షన్స్ విషయంలో మీరు గొప్పగా చెబుతున్నారు. దేశం మొత్తం మీద మేమే ప్రజాస్వామ్య పద్ధతిలో స్థానిక ఎన్నికలకు, మునిసిపాలిటీలకు ఐడెంటిటీ కార్డులు ప్రవేశపెట్టామని చెబుతున్నారు. కానీ ఇందులో మీరు ఐడెంటిటీ కార్డులు పెడతారా లేదా అనేది చెప్పలేదు. ఐడెంటిటీ కార్డు అవసరం. ఐడెంటిటీ కార్డు ఉండాలని చీఫ్ ఎలక్షన్ కమీషనర్ శేషన్ పదే పదే చెబుతున్నారు. ఎన్నికలు నీతిగా నిజాయితీగా జరగాలంటే, నైతిక విలువల మీద ఎన్నికలు జరపాలంటే, ప్రజాస్వామ్యం రక్షించబడాలంటే ఐడెంటిటీ కార్డు అవసరం అని చెబుతున్నారు. దీని విషయంలో మీరు ఒక్క మాట మాట్లాడడం లేదు. ఆనాడు పేరు ప్రఖ్యాతులు సంపాదించడం కోసం ప్రజాస్వామ్యం పాటించడంలో దేశం మొత్తంలో మా రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని చెప్పుకొని ఐడెంటిటీ కార్డు విషయం ఎందుకు మర్చిపోతున్నారు? ఐడెంటిటీ కార్డు పొందుపరచాలని కోరుతున్నాను.

గ్రేటర్ హైదరాబాద్ అన్నదానికి ఇప్పుడు కోదండరెడ్డిగారు కొన్ని అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ హయాంలో జరిగినవి చెప్పడం జరిగింది. నిజానికి గ్రేటర్ హైదరాబాద్ విషయంలో మెగాసిటీ పథకం క్రింద 913 కోట్లు అవసరంగా నిర్ణయించి దానిలో కేంద్రం నుండి 20 కోట్లు తేవడంలో సఫలీకృతం అయినారు. రోడ్లు బాగయినాయి. ఫుట్‌పాత్‌లు బాగుపడ్డాయి. ట్రీప్లాంటేషన్ చేయడం జరిగింది. పార్కులు

ప్లే గ్రౌండ్‌లు పెంచారు. కేంద్రం నుండి వచ్చిన 20 కోట్లు కాకుండా, రాష్ట్ర బడ్జెట్‌లో ఇవ్వవలసిన వాటాను ఇవ్వకుండా అన్ని పనులను ఆపడం జరుగుతోంది. కులీ కుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీకి 1985-86లో మాత్రమే 6 కోట్లు ఇచ్చారు. 1986-87 నుండి ఈరోజు వరకు సంవత్సరానికి స్టాండర్డ్‌గా నాలుగున్నర కోట్లు మాత్రమే ఇస్తున్నారు. హైదరాబాద్ సిటీ బాగుపడాలంటే, మత ఘర్షణలు రూపుమాపాలంటే, హిందూ, ముస్లిం ఐక్యతను కొనసాగించాలంటే ఓల్డ్ సిటీని అభివృద్ధి చేయవలసి, ఉండగా మీరు ఈ పథకాలను నీరుకారుస్తున్నారు. డబ్బులు ఇవ్వడం లేదు. కనీసం సంవత్సరానికి నాలుగున్నర కోట్లు మీరు ఇవ్వవలసిన దానిని కూడా ఇవ్వకపోవడం శోచనీయం. రోడ్లు వెడల్పు కార్యక్రమం కుంటుపడుతోంది.

నా నియోజకవర్గంలోని పురానాపూల్ నుండి లంగర్ హౌస్‌కు వెళ్లే రోడు 100 అడుగులు వెడల్పు కార్యక్రమానికి 1 కోటి 50 లక్షల రూపాయలు ఎడిషనల్‌గా బడ్జెట్ కేటాయించినా డబ్బులు ఇంతవరకు ఇవ్వడంలేదు. 10 సంవత్సరాల నుండి ఇప్పటివరకూ 1 కోటి రూపాయలు ఖర్చు పెట్టారు. అది పూర్తి చేస్తే ఆ రోడ్డు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. షార్ట్ డిస్టెన్స్‌గా ఉంటుంది, రింగ్ రోడ్డుకు కలుపుతుంది. యాక్సిడెంట్స్ తగ్గుతాయి. ట్రాఫిక్ రద్దీ తగ్గించగలము. అటువంటి రోడ్డు 10 సంవత్సరాలుగా నేను అక్కడి ఎం.ఎల్.ఏ.గా వుండి మొరపెట్టుకున్నా కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం దానిని పూర్తి చేయడానికి జి.వో ఇస్తే ఈ ప్రభుత్వం వచ్చి దానిని ఆపివేసింది. రావలసిన డబ్బు ఇవ్వడం లేదు. నేను కోరేది ఏమిటంటే 1995-96 కార్పొరేషన్ బడ్జెట్‌లో, మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ క్రింద కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి 10 కోట్లు శాంక్షన్ చేస్తేగాని పని పూర్తి కాదు. కార్పొరేషన్‌కు అదనంగా 50 కోట్లు ఇస్తేగాని హైదరాబాదు సిటీని బాగుపరచలేము. దీనిని మసిపూసి మారేడుకాయ చేసే పద్ధతిగా చేశారు.

మిస్టర్ స్పీకర్:- బాల్‌రెడ్డిగారూ, క్లాజెస్ మీద మాట్లాడారు, చాలు. మిగిలిన డిటెయిల్స్ మీద మినిస్టరుగారు సమాధానం చెబుతారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- నేను అడిగేది మీరు గ్రేటర్ హైదరాబాద్ చేస్తే ఎప్పుడో చేస్తారు గానీ, ప్రస్తుతం 50 కోట్లు కార్పొరేషన్‌కు ఇస్తేగాని పనులు జరగవు. 21 కోట్లు కంట్రాక్టర్లకు బాకీ వున్నాము. మొత్తం 50 కోట్లు అయితేగానీ హైదరాబాద్ బాగుపడదు.

కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు పెడతారు? తేదీ చెప్పవలసిందిగా కోరుతున్నాను. కార్పొరేషన్ ఎన్నికలు పెడతారా? గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు పెడతారా? ఏదయినా సూటిగా సమాధానం చెప్పాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

شری محمد امان اللہ خان (چندرائن گٹہ) : ۔ جناب اسپیکر صاحب یہ بڑی بدبختی کی بات ہے کہ شہر حیدرآباد میں پہلے ۱۹۷۴ء میں بلدیہ کے الیکشن ہوئے اسکے بعد سے ایک اسپیشل آفیسر کا تقرر کیا گیا وہ اپنی کارکردگی چلاتے رہے۔ بعض لوگ کورٹ سے رجوع ہوئے الیکشن کیلئے۔ ہائی کورٹ نے گورنمنٹ کو ہدایت جاری کیا۔ کورٹ کے ہدایات کے مطابق ۱۹۸۶ء میں پھر بلدیہ کے الیکشن ہوئے۔ اسکا ٹرم ختم ہونیکے بعد آج تک پھر بلدیہ کے الیکشن نہیں ہوئے۔ حکومت نئے نئے بہانے بنا کر الیکشن کو ٹال مٹول کر رہی ہے۔ ہم نئی گورنمنٹ سے قوی توقع رکھتے تھے کہ وہ الیکشن ضرور کروائیگی۔ آندھرا پردیش میں پنچایت راج الیکشن اور لوکل باڈیز کے الیکشن ہو رہے ہیں۔ صرف آندھرا پردیش میں شہر حیدرآباد کے بلدیہ کے الیکشن نہیں ہو رہے ہیں۔ اسکی وجہ یہ بتلائی جارہی ہے کہ حیدرآباد کو میگا سٹی بنا رہے ہیں۔ میں یہ کہنا چاہتا ہوں کہ یہ ناممکن ہے سٹی کے اطراف جو ۹ میونسپلٹی حلقہ ہیں ان کو حیدرآباد سٹی میں شامل کرنیکی بات کیجارہی ہے۔ اسمیں بہت ساری مشکلات پیدا ہونگی۔ وہاں کے ملازمین کی (seniority) کا مسئلہ پیدا ہوگا۔ کورٹ کی ہدایات کے مطابق شہر حیدرآباد کے بلدیہ کے الیکشن ہونا چاہئیے۔ یہاں پر الیکشن کو نہیں کروانے کے کیا وجوہات ہیں۔ آندھرا پردیش میں بلدیہ اور پنچایت کے الیکشن کرنیکا اعلان تو کر دیا گیا لیکن یہ بڑی بدبختی کی بات ہے کہ شہر حیدرآباد میں الیکشن نہیں ہو رہے ہیں۔ کورٹ کا ڈائرکشن ہونیکے باوجود بھی (reorganisation) کرنے کیلئے یہاں پر الیکشن کو پینڈنگ کرنیکی کوشش کر رہے ہیں۔ جلد سے جلد الیکشن کرواکے پبلک کے حوالہ کریں۔ یہاں پر منتخبہ باڈی قائم ہو جائیگی۔ (reorganisation) کرنیکے بعد ووٹرس لسٹ کی تکمیل کرنیکے بعد الیکشن کروانیکی کوئی ضرورت نہیں ہے۔ ایسا تو سارے ہندوستان میں ووٹر لسٹ میں کئی ناموں کا اندراج نہیں ہوا ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ موجودہ الکٹورل لسٹ پر الیکشن کروا لیا جائے۔ خود میرے حلقہ چندرائن گٹہ کا ایک ڈیویژن ریاست نگر ہے اسمیں ۴۰ ہزار ووٹرس ہیں اور بعض ڈیویژن کے اندر صرف ۸ ہزار ووٹرس ہیں۔ یہ تو نرالی بات ہے۔ آپ زیادہ سے زیادہ ایسا کر سکتے ہیں کہ عورتوں کیلئے جو ریزرویشن ہے اس پر نظر ثانی کر سکتے ہیں۔ خود میرے حلقہ بارکس ڈیویژن کے اندر ۵۰ فیصد مسلمان رہتے ہیں۔ لیکن اس ڈیویژن کو ایس سی کیلئے رکھا گیا ہے۔ آپ نے میئر کا ڈائرکٹ الیکشن رکھے ہیں۔ یہ بڑی تعجب کی بات ہے۔ خود ایک ایک اسمبلی حلقہ اتنا بڑا ہو رہا ہے کہ خود متعلقہ ایم ایل اے کو اپنے حلقہ کی نمائندگی کرنا دشوار کن ہو گیا ہے۔ اگر آپ میئر کا الیکشن ڈائرکٹ کروانا چاہتے ہیں۔ شہر حیدرآباد اور سکندرآباد میں ۱۳ ایم ایل اے حلقے ہیں اور ۲ ایم پی حلقے ہیں۔ ایک میئر کیلئے اتنے بڑے حلقہ کی نمائندگی کرنا بہت ہی مشکل مسئلہ ہو جائیگا۔ میئر کو پورے اختیارات دینا چاہئیے۔ الیکٹیڈ باڈی میئر کا انتخاب کر سکتی ہے۔ ڈائرکٹ الیکشن نہیں ہونا چاہئیے فوری اسمیں ترمیم کرنا چاہئیے اور اسمیں جو کچھ خامیاں ہیں اسکو دور کیا جائے۔ میں وزیر بلدیہ سے یہ کہنا چاہتا ہوں کہ اس بل کو پاس کرنے میں جلدی نہ کریں۔ آپ کے پاس ۲/۳rd میجارٹی ہے آپ اس بل کو جلد پاس کرا لینا چاہتے ہیں۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اس بل کو سلکٹ کمیٹی سے رجوع کریں تاکہ وہاں پر تفصیلی طور پر غور کیا جا سکے۔ اسکے بعد فوری الیکشن کروائے جائیں۔

9.30 గం. Sri Asaduddin Owaisi (Charminar):- The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill which amends the Andhra Pradesh Minicipalities Act, 1965, Hyderabad Municipal Corporation Act, 1955 and Andhra Pradesh Municipal Corporation Act, 1994 is not a complete Bill. Sir, it misses very important points. It misses to define what powers the Mayor should have. It misses what finances the Government is going to give to the Municipal Corporation of Hyderabad. Sir, during the Nineth Assembly when All Party Committee was formed regarding the nomination of Members of Minority community as Counsillors for the Minorities, the Committee recommended that one or two members should be nominated. Sir, this Bill does not talk about whether the Government is going to implement the recommendations of that Committee.

Sir, there have been reports in news papers that the nine Municipalities around the City will be merged and a Greater Municipal Corporation will be formed. Once again Sir, this does not talk about that. Sir, my party strongly opposes this merger. The Government has clearly spelt out its policy that they want to de-centralise bureacracy whereas the merging of these nine Municipalities will again centralise bureacracy. As it is, there is so much back-long of works in the Municipal Corporation of Hyderabad. By merging all these nine Municipalities, there will be more bureaucracy as regards the post of Mayor, the Bill talks about dirrect elction to the post of Mayor. Sir, in India, we follow Parliamentary system of Democracy. Sir, the Leader of the House is elected in the Parliamentary system of Government by the representatives of the people. Sir, the Election Commission of India is trying to impose financial limit on the expenditure. This Bill does not talk about that. It says that the Election Commission is going to be formed. What power the Mayor is going to have? In previous Governments when the Municipal elections were held, the power of Mayor

was just only to figure as Presiding Officer. I would like to remind the Hon'ble Minister that 55 years ago, the Mayor had the right to give stay order regarding anything which is proposed for demolition. This Bill does not talk about that. Sir, this Bill simply says that there is a vacancy to the post of Mayor. Then again, there has to be election. Sir, this is a tedious process where in the people of the City have to exercise the right of vote. The Constituency for the direct election to the post of Mayor comprises of two Parliamentary seats. That being so important, no powers were given to the Mayor itself. The most important thing is Sir, names are missing in the Electoral rolls of Hyderabad. Nearly 1,50,000 names are missing. This Bill not talk about whether those names will be included. Sir, this Bill does not talk about that. It amends only the electoral process. It does not talk whether any financial assistance is going to be given to the Municipal Corporation of Hyderabad. Sir, the motor vehicle tax is collected for the Government and only nominal sum is given to the Municipal Corporation of Hyderabad i.e., round about Rs. 10 to 15 lakhs Now -a-days, that is the cost of two to three cars.

Sir, Hyderabad Water Works Department was taken out of the Municipal Corporation of Hyderabad. Now, there is a Water Works Department and Drainage Board. Sir, the sump water drains are built by the Municipal Corporation of Hyderabad. The drainage drains are built by Water Works Department. The roads are built by the Municipal Corporation of Hyderabad. There is no liasion between all these Organisations. The road is laid and water is over-flowing. That leads to destruction of the road.

Talking about Motor Vehicle Tax. I would like the Hon'ble Minister to give atleast 30 to 40 per cent of that

tax to the Municipal Corporation. Recently, the High Court has given judgment regading the Municipal elections to be held in Hyderabad. The judgment says about the Constituency-wise of election. It should be proportionate to the people living in the area. To give an example, in my Constituency, Tadban has got 60,000 voters whereas in another Ward 15,000 voters are there. I would like the Minister to look into that before the elections are held.

I thank the Hon'ble Speaker for giving me this oportunity.

9.40 ఉ. శ్రీ సి. కృష్ణయాదవ్ (హిమయత్‌నగర్) :– అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ యాక్ట్ 1994కి సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ, దీని ముఖ్యోద్దేశం డైరెక్ట్ ఎలక్షన్స్ జరిపించడం అని గుర్తుచేస్తున్నాను. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిపించాలనేది మాపార్టీ ప్రభుత్వ ఉద్దేశమని మనవిచేస్తున్నాను. మునిసిపాలిటీల విషయానికివస్తే, గతంలో పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం పరోక్ష ఎన్నికలుపెట్టి దొడ్డిదారిన కొనసాగించిందని తెలయజేస్తున్నాను. 1983లో తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ జరపాలని ప్రజలు ప్రత్యక్షంగా మేయర్‌ని, మున్సిపల్ ఛైర్మన్‌ని ఎన్నుకోవాలనే పద్ధతి ప్రవేశపెట్టబడిందని చెబుతున్నాను, హైదరాబాద్ విషయానికివస్తే, సుప్రీంకోర్ట్ ఆర్డర్ ఉన్నాకూడా, గతంలో పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు జరపకుండా 18 సంవత్సరాలు నిర్లక్ష్యం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. 1986లో ఈ నగరంలో మున్సిపల్ ఎన్నికలు జరపడం జరిగిందని తెలియజేస్తున్నాను. సుప్రీం కోర్ట్ ఆర్డర్‌ని ఖాతరు చేయకుండాపున్నారంటే న్యాయస్థానం మీద ఆ విధమయిన నమ్మకం ఉండడం ఆ ప్రభుత్వానికే చెల్లింది. మంచినీటి విషయానికివస్తే, 1986లో 1,118 బోర్స్ ఈ నగరంలో వేయించడం జరిగింది. ఆ ఘనత తెలుగుదేశ ప్రభుత్వానికే దక్కిందని తెలియజేస్తున్నాను. వారు 35 సంవత్సరాల పరిపాలనలో మంచినీరు అందించలేకపోయారు. గత ఆరున్నర సంవత్సరాల పాలనలో ఏ విధంగానూ అభివృద్ధి చెందలేదనే విషయం గుర్తుచేస్తున్నాను. ఈ హైదరాబాద్ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో గతంలో మా ప్రభుత్వం ఎన్నో చేసింది. బ్రిడ్జిల విషయానికివస్తే సనత్‌నగర్, ఖైరతాబాద్, దబీర్‌పురా, సాలార్‌జంగ్ బ్రిడ్జిలు వేయడం జరిగింది. ఇవన్నీ కూడా నగరంలో ఉన్న దాదాపు 40 లక్షల జనాభాకి సరయిన సౌకర్యాలను అందించాలనే విధంగా ఈ అభివృద్ధి కార్యక్రమాలను వేయడం జరిగిందని గుర్తుచేస్తున్నాను. హైదరాబాద్ మెట్రో సివరేజ్‌కి వస్తే, ఈ డ్రైనేజ్ సిస్టమ్‌లో ఎంతో చేయడం జరిగింది. నిజాం

కాలంనుంచి వున్న డ్రైనేజీ సిస్టంను మార్పుచేయాలనే ముఖ్యోద్దేశంతో చేయబడింది. రోడ్ల విషయం వస్తే ఏ విధంగాను గత ప్రభుత్వం పట్టించుకోలేదనేది గుర్తు చేస్తున్నాను. ఓ.డి.ఏ. స్కీమ్ ద్వారా స్లమ్స్‌లో అట్టడుగున ఉన్నవారిని పైకి తేవాలనే ఉద్దేశంతో చేయడం జరిగింది. ఐడెంటిటీ కార్డ్సు విషయం గురించి చెబుతాను. నగరంలో 9 మున్సిపాలిటీలు ఉన్నాయి. గతంలో ఎన్నికలు జరిగినప్పుడు ఫోటో కార్డు సిస్టం ఉండాలని, డైరెక్టు ఎలక్షన్స్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది, హైదరాబాద్ మునిసిపాలిటీని గ్రేటర్ మున్సిపాలిటీ చేయాలనే విషయం గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ 9 మున్సిపాలిటీలను కలిపి గ్రేటర్ మునిసిపాలిటీ చేయాలనేది ఈ ప్రభుత్వ ముఖ్యోద్దేశం. 1992లో ఎన్నికలు జరిగిన తర్వాత కోర్టు ఉత్తర్వులు వచ్చినా ఎన్నికలు జరపకుండా వారు ప్రజాస్వామ్య పద్ధతిమీద ప్రజలకు నమ్మకం లేకుండా చేశారని గుర్తు చేస్తున్నాను. ఈనాడు ఈ ప్రభుత్వం హైదరాబాద్ మున్సిపాలిటీకి ఎన్నికలు జరిపించాలనే కృతనిశ్చయంతో ఉంది. అది ప్రభుత్వ ముఖ్యోద్దేశం. ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూర్):- అధ్యక్షా, ఈ మునిసిపల్ బిల్లు ప్రవేశ పెట్టినందుకు అందునా ప్రత్యక్ష ఎన్నికలు పెట్టినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇందులో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పాత వార్డ్సు కంటిన్యూ చేస్తామని అంటున్నారు. ముఖ్యంగా మునిసిపల్ పరిధులలో కొన్ని ఉంటే నోటిఫైడ్ ఏరియాలో కొన్ని ఉన్నాయి. ఆ నోటిఫైడ్ పరిధిని మునిసిపాలిటీల్లో విలీనం చేసినప్పుడు ఈ వార్డులు ఎక్కువ కావడంవల్ల ఓటర్లు అంతా గజిబిజిగా అవడం జరుగుతుంది. ఒకవేళ నోటిఫైడ్ ఏరియాలో ఇండస్ట్రీ ఉంటే ఆ ఏరియాను విలీనం చేస్తే ఆ ఏరియా ఓటర్లను ఈ ఏరియాలో కలిపితే ఒక కౌన్సిలర్ పరిధిలో మూలమూలకు అంటే దూర దూర ప్రాంతాలలో ఓటర్లు కలిసే పరిస్థితి ఉంది. ఎన్నికయినా కౌన్సిలర్స్‌కి, ప్రజలకు కష్టమవుతుంది. దీనిని గమనించవలసిన అవసరం ఉంది. ఈ వార్డ్సు విభజించినప్పుడు ఓటర్లను జాగ్రత్తగా దృష్టిలో పెట్టుకొని చేయవలసిన అవసరం ఉంది. థర్డ్‌గ్రేడ్ మునిసిపాలిటీలలో ఆనాడు ఉన్న పంచాయతీరాజ్ సిస్టం ప్రకారం 1981కి ముందు అంజయ్యగారు ఉన్నప్పుడు పంచాయతీరాజ్‌లో జీతభత్యాలకుగానీ, గ్రామపంచాయితీలలో జీతభత్యాలకుగానీ - వాటికొచ్చే ఆదాయంలోంచి చెల్లించేవారు. దానివల్ల స్వీపర్‌ని పెట్టుకునే పరిస్థితి లేకుండినది. ఈ థర్డ్ గ్రేడ్ మునిసిపాలిటీలలో వారి ఆదాయం అంతా జీతభత్యాలకు పోతుంది. కాబట్టి ప్రభుత్వ ట్రెజరీ నుండి జీతభత్యాలు చెల్లించవలసినదిగా యాక్టులో చేయాలి. అలా కానట్లయితే థర్డ్ గ్రేడ్ మునిసిపాలిటీలలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగవు, ప్రజలు మునిసిపాలిటీలమీద ఆగ్రహిస్తారు. మున్సిపాలిటీలలో అంతా జీతభత్యాలకే పోతుంది. టాక్సు వసూలయినది అంతా ఆ రూపేణాపోతే ఇక అభివృద్ధి కార్యక్రమాలు ఎలా జరుగుతాయని అంటున్నారు. కాబట్టి

ఫస్ట్, సెకెండ్ అండ్ థర్డ్ గ్రేడ్ మునిసిపాలిటీ సిబ్బంది జీతభత్యాలు ప్రభుత్వం భరించవలసినదిగా మనవిచేస్తున్నాను· నా నియోజకవర్గమయిన కాగజ్‌నగర్‌లో వాటర్ సప్లయికి మునిసిపాలిటీలో ఒక కోటి ఇరవై లక్షల రూపాయలు మంజూరు చేసుకొని ఆ పథకం చేపట్టడం జరిగింది· ఈరోజు అంతకన్నా పెద్ద ప్రాంతమయిన సిర్‌పూర్ పేపర్ మిల్లు, సర్‌సిల్క్ ఏరియా కూడా ఈ మునిసిపల్ ప్రాంతంలో విలీనం చేసినప్పుడు రివైజ్డ్ ఎస్టిమేట్ వేసినప్పుడు రు· 3 కోట్లకుపైన. అయింది· ఆ వాటర్ సప్లయి స్కీమ్ అసంతృప్తిగా అయింది· దానికి రివైజ్డ్ ఎస్టిమేట్ రు· 2కోట్లు కావాలి· అటువంటి పరిస్థితిలో నోటిఫైడ్ ఏరియాని కలిపిన ప్రాంతానికి ప్రత్యేకమయినే గుర్తింపు ఇచ్చారు· రివైజ్డ్ ఎస్టిమేట్ ప్రకారం అదనంగా రు· 2 కోట్లు వేయాలని మనవిచేస్తూ ముగిస్తున్నాను·

శ్రీ ఎస్· వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు):– అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లులో ప్రవేశపెట్టే విషయాలలో వార్డ్ రిజర్వేషన్‌లో ఏ రూపంలో ఎస్·సి· ఎస్·టి· బి·సి· రిజర్వేషన్, మునిసిపల్ ఛైర్మన్‌కిగాని, వార్డ్ కౌన్సిలర్స్‌కిగాని ఏ ప్రాతిపదిక అనేది బిల్లులో తెలియచేయలేదు· ఇక ఓటర్ల విభజనకు వస్తే ఒక వార్డ్‌కి 3,500 నుండి
9·50 4,000 వరకూ ఉండే అవకాశం ఉంది· ఇప్పుడు మునిసిపాలిటీలకు వారు తాత్కాలికంగా
ఉ· చేయాలనుకుకొన్న విధానంలో ఒక వార్డ్ ఓటర్స్ ఒక వార్డ్ కౌన్సిలర్స్‌కి దాదాపు 800 నుండి 1000 ఓట్ల తేడా ఉండే విధంగా మునిసిపాలిటీలలో వార్డ్ విభజన చేయాలని అనుకొంటున్నారు· ఒకరికేమో 3500, ఇంకొకరికి 4500 ఉండడం మంచిది కాదు· వంద, రెండు వందల తేడాతో ఉండడం అన్నది ఒక వార్డు నుండి రెండవ వార్డ్‌కి మంచిదిగా ఉంటుంది· ఈ విషయంగా ఏ పద్ధతి ప్రకారం ఈ వార్డ్ విభజన చేస్తూ ఓటర్స్, కౌన్సిలర్స్‌కి ఉండే విధానం అన్నది ఖచ్చితంగా ఈ బిల్లులో మంత్రిగారు తెలియజేయలేదు· అలాగే ఎస్·సి· ఎస్·టి· బి·సి· వార్డులను ఏ ప్రాంతాలలో ఎట్లా విభజించారనేది తెలియడం లేదు· అసలు రిజర్వేషన్ ఎట్లా తీసుకొంటారు? ఛైర్మన్‌లు, కౌన్సిలర్స్, మేయర్స్ ఎన్నికలు అయిన తరువాత మనం ప్రజల దగ్గరకు పోయినప్పుడు ఏ ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారన్ అడిగే పరిస్థితి ఉంది· ఇలాంటి పరిస్థితులలో ఏ విధంగా ఆర్థిక పరిపుష్టం, మునిసిపాలిటీలకు కల్పిస్తారో ఈ బిల్లులో చెప్పలేదు· మా ప్రొద్దుటూరు మునిసిపాలిటీకి వచ్చే ఆదాయం కేవలం జీతభత్యాలకు సరిపోయే పరిస్థితిలో ఉంది· రేపు ఎన్నికలు జరిగితే కౌన్సిలర్స్, ఛైర్మన్‌లు, ఏర్పడిన తరువాత ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మనం చేయడానికి అవకాశం ఉందో అలాంటి ఆర్థిక పరిపుష్టం ఏర్పాటు చేయాలి· అది లేనప్పుడు ఎన్నికలు పెట్టుకొని, పదవులు సంపాదించుకొని కౌన్సిలర్స్, ఛైర్మన్‌లు అయినంత మాత్రాన ప్రయోజనం లేదు· ఆర్థిక పరిపుష్టం లేని పరిస్థితిలో మునిసిపాలిటీలకు ఎన్నికలు జరపకుండా ఏ విధంగా అభివృద్ధి చేస్తామని ఆలోచించాల్సిన పరిస్థితి ఉంది· ఈ రోజు ఛైర్మన్‌లు కానీ, మేయర్లుకాని, మన మందరంకాని ప్రజలు కట్టే పన్నులతో ఇక్కడకు వచ్చి ఉంటున్నాం· అటువంటి ప్రజలకు ఏమి మేలు చేయాలని ఆలోచించాలి· ఈ మునిసిపాలిటీలక్కు ఏ రకంగా ఆదాయం వస్తుందో

మంత్రిగారు తెల్లియజేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. అంజనేయులు (ఎల్లారెడ్డి):- అధ్యక్షా, ఈ శాసనసభ ముందు పెట్టిన ఈ రెండు బిల్లులు మంత్రి గారి ఆదుర్దాను, ఎన్నికల పట్ల ఉన్న ఉత్సాహాన్ని ప్రకటిస్తున్నవి. ఈ బిల్లులో ప్రజాస్వామ్యం, స్వపరిపాలన అని మనము ఎన్ని మాటలు చెప్పుకొన్నాం వాటిని పరిపుష్టం, చేసుకోవడానికి తగినటువంటి క్లాజ్‌లు లేవని అభిప్రాయ పడుతున్నాను. ఉన్న క్లాజ్‌లు బాగానే ఉన్నాయి. ఎన్నికలు జరుపుకోవచ్చు. జరుపుకొన్న తరువాత ప్రజాస్వామ్యం Not only in form, it should also be in content అని ఆలోచిస్తే మేయర్‌కి అధికారాలు లేకుండా కేవలం అలంకార ప్రాయంగా ఉన్నప్పుడు దాని వల్ల ప్రయోజనం ఉంటుందని అనుకోవడం లేదు. దానిని కోదండరెడ్డిగారు చెపుతున్నారు. ఒక వాదన చేస్తున్నారు. డైరెక్ట్ ఎలక్షన్స్ వద్దని. డెరెక్ట్ ఎలక్షన్స్ వద్దని చెప్పేటటువంటి వారు ఎందుకు చెపుతున్నారంటే కేవలం అధికారాలు లేవని. నేను చెప్పేదేమంటే డైరెక్ట్ ఎలక్షన్స్ ప్రజాస్వామ్యాన్ని విస్తరించడానికి ఉపయోగ పడతాయి. అదే సమయంలో అధికారాలు కావాలని చెప్పవచ్చు. ప్రజాస్వామ్యం పట్ల మరింత విశ్వాసం కలిగినటువంటి తెలుగుదేశం ప్రభుత్వం ఈ స్వపరిపాలన దీనికి ఒక అర్థవంతముగా, ప్రయోజనకరంగా ఉండాలి. ఈ ఎలక్టెడ్ బాడీసికి మేయర్‌తో సహా అందరికీ ఎక్కువ అధికారాలు వచ్చేటట్లు వచ్చే సెషన్‌లో అయినా చేయాలి. అందుకని డైరెక్ట్ ఎలక్షన్స్‌ని నేను ఆమోదిస్తున్నాను. అయితే ఇక్కడ ఒక కన్ఫ్యూజన్ ఉంది. వార్డ్సుకి సంబంధించిన సంఖ్య పెంచుకోకూడదని అంటున్నారు. హద్దులు ఇవే అంటున్నారు. కానీ, ఏరియాలను కలుపుతున్నారు. విశాఖపట్టణం కార్పొరేషనులోకి 70 వేల ఓటర్లను విలీనం చేశారు. ఈ 70 వేల మందిని రెండు డివిజన్‌లలోకి విలీనం చేయమన్నారు. అంటే ఒక డివిజన్‌లో సుమారు 50 వేల ఓటర్ల నుంచి 55 వేల వరకు వస్తారు అతి తక్కువ ఉన్న ఒక డివిజన్‌లో 8 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక డివిజన్‌లో 8 వేల మంది ఓటర్లు మరొక డివిజన్‌లో 55 వేల మంది ఓటర్లు ఉండడం అనేది I don't think it is reasonable and rational. దీనిని ఏ విధంగా పరిష్కరించి డి లిమిటేషన్ చేస్తారు, లేకపోతే వార్డ్సుగా విభజింముతారో ఆలోచించండి. ఒక చోట 8 వేల ఓటర్లు ఒక డివిజన్‌గా, 55 వేల ఓటర్లు మరొక డివిజన్‌గా చేయడం ప్రిన్సిపుల్ ఆఫ్ నేచురల్ జస్టిస్‌కి వ్యతిరేకంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ రోజు అనేక మునిసిపాలిటీలను ప్రకటిస్తున్నాం. గాజువాక మునిసిపాలిటీ అని చెప్పారు. దాని యొక్క ఆర్థిక వనరులు ఏమిటో తెలియవు. ఆ మునిసిపాలిటీ పరిధిలో ఉన్న పెద్ద పెద్ద పరిశ్రమలు, స్టీల్ ప్లాంటు, బి.హెచ్.పి. జింక్ పరిశ్రమలు ఉన్నాయి. వారు ఇంతవరకు సక్రమమైన రీతిలో పన్నులు కట్టడం లేదు. ఆదాయాలు ఏమిటో, రాబడులు ఏమిటో ఆలోచించకుండా ఫైనాన్షియల్‌గా పరిపుష్టం చేయకుండా స్థానిక సంస్థలకు ఏదో ఎన్నికలు జరిపినంత మాత్రన, కమిటీలు ఎన్నిక చేసినంత మాత్రన ప్రజాస్వామ్యం పరిఢవిల్లదని తెలియజేస్తున్నాను. ఈ ఎన్నికలను

అర్ధవంతంగా, ప్రయోజనకరంగా నిర్వహించాలనుకొంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మొత్తం వస్తున్న ఆదాయాలు సక్రమంగా ఏ విధంగా పంపిణీ జరగాలని కోరుకొంటున్నామో అదే విధంగా కార్పోరేషన్స్‌కి, మునిసిపాలిటీలకి, రాష్ట్ర ప్రభుత్వం మధ్య వనరుల విభజన జరగాలని అదే విధంగా, ఆదాయం ఉన్నప్పుడు ప్రయోజనకరంగా పనిచేస్తామని మనవిచేస్తున్నాను. మొత్తం మీద స్థూలంగా ఈ బిల్లులో ఉన్న అంశాలను బలపరుస్తూ, ఒక ప్రిన్సిపల్ ప్రకారంగా వార్డ్స విభజనకు తగినటువంటి పరిష్కారాన్ని తగినటువంటి హామీని ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగాం):– అధ్యక్షా, ఈ బిల్లుని బలపరుస్తున్నాను. కానీ ఒక క్లారిఫికేషన్ కావాలి. మూడవ గ్రేడ్ మునిసిపాలిటీలన్నింటిని నగర పంచాయితీలుగా మారుస్తామని దీంట్లో చెప్పారు. మనం అప్ గ్రేడ్ చేయాల్సినటువంటి మునిసిపాలిటీలు కొన్ని ఉన్నాయి. అందుకు ఆర్థిక వనరులు సమకూర్చుకోవడం లేదు. ఇందులో కొన్ని గత ప్రభుత్వాలు అవలంభించిన పద్ధతులు ఉన్నాయి. ఒక నియోజకవర్గం రివిజన్ చేస్తున్నప్పుడు రివిజన్ ఆఫీసర్స్ అశాస్త్రీయమైన పద్ధతిని అవలంభించి ఆ మునిసిపాలిటీలో ఉన్న ఇంటి యాజమానులు ఇంటి పన్ను కట్టకుండా ఉన్న పద్ధతిని అప్పుడు వారు ప్రవేశ పెట్టడం వల్ల రాష్ట్ర వ్యాప్తముగా ఆందోళన జరిగిన విషయం తెలుగుదేశం ప్రభుత్వానికి తెలుసు. అవి ఆ మునిసిపాలిటీకి నిధుల కొరత తక్కువగా ఉండడం వల్ల 1991వ సంవత్సరం ఆధారంగా చేసుకొని మూడవ గ్రేడ్ మునిసిపాలిటీలను నగర పంచాయితీగా మారుస్తామని దాంట్లో చెప్పడం జరిగింది. నగర పంచాయితీలుగా మార్చడం వల్ల ప్రభుత్వానికి ఏ విధంగానైనా ఆదాయం తగ్గుతోందా? లేకపోతే ఏ విధంగా ఉండాలి అని, ఆ నగర పంచాయతీలను ప్రభుత్వం ఏ విధంగా ఆదుకొంటుంది అని చెప్పవలసిన అవసరం ఉంది. ఒక సక్రమమైన పద్ధతిలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా రివిజను చేయిస్తే ఆ మునిసిపాలిటీ యొక్క ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఆవిధంగా కొంత బాగుపడే పరిస్థితి ఉంది. ఎక్కువగా మునిసిపాలిటీలు దెబ్బ తిన్నప్పటికి, నా నియోజకవర్గంలో జనగాంలో మునిసిపాలిటీని చూసినట్లతే 1991లో ఆనాడు ఉన్నటువంటి రివిజన్ అధికారి చేసిన తప్పుల వలన, లోక్ అదాలత్‌కి వెళ్ళి పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగింది. తరువాత ఆదాయం క్రమేణా పెరుగుతూ ఈనాడు 54 లక్షలు అయింది. అటువంటి మునిసిపాలిటీలను నగర పంచాయితీలుగా మారుస్తారా? అది గౌరవ మంత్రిగారు
10.00 చెప్పవలసిన అవసరం ఉంది. అయితే నగర పంచాయితీలకూ, మునిసిపాలిటీలకు వున్న తేడా, మునిసిపాలిటీలకు ప్రభుత్వం వైపు నుంచి యిస్తున్న గ్రాంటు ఇప్పుడు తగ్గించారా? లేకపోతే ఇవ్వదలచుకోలేదా అన్నదానిని స్పష్టంగా చెప్పండి. అది చాలా ఉపయోగకరంగా వుంటుంది. గౌరవ మంత్రిగారిని దీనికి సంబంధించి క్లారిఫికేషన్ యివ్వవలసిందిగా కోరు తున్నాను.

శ్రీ డి. విజయరామారావు (గజ్వేల్):– అధ్యక్షా, 1995 పురపాలక శాసనమును ప్రభుత్వం ఈ రోజున ప్రవేశపెట్టింది. ఇది చాలా హర్షించదగిన విషయం. ముఖ్యంగా 3

గ్రేడ్ మునిసిపాలిటీలు ఉన్నాయి. హైదరాబాద్ నగరం చుట్టూ, 9 మునిసిపాలిటీలు ఉన్నాయి. ఆ తొమ్మిదింటిని కూడా ఈ బిల్లుద్వారా మహానగరంలో కలిపేందుకు అవకాశం వుంది. ఇక్కడ ఈ 9 మునిసిపాలిటీలు, 3 గ్రేడ్ల హైదరాబాదు నగర శివారు ప్రాంతాలలో వున్నాయి. గత 15, 20 సంవత్సరాలలో ఎన్నో పారిశ్రామిక వాడలు వచ్చాయి. ఈ పారిశ్రామిక వాడల చుట్టూ అనేక కార్మిక వాడలు కూడా వచ్చాయి. వాటిలో మొదటి. నుండి ప్రాథమిక వసతులను కల్పించలేని పరిస్థితులు వున్నాయి. ఈ పారిశ్రామిక వాడలు ముఖ్యంగా భూగర్భ జల కాలుష్యంతో నిండి వున్నాయి. ఈ పొల్యూషన్ ద్వారా ఎక్కడ బావి త్రవ్వినా, ఎక్కడ బోర్ వెల్ వేసినా కలుషితమైన నీరే తప్ప మంచి నీరు రావడం లేదు. అందుకని 4 మునిసిపాలిటీలలోనూ ప్రతి ఒక్కటి కూడా మాకు రక్షిత మంచినీటి వసతి కల్పించడని, మంజీరా నీటిని సరఫరాచేయమని ప్రభుత్వాలను 1983 నుంచి అడుగుతూనే వున్నాయి. మధ్యలో కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం వున్నప్పుడు కూడా ఆయా మునిసిపాలిటీల ప్రజలు ప్రభుత్వాలకు విన్నపాలు చేసుకుంటూనే వచ్చారు. అయినప్పటికీ కూడా మంచినీరు వసతే వారికి దొరకలేదు. అయితే ఈ సమగ్రమైన బిల్లు ద్వారా రేపు ఈ మహానగరం ఏర్పాటయిన తరువాత ఈ 3 మునిసిపాలిటీలకు ఆయా ప్రాంతాలలోని ప్రజలకు అన్ని సదుపాయలు కల్పించేందుకు వీలుంటుంది. ముఖ్యంగా మంచినీరు, డ్రైనేజ్, విద్యుచ్ఛక్తి యిచ్చేందుకు అవకాశాలు ఎక్కువున్నాయి. తరువాత యిది ప్రత్యక్ష ఎన్నికకు దోహదం చేస్తుంది. కాంగ్రెసు పార్టీ గౌరవ సభ్యులు ప్రత్యక్షంగా మేయర్‌ను ఎన్నుకుంటే రాజకీయ సమస్యలు వుంటాయంటున్నారు. అయితే అలాంటివేమి వుండవు. 5 సంవత్సరాలలో తమ పదవీ కాలంలో నిర్భయంగా, నిర్భీతిగా వుంటారు. ఇండైరెక్టుగా ప్రతి సంవత్సరం మేయర్ ఎన్నికైన తరువాత ఆరు నెలలపాటు యిక్కడి పరిస్థితులను తెలుసుకునేందుకు సరిపోతుంది. తరువాత ఆరు నెలలు కాలపరిమితి వారి కార్యక్రమాలు సాగించడానికి చాలడంలేదు. అసలాయనకు సగం కాలం సభలు, సమావేశాలు జరుపడానికి, మిగతా సగం సన్మానాలకు సరిపోతే మిగిలేదేముంది? ఈలోపు కాలపరిమితి వెళ్ళిపోవడం, మళ్ళీ కొత్త మేయర్ రావడంజరుగుతోంది. అందువల్ల మేయరు తన నగర, పట్టణ సమస్యలను పరిష్కరించే వ్యవధిలేకుండా పోతోంది. తన మేధాశక్తిని చాటుకోలేకపోతున్నాడు. కనుక ఈ ప్రత్యక్ష ఎన్నిక చాలా అభినందించ తగిన పద్ధతి. తమ ద్వారా వారికి నా అభినందనలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- అధ్యక్షా, ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను. ఈ ప్రత్యక్ష ఎన్నికలు చాలా అవసరం. మరి గౌరవనీయులు కోదండరెడ్డిగారు దీని వల్ల పరిపాలన సక్రమంగా చేయలేరని ఎందుకు చెప్పారో కానీ, పరోక్షంగా ఎన్నుకోబడిన వారు ఊరికే సీటు చూసుకునే పని తప్ప మరొటి వుండదు. కాంగ్రెసు వారదెందుకు చేశారంటే ఎప్పుడైనా మార్చుకోవచ్చు. ఈ పార్టీ మారే పద్ధతిలో రెండర్థాలున్నాయి. ఏపార్టీ వచ్చినా, అసలక్కడ పార్టీ అన్నది లేకపోతే 'ఏ దొడ్లో కట్టినా, మా దొడ్లో ఈనమన్న 'సామెతలా వుంటుంది. అలాగే ఈ పార్టీ వద్దన్న పద్ధతి.

ఎవరిద్వారా గెలిచినా అతను ఇండిపెండెంటు కనుక మాదాంట్లో కలుపుకోవచ్చన్న పద్ధతి, పేర్లు మారవచ్చు. ఛైర్మన్ మారవచ్చు అన్న విధానం యిది. ఇక మూడవ విషయం బొంబాయి మునిసిపాలిటీలో యిలా వుందన్నారు. అక్కడ టాటావారు కరెంటు వుత్పత్తి చేస్తే, దానిని అమ్ముకోవడం ద్వారా 5 కోట్ల రూపాయలు లాభం వస్తున్నది. మరి కోదండరెడ్డిగారు గ్రహించినట్లు లేదు. ఎందుకంటే 47 సంవత్సరాల క్రితం స్వాతంత్ర్యం వస్తే, ఆ 47 సంవత్సరాలలో 7 సంవత్సరాలు మాత్రమే టి.డి.పి. ప్రభుత్వం పాలించింది. మిగతా 40 సంవత్సరాలు కాంగ్రెసు వుంది. ఆ సంగతి ఆయన మరచిపోతున్నారు. మరి 40 సంవత్సరాలలో అభివృద్ధి చేస్తే ఎవరూ వారిని అటంకపరచ లేదు. అందుకు ప్రధాన బాధ్యత వారి మీద వుంటుంది. దానిని మీరు గ్రహించి సరైన సూచనలు చేస్తే మేము తప్పని సరిగా దానిని బలపరుస్తాము. నేను అధికార పక్షం వైపు మాట్లాడడం లేదు. మీ 40 సంవత్సరాల పాలనాలో మీకు కూడా భాగస్వామ్యం వుంది కనుక మీరు ప్రధాన బాధ్యత వహించవలసి వుంటుంది. మరో విషయం ప్రస్తుతం ఏ మునిసిపాలిటీ కూడా మంచినీటి సౌకర్యం మొత్తం జనానికి కల్పించే పరిస్థితిలో లేదు. జనాభాలో నాలుగింట మూడువంతులు జనానికి నీరు అందడంలేదు. పేద బలహీన వర్గాల కాలనీలు పెరుగుతూ వున్న ప్రాంతాలకు మంచినీళ్లు లేవు. వాళ్లు చాలా అవస్థలు పడుతున్నారు. అందుకే మంత్రిగారికి నాదొక సూచన. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని హైదరాబాదు పట్టణానికి వున్నట్లుగా నిధులు ఏర్పాటు చేసి దాని ద్వారా రక్షిత మంచి నీటి పథకాలు ఏర్పాటుచేసి వాటిని పూర్తి చేయడం ద్వారా అందరికీ మంచినీటిని యిచ్చి. పన్నులు కూడా డైరెక్టుగా వసూలు చేసుకోండి. అప్పుడు ఎక్కువ ప్రయోజనం వుంటుంది. ప్రత్యక్ష ఎన్నికలు మీరు పెట్టండి. అయితే అందులో అవకతవకలు జరుగకుండా, దొంగ ఓట్లు పడకుండా ఐడెంటిటీ కార్డులు పెడితే బాగుంటుంది. ఎందుకంటే పట్టణాలలో ఒకరినొకరు గుర్తించడం చాలా కష్టం. అందువల్ల దొంగ ఓట్లు ఎక్కువ పడవచ్చు. కనుక ఐడెంటిటీ కార్డుల పద్ధతి ఉండాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో సుమారుగా 9 లక్షల జనాభాకు సంబంధించిన 9 మునిసిపాలిటీలు మెగా సిటీలో కలిపేందుకు ముందు కొన్ని అడ్మినిస్ట్రేటివ్ సమస్యలు రాకుండా చూసుకోవలసిన అవసరం మాకు వుంది. ఈ విషయమ్మై ఆలోచించవలసి వుంటుంది. ఈ 9 మునిసిపాలిటీలు సిక్సు పాయింట్ ఫార్ములాకు సంబంధించి హైదరాబాదులో మన మెగా సిటీలో...

(అంతరాయం)

మినిస్టరు ప్రభుత్వంలో పార్టని తెలుసు. స్పీకరుగారు నాకు అవకాశం యిచ్చారు. మంత్రిగారు మాట్లాడవచ్చు అవసరం అనుకుంటే రూల్స్ రెఫర్ చేసి చెపుతాము. అనవసరంగా మీరు అభ్యంతరం చెప్పడం మంచిది కాదు. కోదండరెడ్డిగారు మాట్లాడుతూ

ఇంద్రారెడ్డిగారు రంగారెడ్డి జిల్లాకు చెందిన వార్కైనా వారికి పట్టింపు లేదు అన్నారు. ఆ అంశంలో నా పేరును మెన్షన్ చేయడం వల్ల నేను మాట్లాడుతున్నాను. రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన మునిసిపాలటీలకు మెగాసిటీలో భాగస్వామ్యం యిస్తున్న సందర్భంలో కొన్ని పద్ధతులను ప్రభుత్వం ఆలోచించింది. హైదారాబాదుకు సంబంధించనటువంటి సిక్స్ 10-10 పాయింటు ఫార్ములాను క్షుణ్ణంగా పరిశీలించవలసిన అంశాన్ని గురించి నేను సభలో ఉ. మాట్లాడడం తప్పేమీలేదు. ఇప్పుడు ఉన్నటువంటి మెగాసిటీలో 9 మునిసిపాలిటీలను భాగస్వామ్యం చేసే ముందుగా, వాటిజనాభా తాలూకు 9 లక్షల పాపులేషన్ గురించి అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన బ్లాక్స్ గురించి ఈయాక్ట్‌ను ఫైనలైజేషన్ చేసే ముందు క్షుణంగా పరిశీలించవలసివుంది. కారణం ఇది ప్రజాపరిపాలనకు సంబంధించిన ఇష్యూ గనుక, అదేవిధంగా బ్లాక్స్‌ను కూడా ఆలోచించవలసిన అవసరం ఉందని మీద్వారా గౌరవనీయు మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి:- అధ్యక్షా, చర్చలో పాల్గొన్నటువంటి గౌరవనీయులైన శ్రీ కోదండరెడ్డిగారు, శ్రీ నరసింహారెడ్డిగారు, శ్రీ సుబ్బరాజుగారు, శ్రీ బద్దం బాల్‌రెడ్డి గారు, శ్రీ అసదొద్దీన్ ఓవైసీగారు, శ్రీ అమానూల్లాఖాన్‌గారు, శ్రీ కృష్ణయాదవ్‌గారు, శ్రీ పురుషోత్తమరావుగారు, శ్రీ వరదరాజులరెడ్డిగారు, శ్రీ రాజిరెడ్డిగారు, శ్రీ విజయ రామారావుగారు, శ్రీ ఎన్. రాఘవరెడ్డిగారు, శ్రీ పి. ఇంద్రారెడ్డిగారు వీరంతా ఇచ్చినటువంటి సలహాలు అన్నీ నోటుచేసుకోవడం జరిగింది. ముఖ్యంగా చాలా వరకు అందరూ కూడా 3, 4 క్వశ్చన్స్ వేయడం జరిగింది. ముఖ్యంగా మున్సిపల్ కార్పొరేషన్‌కు త్వరలోనే ఎన్నికలు పెడతామని ఈ సభాముఖంగా మనవిచేస్తున్నాను. రాజకీయ దురుద్దేశ్యంతో ఎన్నికలు పెట్టడంలేదని అపవాదు మీరు చేస్తున్నారు. అది ఏమాత్రంకాదని, వీలైనంత త్వరలో హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషనుకు ఎన్నికలు పెడతామని మీద్వారా గౌరవనీయులైన సభ్యులకు తెలియజేస్తున్నాను. నలుగురు, ఐదుగురు గౌరవ సభ్యులు ఇదే పాయింటును రైజ్ చేశారు. ముఖ్యంగా ఎన్నికలు పెట్టకపోవడానికి కారణం ఏమిటంటే 913 కోట్ల రూపాయలు మెగాసిటీ ప్రాజెక్ట్సుకొరకు శాంక్షన్ వేయడం జరిగింది. 9 మున్సిపాలిటీలు, 4 పంచాయితీలను అందులో కలపడానికి మంచి అవకాశం వచ్చింది. మరి కావలసినటువంటి డ్రింకింగు వాటరు స్కీమ్స్ కాని రోడ్లుగాని, డ్రైనేజ్ కాని కమర్షియల్ బిల్డింగ్స్ కాని ఏమైనా కాని ఒక మంచి వాతావరణం సృష్టించాలనే ఉద్దేశ్యంతో 9 మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్‌లో కలుపుతున్నాము కాని వేరే ఉద్దేశ్యం లేదని, రాజకీయ ఉద్దేశ్యం అంతకూ లేదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. 4 పంచాయతీలు కూడా కలుస్తాయని చెప్పాము. దీనికి కారణం ఏమిటంటే జంటనగరాలకు అవి దగ్గరగా ఉన్నాయి. దూరంగాలేవు. అక్కడ ఉన్న ప్రజానీకానికి సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో కలుపుతామని మనవిచేస్తున్నాను. మీరు అడిగినట్లుగా వెంటనే ఎలక్షన్స్ పెట్ట వచ్చు కాని 9 మున్సిపాలిటీలు కలిపిన తరువాత వారికి వచ్చే చట్టపరమైన ఇబ్బందులుగాని

అబ్జక్షన్స్‌గాని ఏమైనవుండవచ్చు వాటన్నిటిని తెలుసుకొన్న తరువాత ఎన్నికలు పెడితే బాగుంటుందనే తలంపు వుందని ఈ సభాముఖంగా తెలియచేస్తున్నాను. బి.సి. రిజర్వేషన్స్ గురించి గతంలో చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఆర్థిక సంస్థ సహకారంతో బి.సి.ల జనాభా లెక్కలు తీయడం జరిగింది. పాపులేషన్ గ్రోత్‌రేటును 1-3-1991 నాటికి ప్రాజెక్టు చేయాలనే తలంపుమాకుంది అంతకంటే మాదగ్గర లెక్కలు కూడా లేవు. మీకు తెలుసు. వీలైనంతవరకు బి.సి.లకు న్యాయంచేయాలనే తప్ప వేరే ఉద్దేశ్యంలేదని చిత్త శుద్ధితో ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను. వీలైనంతవరకు లెక్కలు తెప్పించి గ్రోత్‌రేటును 1991 సెన్సెస్ నాటికి ప్రాజక్టు వేయమని అధికారులను ఆదేశించాము, ఎక్కడాకూడా అన్యాయం జరగదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. అదే విధంగా శ్రీ వరదరాజులురెడ్డిగారు ఫండ్సు పొజిషన్ గురించి అడగడం జరిగింది. తప్పకుండా రేపు బడ్జెటు సెషన్ వచ్చేలోపల వీలైనంతవరకు మున్సిపాలిటీల ఫండ్సుగురించి తప్పకుండా ఆలోచిస్తామని చెప్పి ఈ సభాముఖంగా మనవిచేస్తున్నాను. మిత్రులు ఓవైసీ, మిగతా పెద్దలు ఓటర్సులిస్టు సరిగా జరగడంలేదని, ఓటర్ల లిస్టులు చాలా పొరపాటుగా ఉన్నాయని కొన్ని వార్డులలో ఓటర్లను ఎక్కువగా వ్రాసినారని కొన్ని వార్డులలో తక్కువగా వ్రాసినారని చెప్పడం జరిగింది. వెంటనే అధికారులను ఆదేశించి ఎంక్వైరీ చేయిస్తామని చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను. డైరక్టు ఎన్నికలు గురించి శ్రీ కోదండరెడ్డిగారు అడిగారు. ప్రజాస్వామిక దేశంలో డైరక్టు ఎన్నికలు సరిగా ఉంటాయని, అందరిని ఇన్‌వాల్వు చేయడానికి అవకాశం ఉంటుందనేది అందరికీ తెలుసు. మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇన్‌డైరక్టు ఎలక్షన్సు పెట్టినప్పుడు నోకాన్ఫిడెన్సు మోషన్ పెట్టడానికి పవర్సు లేకపోవడం 3 నెలలోనే దిగిపోవడం మళ్లీ ఎన్నికలు జరగడం ఇలా అనేక విపరీతమైన పరిస్థితులు జరుగుతున్నాయి. కాబట్టి రాజకీయ సిద్ధాంతాలు, కాని ఎవరైనా కాని డైరక్టు ఎలక్షన్సు అడుగుతున్నారు. ఆ విధంగానే డైరక్టు ఎన్నికలు పెట్టాలని ప్రభుత్వానికి ఉందని మీద్వారా మనవిచేస్తున్నాను. ఇక రాఘవరెడ్డిగారు మంచినీటి సరఫరా గురించి చెప్పడం జరిగింది. సమగ్రమైనటువంటి మంచినీటి పథకాన్ని ఆలోచిస్తున్నాము. రేపు బడ్జెటు సెషన్‌లో దానికి సమగ్రమైన వివరణ ఇస్తామనిచెప్పి సభాముఖంగా తెలియచేస్తున్నాను. వార్డుల, డివిజన్సు గురించి కొంతమంది చెప్పారు, అవి అన్నీ కూడా మేము ఆలోచిస్తున్నాము. 3 నెలలోపల ఎన్నికలు పెట్టాలని స్టేటు ఎలక్షన్ కమీషన్ ఆదేశాలు ఉన్నాయి. ఏప్రియల్ లోపల ఎలక్షన్సు పెట్టాలంటే వార్డుల డివిజన్ చేయడం చాలా కష్టంగా ఉంటుంది.

(Interruptions)

Mr. Speaker:- Let him complete. Please resume your seats. Anjaneyulugaru, Please resume your seat.

శ్రీ వి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, విశాఖపట్నంలో ఒక లక్ష ఓటర్లు అదనంగా చేరారు. చివరి రెండు వార్డులలో ఒక్కొక్క కార్పొరేటరుకు 50 వేలు అవుతారు. మామూలుగా అయితే 10 వేలు, 15 వేలు ఓటర్లు ఉంటారు. మీరు ఇవి అన్నీ పరిశీలనచేసి అన్ని వార్డులలోకి వాళ్లను సర్దుబాటు చేయాలి. ఇది ఇరెగ్యులర్‌గా ఉందని మనవిచేస్తూ, దీనిని పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:- అధ్యక్షా, అది పరిశీలన చేస్తాము. నగర పంచాయితీకి క్రైటేరియా అడిగారు. నగర పంచాయితీకి జనం 25 వేలు నుంచి 40 వేలు ఉండాలి, జనసాంద్రత ఒక కిలోమీటరుకు 1000 మంది, ఆపైన, ఆదాయం సంవత్సరానికి 4 లక్షల రూపాయలు ఆపైన, వ్యవసాయేతర ఉపాధి 50 శాతం ఆపైన ఉండాలి. దానిని నగర పంచాయతీ యొక్క క్రైటేరియాగా తీసుకున్నాము. కొందరు థర్డ్‌గ్రేడ్ మున్సిపాలిటీల గురించి చెప్పారు. ఈ క్రైటేరియాలోకి ఏ మున్సిపాలిటీలు వస్తాయో ఆ థర్డ్ గ్రేడు మున్సిపాలిటీల నుండి నగరపాలిక పంచాయతీలను ఏర్పాటు చేయాలన్నది ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యమని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. మైనారిటీస్ రిజర్వేషన్ విషయంలో మున్సిపాలిటీలో ఒక నామినేషన్, మున్సిపల్ కార్పొరేషన్‌లో రెండు రిజర్వేషన్లు వుండాలని అన్నారు. ఇది ఆల్‌రెడీ చట్టంలో ఉంది. ఏది ఏమైనప్పటికీ త్వరలో ఎన్నికలు జరపాలనే ఉద్దేశ్యంలో బిల్లు తేవడం జరిగింది తప్ప దీంట్లో వేరే దురుద్దేశ్యం, ఏ రాజకీయ ఉద్దేశ్యం లేదు. దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని అన్ని పక్షాల నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. లింగప్ప:- అధ్యక్షా, మునిసిపల్ పరిపాలనా శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాము. ముఖ్యంగా మున్సిపల్ ఏరియాలో ఎక్కడైతే శ్లేవ్ కార్మికులు ఉద్యోగ రీత్యాస్థిరంగా వుంటున్నారోఅటువంటి వారిపైన వృత్తి పన్ను వేశారు.

మిస్టర్ స్పీకర్:- బిల్లులో క్లాజుకు సంబంధించిన దాని మీద క్లారిఫికేషన్సు అడగండి. మిగతా జనరల్ ఇష్యూ వద్దు. I am not allowing you. Only for clarifications I will allow you. Otherwise, please take your seat.

శ్రీ జి. లింగప్ప:- గతములో వున్న ప్రభుత్వము, మునిసిపల్ టాక్స్ కట్టుకొన్న సమయంలో లేటయినట్లయితే వడ్డీ వసూలు చేస్తున్నారు. అక్కడున్న ప్రజానీకం ఈ విధంగా లేటుగా కట్టేదానిపై రు. 2 లు వడ్డీ కడుతున్నారనే అపవాదువుంది. దాన్ని తొలగించడానికి ప్రయత్నము చేస్తారా? యింకొకటి పబ్లిక్ హెల్త్....

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. భరతసింహారెడ్డి:- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోదండరెడ్డిగారు స్త్రీలకు ఉదయితే...

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ డి.కె. భరతసింహారెడ్డి (గద్వాల్):- వారు స్త్రీల రిజర్వేషన్ గురించి అడిగారు. దానికి సరియైన సమాధానము మంత్రిగారు చెప్పలేదు. అలాగే శ్రీ బద్దం బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ నగరంలో ఎన్నో పనులు శాంక్షన్ అయినా బడ్జెటు రానందువల్ల ఆగిపోయాయి, అని అన్నారు, హైదరాబాదు సిటీని మెగా సిటీగా డెవలెప్ చేయాలని తలంచారు. ఆదేవిధంగా ఈనాడు హైదరాబాదు సిటీని అభివృద్ధి పరచవలసిన గురుతరమైన బాధ్యత ఈ ప్రభుత్వంపై వుంది. ఇక్కడున్న శాసన సభ్యులు ఏవైతే విషయాలు అడిగారో వాటికి గౌరవనీయ మంత్రిగారు క్లారిఫికేషన్ ఇస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:- క్లాజెస్ మీద క్లారిఫికేషన్ మాత్రం అడగండి.

శ్రీ డి.కె. భరతసింహారెడ్డి:- స్త్రీల రిజర్వేషన్‌కు సంబంధించి అడిగితే సమాధానము రాలేదు. మైనారిటీస్ గురించి మెన్షన్ చేశాము. దానికి సరియైన సమాధానము రాలేదు. సమాధానము చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:- మునిసిపాలిటీలో ఒక సీటు, కార్పొరేషన్‌లో 2 సీట్లు నామినేషన్ పద్ధతిలో జరుగుతుందని చెప్పడం జరిగింది. మైనారిటీస్ గురించి రిజర్వేషన్ వుందని చెప్పాము.

మిస్టర్ స్పీకర్:- లేడీస్ రిజర్వేషన్ వుందా లేదా అని అడుగుతున్నారు.

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:- మూడవ వంతు చేస్తున్నాము. ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు మూడవ వంతు రిజర్వేషన్ వుంటుంది.

మిస్టర్ స్పీకర్:- వన్‌థర్డ్ రిజర్వేషన్ వితిన్ రిజర్వేషన్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మహిళలకు మూడవ వంతు రిజర్వేషన్ చేశారు. ఇది చాలా ప్రాముఖ్యమైన విషయం. జనాభాలో స్త్రీలు 50 శాతం వున్నారు. అందువల్ల రిజర్వేషన్ ఏ ప్రాతిపదిక మీద తీసుకున్నారు? మునిసిపల్ కార్పొరేషన్, హైదరాబాదు చుట్టు ప్రక్కల ఉన్న మునిసిపాలిటీలు కాకుండా, వేరే గ్రామాలు కూడా తీసుకుంటామని

చెప్పారు. అవి షి ఏ మునిసిపాలిటీలో తెలియజేయాలని కోరుతున్నాను. మునిసిపాలిటీలను డివిజన్‌వైజ్ ఏవిధంగా డివైడ్ చేస్తున్నారు? హైదరాబాదు సిటీ పుట్టినప్పటి నుండి ఎప్పుడూ మేయర్ పదవికి ఇండైరెక్టు ఎలక్షన్ జరిగింది. ఇది పెద్ద పట్టణము. దేశంలో మొత్తం మీద ఎక్కడయినా సరే పెద్ద పెద్ద పట్టణాలలో ఇండైరెక్టు ఎలక్షన్ జరిగింది. ఇదివరకు తెలుగుదేశం ప్రభుత్వము అధికారంలో వున్నప్పుడు 1986లో కూడా ఒక బిల్లు తీసుకొని రావడం జరిగింది. అప్పుడు హైదరాబాదు నగరంలో మేయర్‌కు ఐండైరెక్టు ఎలక్షన్ పెట్టాలని నిర్ణయం చేశారు. వారు అధికారంలో వున్నప్పుడు మేయర్ యొక్క ఎలక్షన్ ఇండైరెక్టుగా జరిగింది. జనాభా ఎక్కువ వుంది. 60 లక్షల జనాభా వుంది. ఇంత పెద్ద సిటీకి సుమారు 9-10 మంది ఎం.పి.ల స్ట్రెంగ్త్ అవుతుంది. అప్పుడు వారికి అధికారాలు ఏమి వుంటాయి? ఏమీ అధికారాలుండవు. మీద్వారా మనవి చేసేది మేయర్ ఎలక్షన్ హైదరాబాదు సిటీకి...

శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి:- నేను చెప్పాను. ప్రజాస్వామ్య దేశములో డైరెక్టు ఎలెక్షన్ మంచిది. ఇండైరెక్టు ఎలక్షన్ పెడితే ఐదు నెలల్లోనే పడిపోతూ వుంటే మోసుకొని పోవాలంటే మనం చస్తున్నాము. డైరెక్టు ఎలక్షన్ అయినట్టుయితే ఐదు సంవత్సరాలు పవర్‌లో వుండవచ్చు. గట్టిగా పని చేయటానికి అవకాశముంటుంది. లేకపోతే అనేక అవకతవకలు జరుగుతాయి. నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టే అవకాశముంది. జనార్ధన్‌రెడ్డిగారు యింకొకటి అడిగారు - మునిసిపాలిటీలు ఏవేవని. అవి ఎల్.బి. నగర్, ఉప్పల్ కలాన్, మల్కాజిగిరి, కాప్రా, అల్వాల్, కుద్బుల్లాపూర్, కూకట్‌పల్లి, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ మునిసిపాలటీలు. అదేవిధంగా గడ్డిఅన్నారము, రామచంద్రాపురం, పటాన్‌చెరువు, షంషాబాద్, బి.హెచ్.ఇ.ఎల్. టవున్‌షిప్ గ్రామ పంచాయితీలు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మహిళల గురించి రిజర్వేషన్ ఏ ప్రాతిపదికప్తే తీసుకున్నారు? బి.సి. రిజర్వేషన్ హైదరాబాదు పట్టణములో...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- వన్‌థర్డ్ రిజర్వేషన్ వితిన్ రిజర్వేషన్ అని అన్నారు కదా.

శ్రీ టి.వి. మోహన్ రెడ్డి:- ఎస్.సి.లో 1/3, ఎస్.టి.లో 1/3, బి.సి.లో 1/3 రిజర్వేషన్ టోటల్‌గా 1/3, ఎస్.సి. బి.సి. 1/3, 1/3....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 1/3 ప్లస్ 1/3 ప్లస్ 1/3 మొత్తం కూడా...

మిస్టర్ స్పీకర్:- కానిస్టిట్యూషన్ అమెండ్‌మెంట్‌లో అట్లా పెట్టారు. అదే ప్రొవిజన్ ఇక్కడ పెట్టారు.

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:- నా స్వంత కవిత్వం చెప్పలేదు. అక్కడేముందో అది చెబుతున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మేయర్‌కు డైరెక్ట్ ఎలెక్షన్ అన్నారు. మేయర్‌కు ఇంకా అదనంగా అధికారాలు ఇస్తారా? ఇస్తే ఈ బిల్లులో అవి పొందుపరుస్తారా?

(సమాధానం లేదు)

శ్రీ కె. సుబ్బరాజు:- మేయర్‌కు పవర్స్ కల్పించే విషయంలో గత కాంగ్రెసు ప్రభుత్వము కనీసం పట్టించుకోలేదు. అలాగే డైరెక్ట్ ఎలెక్షన్‌కు సంబంధించి విజయవాడలో కాంగ్రెసు అధికారంలో వున్నటువంటి కార్పొరేషన్ కూడా డైరెక్ట్ ఎలక్షన్ పెట్టాలని అడిగింది. మంత్రివర్యులు మేయర్‌కు అధికారాలను ఇచ్చే సందర్భములో ఏదయినా కమిటీని వేస్తారా వేయరా అనేది స్పష్టంగా చెప్పాలి. ఎన్.టి. రామారావుగారు 1984లో ఒక కమిటీ వేశారు. అది జరగలేదు. కనీసం ఇప్పుడయినా దానిమీద స్పష్టమైన హామీ ఇస్తారా?

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:- మీరు చెప్పింది మంచి పాయింటే, చెడ్డపాయింట్ చెప్పలేదు. అది పరిశీలన చేస్తాము.

Mr. Speaker:- Mayor's post is an ornamental post throughout the world, not only in India and Andhra Pradesh. It is only an ornamental post.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- గౌరవ మంత్రి ఇంద్రారెడ్డిగారు కూడా స్పష్టంగా అడిగారు. దానికి సమాధానము రాలేదు. గ్రేటర్ హైదరాబాదును చేసేటప్పుడు 9 మునిసిపాలిటీలను, కొన్ని గ్రామాలను కలుపుతున్నారు. అయితే సిక్స్ పాయింట్ ఫార్ములా వచ్చినప్పుడు వారి హక్కులను పరిరక్షిస్తారా? లేదా అనేది చెప్పలేదు. సిటీకి వస్తే ఫ్రీ జోన్ అవుతుంది. గ్రేటర్ హైదరాబాదు కావడం మేము వెల్‌కమ్ చేస్తున్నాము. వ్యతిరేకించడం లేదు. కానీ 9 మునిసిపాలిటీలను కొన్ని గ్రామాలను కలిపేటప్పుడు సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం వారి హక్కులను పరిరక్షిస్తారా లేదా? ఫ్రీ జోన్ వచ్చినప్పుడు వారికి హక్కులను కల్పించాలని కోరుతున్నాను.

10.30 A. ఇక రెండవది ఎన్నికలు ఎప్పటిలోగా పెడతారన్నది కూడా స్పష్టం చేయలేదు. మీరు గతంలో మునిసిపల్ ఎన్నికలు జరిగినప్పుడు ఐడెంటిటీ కార్డ్సుని ప్రవేశపెట్టారు. అప్పుడు మేము సమర్థించాం. దానివల్ల మీకు దేశంలోనే మంచి పేరుప్రఖ్యాతులు వచ్చాయి. ఇంత

పెద్ద గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలప్పుడు ఐడెంటిటీ కార్డ్సు ఇచ్చే విషయం అడిగితే చెప్పనేలేదు. ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తాం, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలను నిర్వహిస్తామని చెపుతున్నప్పుడు ఐడెంటిటీ కార్డ్సు విషయం ఇందులో ఎందకు ప్రస్తావించలేదని అడుగుతున్నాను. ఇక మరొక అంశం ఏమిటంటే 1990–91 సెన్సెస్ ప్రకారంగా రిజర్వేషన్స్ కల్పిస్తామన్నారు. అయితే కులాలవారీగా మీ దగ్గర లెక్కలు లేవని ఒప్పుకొన్నారు, అలాంటప్పుడు ఎలా చేస్తారు? మేము ఈ బిల్లును వ్యతిరేకించడం లేదు, కాని మహిళలకు, బి.సి.లకు రిజర్వేషన్లు, తదితర అంశాలన్నింటి గురించి కూలంకషంగా చర్చించాలంటే, అదేవిధంగా 6–పాయింట్ ఫార్ములా మొదలైన వాటిగురించి చర్చించాలంటే అన్ని పక్షాలతో సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అదేవిధంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాను కలిపేటప్పుడు అఖిల పక్ష సమావేశం జరిపి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి:— అధ్యక్షా, బద్దం బాల్‌రెడ్డిగారు చెప్పిన అంశాల గురించి పరిశీలిస్తాను. వారు రెండు, మూడు పాయింట్స్ చెప్పారు. గతంలో ఎన్.టి.ఆర్. గారి నాయకత్వం వున్నప్పుడు 1986లో మొట్టమొదటిసారిగా ఐడెంటిటీ కార్డ్సు పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగింది. అయితే ఈరోజున ఐడెంటిటీ కార్డ్సు ఇవ్వాలంటే టైం చాలా తక్కువగా వుంది కాబట్టి, మరో రెండు నెలల్లోనే ఎన్నికలు జరగనున్నాయి కాబట్టి అది కుదరదు. అదేవిధంగా ఆర్థిక భారం కూడా ఉంది. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ వారు ఐడెంటిటీ కార్డ్సు ఇవ్వాలంటున్నారు. అది కూడా వస్తే బాగానే ఉంటుంది. కాబట్టి ఐడెంటిటీ కార్డ్సు పద్ధతిని మేము వ్యతిరేకం కాదు. మేము గతంలో పెట్టాము. కాని గత ప్రభుత్వం తీసివేసింది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— వారు తీసివేయలేదు, వారు ఎన్నికలు జరపలేదు.

శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి:— 1986లో మేము ప్రవేశపెట్టాం, ఆ తరువాత కార్డ్సు లేవు. ఇప్పుడు కార్డ్సు ఇవ్వాలంటే టైం చాలా తక్కువగా ఉంది. ఇక బాల్‌రెడ్డిగారు చెప్పిన మిగతా సలహాలు దృష్టిలో పెట్టుకొంటాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— గ్రేటర్ హైదరాబాదు గురించి చెప్పాను. సిక్సు పాయింట్ ఫార్ములా గురించి చెప్పాను...

మిస్టర్ స్పీకర్:— మంత్రిగారు ఎగ్జామిన్ చేస్తామన్నారు...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— అధ్యక్షా, నేను గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు [illegible] తీర్మానంపై మాట్లాడినప్పుడు చెప్పాను. లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో ఐడెంటిటీ కార్డ్స్...

ఇవ్వాలి. ఇంతకుముందు మునిసిపల్ ఎన్నికల సందర్భంలో ఐడెంటిటీ కార్డ్స ప్రవేశపెట్టారు కాబట్టి ఇప్పుడు కూడా అవిధంగా చేయాలని కోరుతున్నాను. ఇక హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ గురించి, మరో తొమ్మిది మునిసిపాలిటీల గురించి మంత్రిగారు చెప్పారు. అయితే ఆ సందర్భంలో మునిసిపాలిటీలలోని విలేజెస్ గురించి కూడా చెప్పారు. రామచంద్రాపురానికి ఏ మునిసిపాలిటీతో సంబంధంలేదు, అదేవిధంగా పఠాన్‌చెరువు, శంషాబాద్ మొదలైన వాటికి ఏ మునిసిపాలిటీతోనూ సంబంధంలేకపోయినా వాటిగురించి చెప్పి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మనవిచేస్తున్నాను.

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:- అధ్యక్షా, ఆ గ్రామాలు సిటీకి దగ్గరలో వున్నాయి, కాబట్టి వాటికి సిటీతో సంబంధాలు వున్నాయనే చెప్పాను తప్ప అవి మునిసిపాలిటీలని చెప్పలేదు. ఆ గ్రామాలను కూడా దీనిలో చేర్చుకుంటే బెనిఫిట్ జరుగుతుంది, మెగాసిటీ నుంచి వారు బెనిఫిట్ పొందుతారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎలక్షన్లు ప్రజాస్వామ్య బద్ధంగా జరగాలంటే, బోగస్ వోటింగ్‌ను అరికట్టాలంటే ఐడెంటిటీ కార్డ్స ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి, ఇంకా 8 బిల్స్ ఉన్నాయి. దీనికే ఇంత టైం తీసుకొంటే ఎట్లా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఐడెంటిటీ కార్డ్స విషయం చెప్పడం లేదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సిక్స్ పాయింట్ ఫార్ములా విషయం చెప్పలేకపోయారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఎమెండ్‌మెంట్ మీద కూడా మాట్లాడనివ్వరా?

మిస్టర్ స్పీకర్:- మీరు రిక్వెస్ట్ చేస్తే ఇంతకుముందు టైం ఇచ్చాను, మీరు మాట్లాడారు. మళ్ళీ ఇప్పుడు మట్లాడితే అది కేవలం రిపిటీషన్ అవుతుంది. టైం వేస్టు అవుతుంది. మాట్లాడతానంటే నాకేం అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు సభ్యులు అడిగిన వాటికి సమాధానం చెప్పలేదు. మీరు ఉద్యోగుల సర్వీసులను ప్రొవిన్సియలైజ్ చేసి వారి జీతాలన్నైనా భరించండి, లేదా మునిసిపాలిటీలలో వసూలయ్యే కమర్షియల్ టాక్స్, ప్రొఫెషనల్ టాక్స్ మొదలైన వాటిలో భాగమైన ఇవ్వండి. లేకుంటే మునిసిపాలిటీలు ఆర్థికంగా బాగుపడలేవు.

పురపాలక శాసనాల (సవరణ) బిల్లు, (1995 సం. పు 3వ నెం. ఎల్. ఎ. బిల్లు).

మిస్టర్ స్పీకర్:- ప్రొవిన్షియలైజేషన్ ఈ బిల్లుకు సంబంధించింది కాదు, అది సెపరేట్ యాస్పెక్ట్. రేపు బడ్జెట్ సమయంలో డిస్కస్ చేయండి. మీరు ఇచ్చిన ఎమెండ్‌మెంట్ ఐడెంటిటీ కార్డ్సుకు సంబంధించింది.

Mr. Speaker:- Now, The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1995, be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

(CLAUSE-2)

Sri N. Raghava Reddy:- Sir, with your permission, I beg to move:

"That the following be added, as sub-section (2) to the proposed Section-5-A, in sub-clause (2) of Clause -2 and numbered as Sub-section (1) of Section-5-A.

"Every voter eligible to vote for the election of Chairman and Councillors in the Municipalities, shall be issued on Identity Card and teh Voters Shall present the same at the time of voting in proof of his/her identity."

Mr. Speaker:- Motion Moved.

Now the question is:

"That the following be added, as sub-section (2) to the proposed Section-5-A, in sub-clause (2) of Clause-2 and the numbered as sub-section (1) of Section-5-A.

"Every votar eligible to vote for the election of

Chairman and Councillors in the Municipalities, shall be issued an identity card and the voters shall present the same at the time of voting in proof of his/her identity."

(Pause)

The Motion was negatived, and the amendment was lost,

Mr. Speaker:- The question is:

"That Clause -2 do stand part of the Bill"

(Pause).

The Motion ws adopted and Clause-2 was added to the Bill.

CLAUSE - 3

Sri N. Raghava Reddy:- Sir, with your permission, I beg to move:

"That the following proviso be added to proposed Section 90(1)(a) of Sub-Clause (5) of Clause-3.

"Provided the voters are issued Identity Cards by the notified authority and voters shall show the same at the time of voting in proof of their identity".

Mr. Speaker:- Motion Moved.

Now the question is:

"That the following proviso be added to proposed Section 90(1)(a) of Sub-Clause (5) of Clause-3".

"Provided the voters are issued identity cards by the notified authority and voters shall show the same at the time of voting in proof of their identity".

(Pause)

The Motion was negatived and the Amendment was lost.

Mr. Speaker:- Now the question s:

"That Clause-3 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause-3 was added to the Bill.

CLAUSE - 4

Sri N. Raghava Reddy:- Sir, with your permission, I beg to move:

"That the following proviso be added to the proposed Section 9 (1) (a) of Sub-Clause (3) of Clause-4:

"Provided the voters are issued identity Cards by the notified authority and voters shall show the same at the time of voting in proof of their identity".

Mr. Speaker:- Motion moved.

Now the Question is:

"That the following proviso be added to the proposed Section-9 (1) (a) of Sub-Clause (3) of Clause-4".

"Provided the voters are issued identity Cards by the notified authority and voters shall show the same at the time of voting in proof of their iidentity".

(Pause)

The Motion was negatived and the Amendment was lost.

Mr. Speaker:- Now the Question is:

"That Clause-4 do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and Clause-4 was added to the Bill.

Clauses 5, 6, 7, Clause 1, Enacting Formula & Long Title

Mr. Speaker:- Now the question is:

"That clauses 5, 6, 7, Clause 1, Enacting Formula and Long Title do sand part of the Bill".

(Pause)

The motion was adopted and Clauses 5, 6, 7, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri B.V. Mohan Reddy:- Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1995 be passed."

Mr. Speaker:- Motion moved.

The Question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1995 be passed".

(Pause)

The Motion was adopted and the Bill was passed.

## గవర్నరు నుండి సందేశము

Mr. Speaker:- I am to announce to the House that I have received the following letter from the Governor:

"I am glad to learn from your letter, dated 20th January, 1995 that the Andhra Pradesh Legislative Assembly resolved to present an Address thanking me for my Address to the House on 12th January, 1995. Please convey my grateful thanks to the House for the Resolution".

## సభా కార్యక్రమము

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట) :- అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లు, ఆచంట నియోజకవర్గాలలో అతిసార వ్యాధి ప్రబలి సుమారు వంద మంది దాకా ప్రైవేటు ఆసుపత్రులలోనూ, ప్రభుత్వ ఆసుపత్రులలోనూ ఉన్నారు...

Mr. Speaker:- (To the Minister for Legislative Affairs) Sri Rajagopal is mentioning something. Please ask the concerned Minister to note it down.

శ్రీ డి. రాజగోపాల్:- పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లు, ఆచంట నియోజక వర్గాలలో అతిసార వ్యాధి ప్రబలి సుమారు వంద మంది దాకా ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రిలలో ట్రీట్‌మెంట్ తీసుకొంటున్నారు. ఇప్పటివరకూ కొమ్ముచిక్కాలలో ఒకరు, పాలకొల్లులో ముగ్గురు - మొత్తం నలుగురు చనిపోయారు. జిల్లా యంత్రాంగం, డి.ఎం. అండ్ హెచ్.ఓ. చాలా నిర్లక్ష్యంతో ఉన్నారు. తక్షణం ఆ జిల్లాకు ఆదేశాలు పంపి అతిసార వ్యాధిని కంట్రోల్ చేసి ప్రజలు చనిపోకుండా కాపాడాలని కోరుతున్నాను. ప్రజలు చాలా ఆందోళనతో ఉన్నారు.

శ్రీ యల్.బి. దుక్కు (శృంగవరపుకోట):- శృంగవరపుకోట నియోజకవర్గంలోని 10.40
గొడ్డవరం గ్రామంలో 4-1-1995 ఉదయం 8 గంటల ప్రాంతంలో కొంతమంది ఇడ్లీ తిని ఉ-

తమ కార్యక్రమాల మీద వెళ్ళిపోవడం జరిగింది. తరువాత వారి పరిస్థితి విషమించి ఫుడ్ పాయిజన్ అయినట్లుగా గ్రహించగలిగారు. కె.జి. హాస్పిటల్‌లో 14 మంది చేరారు. వారి పరిస్థితి ఆందోళనకరంగా వుంది. ఒకరు చనిపోయారు. మిగిలిన వారు చికిత్స పొందుతున్నారు. వారికి ఎక్స్‌గ్రేషియా యిప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది సమావేశపు చివరి రోజు కనుక మాపార్టీ నుండి యిద్దరు మాట్లాడడానికి అనుమతించండి.

మిస్టర్ స్పీకర్:- ఒకరినే ఎలా చేస్తాను. అది కూడా పబ్లిక్ యింపార్టెన్స్ ఉన్న సబ్జెక్టు మీదనే ఎలా చేస్తాను.

శ్రీ గాదె. వెంకటరెడ్డి:- అధ్యక్షా, కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్టు క్రింద సెషన్ జరుగుతూ వున్నప్పుడే గోగినేని రాధాకృష్ణరావుగారిని, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించినంతవరకు, ఫిల్మ్‌నగర్ కో ఆపరేటివ్ సొసైటీకి సంబంధించి నంతవరకు, యినఫర్మేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఎంక్వయిరీ కమీషన్ ఏర్పాటు చేయడం జరిగింది. గోగినేని రాధాకృష్ణరావు ఆనరబుల్ జడ్జిగా వున్నప్పుడు. * * *

Mr. Speaker:- Venkat Reddy Garu, this is not an issue of public importance, Please sit down.

Sri Gade Venkat Reddy:- Sir, we are prepared to face the inquiry commission. What we want is, the inquiry should be conducted by a sitting High Court Judge.

Mr. Speaker:- Please take your seat. It is not an issue of public importance.

శ్రీ గాదె. వెంకటరెడ్డి:- గవర్నమెంట్ ఏమి చెబుతుందో, చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- గవర్నమెంట్ యిమ్మీడియేట్‌గా రియాక్టు కాదు. I am not allowing, eventhough the Government is prepared to answer.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, నిజామాబాదు జిల్లా షక్కర్‌నగర్‌లో పదివేల మంది నిరుద్యోగులై అన్నామో రామచంద్రా అని అలమటిస్తున్నారు. వారికి బీడు భూములు కేటాయించండి. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు వారికి బీడు భూములు కేటాయిస్తామని అన్నారు. కాని చర్యలు తీసుకోలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ విషయంలో అంగీకరించారు కాబట్టి ఆ బీడు భూములను వారికి కేటాయించడం కోసం

* * * Expunged as ordered by the Chair.

సముచిత చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా...

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతారయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- * * *.

Mr. Speaker:- I have already told you. Already I had allowed one person from your side.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- * * *.

మిస్టర్ స్పీకర్:- నేను అనుమతించడం లేదు. దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- * * *.

Mr. Speaker:- Replies will not be given on the floor of House immediately. You know that.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- * * *.

Mr. Speaker:- Please co-operate. I have already given permission to one person. The matter has been noted down by the Minister. Please co-operate, and take your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- * * *.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా...

Mr. Speaker:- I am not allowing. Eventhough the Government is prepared to answer, then also I will not allow it.

---

* * * Expunged as ordered by the Chair.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, జంటనగరాలలో శాంతి భద్రతలతోబాటు, భారతదేశ భద్రతకు, రక్షణకు సంబంధించిన విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

Mr. Speaker:- You cannot compel me. I am not allowing all this. Please sit down.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- * * *.

(శ్రీ కె. బాపిరాజు, శ్రీ జె.సి. దివాకరరెడ్డి, శ్రీ జి. వెంకటరెడ్డి శ్రీ కె.ఆర్ సురేష్ రెడ్డి ప్రభుత్వం నుండి సమాధానం కావాలని కోరుతూ లేచి నిలబడ్డారు)

Mr. Speaker:- I had already allowed one person from your group. Please take your seat.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, ఒక చిన్న విషయం.

మిస్టర్ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారూ, కోదండరెడ్డిగారూ, అందరూ సీట్లలో కూర్చోండి. బడ్జెట్ సెషన్‌లో వేరే ఫార్మ్‌లో రండి, అప్పుడు చూద్దాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- * * *.

Mr. Speaker:- You are wasting the time of the House. Nothing will go on record. I request you to take your seat.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

Mr. Speaker:- You please take your respective seats. I am not allowing anything to go on record. Except what has been mentioned by Sri Venkat Reddy, nothing will go on record. You cannot compel me or the Government on this. Please take your seats. Please obey the decision of the Chiar.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- జంటనగరాలలోనే కాకుండా, దేశం మొత్తంలో..

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, ఒకసారి అవకాశం యివ్వండి.

*** Expunged as ordered by the chair.

Mr. Speaker:- A decision is a decision. మీరు అడిగిన దానిలో మీలో ఒకరు ఒక నిమిషం మెన్షన్ చేయడానికి టైమ్ యిచ్చాను. మీరు ఆ సమయం యుటిలైజ్ చేసుకున్నారు. ఫర్దర్ టైమ్ యివ్వను. హౌస్ టైమ్ వేస్ట్ చేయను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం. రాష్ట్రంలో కానివ్వండి. దేశంలో కానివ్వండి. ఐ.యస్.ఐ. యాక్టివిటీస్...

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం కాబట్టి, చాలా జాగ్రత్తగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది కాబట్టి, మీ ద్వారా ప్రభుత్వానికి ఒక విషయం మనవి చేసుకుంటున్నాను. అధ్యక్షా, నిన్న పేపర్లో వచ్చింది. చాలా స్పష్టంగా, ఇద్దరు ఐ.యస్.ఐ. ఏజెంట్స్, హైదరాబాదుకు చెందిన వారు బెంగుళూరులో అరెస్టు కాబడినట్లుగా వచ్చింది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- (కాంగ్రెస్‌కు చెందిన గౌరవ సభ్యులను ఉద్దేశించి) విద్యాసాగరరావుగారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం యిస్తాను. కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒక వ్యక్తి కోర్టులో సరండర్ అయినాడు. ఆయన ఐ.యస్.ఐ.కి చెందిన వ్యక్తి ఇద్దరు ఐ.యస్.ఐ. ఏజెంట్స్‌తోబాటుగా మరొక యిద్దరు కూడా బెంగుళూరులో అరెస్టు అయినారు. ఒక వ్యక్తి కోర్టుకో సరండర్ అయినాడు. అరెస్టు అయిన యిద్దరిలో మంత్రిగారు ఫోటో దిగినట్లు, ఆ ఫోటో కూడా పేపర్లలో వచ్చింది. మంత్రిగారు మంచి ఉద్దేశంతో తమ ప్రభుత్వ విధానం ప్రకారం చేయవలసింది చేయవచ్చు. ఇబ్బందికరమైన ప్రకటన చేయవచ్చు. మానవతా దృక్పథంతో, వారికి సహాయం చేసే దృక్పథంతో చేసి వుండవచ్చు. అధ్యక్షా, మీ ద్వారా మనవి చేస్తున్నాను. బాంబే బ్లాస్టుతో సంబంధం వున్న వ్యక్తులు వీరు. గతంలో మా కార్పొరేటర్ నందరాజ్‌గౌడ్ హత్యకు సంబంధించి ఐ.యస్.ఐ. హస్తం వున్నట్లు రాష్ట్ర యింటలిజెన్స్ చెప్పింది. అదే విధంగా ఎస్.పి. కృష్ణ ప్రసాద్ హత్య, నందరాజ్‌గౌడ్ హత్యతో మరి రెండు హత్యలతో ఐ.యస్.ఐ. పాత్ర ఉన్నట్లు తెలిసింది. వీళ్ళు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌కు హైదరాబాదు నుంచి వెళ్ళారు. కలకత్తా వెళ్ళారు. రు. 60 వేల విలువ గల అమ్యూనిషన్, ఆర్.డి.ఎక్స్‌తో పాటు మందుసామాను కొనివ్వడమే కాకుండా, ఎ.కె. 47, మిగతా వెపన్స్‌ను యూజ్ చేయ్యడంలో శిక్షణనిచ్చారు. It is not a naxalite surrender. They were apprehended by the Police. If they were apprehended by the Police they should have been produced before the Court. How could they be produced before the Hon'ble Minister.

Mr. Speaker:- You have already taken five minutes.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒక విధానానికి సంబంధించినది. కాన్ఫ్యూజన్ క్రియేట్ చేయ్యకండి. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సి.ఆర్.పి.సి.ని అమెండ్ చేసి ఐ.ఎస్.ఐ. ఏజెంట్స్ కానీ ఏవర్నైనా ఎక్స్ట్రిమిస్ట్స్ కానీ పట్టుబడితే వారికి సంబంధించిన పోలీస్ స్టేషన్స్‌లో వాళ్లను ప్రొడ్యూస్ చెయ్యకుండా హోం మినిస్టర్‌గారి ముందు ప్రొడ్యూస్ చెయ్యడమేమిటి? అంటే ఐ.ఎస్.ఐ. యాక్టివిటీస్ చెయ్యవచ్చు, మిగతా ప్రాంతాలు తిరిగి వచ్చి, హైదరాబాదుకువచ్చి, సరెండర్ కావచ్చు, ఏదో పొరపాటు జరగిందని చెప్పచ్చు. ఇదొక సత్రంగా తయారయింది., బాంబే బ్లాస్ట్‌లో గల వ్యక్తులు అరెస్టు అవుతుంటే ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలి, వాళ్లతో కలసి ఫోటోలు దిగకండి. ఫోటోలు దిగి ఉత్సాహాన్ని ప్రదర్శించకండి, ఐ.ఎస్.ఐ. యాక్టివిటీస గురించి ప్రభుత్వ ఆలోచన ఏమిటి? Instead of producing them before the respective court they were produced before the Home Minister. Is it the Policy of the Government?

Mr. Speaker:- They are noting down. They will reply at an appropriate time.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నోట్ చేసుకోమనండి. ఫోటోలు మాత్రం దిగమనకండి. ఇది చాలా ప్రధానాంశం. It is a very serious issue.

Mr. Speaker:- That is why, I have allowed you. Please resume your seat. I have already directed the Government to reply the points raised by the Member at the appropriate time. They will take appropriate action. బాపిరాజుగారూ చెప్పండి. సబ్జెక్టు మీద కాదు. అడ్వయిజ్ చెయ్యండి. ఎట్లా కంట్రోల్ చెయ్యాలో.

శ్రీ కె. బాపిరాజు:- మీరిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాను. కానీ అల్లరి పెట్టుకునే వాడిని కాదు. మీరు నన్ను 'రాజుగారూ'. కంట్రోల్ చెయ్యండి. అంటారు. ప్రజాస్వామ్యంలో ఇదెంత కష్టమో మీకు బాగా తెలుసు. అయినా జాగ్రత్తగా వళ్ళు దగ్గర పెట్టుకుని...

మిస్టర్ స్పీకర్:- కంట్రోల్ కాదు, కో ఆపరేట్ చెయ్యమని.

శ్రీ కె. బాపిరాజు:- అందుకే. దిగే వారు చాలా గట్టి వారు. వారితో నేను వేగాలంటే కష్టం.

మిస్టర్ స్పీకర్:- అంతకంటే గట్టివారు మిమ్మల్ని ముందు పెట్టారు కదా?

శ్రీ కె. బాపిరాజు:- నా మీద కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ వేసినప్పుడు, ముందెన్నడూ కూడా శాసనసభలో ఎప్పుడూ కూడా రిటైర్డ్ జడ్జినో, ప్రజెంట్ జడ్జినో వేసినా...

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్ట్‌కు వెళ్ళకండి; అడ్వయిజ్ చెప్పండి.

శ్రీ కె. బాపిరాజు:- అల్లా కాదు. ఎలవ్ చెయ్యండి. వెంకటరెడ్డిగారిది వచ్చింది కనుక అది మట్లాడి, దానికి దారి చూపి, తరువాత మీరు ఏదయినా చెయ్యండి. మేం మట్లాడిన తరువాత - మీకు అధికారం ఉంది, ఏదీ కూడా రికార్డులోకి పోదు అని ఇచ్చినా నాకు అభ్యంతరం లేదు. అల్టిమేట్‌గా మీరు సుప్రీం.

Mr. Speaker:- You tell me how to control the House. You advise me. I do not allow you on the subject.

Sri K. Bapi Raju:- It is I who then resigned on the Commission of Inquiry.

కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ జరిగింది కాబట్టి ఎన్ని ఎలిగేషన్స్ ఆయన మీద వచ్చినా, వాటితో నేను ఏకీభవించడం లేదు, నాకు తెలియదు, ఆయన ఇంటెగ్రిటీ గురించి, అటువంటి ఎలిగేషన్స్ ఆనాడు వచ్చినా, కమిషన్ జడ్జిని మార్చలేదు. ఆయనతోటే ఎంక్వయిరీ పూర్తయింది. ఇప్పుడు ఎలిగేషన్స్ తెచ్చినా, ఆయననే పెడతాము అని అంటే అభ్యంతరం లేదు కానీ ఆ రకంగా ఎలిగేషన్స్ చేసినప్పుడు, బాధ్యత గల వ్యక్తులు సున్నితమైన జడ్జి ఏమంటారంటే, ఆ మాట వచ్చింది కనుక నేను ఉండను అంటారు. రాధాకృష్ణమూర్తిగారు వద్దు అంటారని నా నమ్మకం. అల్లా కాకపోయినా, ముఖ్యమంత్రి గారిని - శాసనసభ వ్యవహారాల మంత్రిగారిని అడగడం లేదు - తమ ద్వారా లోపల ఛేంబర్‌లో ఉన్న ముఖ్యమంత్రిగారిని తమ ద్వారా కోరేదేమంటే...

శ్రీ పి. అశోక గజపతిరాజు:- స్పీకర్ సర్,....

మిస్టర్ స్పీకర్:- బాపిరాజుగారూ దయచేసి కూర్చోండి.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker, Sir, you were kind enough to allow the Hon'ble Members to make submissions and they have made. Whenever any Member of this House makes allegations against any person in a judicial capacity or a quasi-judicial capacity the Hon'ble Chair is pleased to expunge from the records of the House. I request the Hon'ble Speaker to expunge those remarks because they reflect on the functioning of the judiciary. Kindly examine it and follow the conventions.

Mr. Speaker:- I will examine.

ప్రభుత్వ బిల్లులు

2. 1995 ఆంధ్రప్రదేశ సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) బిల్లు
(1995 సం.పు 12వ నెం. ఎల్.ఎ.బిల్లు)

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Temporary Provisions) Bill, 1995 to taken into consideration."

Mr. Speaker:- Motion moved.

3. 1995 ఆంధ్రప్రదేశ సహకార సంఘాల (సవరణ బిల్లు)
(1995 సం.పు 13వ నెం. ఎల్.ఎ. బిల్లు).

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1995 be taken into consideration."

Mr. Speaker:- Motion moved. Now, discussion on consideration of both the Bills. The Minister may outline the salient features of the Bills.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, గత ప్రభుత్వంలో తమరికి తెలుసు, తెలుగులో పెట్టమని చెప్పాము. క్రమంగా ఇంగ్లీషుకు పోతోంది. తెలుగుదేశం కాలంలో తెలుగులో వస్తుందనుకుంటే బిల్లులు ప్రవేశపెట్టడం ఇంగ్లీషే, తమరు చెప్పడం ఇంగ్లీషే. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుకి ప్రాధాన్యతనివ్వాలి.

మిస్టర్ స్పీకర్:- తెలుగులో కూడా ఇస్తారు. ఎవరకి వీలయిన భాషలో వాళ్ళు మాట్లాడే అవకాశముంది. మీకు తెలుగులో కావాలంటే తెలుగులో ఇస్తారు. కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- నేను తెలుగులోనే చెబుతాను. ఈనాడు ఈ బిల్లులో ప్రధానంగా సహకార చట్టానికి కొన్ని మార్పులు ప్రవేశపెట్టడం జరిగింది. గతంలో అప్రజాస్వామికంగా ఉన్న క్లాజులు తీసేసి, ఇన్‌డైరెక్ట్‌గా ఎన్నికల క్లాజును తీసివేసి, స్త్రీలకు నామినేషన్ పద్ధతి తీసేసి, రిజర్వేషన్ పద్ధతి పెట్టాలని, శాసన సభ్యులు, ఎం.పి.లు ఇతర లోకల్ బాడీస్ వారు ఈ ఎన్నికలలో గెలిస్తే, రెండు ఆఫీసులలో ఏదో ఒకటి మాత్రం ఉంచుకోవాలనే విధంగా ప్రధానంగా ఈ బిల్లులో ప్రవేశపెట్టడం జరిగింది.

ఎన్నికలు జరగడానికి మూడు నెలల కాలం – మార్పులు తేవడానికి పెట్టింది. అయిపోయింది కానుక వారి స్థానంలో ఆఫీసర్స్‌ను పెట్టడానికి అవకాశం ఇస్తూ ఈ బిల్లులో ఈ అంశాలను పెట్టడానికి ప్రధానంగా ఈ సవరణ తెచ్చాము.

శ్రీ ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట):– అధ్యక్షా, ఈ బిల్లు నెం. 12 పూర్తిగా ప్రజాస్వామిక ధర్మంగా కాకుండా వేరే విధానాల ద్వారా సొస్పైటీలను అధికార పక్షం వారు స్వాధీనం చేసుకోడానికి ఏర్పాటు చేశారు. ఎలక్షన్స్ అయ్యే వరకూ మొదటగా ఉన్న పాలక వర్గాన్ని కంటిన్యూ చెయ్యాలని వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పదే పదే చెప్పారు. ఇదే కాకుండా డివిజన్ బెంచ్ తీర్పు కూడా ఈ విధంగా ఉంది. ఎన్నికలు జరిగే వరకూ అధికారంలో గల సొస్పైటీలు కంటిన్యూ కావాలని అన్నారు. ఇప్పుడు కూడా అదే విధంగా ఉండాలి. డివిజన్ బెంచ్ లోగడ ఇచ్చిన తీర్పు అప్పీల్ చెయ్యాలని మళ్లీ కేసులు వెయ్యడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలకు పోకుండా ఉండాలి. ముఖ్యంగా కో ఆపరేటివ్ సొస్పైటీలను వాటి యొక్క పద్ధతిలో మార్చవలసిన విషయం చాలా ఉంది. ఇప్పటివరకు కో ఆపరేటివ్ సంస్థలు ముఖ్యంగా ప్రభుత్వం యొక్క సంస్థలుగా పరిగణించబడుతున్నాయి. అధికారుల యొక్క పెత్తనం తప్ప స్వయం ప్రతిపత్తి మాత్రం, ఏ కోశానా లేదు. మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో బాగా సక్సెస్‌ఫుల్‌గా ఉన్నటువంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా ఉదాహరణకు నెదర్‌ల్యాండ్ కోఆపరేటివ్ సంస్థలు ఎంతో ఆదర్శప్రాయంగా నడుస్తున్నాయి. అక్కడ రికవరీస్ దాదాపు 99.6 శాతం వస్తే మిగిలిన 0.4 శాతం ఎందుకు రాలేదన్నది తర్జన భర్జనలు జరిపి అది కూడా రావడానికి కృషి చేస్తున్నారన్న విషయం పత్రికలలో చూస్తున్నాము. మనం కూడా ఆ స్థాయికి తీసుకువెళ్లాలంటే మార్పులు తీసుకురావాలి కానీ అధికారంలో ఉన్నప్పుడు ఏ విధంగా నిలబడాలన్న పరిస్థితిలో ఉన్నాము. దీనికి ముఖ్యంగా ప్రాథమిక సహకార సంస్థలు గ్రామాల్లో ఎక్కువగా ఉంటాయి కాబట్టి వారి అవసరాలను, ఆశయాలను ఏ విధంగా తీర్చాలి, అన్నటువంటి విషయంలో అక్కడ నుంచి ప్రతిపాదనలు వస్తే బాగుంటుంది. పై నుంచి ప్రతిపాదనలు, పై నుంచి శాంక్షన్స్ వస్తున్నాయి. ప్రతి జిల్లాలో గొర్రెలు, బర్రెలు యూనిట్ అని, ఇంకొకటి అని ఉంటాయి. ప్రతి ప్రాంతానికి ప్రతి జిల్లాలో ప్రాంతాలవారిగా అవసరాలు వేరు, వేరుగా ఉంటాయి. గొర్రెలు, బర్రెలు, వేరే అని కాకుండా అక్కడ పశు గ్రాసం లభించే దాన్నిబట్టి ఆధారపడే పరిస్థితులు. ఇటువంటి వేళ్ల అవసరాలకు ఇరిగేషన్‌కు సంబంధించిన విషయాలను, నీటి వసతులు లేని పరిస్థితిలో బోర్‌వెల్స్ వేయడం కాని వేయవలసి ఉంటుంది. కొన్ని ప్రాంతాలలో లిఫ్ట్ ఇరిగేషన్స్ పెట్టే కార్యక్రమాలు కూడా ఉన్నాయి. అటువంటి పరిస్థితులలో క్రింద నుంచి ప్రతిపాదనలు వస్తే ప్రజలకు మేలు కలుగుతుంది. అందువల్ల చట్టాన్ని మార్చవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు 6882 కో ఆపరేటివ్ సొస్పైటీలుంటే, 27 జిల్లా కేంద్ర బ్యాంకులు ఉంటే వాటిని సింగిల్ విండో క్రింద తెలుగుదేశం ప్రభుత్వ హయాములో 465 సొస్పైటీలుగా, 22 కేంద్ర బ్యాంకులుగా చేయడం జరిగింది. దీనిలో 2831 గిడ్డంగులు కూడా జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ద్వారా కేటాయించడం జరిగింది. వాటిని ఎక్కడా వాడుకున్న దాఖలాలు లేవు. ఖాళీగా ఉన్నాయి. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా వినియోగం లేదు. సింగిల విండో ద్వారా 11.00 ఉ.

మేలు కంటే కూడా కొంత నష్టం జరిగింది. అట్లా కాకుండా ఇంతకు ముందు లాంగ్ టర్మ్ లోన్స్ ఉన్నప్పుడు అప్పటి పద్ధతి ఎట్లా ఉండేదంటే సుమారు 218 తాలూకా స్థాయి బ్యాంకుస్ ఉండేవి, ఎవరయినా అప్పు కావాలన్నా నేరుగా బ్యాంకులకు వెళ్ళే వారు. అక్కడ నుంచి ఎ.డి.ఓ. దగ్గరకు వెళ్ళేవాడు. ఆయన దానిని శాంక్షన్ చేసేవాడు. తాలూకా నుంచి బ్యాంకుకు వెళ్ళే వాడు. అది టూ టైర్ సిస్టంగా ఉండేది. ఇది సింగిల్ విండో సిస్టంగా మార్చిన తరువాత మూడు అంచలుగా తయారయింది. ప్రాథమిక వ్యవసాయ సొసైటీ దగ్గర అప్లికేషన్ పెట్టుకోవడం, దాని తరువాత డిస్ట్రిక్ట్ సెంట్రల్ బ్యాంకు దగ్గరకు వెళ్ళడం తరువాత ఎ.డి.ఓ. దగ్గరకు వెళ్ళడం జరుగుతుంది. ఈ మధ్యలో బ్రాంచి ఆఫీసుకు రావడం జరుగుతుంది. ఈవిధంగా మూడు అంచలుగా వచ్చేసరికి అప్లికేంట్‌కు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇది మీ అందరికీ తెలుసు. ఇంతకు ముందు రెండు చోట్ల లంచం ఇచ్చే బదులుగా ఈరోజు 3 అంచెలుగా లంచాలు ఇచ్చుకున్న తరువాత చిక్కి శల్యం అవుతున్నాడు. పెయిడ్ సెక్రటరీల వల్ల కో అపరేటివ్ సొస్టైటీలకు ఎంతయినా నష్టం జరుగుతోంది. తెలుగుదేశం ప్రభుత్వంలో లోగడ పెయిడ్ సెక్రటరీని ఒక వింత వస్తువుగా తయారు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆయనను బదిలీ చేసే హక్కు లేదు, కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌కి లేదు. ప్రాథమిక సొస్టైటీ అధ్యక్షుడికి లేదు. అక్కడ, ఇక్కడా అంటే ఆయన జోలికి ఎవరూ పోయే పరిస్థితి కాదు. దాదాపు రు. 2500 చొప్పున అరు వేల నుంచి 7 వేల రూపాయల దాకా వారు డ్రా చేస్తున్నారు. రు. 50 వేలు ఉన్న కోఅపరేటివ్ సొస్టైటీ కూడా ఆయన జీతాలు క్రింద పోతుంది. 50 లక్షలు అడ్వాన్స్ చేసి వడ్డీ వస్తున్నా లెక్కలు అడిగే పరిస్థితిలేదు. ప్రతి కోఅపరేటివ్ సొస్టైటీ 4, 5, 6 లక్షల రూపాయిలు బ్యాంకులకు బకాయిలు ఉండి కోలుకోలేని పరిస్థితిలో ఉంది. బకాయిలు తేలవు. అవి ఎప్పుడు తేలుతాయంటే కోఆపరేటివ్ సొస్టైటీలు అడ్వాన్స్ చేసింది ఎంత? మనకు రావలసినది ఎంత? ప్రతి సంవత్సరం రావలసిన బాకీలు కాకుండా సొస్టైటీలకు రైతుల దగ్గర నుంచి వచ్చే బాకీలు చాలా తక్కువ ఉంటున్నాయి. బ్యాంకులకు బకాయిలున్నాయి. ఈ రకంగా కప్పి పెట్టుకుని కాలక్షేపం జరుగుతున్నది. ప్రతి కోఆపరేటివ్ సొస్టైటీలో 4, 5 లక్షల రూపాయలు బకాయిలు కనపడుతున్నాయి. పెద్ద సొస్టైటీలలో 10 నుంచి 15 లక్షల రూపాయల వరకూ ఉన్నాయి. అవి బయలకు రావడం లేదు. దీనికి కొన్ని సొస్టైటీలను వయబుల్ సొస్టైటీలుగా మార్చాలి. వయబుల్ సొస్టైటీలు దేని మీద అంటే పార్టీ అధికారంలోకి రావడానికి వయబిలిటీ తప్ప వేరే కాదని చెప్పక తప్పదు. కొన్ని ఉదాహరణల రూపంలో చెబుతాను. గుంటూరు జిల్లాలో నూజెళ్ళ మండలంలో 40 గ్రామాలుంటే 2 కోఅపరేటివ్ సొస్టైటీలున్నాయి. ఒక్కొక్క కోఅపరేటివ్ సొస్టైటీకి 20 విలేజెస్ ఉన్నాయి. ఒక్కో గ్రామం 15, 20 కిమ.మీ దూరంలో ఉంది. కోఆపరేటివ్ సొస్టైటీకి అప్లికేషన్ పెట్టుకోవడానికి 20 కి.మీ. వస్తే తరువాత బ్రాంచికి పోవాలన్నా 10, 15 కి. మీ పోవాలి. ఇది ఏమీ వయబిలిటీ? దుర్గి మండలం కూడా ఆ మండలానికి రెండు సొస్టైటీలున్నాయి. ప్రకాశం జిల్లాలో యద్దనపూడి మండలానికి కూడా రెండు, సొస్టైటీలు ఉన్నాయి. బల్లిపురం అదే విధంగా మార్టూరులో కూడా 12 సొస్టైటీలు ఉన్నాయి. ఒక దానికి ఒక దానికి పోలిక లేదు. మా గుంటూరు జిల్లాలో పరుచూరులో 24 ఉన్నాయి. ఇది ఎక్కడా పోలికలేదు. గుంటూరు జిల్లాలో చిలకలూరిపేట మండలం కమ్మవారి పాలెం ఉంది. 1500

మంది జనాభా ఉన్నారు. అది మెయిన్ విలేజీ కూడా కాదు. 4 హేమ్‌లెట్ గ్రామాలలో కూడా దానికి ప్రత్యేక సొసైటీ ఉంది. వయబిలిటీ ఎక్కడో అర్థం కావడం లేదు. ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్నప్పుడు వత్యాన్ని ఏ విధంగా మారుస్తారు అన్న విషయాలు, ప్రజలకు ఎంత ఉపయోగపడుతుంది, మేలు చేస్తున్నామా అన్నది విడమరచి మీ నిర్ణయం చెప్పినా మాకు అర్థం అయ్యేది. ఇక దీనికి మెంబర్‌షిప్ యావరేజీన 3 నుంచి 4 వేల దాకా ఉంది. మామూలుగా అయితే రు. 10, 15 వేల దాకా మెంబర్‌షిప్ ఉన్నటువంటివి కూడా ఉన్నాయి. ఎంతమందికి అప్పులు ఇస్తున్నాము? 10 శాతానికి అప్పులు ఇస్తే గొప్పే. ప్రతి సంవత్సరం తీసుకుంటున్న వారే తీసుకుంటున్నారు తప్ప కొత్త వారికి ఎక్కడా ఇచ్చిన దాఖలాలు లేవు. అందువల్ల మన రాష్ట్రంలో ఒక కోటి 10 లక్షల మెంబర్‌షిప్ ఉంది. దీనిలో ఎంతమందికి అప్పులు ఇస్తున్నామో చూసుకుంటే మీకే తెలుస్తుంది. చాలా మందిని ఎందుకు చేర్చుకుంటున్నామో అన్న విషయం కూడా తెలియడం లేదు. ఎలక్షన్ల కోసం ఈ మెంబర్‌షిప్స్ చేర్చుకుంటున్నాము, తప్ప ఎవరికీ అప్పు ఇవ్వడానికి మాత్రం కాదని ఇన్ని సంవత్సరాల నుంచి చూస్తున్నాము. అందువల్ల నేను మనవి చేసేది ఏమంటే మీ నుంచి దానిని ఒకసారి పరిశీలన చెయ్యమని కోరుతున్నాను. రెండవది మనం ఏమి చేస్తున్నామంటే ప్రభుత్వం ద్వారా ఎన్నికలను ఖర్చు పెట్టిస్తున్నాము. కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా ఎన్నికలకు ఖర్చు పెట్టిస్తున్నాము. అది మంచి పద్ధతి కాదు. కో ఆపరేటివ్ ఎన్నికలకు ప్రభుత్వమే ఖర్చు పెడితే సభ్యులకు మేలు చేసిన వారవుతారు. మళ్ళీ కో ఆపరేటివ్ సొసైటీలే పెట్టడం జరిగితే కో ఆపరేటివ్ పెయిడ్ సెక్రటరీ 50 వేలు డ్రా చేసి 10, 15 వేల రూపాయలు ఖర్చు పెట్టి తతిమ్మావి లెక్కలు చూపవలసిన అవసరం లేదు. అంతా అయిపోయింది అంటాడు. అసలే సొసైటీలు 4, 5 లక్షల రూపాయల దాకా బకాయిలు ఉన్నాయి. మళ్ళీ ఎన్నికల ఖర్చు భరించడం దుర్భలంగా ఉంటుంది కాబట్టి అది మీరు చేయవద్దు. ఇప్పటిదాకా ఉన్న పరిస్థితి రు. 15 వేలు మాక్జిమమ్ క్రెడిట్ ఉంది. 10 శాతం ఇన్‌ఫ్లేషన్ ఉన్న పరిస్థితిలో 15 వేల రూపాయలు చాలదు కాబట్టి దానిని రు. 30 వేల దాకా మార్చమని కోరుతున్నాను. కో ఆపరేటివ్ సొసైటీలలో మిస్‌అప్రాప్రియేషన్ కేసులు చాలా ఉన్నాయి. దాదాపు డికేడ్స్ నుంచి ఇప్పటిదాకా తేలిన కేసులు లేవు. దీనికి ఇన్ డైరెక్ట్‌గా ప్రభుత్వమే ప్రోత్సాహం ఇచ్చినట్లుగా ఉంటుంది. ఇప్పటికే తేలిన కేసు లేనప్పుడు తిన్నాయన బాగానే ఉన్నాడు, ఏమీ కాలేదు అని వచ్చే ఆయన కూడా తింటాడు. కోర్టులో కేసులుంటాయి. చాలా మంది చనిపోవడం కూడా జరిగింది. కేసు తేలిందని కాని, ఫలానా నేరం చేశాడని కాని ఆస్తి జప్తు చేయడం కానీ, చర్య తీసుకోవడం కాని జరగలేదు. చేరాలలో కో ఆపరేటివ్ సొసైటీలో మిస్ అప్రాప్రియేషన్ ఉంది. త్వరితగతిన ఇవన్నీ తేల్చమని న్యాయం చేకూర్చి కేసులు త్వరగా తేల్చమని కోరుతున్నాను.

బి. కాంప్లెక్స్ ఎరువుల కోసం కొంత డబ్బు ఖర్చుపెడుతున్నారు. కో ఆపరేటివ్ 11.10
సొసైటీలలో బి. కాంప్లెక్స్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి దొరికే ఎరువులు తీసుకోవాలన్న ఈ ఆంక్ష మంచి పద్ధతి కాదు. ఎరువులు, పురుగు మందులు కొనుక్కోవడానికి వారికి డబ్బు ఇస్తే బాగుంటుంది, సమంజసంగా ఉంటుంది. ఈ ఆంక్ష వల్ల ప్రైవేటు వారు కొంత పర్సెంటేజీ లంచం ఇచ్చి ఆయన ఎరువులు ఇచ్చినట్లు రసీదు ఇచ్చి అక్కడ పెట్టడం అన్నీ

చేస్తున్నారు. ఎరువులు మాత్రం వాస్తవంగా ఎవరూ తీసుకోవడం లేదు. బి. కాంపొనెంట్ ఎత్తి వేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు లాంగ్ టర్మ్ లోన్స్ 20 శాతం కనుక సొసైటీ రికవరీ వేస్తే ఇవ్వండి అన్నారు. అలాగే 60 శాతం రికవరి ఉంటే ట్రాక్టర్ లోన్స్ ఇవ్వమన్నారు. నేను మనవి చేసేది 20 శాతం 60 శాతం అన్నది తీసి వేసి ట్రాక్టర్లకు డ్రైర్లకు, మైనర్ ఇరిగేషన్, హార్టికల్చర్ ఈ 4 విషయాలు గ్రామాలలో చాలా ముఖ్యమయినవి కనుక ఇవి పెట్టుకోవాలనుకునే వారికి లోన్స్ ఇవ్వండి. సొసైటీ రికవరీకి దీనికి సంబంధం లేదు. ఎవరో అప్పు చేశారు, వారు తీర్చ లేదు అంటూ కొత్త వారికి అప్పులు ఇవ్వకుండా ఉండడం, నిరాకిరంచడం సరయినా పద్ధతి కాదు. అప్లికేషన్ పెట్టుకున్నతను ఇంతకు ముందు అప్పు తీసుకుని కట్టకుండా మళ్ళీ అప్పు అడిగితే అప్పుడు నిరాకారిస్తే సరిపోతుంది. అంతే కాని కొత్తగా పెడితే నిరాకరించడం మంచి పద్ధతి కాదు. అందువల్ల నేను ముఖ్యంగా మనవి చేసేది కో ఆపరేటివ్ సొసైటీలు మనకు చాలా ముఖ్యమైనవి. గ్రామ ప్రాంతాలలో ఆర్థికంగా అడ్వాన్స్ చేసే మొత్తాలలో స్వల్ప కాలికంగా 30 నుంచి 40 శాతం కో ఆపరేటివ్ సొసైటీలు అడ్వాన్స్ చేస్తున్నాయి. దీర్ఘ కాలికంగా 40 నుంచి 50 శాతం రైతులకు అడ్వాన్స్ చేస్తున్నారు. అన్ని ఏజెన్సీలలో కలిపితే 50 శాతం కో ఆపరేటివ్ సొసైటీలు అడ్వాన్స్ చేస్తున్నాయి ముఖ్యమైన సొసైటీలను సరి చేస్తే తప్ప రైతులకు మేలు జరగదు కాబట్టి మరొకసారి పునరాలోచన చేయాలని తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ (సుజాతనగర్):– అధ్యక్షా, ఈ బిల్లు చాలా వరకు ప్రయోజనకరంగా ఉందని నేను అనడంలో ఎలాంటి సందేహం లేదు. ముందుకు వచ్చిన అంశాలు చాలా వరకు అభ్యుదయంగానే ఉన్నాయని మనవి చేస్తున్నాను. దీనిలో ఎక్కువగా చెప్పవలసిన సమస్య అంతగా లేనప్పటికీ దీనిని మనం అతి జాగ్రత్తగా చేయవలసి ఉంటుంది. అవసరమైన బిల్లుగా ఉందని నేను అనుకుంటున్నాను. ఏ రకంగానయినా గతంలో ఇచ్చిన హామీల మేరకు దీనిని పాస్ చేసుకోవడం చాలా అవసరమని భావిస్తున్నాను. ఈ బిల్లును సమర్థిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి (సర్వేపల్లి):– అధ్యక్షా, సహకార సంఘ చట్ట సవరణ బిల్లు తేవడం రామారావుగారి నాయకత్వంలో తెలుగుదేశ ప్రభుత్వం యొక్క ధర్మ పరిపాలనకు అద్దం పడుతుందని భావిస్తున్నాను. నిర్వీర్యం అయిపోయినా సహకార సంస్థలను మళ్ళీ వెలుగులోకి తెచ్చింది, పురోభివృద్ధి సాధించింది ఆనాటి ఎన్.టి. రామారావుగారి ప్రభుత్వమే. సింగిల్ విండో అప్పుడు ప్రవేశపెట్టింది. ఆనాటి నుంచి సహకార సంఘాలు పురోభివృద్ధి చెందడంలో సందేహం లేదు. ఈ బిల్లులో శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు, ఇతర స్థానిక సంస్థలలో ఇతర పదవులను అనుభవించే వారు సహకార సంఘాల పదవులను కలిగే దానికి అవకాశం లేకుండా చేయడం హర్షనీయమైన విషయం. అదే విధంగా మహిళా సభ్యులను గత ప్రభుత్వం నామినేట్ చేసి ఎన్నికలలో ప్రజాస్వామ్య పద్ధతులలో మెజారిటీ వోట్లతో గెలిచే ధైర్యం లేకుండా దొడ్డి దోవన ప్రవేశ పెట్టడం ఎంతో ఘోరమైన విషయం. ఈనాడు అదే పద్ధతి కొనసాగితే మన కార్యకర్తలు

కొంతమంది సంతోషపడే అవకాశం ఉన్నా కూడా అవన్నీ కాదని త్రోసి పుచ్చి ప్రజాస్వామ్య పద్ధతులకు మళ్ళీ శ్రీకారం చుట్టాలని రామారావుగారి నాయకత్వంలో మరింత పటిష్టం చేస్తున్నదానికి కాంగ్రెసు పార్టీ హర్షించవలసిన అవసరం ఉంది. అదే విధంగా ప్రత్యక్ష పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరపడం కూడా రెండవ సత్యం. రామారావుగారి నాయకత్వంలో ఇది గీటు రాయి, అని మనవి చేస్తున్నాను. గతంలో ప్రత్యక్ష ఎన్నికలు జరపకపోవడం వల్ల చాలా నష్టాలు జరిగాయి. ఇద్దరు బిడ్డలకంటే ఎక్కువ ఉన్న వారు ఎన్నికలలో పోటీ చేసే అవకాశం లేకుండా చేయడం హర్షణీయం. దేశంలో మనం ఎంత అనుకున్నా అభివృద్ధి సాధించలేకపోతున్నాము. దీనికి కారణం అధిక జనాభా. అధిక అవినీతి. జనాభాను తగ్గించాలంటే ఇది కూడా ఉపయోగపడుతుంది. ఇద్దరు బిడ్డలకుమించి ఉన్న వారు ఎన్నికలలో పోటీ చేసే అవకాశం లేకుండా చేయడం మంచి పద్ధతి అని నేను భావిస్తున్నాను. గత ప్రభుత్వ కాలంలో సహకార రంగానికి చెందిన అధికారులు, 11:2
అనధికారులు స్టడీ టూర్‌లని చెప్పి, విదేశాలకు వెళ్ళి, విహార యాత్రలు చేసి వచ్చారు. ఉ-
దానివల్ల జిల్లా సహకార కేంద్ర బ్యాంకులకు ఒక్క రూపాయి కూడ లాభంరాలేదు కాని, కొన్ని లక్షల రూపాయలు మాత్రం దుర్వినియోగం చేసిన విషయాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను.

నేను మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరేది, గత ప్రభుత్వ హయాంలో సభ్యత్వ రుసుంను 10 రూ.ల నుండి 100 రూ.లకు మార్చారు. దానిని బట్టి వారి ఉద్దేశ్యం కనపడుతున్నది. పేద వారికి అవకాశం లేకుండా, డబ్బు ఉన్న వారికే అవకాశం కల్పించే విధంగా చేయడం ఘోరమైన విషయం. కాబట్టి సభ్యత్వ రుసుంను తిరిగి 10 రూ. లు చేయాలని, పేద వారు కూడ సభ్యత్వం పొందే విధంగా అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు సొసైటీల సభ్యుల పదవీ కాలాన్ని మూడు సం. ల నుండి 5 సంవత్సరాలు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని తిరిగి మూడు సంవత్సరాలు చేశారు. పంచాయతీరాజ్ సంస్థల, స్థానిక సంస్థల, శాసనసభ్యుల, పార్లమెంటు సభ్యుల పదవీకాలం 5 సంవత్సరాలుంటే, సహకార సంఘాల పదవులను మూడు సంవత్సరాలకు చేయడం అన్యాయం. కాబట్టి తిరిగి 5 సంవత్సరాలు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇకపోతే పెయిడ్-సెక్రటరీల విషయం. పెయిడ్-సెక్రటరీల జీతాలకే వేలాది రూపాయిలు ఖర్చు అయిపోతున్నాయి. కాబట్టి వారిని పర్మినెంట్‌గా ఆ సొసైటీలోనే ఉంచడం న్యాయమైన పద్ధతి కాదని భావిస్తున్నాను. పర్మినెంట్‌గా ఉంచినట్లయితే, ఆయా సొసైటీల అధ్యక్షులతో కుమ్మక్కై అవినీతికి పాల్పడే అవకాశం ఉంటుంది. అప్పుడు ఆ సొసైటీలు బాగుపడే అవకాశం లేదు అని భావిస్తున్నాను. పెయిడ్ - సెక్రటరీలను ట్రాన్స్‌ఫర్ చేసే పద్ధతిని కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

వయబుల్ సొసైటీల గురించి కాంగ్రెస్ శాసనసభ్యులు చెప్పారు. వాటిని చిన్న, చిన్న సొసైటీలుగా చేయమని కోరారు. ఒకవైపు పెయిడ్–సెక్రటరీలు సంవత్సరానికి 30 నుండి 40 వేల రూ.లు జీతాలను డ్రా చేస్తూ ఉండి, ఇంకా చిన్న, చిన్న సొసైటీలుగా చేస్తే, సిబ్బందికి కనీసం జీతాలు కూడ చెల్లించలేని పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి వయబుల్ సొసైటీలను చిన్న చిన్నవిగా చేయవద్దని కోరుతున్నాను.

సహకార సంఘాలలోని పరిపాలకులు కానివ్వండి, సింగల్ విండో ప్రెసిడెంట్‌లు కానివ్వండి, కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్లు కానివ్వండి, ఎవరైనా డబ్బులు తిని అక్రమాలకు పాల్పడే వారిని, డబ్బును దుర్వినియోగం చేసే వారిని, ఎవరైనా సరే, శిక్షించినప్పుడే భవిష్యత్‌లో ఈ సొసైటీలు బాగుపడుతాయి. అధికారులు, అధ్యక్షులు జాగ్రత్తగా ఉంటారు. సిబ్బంది కూడ జాగ్రత్తగా ఉంటారు.

గౌరవ మంత్రివర్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు పూర్తి మద్దతు తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటయ్య:– ఈ రోజు సహకార సంఘాల చట్టాన్ని మార్పులు చేస్తూ, 12, 13, నంబర్ బిల్లులను ప్రవేశపెట్టారు. నేను వాటిని పూర్తిగా బలపరుస్తున్నాను.

సహకార సంఘాల్లో ఎక్కువగా వ్యాపారానికి సంబంధించిన ట్రాన్‌సాక్షన్స్ జరుగుతూ ఉంటాయి. అటువంటి దాంట్లో అనుభవం లేని అధికారులను మూడు నెలల కొరకు స్పెషల్ ఆఫీసర్స్‌గా వేసినందువల్ల ఆ సొసైటీల్లో నష్టాలు రావడానికి అవకాశం ఏర్పడుతుంది. "స్పెషల్ ఆఫీసరు ఫర్ ఎలక్షన్స్" అని సవరణ చేసి ఉంటే, ఎలక్షన్స్ అయిపోయిన తరువాత వాళ్ళు వెళ్ళిపోతారు. వ్యాపార విషయంలో ప్రభుత్వానికే అధికారం ఉంది. కాబట్టి సొసైటీల్లో అడ్మినిస్ట్రేషన్, వ్యాపారం అనే రెండు భాగాలుగా విడగొట్టి, అడ్మినిస్ట్రేషన్‌కు అధికారులను పెట్టి వ్యాపార విభాగాల వ్యవహారానికి కమిటీ సభ్యులతో "త్రీ మెన్ కమిటీని" వేస్తే సొసైటీలు బాగుపడుతాయి. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం సింగిల్ విండో కో–ఆపరేషన్ ఉండాలని చెప్పి చట్టాలు చేయడం జరిగింది. కాని అవి వ్యవసాయ పరపతికే పరిమితమయ్యాయి. అందులో లాంగ్ టెర్మ్, షార్ట్ టెర్మ్ లోన్లకు కూడా కలిపేశారు తప్ప, వాటి యొక్క అసలు ఉద్దేశ్యం ఇంతవరకు నెరవేరలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కో – ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్‌లో చాలా మిస్ అప్రోప్రియేషన్ జరిగింది. వాటిని తప్పించుకొనేందుకు చాలా మంది నాన్– అఫీషియల్స్‌ను ఆశ్రయించిన సందర్భాలు కూడా మనకు తెలుసు. కాబట్టి అటువంటివి భవిష్యత్‌లో జరగకుండా ఉండేందుకు క్యాష్ ట్రాన్సాక్షన్స్‌కు, వ్యాపార సంబంధాలకు మధ్య ఏ విధమైన లొసుగులకు అవకాశం లేకుండా చేసేందుకు వ్యాపార సంబంధ విషయాలను చూసుకొనేందుకు త్రీ–మెన్ కమిటీని వేసేందుకు ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలని చెప్పుతూ అవసరమయితే చట్టాన్ని మార్పు చేయవలసిందిగా మనవిచేస్తున్నాను.

తరువాత ఇంకొకటి, ఏ చట్టాల్లోనూ లేనటువంటిది ఒక కొత్త నిబంధనను ఈ రోజు మన ముందు పెట్టారు. ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ ఉన్న వాళ్లకు సొసైటీల్లో సభ్యత్వం లేదనే నిబంధనను బిల్‌లో పొందపరిచారు. ఇది ఎందుకు పెట్టారో నాకు అర్థం కావడం లేదు. సొసైటీల్లో లిమిటెడ్ లియబిలిటీ ఉన్న మెంబర్లు ఉంటారు కాబట్టి, వారు ఆ సొసైటీలకు బాధ్యులై ఉంటారు కాబట్టి మళ్లీ ఈ నిబంధనను పెట్టడం బాగుండలేదు. ప్రభుత్వానికి కూడా ఈ నిబంధన పెట్టాలనే ఉద్దేశ్యం లేదేమో కాని చట్టంలో మాత్రం దానిని పొందుపరిచినట్లుగా కనపడుతున్నది. ఈ విషయమై ఆలోచన చేయవలసిందిగా ప్రభుత్వానికి నేను సలహా ఇస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేసుకొంటున్నాను.

శ్రీ సి.హెచ్. రాజిరెడ్డి:–అధ్యక్షా, రెండు బిల్లుల గురించి ఒకేసారి మాట్లాడమని చెప్పారు. బిల్ నెంబర్ 12లో మూడు నెలల్లోనే ఎన్నికలు జరుపుతామన్నారు. దానిని మేము సమర్థిస్తున్నాము. కాని అదే సందర్భంలో రెండవ అంశంగా ఎన్నికలు జరిపించేంతవరకు స్పెషల్ ఆఫీసర్స్‌ను నియమిస్తామని చెప్పిన దానిని వ్యతిరేకిస్తున్నాం. ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉన్న తెలుగుదేశం పార్టీ కూడ గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పద్ధతిలోనే స్పెషల్ ఆఫీసర్స్‌ను నియమించి సొసైటీలను ఇబ్బందులపాలు చేయడం కంటే, ఇప్పుడు గ్రామ పంచాయితీలకు పర్సన్ ఇన్‌ఛార్జీలను వేసి ఏ విధంగా కొనసాగిస్తున్నారో, అదే విధంగా ఎన్నికలు జరిగేంతవరకు పాత పద్ధతినే కొనసాగిస్తే ఉపయోగకరంగా ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియ పరచుకొంటున్నాను.

రెండవది, 13వ నంబర్ బిల్‌ను మేము పూర్తిగా సమర్థిస్తున్నాము. గత కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తమను గుర్తించరని, తమ మీద విశ్వాసం ఉంచుతారో, లేదో అని అనుమానాలు ఉండటంతో దొడ్డిదారిలో అధికారంలోకి రావడానికి ఇద్దరు సభ్యులను నామినేట్ చేసే పద్ధతిని అవలంభించి, సొసైటీలను స్వాధీనం చేసుకొన్నది. తప్పుడు పద్ధతిని అవలంభించింది. ఇప్పుడు ఆ పద్ధతి కాకుండా నేరుగా ఎన్నికలు పెట్టడం, అందులోనూ 11.30
మహిళలకు రిజర్వేషను పెట్టడం చాలా హర్షించదగ్గ విషయంగా మేము భావిస్తున్నాం. ఏ ఉ. లక్ష్యంతో అయితే సహకార సంఘాల స్థాపించబడ్డాయో ఆ లక్ష్యం నెరవేరడానికి, సంస్థ అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందించేవిధంగా కార్యక్రమాలు రూపొందించాలి. ఎందుకంటే ఆ సంస్థలో వున్న సభ్యులే వాటికి యజమానులు. వారే వాటికి బాధ్యత వహించి సంస్థను నిర్వహించుకునే స్వేచ్ఛతో సహకార సంఘాల రూపొందించుకోబడ్డాయి. అయితే సహకార సంఘాలను స్వతంత్రంగా నిర్వహించి, అభివృద్ధి కావలసినన పద్ధతిలో చట్టాలను రూపొందించుకుని, అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. కాని చాలా సొసైటీలు అవినీతికి నిలయంగా మారిపోయాయి. ఈ అవినీతిపరులను ఏ విధంగా శిక్షించాలనే ఆలోచన, నేరం రుజువైతే మళ్లీ పాల్గొనకుండా చేయడం వంటివి స్పష్టంగా లేకపోవడం, ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల సహకార సంఘాల పూర్తిగా దివాళా తీసిన పరిస్థితి కనబడుతోంది. ఎన్నికైన అధ్యక్షులుగానీ, పెయిడ్ సెక్రటరీలుగానీ, ఇంకా పెద్ద సొసైటీ అయితే పై అధికారుల పాత్ర కూడా వుంటే అంతా కుమ్మక్కు అయ్యి కోట్లాను

కోట్ల రూపాయల దుర్వినియోగం అయ్యే పరిస్థితి వుంది. ఉదాహరణకు, వరంగల్లు సహకార బ్యాంకును తీసుకుంటే అది "సహకార బ్యాంకు" గా కాక "స్వాహాకార బ్యాంకు" గా మారిపోయింది. ఎవరు ఎంత తిన్నారో ప్రభుత్వ దృష్టికి, ప్రజల దృష్టికి తెస్తూ జిల్లా పరిషత్తులో తీర్మానం చేసినప్పటికీ వాళ్ల మీద చర్యలు తీసుకోలేదు. సహకార సంఘంలో సభ్యులుగా చేరడానికి, చేరిన వాళ్లకి న్యాయం జరుగుతుందన్న నమ్మకం కలగడం లేదు. ఖమ్మం జిల్లా కూచిమంచిలో ఒక సొసైటీలో రూ. 10 కోట్ల కుంభకోణం జరిగిందని పత్రికలలో వార్తలు వచ్చాయి. బ్యాంకు వ్యవస్థలాగా రైతులు అంతా ఉపయోగించుకునే లక్ష్యంతో లేకుండా దానికి భిన్నంగా జరగడం వల్ల నష్టాలు కనబడుతున్నాయి, కాబట్టి అటువంటి విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన పద్ధతిలో కార్యక్రమం రూపొందించాలేగాని అవినీతికి పాల్పడి, రైతుల సొమ్ము దుర్వినియోగం చేసే పరిస్థితి వుండకూడదు. వరంగల్లు జిల్లాలో రూ. 3 కోట్ల నుంచి రూ. 6 కోట్ల వరకూ దుర్వినియోగం జరిగింది. దీనిలో వుండే లొసుగు వల్ల బినామీ సొసైటీలు కూడ ఫారం చేస్తున్నారు. అతడు, అతని భార్య, కొడుకు, బంధువుల పేరుతో సొసైటీలు స్థాపించుకుంటూ లక్షలాది రూపాయలు డ్రాచేసి దిగమింగుతున్నారు. స్వచ్ఛంద సంస్థలుగానడుస్తున్న ఈ సొసైటీలను రాజకీయ సొసైటీలుగా మార్చి, పెత్తందారుల చేతులలో వీటిని బందీలుగా చేస్తున్నారు. వీటి గురించి ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం వుంది. అలాగే యిప్పుడు ఉన్న సొసైటీలలో వివక్షత కనబడుతోంది. బ్యాంకులలో లోను యిచ్చే విషయంలోగాని, లేదా యిచ్చిన లోను వసూలు చేసే విషయంలో గాని పెత్తందారులు, ధనికులకు ఒక రకమైన పద్ధతి, చిన్న, సన్నకారు రైతాంగానికి ఒక రకమైన పద్ధతిగాను వివక్షత కనిపిస్తోంది. ఈ రోజు సొసైటీలో లోను యివ్వాలంటే అదిలాంగ్ టెర్మ్‌గాని, షార్టు టెర్మ్‌గాని దానిలో పెద్ద రైతులకు, ధనిక రైతులకు ప్రయారిటీ యిస్తూ పెద్ద మొత్తంలో వున్న సొసైటీ డబ్బును కొద్ది మంది చేతులలోకి పోయేల చేస్తున్నారు. దానిలో చేరిన సభ్యులు పెద్ద మొత్తంలో ఉన్నప్పటికీ, చిన్న రైతులకు లోను యిచ్చే విషయంలో వివక్షణ జరుగుతోంది. దీనిని గురించి ఆలోచించాల్సిన అవసరం వుంది. లోన్లు వసూలు చేసే విషయంలో కూడా పెద్దలకు మినహాయింపు యిస్తున్నారు. లక్షల రూపాయలు తీసుకున్న వాళ్ల జోలికి వెళ్లడం లేదు. వెయ్యి, రెండువేలో తీసుకున్న చిన్న రైతుల నుంచి నిర్బంధంగా వసూలు చేస్తూ, తలుపులు బయట పడేస్తూ వున్నారు. ఇంత వసూలు చేస్తున్నా రాని టార్గెట్ వసూలు కావడం లేదు. పెద్ద మొత్తాలలో లక్షలాది రూపాయలు ఉండటం వల్ల వాళ్ల టార్గెట్ నిండటం లేదు. ఆ కారణంగా లోను యివ్వలేని పరిస్థితుల కూడా వస్తున్నాయి. ఈ వివక్షతను తొలగించాల్సిన అవసరం వుంది. సొసైటీలో చేరిన ప్రతి సభ్యుడికీ యిచ్చే లోను విషయంలో వివక్షత ఉండరాదు. వసూలు చేసే విషయంలో కూడా లేకుండా వుంటే అభివృద్ధి జరుగుతుంది. ఈ విధంగా స్పష్టమైన పద్ధతులు కొనసాగించాల్సిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. అలాగే సహకార సంఘాలకు సంబంధించిన విషయంలో కొన్నిచోట్ల పెయిడ్ సెక్రటరీలు వడ్డీ వేసే విషయంలో రైతుకు వాస్తవంగా యిచ్చిన డబ్బు ఎంత, దాన్ని ఎన్నిసార్లు ఇంటరెస్టు వేస్తున్నారు అనే విషయంలో చాలా గొడవగా వుంది. నా దగ్గర చాలా ఉదాహరణలున్నాయి. ఈ మధ్య సొసైటీ పేరుతో, చెట్ల పెంపకం కోసం యిస్తామని

వరంగల్ జిల్లా లింగంఘనాపూర్ మండలంలో యిచ్చారు రూ. 2,700 చేతికిచ్చారు. కాని 4-5 సంవత్సరాలు తిరగకుండానే కరువు వచ్చి చెట్లు దెబ్బతిన్నాయి. ఆ విషయాన్ని ప్రభుత్వ అధికారులకు వివరించినా పట్టించుకోకుండా, ఈవేళ ఆ చెట్ల నిమిత్తం యిచ్చిన సొమ్ము రూ. 2,700 లకు రూ. 13 వేలు కట్టాలని చెబుతూ వేడిస్తున్నారు. ఇది ఎంతవరకూ కరెక్టు? ఆలోచించాలి. డబ్బు వసూలు చేయవద్దని నేనడం లేదు. ఇంటరెస్టు ఏ పద్ధతిలో వేస్తున్నారు? ఈ చెట్ల పెంపకానికి ఏ విధంగా ఎంతవరకూ సహకారం అందించగలిగారు? ప్రోత్సహించే విషయం చెప్పడమే గాని, తర్వాత ఎంతవరకూ డెవలప్ అయ్యారనేది చూడకుండా రైతులను వేధించడమనేది వన్ సైడెడ్‌గా చేయడమే కాని మరేమీ కాదు. రైతు అభివృద్ధికి సరైన పద్ధతిలో, సరైనా టైములో డబ్బు, ఎరువులు అందిస్తే సీజన్ ప్రకారం రైతు పేమెంట్ చేయడానికి వీలుంటుంది. చాలా సందర్భాలలో సీజను అయిపోయేదాకా కూడా డ్రాయల్సు రావు. అంతా అయిపోయి, ఎండిపోయేక ఎరువులు, డబ్బు యిస్తే, ఆ డబ్బు వేరే విధంగా ఖర్చు కావడమే అవుతుంది. తెలంగాణా ప్రాంతంలోను, మెట్ట ప్రాంతాలలోనూ రైతాంగానికి సహకార సంఘాలు పెద్దమొత్తంలో లోన్లు సరైన సమయంలో యివ్వకపోవడం వల్ల పెద్దమొత్తంలో నష్టపోతున్నారు. దీనిలో సహకార సంఘాల అధికారులు, పాలకవర్గ సభ్యుల పాత్ర కూడా తప్పకుండా వుంటుంది. ఒక పద్ధతి ప్రకారం నిబంధనలు రూపొందించుకోవలసిన అవసరం వుంది. మంత్రివర్యులు యితరులతో ఆలోచించి నిర్ణయిస్తే బాగుంటుంది. దీనికి సంబంధించి ఒక సూచన చేయదలచుకున్నాను. సహకార సంఘాలకు సంబంధించిన విషయం మీద కేంద్రస్థాయిలో అన్ని రంగాలలో ఉన్న ప్రతినిధులతో కూర్చుని చర్చించి మోడల్ యాక్టు ఒకటి తయారు చేయడం జరిగింది. దానిని ఆధారం చేసుకని మన రాష్ట్రంలో యిక్కడ వున్న అధికారులు, అనధికారులు, సహకార సంఘాలతో సంబంధం వున్న వ్యక్తులతోను ఒక కమిటీ వేసి దానిలో పూర్తిగా చర్చించి, వారు చేసిన సూచనలను, సలహాలను పరిగణనలోకి తీసుకుని రైతాంగానికి, సహకార రంగానికి అభివృద్ధి కలిగేలా చేస్తే చాలా ఉపయోగకరంగా వుంటుందని నా మనవి. ఒక విషయం చెప్పదలచుకున్నాను. కో-ఆపరేటివ్ సెక్టారు అనేది గ్రామాలకు వెళ్ళి చూస్తే చిన్న, సన్నకారు రైతులు భయపడే పరిస్థితి వుంది తప్ప మేము సహకార సంఘం పెట్టుకుని, తద్వారా అభివృద్ధి చెందుతాము అనే ఆలోచన వారిలో కనబడటంలేదు. రైతాంగానికి దూరంగా ఈ సహకార రంగం వుంది, ధనిక వర్గానికి, పెత్తందారి వ్యవస్థకూ దగ్గరగా వుంది. గ్రామీణ ప్రాంతాల రైతాంగానికి దగ్గరగా పోయే విధంగా చట్టాన్ని రూపొందించాల్సిన అవసరం వుంది. దీనిని పెద్ద ఎత్తున ప్రక్షాళన చేయాల్సిన అవసరం కూడా వుంది. ప్రభుత్వం యిప్పుడు తీసుకున్న పద్ధతి ప్రకారం, డైరెక్టు ఎన్నికలలో ప్రజాస్వామ్య పద్ధతిలో అందరికీ అందుబాటులో వుండాలని, అటువంటి మంచి కార్యక్రమం తీసుకున్నదానికి, మహిళలకు రిజర్వేషను కల్పించినదానికి హర్షిస్తున్నాం. భవిష్యత్తులో కమిటీ తయారుచేసి అందరికీ ఉపయోగించేలా అవకాశం కల్పించేందుకు కృషి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. శ్రీనివాస్‌రెడ్డి (భాన్సువాడ):- అధ్యక్షా, ఈ రోజు ఆంధ్రప్రదేశ్ సహకార 11.40 తాత్కాలిక నిబంధనల బిల్, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల సవరణ బిల్లు ఏదయితే గౌరవ ఉ-

మంత్రివర్యులు ప్రవేశపెట్టారో దానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాను. ముఖ్యంగా ఈరోజు శాసనసభలోగాని, పార్లమెంట్‌లోగాని ప్రజా ప్రతినిధులమయిన అందరం కూడా 100 మందిలో 70 నుండి 80 శాతం వరకూ రైతు కుటుంబాల నుండి వచ్చిన వాళ్ళమే. ఈ రైతు శ్రేయస్సుకు పూనుకున్న సహకార సంఘాలు రైతులకు అందుబాటులో ఉండేవిధంగా, రైతులకు మంచి సేవలు అందించేవిధంగా రూపొందించవలసిన అవసరం, అవశ్యకత ఎంతయినా వుంది. తమరికి తెలుసు అధ్యక్షా, 1991లో జరిగిన సహకార ఎన్నికలు, అంతకు ముందు 1987లో జరిగిన సహకార సంఘాలకు వయబుల్ సొసైటీలుగా మార్చి కుదింపు చేసి 4560 సహకార సంఘాలను ఏర్పాటుచేసి ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు జరిపి, దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఒక గడప దిగి ఒక గడప ఎక్కి ఒక్కోచోటుకు వెళ్ళే కష్టం లేకుండా, బాధ లేకుండా అప్పుడు ఉన్న నాయకులు గౌరవ నీయులు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు ఏకగవాక్ష విధానాన్ని ప్రవేశపెట్టి దేశచరిత్రలో మొట్టమొదటి సారిగా మన రాష్ట్రంలో అమలు చేసిన ఘనత ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వానికి, రామారావుగారికి దక్కుతుంది అనే విషయం ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే ఎన్నికలకు భిన్నంగా 1991లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దొడ్డిదారిన అధికారానికి రావడానికి మహిళలకు రిజర్వేషన్ అని చెప్పి, పెట్టింది. రిజర్వేషన్ విధానానికి మేము వ్యతిరేకం కాదు. సక్రమయిన పద్ధతిలో మహిళలకు రిజర్వేషన్ చేయాల్సింది పోయి ఇద్దరు మహిళలను కమిటీలో నామినేట్ చేసే అప్రజాస్వామిక పద్ధతిలో ప్రత్యక్ష ఎన్నికలు రద్దుపరచి, పరోక్ష ఎన్నికలు జరిపి అధికారం హస్తగతం చేసుకోవడమే కాకుండా గత మూడు సంవత్సరాల ఈ సహకార సంస్థల చరిత్రను పరిశీలిస్తే, సహకార సంస్థలు స్వాహాకార సంస్థలుగా మారాయని తెలియజేస్తున్నాను. కావాలంటే జిల్లావారీగా రిపోర్టు తెప్పించవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు ఆ అధ్యక్షులు 12 మంది, 13 మంది డైరెక్టర్లను మంచి చేసుకోడానికే సమయం కేటాయించారు తప్ప రైతుల సమస్యల పరిష్కారం చేయడంలో సమయం సద్వినియోగం చేయలేక పోయారనే విషయం తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా ఎప్పుడు సీటు పోతుందో అనే భయంతో వారి దృష్టిని రైతుల సంక్షేమానికి మళ్ళించలేకపోయారు. జిల్లావారీగా రిపోర్టు తెప్పించి చూస్తే నూటికి 40 సహకార సంఘాలు నో కాన్ఫిడెన్స్ మోషన్ ద్వారా వీగిపోయినా పరిస్థితి కనిపిస్తుంది. దీని వలన సహకార సంఘాల అభివృద్ధి కుంటుపడిందని మీదృష్టికి తెస్తున్నాను. ఈనాడు అప్రజాస్వామిక పద్ధతిలో ఎన్నిక కాబడిన గత ప్రభుత్వ హయాంలోని కమిటీలను రద్దుపరచి ఎన్నికలు ప్రజాసౌమ్యంగా జరిపించడానికి కొంత కాలవ్యవధి అవసరం అని గౌరవ మంత్రిగారు చెప్పినదానితో ఏకీభవిస్తూ, ప్రభుత్వ అధికారులను నియమించి ఈ కార్యక్రమం జరపాల్సిన అవసరం ఉంది కాబట్టి దానికి మద్దతు తెలుపుతూ, చిన్న సవరణ ఉందని మంత్రిగారికి చెబుతున్నాను. ఇప్పటికే సభ్యులు చెప్పినట్లు సహకార సంఘాలకు పెయిడ్ సెక్రటరీల జీతాలకు, ఇతర ఖర్చులకు విపరీతమయిన భారం పెట్టి పడుతోంది. ప్రస్తుతం సహకార సంఘాలు వీటిని భరించే పరిస్థితిలో లేవు. ఇందులో క్లాజ్ పెట్టారు. ఇంతవరకు ప్రెసిడెంట్ రు. 200 వాడేదానికి అధికారం ఉండేది కానీ ఇక్కడ క్లాజ్ 3 లో

"Government or the Registrar as the case may be, fix the remuneration payable to the Special Officer appointed under the Section. The amount of such remuneration and other costs, if any, incurred in the management of the society shall be payable out of the funds of the society. వాళ్ళు ఎవరియితే అధికారులు నియమించబడుతున్నారో వాళ్ళు ఇతరంగా ఉద్యోగాలలో వున్నవారే వుంటారు. ఇది పార్ట్ టైం జాబ్. ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 వరకు ఉండవలసిన అవసరం లేదు. వారు పార్ట్‌టైం జాబు చేస్తారు కాబట్టి దానిపేరుతో సొసైటీ క్రింద 10 గ్రామాలలో తిరిగామని టి.ఎ., డి.ఎ., తీసుకోడానికి ప్రయత్నం చేస్తే సహకార సంఘాల నిధులు వీటికే ఖర్చుతాయని మీద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. అధికారులకు ఈ విధమయిన నిబంధన ద్వారా డబ్బు తీసుకొనే అధికారాన్ని కలిగించడం గురించి పునరాలోచించాల్సిందిగా కోరుతున్నాను.

ఇంతేకాకుండా ముఖ్యంగా ఈ బిల్లు విషయానికివస్తే మనరాష్ట్రంలోని మూడుజిల్లాలను ఐ.సి.డి.లుగా సెలక్టు చేయడం జరిగింది. అందులో నిజామాబాద్ కూడా ఒకటి. ఈ సింగిల్ విండో విధానం ప్రవేశపెట్టక ముందు అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ బ్యాంకులలో ఎల్.టి. లోనుకు దరఖాస్తు చేసుకుంటే దాదాపు సంవత్సరానికి కానీ అప్పు దొరకని పరిస్థితి ఉండేది. దీర్ఘకాలిక ఋణాలు కూడా అప్పుడు 60కోట్ల రూపాయలకు మించి ఇచ్చిన పరిస్థితి లేదు. సింగిల్ విండో విధానం ప్రవేశపెట్టిన తరువాత శ్రీ ఎన్.టి. రామారావుగారి నాయకత్వంలో వందలాది కోట్ల రూపాయలు దీర్ఘకాలిక ఋణాలుగా ఇచ్చిన విషయం మీకు తెలియజేస్తున్నాను. ఆనాటి స్వల్పకాలిక ఋణాలప్పై వడ్డీభారం ఎక్కువగా ఉందని గ్రహించి 50 శాతం సహకార బ్యాంకుల ద్వారా ఇచ్చి 50 శాతం కమర్షియల్ బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగింది. 4530 సహకార సంఘాల ద్వారా 2000 కోట్ల రూపాయలు స్వల్పకాలిక ఋణాలు మీరు ఇస్తే, సింగిల్ విండో విధానం ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం 87-88లొ స్వల్పకాలిక ఋణాలు 200 కోట్లను 600 కోట్లకు పెంచిన విషయాన్ని మీదృష్టికి తెస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాల రైతాంగానికి ఈ సహకార బ్యాంకులు ఎంతో అందుబాటులో వున్నాయి. ఐ.సి.డి. క్రింద డబ్బు కూడా ప్రస్తుతం ఉంది. దీనితో స్వల్పకాలిక, దీర్ఘకాలిక అప్పులు ఇవ్వడమే కాకుండా, నాన్ క్రెడిట్ బిజినెస్ చేయాలనే ఆలోచన ఉంది. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, రైతులకు అవసరమయిన ఇన్‌పుట్స్ కూడా ఈ విధానంలో చేర్చాలని కూడా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈ ఐ.సి.డి. నిధులకు ఎలాంటి వడ్డీ లేదు. వడ్డీ లేకుండా వ్యాపారం చేయవచ్చు ఇటువంటి పరిస్థితిలో ఐ.సి.డి. నిధులు ఈ మూడు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామిక పద్ధతిలో చేసిన ఎన్నికల ద్వారా ఎన్నుకోబడ్డ అధ్యక్షులుగానీ, కమిటీలుగానీ ఖర్చు చేయడం జరిగింది. దయచేసి వాటిప్పై విచారణ జరిపించాలని కోరుతున్నాను. ఒక్క సొసైటీలో కూడా లేదు. రైతుల వ్యాపారానికిగాని, పురుగుమందులు కొనడానికిగాని, రైతుల సంక్షేమానికి కానీ వాడకుండా మొత్తం స్వాహా చేయడం జరిగింది. దీనిని విచార

11.50 ఉ. చేయువలసిందిగా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈ ఐ.సి.డి.పి. నిధుల గురించి ఇంకొక సందేహం కూడా ఉంది. ఎంక్వైరీ వేస్తున్నారు. ప్రభుత్వం తరపున ఎంక్వైరీ వేస్తే ఏళ్ళు పడుతుంది. అదే ప్రైవేటు యాజమాన్యం దగ్గర ఒక గుమాస్తా కానీ, క్యాషియర్ కానీ, లేక ఒక బాధ్యత గల వ్యక్తికానీ డబ్బు తిన్నాడని తెలిస్తే మరుసటి రోజునే అతనిపై చర్య తీసుకోవడం జరుగుతుంది. విచారణ లేకుండా పట్టుబడతాడు. మరి అక్కడ ప్రైవేటు యాజమాన్యం దగ్గర సత్వర చర్యలు తీసుకున్నప్పుడు, డబ్బు తిన్నప్పుడు డబ్బు తిన్నాడని వెంటనే అట్టి వ్యక్తిని గుర్తించినపుడు, ఇక్కడ మాత్రం ఏళ్ళ తరబడి తిన్నటువంటి వ్యక్తి ఈనాడు మన ముందే భుజాలు ఎగరేసుకుని తిరుగుతున్నాడు. కోర్టులలో కేసులు పెండింగులో ఉన్నాయి, కోర్టుల ద్వారా స్టేలు తెచ్చుకుంటున్నారు. వారు తిరిగి ఎన్నికవుతున్నారు, అనే విషయం గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఎప్పుడైతే ఒక వ్యక్తి డబ్బు తిన్నాడనే ఆరోపణ వచ్చిందో, ఆ కేసును పరిష్కారం అయ్యే వరకు. కోర్టులో ఆ కేసు పెండింగులో ఉండనీయండి, మరి ఎక్కడైనా పెండింగులో ఉండనీయండి. సభ్యులు అంతా చెబుతున్నారు, ప్రజలు అంతా చెబుతున్నారు, ఫలానా 'ఎక్స్' డబ్బులు తిన్నాడని. మన అధికారులు 51వ ఎంక్వైరీ అంటారు. 52వ ఎంక్వైరీ అంటారు. ఇలా ఏళ్ళ తరబడి చేసినప్పటికీ, ఒక వేళ పొరపాటున నువ్వు తప్పు చేశావని అతని ఆస్తులు జప్తు చేస్తే, అతను కోర్టులకు వెళ్ళి స్టేలు తెచ్చుకుంటాడు. ఈ సహకార వ్యవస్థల ద్వారా కార్యక్రమాలు జరగాలి, మన డిపాజిట్ రెయిజ్ కావాలి అనుకుంటే, ఈ అధికారంలో ఉన్న వ్యక్తులు డబ్బును దుర్వినియోగ పరిస్తే, వారిపైన కఠిన చర్య తీసుకోవడమే కాకుండా, ఆ కేసు పరిష్కారమయ్యే వరకూ – ఎందుకంటే ఈ సొసైటీకి ఈనాడు ఒక అధ్యక్షుడు ఉంటున్నాడు, 5 లక్షలో, 10 లక్షలో తింటున్నాడు. ఆయనపై కేసు లేదు. కోర్టుకు వెళ్ళి స్టేలు తెచ్చుకుంటున్నాడు. మరొకసారి నామినేషన్లు వేస్తున్నాడు, మరొకసారి ఎన్నుకోబడుతున్నాడు. ఈవిధంగా మరొకసారి ఎన్నుకోబడితే, మళ్ళీ ఇంకొకసారి 4 లక్షలు తింటున్నాడు. వచ్చే సంవత్సరానికి ఇంకొక 5 లక్షలు తినడానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఎందుకంటే, నన్ను చట్టాలు ఏమీ చేయవు. నన్ను విచారణ జరపడానికి ప్రభుత్వాధికారులు నాపై ఏమీ చర్యలు తీసుకోరు అనే నిర్ణయం ఏర్పడడం వల్ల రోజు రోజుకి అవినీతి కాని, నిధుల దుర్వినియోగంకాని పెరిగిపోతోందని గౌరవ మంత్రిగారి దృష్టికి మీద్వారా తీసుకువస్తూ, అటువంటి వ్యక్తులు ఎన్నికలలో పాల్గొనకుండా సవరణలు చేయవలసిందిగా కోరుతున్నాను. ఇంక రెండవ విషయం. 13వ బిల్లులో ఒక క్లాజు పెట్టారు. ఇక్కడ ప్రత్యక్ష పద్ధతిలో మనము అధ్యక్షుడిని ఎన్నుకుంటున్నాము. ఆ అధ్యక్షుడు డి.సి. బ్యాంకు డెలిగేటుగా వెళతాడు. సమావేశాలలో పాల్గొంటాడు. అది కాకుండా క్లాజు 5లో, దయచేసి దీనిని సవరణ చేయవలసిందిగా కోరుకుంటున్నాను.

<u>Clause-5</u>:-"In the cast of such classes of co-operative societies as may be prescribed by the president shall, subject to the provisions of section 21-A, be elected by the

members of the general body from among themselves in the manner prescribed. The president elected under this sub-secton shall be an ex-officio member of the Committee." ఇది ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన అధ్యక్షుడు కాబట్టి, ఆయనకు డెలిగేట్‌గా డి.సి. బ్యాంకుకు వెళ్ళడానికి ఇంకొకరికి ప్రాతినిధ్యం కల్పించవచ్చుకాని, ఆయన స్థానంలో, ఆయనను ప్రక్కకు పెట్టి, జనరల్ బాడీ ద్వారా ఇంకొక వ్యక్తిని ఎన్నిక చేసుకుని, ఆయనను డెలిగేట్‌గా పంపించినట్లయితే జుట్టు పట్టుకునే పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి, అటువంటి పరిస్థితి రాకుండా ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడి స్థానంలో ఇంకొకరిని ఎన్నుకోకుండా వారినే డెలిగేటుగా పంపించే విధంగా దీనిని సవరణ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను. ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికల జరగబోతున్నాయి కాబట్టి, ఈ ప్రత్యక్ష ఎన్నికల ద్వారా, ప్రజాస్వామ్యంలో, 1987లో మన సభా నాయకులు, గౌరవనీయులు శ్రీ ఎన్ టి రామారావుగారు ఎన్నికలు జరిపి, ఆ మూడు సంవత్సరాల కాలంలో ఎల్ టి లోన్ కాని, ఎస్.టి లోన్ కాని, నాన్ క్రెడిట్ బిజినెస్ కాని, కోట్లాది రూపాయల వ్యాపారం చేసి, ఇటు సహకార రంగాలకు లాభదాయకంగానే కాకుండా, రైతాంగానికి కూడా మేలు చేసే విధానాలు జరిగాయి కాబట్టి రేపు జరగబోయే ఎన్నికల ద్వారా అటువంటి ప్రయోజనాలే కలుగుతాయని ఆశిస్తూ, ఈ అవకాశం కలిగించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. రాజమల్లు (పెద్దపల్లి):- అధ్యక్షా, సభలో ప్రవేశపెట్టిన ఈ 12, 13 బిల్లు లను నేను బలపరుస్తూ, సహకార శాఖా మాత్యులకు తమ ద్వారా ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. ఈ కో ఆపరేటివ్ సెక్టార్‌లో ఎన్నో సంఘాలు ఉన్నాయి ఫిషర్‌మెన్ సొసైటీలు ఉన్నాయి, అదే విధంగా గీత పారిశ్రామిక పనివారల సంఘాలు ఉన్నాయి. మరి ఫిషర్‌మెన్ సొసైటీల విషయం చూస్తే, మా ప్రాంతంలో ఈ ఎంప్లాయిస్, వారికి ఉద్యోగాలు ఉన్నప్పటికీ కూడా, వారు చేపలు పట్టకుండా సొసైటీలో సభ్యులుగా ఉంటూ, ఈ సహకార సంఘాల అధ్యక్షులను ఎన్నుకుంటూ వారియొక్క కర్తవ్యాన్ని, ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తున్నారు. ఈ క్లాజులో దానిని తీసివేయడం జరిగింది. అందుకు నేను సంతోషిస్తున్నాను. వారు చేపలు పట్టకుండా, ఆ సంఘంలో సభ్యులుగా ఉండడం కూడా సమంజసం కాదని మనవి చేసుకుంటున్నాను. తమ వృత్తి చేసుకునే ఫిషర్‌మెన్‌కు సభ్యత్వం ఇవ్వాలి, ఉద్యోగం చేసుకుంటూ, చేపలు పట్టుకోకుండా సహకార రంగంలో లబ్ధి పొందిన సందర్భాలు చాలా ఉన్నాయి. వారిని ఈ సంఘం నుండి సభ్యులుగా కూడా తొలగిస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈవ్యవస్థలో వారు చదువుకున్నవారు. ఎంతో మంది ఈ వృత్తిలో ఉన్న వారు నిరక్షరాస్యులుగా ఉంటున్నారు వారిని వీరు డామినేట్ చేసిన సందర్భాలు చూస్తున్నాము. మరి మా జిల్లాలో వారు డ[illegible] డైరక్టరుగా ఉన్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఎందుకంటే, వారు ఒక [illegible] గుత్తాధిపత్యం వహించి, ఫిషర్‌మెన్‌ను డామినేట్ చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి కాబట్టి ఎంప్లాయిస్‌ను తీసివేసినందుకు మంత్రివర్యులకు నేను అభినందనలు తెలుపుతున్నాను.

మా కరీంనగర్ జిల్లాలో కో ఆరేటివ్ సహకార సంఘాలకు డి.సి.సి. అధ్యక్షులుగా ఉన్న కాంగెరసు వారు ఏ విధంగా చేశారంటే, వారికి ఎన్ని సహకార సంఘాలు ఉన్నప్పటికీ కూడా వ్యవసాయానికి సంబంధించిన దాంట్లో రైతులకు ఎలాంటి సదుపాయాలూ ఇవ్వకుండా, వారికి ఋణాలు ఇవ్వకుండా... కాంగ్రెసులో ఉన్న నాయకులను గతంలో కూడా చూశాము. ఎలక్షన్లలో కూడా చూశాము. వారికి ప్రైవేటు లోన్స్, నాన్ సెక్టార్ లోన్స్, లక్షలాది రూపాయలు ఇచ్చి దుర్వినియోగం చేసిన సందర్భాలు కూడా చాలా ఉన్నాయి. నేను మనవి చేసేదేమిటంటే, కరీంనగర్ జిల్లాలో మూడు మాసాల క్రితం ఎంతో మంది ఉపాధ్యాయులకు లోన్స్ ఇవ్వడం జరిగింది. అగ్రికల్చర వ్యవస్థలో రైతులకు సదుపాయాలు కల్పించాలి, వారికి లోన్స్ ఇవ్వాలనే విషయం మరిచిపోయి, నాన్ సెక్టార్ ఫార్మ్సలో లోన్స్ ఇవ్వడం జరిగిందని మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, సకాలంలో ఋణాలు చెల్లించినప్పుడు వారికి ఐదున్నర శాతం సబ్సిడీ ఇవ్వడం జరిగింది. కాని కాంగ్రెసు వారి పరిపాలనలో మాటే కాని, చేతుల లేవని మనవిచేస్తున్నాను. సహకార రంగంలో ఉన్న లోపాలను మనం సరిదిద్ది, కరీంనగర్ జిల్లాలో చాలా లోపాలున్నాయి, అవన్నీ మంత్రివర్యులు పరిశీలించి, అధికారులు కానివ్వండి, ప్రెసిడెంట్లు కానివ్వండి, వారు చేసిన పొరపాట్లు బయటకు తీసుకువస్తారని మంత్రివర్యులకు సభా ముఖంగా మీద్వారా మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):– అధ్యక్షా, 1995 జనవరి 20వ తేదీన ప్రవేశపెట్టబడిన ఈ సహకార సంఘ బిల్లును నేను సమర్థిస్తున్నాను. 1964లో ఈ సహకార రంగం అనే యాక్టును ప్రవేశపెట్టడం జరిగింది. మన రాష్ట్రంలో దగ్గర దగ్గర 75 శాతం మంది రైతాంగం ఉండడం జరిగింది. వ్యవసాయానికి సంబంధించి ఈ యాక్టును తెచ్చినందుకు మేమంతా ఆరోజు చాలా సంతోషించాము., ఇంక ఈ యాక్టు విషయంలోకి వస్తే, ఆరోజున దీర్ఘకాలిక, ఋణాలు ఈ యాక్టు పరిధిలో అర్బన్ బ్యాంకుల్లో ఇవ్వడం జరిగింది. తరువాత సహకార సంఘాల బ్యాంకులు చిన్నచిన్న బ్యాంకులలో స్వల్పకాలిక ఋణాలు కూడా ఇవ్వడం జరిగింది. ఒక్కొక్క ఋణానికి ఒక్కొక్క సహకార బ్యాంకుకు వెళ్ళడం, రైతాంగానికి కావలసిన ఋణాలు సక్రమంగా వారు ఇవ్వకపోవడం, ఒక పెద్ద సహకార సంఘంలో ఉన్న అధ్యక్షుడి ద్వారా ఏ పది మందో, ఐదు మందో మెంబర్లుగా ఉండడం, ఆ ఉన్నవారు ఎవరికి ఏమి ఇస్తున్నారో తెలియని పరిస్థితులు ఉండేవి. 1987లో మరి అన్నగారి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ సంఘాలలో కొన్ని ఈ రకంగా ఉండడం గమనించింది. కొన్ని సహకార సంఘాలకు రెండు మూడు బ్యాంకులు ఉండడం, దీనివల్ల చాలా లాస్ రావడం, సహకార సంఘాల అధ్యక్షులు డబ్బును స్వలాభంకోసం వాడుకోవడం, ఏమి జరుగుతోందో, రైతాంగానికి తెలిసే పరిస్థితి లేకుండా పోయింది. 1987లో తెలుగుదేశం ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని తీసుకురావడం జరిగింది.
12:00 ఏక గవాక్షంగా సొసైటీలను పెట్టి ఒక్కొక్క సభ్యుడికి రు. 10 చొప్పున సభ్యత్వం
మ. ఇప్పించడం జరిగింది. చిన్నకారు, సన్నకారు రైతులు, సామాన్య బడుగువర్గాలు సమాజంలోని ప్రతిఒక్కరూ ఆ రోజులలో ఈ సంఘాలలో సభ్యులుగా ఉండే అవకాశం

తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిందని గుర్తు తెస్తున్నాను. అప్పటికే సహకార సంఘాలలో లక్షల, కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగింది. 'అన్నగారు' వచ్చిన తరువాత రు. 93 కోట్లు ఉన్న సబ్సిడీని రద్దుచేయడం జరిగింది. రైతుల భారం తప్పించడానికి ఎవరయితే లోన్ కడుతున్నారో వారికి 100 కి 5 పైసల చొప్పున సహకారంగా ప్రతి ఒక్కరికీ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మేము అడిగితే 3 పైసలు ఇస్తామన్నారు. రు. 38 కోట్లు అయింది. ఇంతవరకూ ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. ఒక 1992లో మహిళలను నమినేట్ చేశారు. రాష్ట్రంలో ఉన్న 400 సహకార సంఘాలన్నీకూడా వారే కైవసం చేసుకున్నారు. ప్రత్యక్ష ఎన్నికలు లేవు కాబట్టి ఇద్దరు మహిళలను నామినేట్ చేశారు. మహిళలంటే అభిమానం ఉంటే కనీసం ఒక్క సొసైటీకన్నా ఒక మహిళను అధ్యక్షురాలిగా చేశారా అని అడుగుతున్నాను. వారు అప్పుడు సభ్యత్వాన్ని రు 100/-కి చేశారు. అలా చేస్తే అది సహకార సంఘం ఎలా అవుతుంది. సహకారం అంటే పల్లెల్లో. గ్రామాలలో ఉన్న రైతాంగానికి కావలసిన ఏర్పాట్లు చేయాలి అందరికి లోన్స్ ఇవ్వాలి. అటువంటి సహకార సంఘంలో సభ్యత్వ రుసుము 100 రుపాయిలకి చేస్తే ఎవరూ సొసైటీలో సభ్యులుగా చేరలేకపోయారు. అది అప్పటికీ ఇప్పటికీ తేడా, చిలకలూరిపేట ఎం.ఎల్.ఏ. పెయిడ్ సెక్రటరి విషయం ఏమిటని అడిగారు డి.ఏ.పి. ఎరువుల సంగతి ఏమయిందని అడుగుతున్నాను. ఈ ఎరువుల ధరలు ఎప్పుడయితే పెరిగాయో అప్పుడు ఈ సొసైటీలకు ఒక్క బస్తా అయినా ఇచ్చిందా అని అడుగుతున్నాను. కాంగ్రెస్‌వారి హయాంలో రైతాంగం పరిస్థితి, వారి అగదాట్లు ఏమిటో తమ దృష్టికి తెస్తున్నాను. చిలకలూరిపేటలో ఇద్దరు రైతులు ఎందుకు ప్రాణాలు కోల్పోయారు? అప్పాపురంలో ఇద్దరు రైతులు చనిపోయారు రైతులకు సబ్సిడీ ఇస్తూ రైతాంగాన్ని ఆదుకుంటే ఎందుకు ఈ విధంగా జరుగుతుంది. వారిని ఈ విధంగా తుపాకి గుండ్లకు ఎందుకు బలిచేయవలసి వచ్చింది. పోటో సిస్టమ్ మా ప్రభుత్వం పెట్టింది, ఆ ప్రభుత్వం పెట్టలేదు, వారు తీసివేశారు. కానీ ఈ బిల్లు డైరెక్టు ఎలక్షన్ కోసం పెట్టబడింది. రైతుల పరిస్థితిని ఏ విధంగా కొల్లగొట్టారో నేను చెప్పాను. మహిళలను నామినేట్ చేసే మహిళా లోకాన్ని కించపరచారు. వారు అలా ఎందుకు చేయాలి. సగభాగంగా ఉన్న మమ్ముల్ను కించపరచారు. ప్రత్యక్ష ఎన్నికలు ఎందుకు పెట్టలేదు ఎందుకు అలా మోసం చేశారు మహిళల మీద అభిమానం ఉందా? కించపరచే విధానాన్ని అవలంభించారేతప్ప మహిళలకు సక్రమమయిన విధానాన్ని ఇవ్వలేదు సంస్థాగత ఎన్నికల ఇంతవరకూ పెట్ట లేదు. మునిసిపాలిటీలకుగానీ, జిల్లా పరిషత్తులకుగానీ, పంచాయితీలకుగాని దేనికి ఎన్నికలు పెట్టలేదు కేవలం జనరల్ ఎలక్షన్ తప్ప దేనికి ఎలక్షన్ పెట్టలేదు. ఒకవేళ ఎన్నికలు పెట్టినట్లయితే ఓటమి చవిచూస్తామని పెట్టలేదు. స్పెషల్ ఆఫీసర్స్, గ్రూప్ ఆఫీసర్స్ అని పెట్టి మొత్తం ఇష్టం వచ్చినట్లు ఆఫీసర్ల రాజ్యంగా చేశారు కానీ ప్రజా రాజ్యం చేయలేదు. కానీ ఇప్పుడు ఇటువంటి చక్కని బిల్లుని ప్రవేశపెట్టినందుకు అందరూ హర్షం తెలుపుతున్నారు. దీనిని నేను బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ ఎం. ఆంజనేయులు (పెందుర్తి):**– నేను ఈ బిల్లులోని క్లాజులను గురించి మాత్రమే మాట్లాడతాను. ఎందుకంటే, సహకార సంఘాల పని విధానం గురించి అప్పుల

వసూళ్ళ గురించి మాట్లాడదలుచుకోలేదు. మంత్రిగార్ని తమద్వారా కోరేదేమంటే దీనిని ఉపసంహరించుకోవచ్చు లేదా పాస్ చేయించుకోవచ్చు. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా ఎవరు ఏదయితే చెప్పారో ఈ రోజు అధికారపక్షంలోకి వెళ్ళగానే ఇది వారి ఒరవడిలోనే. కాంగ్రెస్‌పార్టీ ఒరవడిలో ఈ మొత్తం క్లాజులు వచ్చాయనేది మనవిచేస్తున్నాను. ఈ టెంపరరీ ప్రొవిజన్ క్లాజ్ పాస్ చేయడం అంటే మనం రాష్ట్ర ప్రజల ముందు కోఆపరేటర్స్ చాలా అపహాస్యం పాలవుతారు. కోఆపరేటివ్ యాక్టు సెక్షన్ 31 (11) బి లోనే ఉంది. దానిలో స్పష్టంగా ఏమి చెప్పారు అంటే "It shall be the duty of Registrar to conduct the elections to the Offices of the Committee before expiry of the term." ఇలా స్పష్టంగా పేర్కొనబడి ఉంది. రిజిష్ట్రార్ పని ఇది. ఆయన ఎన్నికలు నిర్వహించాలి అని దాని మీద డిసిషన్స్ వచ్చాయి It is not a
12·10 direction, it is mandatory. ఆయన తప్పనిసరిగా ఆ పని చేయాలి ఎలక్షన్స్
మ· జరపాలి. దానికి మనము ఇక్కడ టెంపరరీ ప్రొవిజన్స్ పెట్టి 3 నెలలపాటు ఆయన పోస్ట్ పోన్ చేయవచ్చు అంటున్నాము. ఇది ఎట్లా ఉంటుంది అంటే ఒక ఆఫీసరు పై ఒక రెస్పాన్సిబిలిటీని పెట్టి నీవు ఆ పని చేయవచ్చు, నీకు హక్కు ఇస్తున్నాము. నీవు పోస్ట్‌పోన్ చేయవచ్చు అని అంటున్నాము. ఈ సెకండ్ యాక్టులోకి వచ్చిన తరువాత ఇది చూస్తే పరస్పరం విరుద్ధంగా, బాధ్యతారహితంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. రెండవది స్పెషల్ ఆఫీసర్ని అప్పాయింటు చేయడం గురించి. ఒక వారం రోజుల క్రితం గౌరవ ముఖ్యమంత్రిగారు, ప్రముఖమైన కో-ఆపరేటర్ డాక్టర్ కురియన్‌గారు ఇక్కడకు వచ్చినప్పుడు ఆ మోడల్ బిల్లు ఆ ప్రాతిపదికగానే మేము చట్టాన్ని చేస్తామని ప్రకటన చేసి ఉన్నారు. ఇది దానికి అనుగుణంగానే ఉందో లేదో పరిశీలించవలసినదిగా కోరుతున్నాను. నేను 1957 లోని కో-ఆపరేటివుస్ జోలికి పోవడం లేదు. లేకపోతే అంతకు ముందు ఉన్న అర్ధనారీశ్వరన్ కమిటీ రికమండేషన్స్ జోలికి పోవడం లేదు. అవన్నీ ఈ శాసనసభలో చర్చించడానికి సమయము లేదు. చివరికి 'బ్రహ్మ ప్రకాష్ చౌదరి' నాయకత్వములో ఉన్న కమిటీ, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వములు సూత్రప్రాయంగా అంగీకరించినటువంటి ఈ మోడల్ బిల్లును అందరం అంగీకరిస్తున్నాము. నేనూ అంగీకరిస్తున్నాను. కేంద్రములో ఉన్న కాంగ్రెస్ పార్టీకి, గత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి కానీ చిత్తశుద్ధి లేదు. 1991లో మేము ఆమోదించామని చెప్పారు. ఆచరణలోకి, అమలులోనికి రాకుండా చేశారు. శ్రీ రాంభూపాల్ చౌదరి ప్రకటన చేశారు ఆ తరువాత లక్ష్మీనారాయణగారు ఇలా అనేక మంది మంత్రులు వచ్చారు, అయినప్పటికి వారు దానిని అమలులోకి తీసుకురాలేదు. అలాగే శ్రీ బలరాం జక్కర్ కేంద్రములో ఆ మోడల్ బిల్లును ఈసారి సెషన్‌లో పెడతామని చెప్పారు కాని ఇంతవరకూ చేయలేదు వారికి చిత్తశుద్ధి లేదు. కానీ, మేము మిత్రపక్షంగా ఉన్నాము. మేము చెపుతున్నాము. అదే ముఖ్యమంత్రిగారు ఈ మోడల్ బిల్లు చట్టాన్ని సమూలంగా మార్చబోతున్నామని చెప్పారు. అదే రోజు గౌరవనీయులైన సహకార శాఖ మంత్రి మోడల్ బిల్లు చట్టాన్ని పరిశీలిస్తామని అన్నారు. ఈ మాటలు విన్నాక నాకు భయంవేస్తోంది. మీరు కూడా అదే ధోరణిలో నడుస్తున్నారని నాకు ఆత్మ, పరమాత్మ,

పైన నమ్మకం లేదు కానీ "బ్రిహ్మప్రకాష్ చౌదరిగారి" ఆత్మ క్షోభిస్తుంది ఆయన కేంద్ర ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చిన తరువాత అది ఆమోదించిన తరువాత ఆయన చనిపోయారు కానీ. ఆ బిల్లుని సూత్రప్రాయంగా ఆమోదించి ఈ రోజుకి నాలుగు సంవత్సరాలు అయినా గౌరవనీయ మంత్రిగారు ఇస్తున్నామని చెపితే దానిని బుట్ట దాఖలు చేస్తారని అనుమానం ఉంది. ఆ మోడల్ బిల్లు ప్రాతిపదికగా చేసుకొంటే. ఈ స్పెషల్ ఆఫీసర్ అప్పాయింటుమెంటు మాత్రము దానికి పూర్తిగా భిన్నంగా ఉంది. The trust of the model Bill ఏమంటే రిజిస్ట్రార్‌కి, అలాగే ప్రభుత్వ యంత్రాంగం జోక్యం కలుగ జేసుకోకుండా ఉండడానికి స్పెషల్ ఆఫీసర్ అప్పాయింట్‌మెంట్ లేకుండా చేయడానికి పూర్తిగా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సభ్యులు, జనరల్ బాడీ, బై లాస్, వాటికి అనుగుణంగా ఉండాలని చెప్పాము తాత్కాలికంగా కావాలని చెపితే, మోడల్ బిల్లు ఆ ప్రాతిపదిక అని చెపుతున్నాను. దానికి పూర్తిగా వ్యతిరేకమైన క్లాజ్ ఈ రోజు తీసుకువచ్చి ఇక్కడ పెడుతున్నాము. దీంట్లో ఈ స్పెషల్ ఆఫీసర్ అప్పాయింట్‌మెంటు ఉంది. గత వారము రోజులలో అధికారులు మాత్రమే నియమించబడతున్నారు. ఇది వాస్తవమే, కానీ ఈ క్లాజ్ పూర్తిగా చదివితే అనధికారులను, ప్రత్యేకంగా నియమించుకొనే ప్రమాదం ఉంది. నియామకాలు మీకు ప్రతిసారి చెప్పి జరగవు. అక్కడ ఉన్నటువంటి, 'ఇన్ ది నేమ్ ఆఫ్ రిజిస్ట్రార్' – ఆ పవర్స్ డెలిగేట్ చేయబడుతున్నాయి. ఆ డి.సి.ఓ.లలో డి.ఆర్.లలో వారు ఇష్టము వచ్చినట్లు అనధికారులకు సైతం ఇవ్వవచ్చు. అధికారులకు అయితే రెమ్యునరేషన్ ఉండవలసిన అవసరం లేదు. మీరు అది చెపుతున్నారు. మోడల్ బిల్లు ప్రాతిపదికగా మేము చట్టాన్ని తీసుకువస్తామంటే, దాంట్లో ఉన్న సారాంశానికి పూర్తిగా భిన్నమైన పద్ధతిలో క్లాజెస్ ఉన్నాయని మనవి చేస్తున్నాను.

రెండవ బిల్లు చాలా ప్రమాదకరమైనటువంటిది. వాస్తవాన్ని మర్చిపోయి, ఈ బిల్లులు ప్రవేశపెడుతున్నారు. సభలో చాలామంది మాట్లాడమే ఈ సింగిల్ విండో సిస్టమ్‌ని దృష్టిలో పెట్టుకొని 4500 సంఘాలను దృష్టిలో పెట్టుకొని చట్టాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. దురదృష్టవశాత్తు, ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పటికీ, గౌరవనీయ, మంత్రిగారు శాసనసభకి ఏమి తెలియజేస్తున్నారంటే జనవరిలో ఎన్నికలు జరుపబోతున్నాము. మన రాష్ట్రంలో 48 వేలకు పైగా సహకార సంస్థలు ఉన్నాయి. వాటిలో అయిదు, ఆరు వేల సంస్థలకు ఎన్నికలు జరుగబోతున్నాయి. కాబట్టి 10 పర్సెంటు 15 పర్సెంటు ఎన్నికలు జరుగబోతూ ఉంటే వాటిని దృష్టిలో పెట్టుకొని మొత్తం చట్టానికి సవరణలు ప్రతిపాదించినప్పుడు మిగతా సంస్థలకు వచ్చే ప్రమాదం మనము పరిశీలనలోకి తీసుకోవడం లేదు. అలా అయితే వచ్చే మూడు నాలుగు మాసములలో ఎన్నికలు జరపాలి. ఆ సంస్థలకు మాతరమే పరిమితం చేయండి. తరువాత దీనిని రద్దు చేయండి. ఆ టెంపరరీ బిల్లుకి పర్మినెన్సీ లేదని ఒక మూడు మాసాలలో తొలగిస్తామంటే ఏదో వేసుకొన్న It will be applicable only to Single Window system, Primary Agricultural Co-operative Society and Central and State Co-operative Banks -

బ్యాంకు అంటే ఏమీ ప్రమాదం లేదు. కొన్ని సంస్థలు బిల్డింగ్ సొసైటీలు, టౌన్ అండ్ అర్బన్ బ్యాంకులు ఉన్నాయి. ప్రభుత్వం యొక్క ఆర్థిక సహాయం ఏ మాత్రం తీసుకోనటువంటి సంస్థలకు ఇంకా ఎక్కువ పరిమితులు విధించడం, రిస్ట్రిక్షన్స్ పెట్టడం అంటే ఈ మోడల్ బిల్లులకు వ్యతిరేకం అందువల్ల ఆలోచించి దీనిని పరిమితం చేయండి. జరుగబోయేటటువంటి ఎన్నికలకు 'ప్యాక్స్'కి మాత్రమే (ప్రయిమరి అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ సొసైటీ) వర్తింపజేయాల్సిందిగా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రెండవ బిల్లు అత్యంత ప్రమాదకరమైనది. ఎందుకంటే ఉద్యోగులు, పి.ఎ.ఓ.లు అలాగే అనేక మందిని డిస్క్వాలిఫై చేస్తున్నాను. గత సంవత్సరం ఎన్నికలు జరిగిన అనేక సంస్థలు ఉన్నాయి. డిస్క్వాలిఫికేషన్ వల్ల కొన్ని సంస్థలు, బిల్డింగ్ సొసైటీలలో వాటాలు ఒకేసారి రద్దు అయ్యే ప్రమాదం ఉంది. అందుకని దీని యింప్లిమెంటేషన్ ఏమిటి? ఎన్ని సంస్థలపై పనిచేస్తుంది అనేది కాకుండా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కో-ఆపరేటివ్స్ చరిత్ర చూస్తే రాజకీయ ప్రత్యర్థులపై ఒకరిని దెబ్బ కొట్టడానికో, ఒకిరికి అనుకూలం చేసుకోవడానికో చట్టములను సవరణ చేసిన చరిత్ర వారికి ఉంది. అదే పద్ధతిలో మీరు పోదాం అనుకొంటే మేము చేయగలిగింది ఏమి లేదు. పాత పద్ధతిలో ఆలోచనలు కొనసాగినట్లుగా ప్రొవిజన్స్ చేస్తున్నట్లు కనిపిస్తున్నాయి. మొత్తం 48 వేల సంస్థలు ఉన్నప్పుడు అయిదు, ఆరు వేల సంస్థలు దృష్టిలో పెట్టుకొని సవరణలు చేయవద్దని, విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ నిబంధనలను మేనేజింగ్ కమిటీలకు వర్తింప చేస్తున్నారు. కేరళ, గుజరాత్ రాష్ట్రములలో వచ్చిన సవరణలను చూడండి. వారు ఛైర్మన్ పోస్టులకు మాత్రమే డిస్క్వాలిఫికేషన్స్ పెట్టారు. ఈ రోజు ఫైనాన్సియల్ కమిట్మెంట్ లేనప్పుడు, కొన్ని సంస్థలకు అయితే ప్రభుత్వ ఆర్థిక సహాయం లేనప్పటికి వాటిపై ఎందుకు పెత్తనం చేయాలో. అర్థం కావడం లేదు. అక్కడ ఉన్న జనరల్ బాడికి అధికారాలు ఇస్తే మంచిది. మీరు పెట్టేటటువంటి సవరణలు ముఖ్యంగా ప్యాక్స్‌కి సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకులకి ఎన్నికలు జరుపబోతున్నాం వాటిని దృష్టిలో పెట్టుకొని టెంపరరీ ప్రొవిజన్స్ పెట్టారు. అందువల్ల వారికి మాత్రమే వర్తిస్తుందని చెప్పి మిగతా వాటికి పెట్టకుండా ఉన్నప్పుడు మాత్రమే కొంత మంచి జరుగుతుంది. లేకపోతే గత అనుభవాలు తెలిసినవే. మీరు ఒక వేళ రెండు బిల్లులు పెట్టాలని పట్టుపడితే ఈ రిస్ట్రిక్షన్స్‌ని ఏదైతే డిస్క్వాలిఫికేషన్ 21 (ఎ) క్రింద పెడుతున్నారో అది మేనేజింగ్ కమిటీ మెంబర్స్ అందరికి కాకుండా ఛైర్మన్‌కి పెట్టండి. లేదా అసలు గవర్నమెంటు ఫైనాన్షియల్ ఎయిడ్ (అసిస్టెన్స్) ఉన్నటువంటి వారికి మాత్రమే పరిమితం చేయండి. ముఖ్యంగా టౌన్ అండ్ అర్బన్ బ్యాంకులకు మాత్రం ఈ క్లాజులు వర్తింప చేయవద్దని మనవి చేస్తున్నాను. ఇటీవల నురా కమిటీ రిపోర్ట్ వచ్చిన తరువాత మన కేంద్ర ప్రభుత్వానికి దేశంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలకు రిజర్వు బ్యాంకు వారు చెప్పారు వారి యొక్క ఫంక్షన్స్ వేరేనని. ప్రయిమరీ కో-ఆపరేటివ్ సొసైటీలు పని చేస్తున్నప్పటికీ, రిజర్వు బ్యాంకు పరిధిలోని, వచ్చారు కాబట్టి సపోర్ట్ నాప్కర్ పెట్టమని చెప్పారు. వాటిని ఆమోదంలోకి తీసుకొంటూ మనం ఈ రోజు చేసే చట్టము ఆ అర్బన్ బ్యాంకులకు వర్తిస్తుందనేది దృష్టిలో

పెట్టుకొన్నప్పుడు ఆ ఎగ్జమ్షన్ ముఖ్యంగా టౌన్ మరియు అర్బన్ బ్యాంకులకు వర్తింపచేస్తే అక్కడ చాలా నష్టాలు వస్తాయి. ఈ రోజైనా 70 బ్యాంకులు ఉంటే 50 బ్యాంకుల వరకు లాభాలలో నడుస్తున్నాయి. దీంట్లో నడిచేటటువంటి సహకార సంస్థలను కూడా, ప్రభుత్వం యొక్క ఆర్థిక సహాయం లేకుండా ఉన్నటువంటి సంస్థలను కూడా నష్టం చేసిన వారము అవుతాము. అందుకని మీరు రెండో బిల్లును మాత్రమే ఆపాలి ఆ12.20 డిస్‌క్వాలిఫికేషన్స్ బిల్లును కొన్నాళ్ళపాటు ఆపాలి. అది పరిశీలన చేయవచ్చు. దాని వల్లను. యిప్పుడు మునిగిపోయేదేమీ లేదు. ఎన్నికలు జరపాలంటే యిది అవసరం కాబట్టి బ్యాంక్స్‌కు సంబంధించి మాత్రమే దీనిని వర్తింపచేయండి. అలాగే సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకులకు మాత్రమే వర్తింపచేసి రెండవ బిల్లును కొంత పరిశీలన చేయడం మంచి పద్ధతి. లేకపోతే కొన్ని మినహాయింపులు యిచ్చి, అవసరమైన సహకార సంస్థలకు మాత్రమే దీనిని పరిమితం చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. సీనియర్ సభ్యులు ముందుగా మాట్లాడుతూ చెప్పారు. మిత్రపక్షాలము కనుక మమ్ములను యిబ్బందుల్లో పెట్టక తగు నిర్ణయాలు తీసుకోవలసిందిగా మీ ద్వారా చెపుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా మనం ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాము. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎందో మంది ఛైర్మన్‌లను నామినేట్ చేయడం జరిగింది. మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌కు సంబంధించి చెప్పాలంటే కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఛైర్మన్ నామినేట్ చేయడం జరిగింది. అయితే ఛైర్మన్ చేసిన పని వెంటనే ఒక ఏర్ కండిషన్డ్ కారు కొనుక్కోవడం. అందులో తప్ప ఆయన ఆఫీసులో కూర్చొనటువంటి పరిస్థితి వచ్చింది. మార్కెడ్‌కు మన రాష్ట్రంలో కోట్లాది రూపాయల ఆస్తుల వున్నాయి. అయితే దాదాపు 12 మాసాల నుంచి అందులో పని చేస్తున్న ఉద్యోగులకు మాత్రం జీతభత్యాలు లేవు. ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులు చాలా వివరంగా చెప్పారు – రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంస్థలకు సంబంధించినటువంటి లొసుగుల గూర్చి. మంత్రిగారు బిల్లు నెం. 12లో కొన్ని విషయాలు చెప్పారు. సబ్‌కమిటీ వేశారు. బాగా ఆలోచించి నిర్మాణాత్మక మార్పులు తీసుకువచ్చేందుకు యిందులో సవరణలున్నాయన్నారు. ఇందులో యిప్పుడు వున్న పరిస్థితులను అధికమించడానికిగాను ఒక స్పెషలాఫీసరును అప్పాయింట్ చేయడం, తరువాత మూడు నెలలలోగా ఎన్నికలు జరిపించాలన్న ఆలోచన చేయడం బాగుంది. అయితే వీటిని ఒప్పుకున్నా కూడా అసలు మీ సబ్ కమిటీ యిచ్చిన నిర్మాణాత్మకమైన సూచనలేమిటి? బిల్లు నెం. 13లో పేర్కొన్న విధంగా కేవలం డైరెక్టు ఎన్నికలు. మహిళా సభ్యుల నిద్దరిని నామినేట్ చేయడం వంటి రెండు,. మూడు విషయాలు తప్ప యింకేమీ లేవా? రాష్ట్రాన్ని పీడిస్తున్న అంశాలు ఈ రాష్ట్రంలో యింకా ఎన్నో వున్నాయి. మంత్రిగారిని చెప్పమనండి ఈ రాష్ట్రంలో ఎటువంటి కుంభకోణాన్ని ఎదుర్కొనటువంటి సహకార సంఘమేదైనా వుందేమో? వుంటే ఒక దాని పేరు చెప్పమనండి. ప్రతి ఒక్కదానికి రికవరీనో మరోటో అంటూ కలిగివుంది. ఇందులో ప్రొవిజను అన్నది ఎన్నికలు పెట్టడం కోసం మాత్రమే 51వ సెక్షనులో యివ్వబడింది. ప్రతి ఒక్క సహకార సంస్థ కోట్లాది రూపాయలు బాకి

పడ్డాయి. మీరు సింగిల్‌విండో సిస్టమ్ గూర్చి ఆలోచిస్తున్నారు. గతంలో తెలుగుదేశం అధికారంలోకి రాగానే సభ్యత్వం ఎక్కువ చేశారు. అసలది ఎందుకు చేశారంటే రాజకీయాల నందులో చొప్పించడానికి. గ్రామ స్థాయిలో కూడా సహకార సంస్థల ద్వారా రాజకీయాలను మీ హస్తగతం చేసుకోడానికి. ఇప్పుడు డైరెక్టు ఎన్నికలు పెట్టి, రుసుము తక్కువ చేసి మళ్ళీ అదే పని, అదే కార్యక్రమాలు చేయడానికి. అందుకోసం ఒక స్పెషలాఫీసరును వేస్తున్నారు. ఆయనకు జీతభత్యాలు రిజిస్ట్రార్ యిస్తారంటున్నారు. మళ్ళీ అతనికి కావలసిన ఖర్చులనా సొసైటీ, సంఘం భరించాలి. ఈనాడే ఏ సొసైటీ కూడా స్వావలంబనతో లేదు. మార్క్‌ఫెడ్, ఆగ్రో ఇండస్ట్రీలు డైరెక్టుగా మార్కెట్ చేస్తున్నాయి. ఫర్టిలైజర్స్ ధరలు పెరిగినప్పుడు, అప్పుడాధరను కేంద్ర ప్రభుత్వం పెంచినప్పుడు మనకు వచ్చిన లాభం సహకారసంఘాలకు యిద్దాం అనుకుంటే, సహకార సంఘాలకు బిజినెస్ లేదు, నేరుగా పార్మర్స్ కొనుక్కొని వాటికి ఒక కోటి రూపాయలు యివ్వడం జరిగింది అన్నారు. ఈ శాసనసభలోని యిది చర్చకు వచ్చింది. నెం 12 బిల్లు యిప్పుడున్న పరిస్థితులను అధిగమించడానికి, ఎన్నికలను పెట్టడానికి ప్రవేశ పెట్టినా, మరి 13 నెం. బిల్లు యొక్క ఆవశ్యకత లేదు. వెంటనే బడ్జెట్ సమావేశాలున్నాయి. అందులో సవివరంగా చర్చించుకుందాము. ఒక కాంప్రెహెన్సివ్ చట్టం చేయాలి. అది లేకపోతే మీరు మేము అన్నది ఎలా వుంటుందంటే విస్తరి నాకేవాడొకడుంటే, వాడి మూతినాకేవడింకొకడు అన్నట్లు వుంటుంది. ఈ కాంప్రెహెన్సివ్ చట్టం కోసం గతంలో టి.డి.పి. అధికారంలో వున్నప్పుడు మంత్రి అయ్యపరెడ్డిగారితో కలసి రెండు మూడు సార్లు కూర్చున్నాము, అందులో ఈ చట్టం పకడ్బందీగా వుండేటుల, అందులోని లూప్ హోల్స్‌ను ప్లగ్ చేసి, మిస్ ఎప్రోప్రియేట్ చేసే వాళ్ళకు కఠిన శిక్ష విధించడం రివకరీ చేయడం కోసం ప్రయత్నం చేశారు. మీరు నెం. 12 బిల్లును పాస్ చేయండి. 13ను మాత్రం మీరు మళ్ళీ ఒకసారి క్యాబినెట్ సబ్ కమిటీని వేసుకుని అన్ని విషయాలనూ సమగ్రంగా ఆలోచించిచేయండి. కొంతవరకు మార్పులు బాగున్నాయి. డైరెక్టు ఎన్నికలు పద్ధతి బాగుంది. ఇండైరెక్టు వానిలో కాంగ్రెసు పార్టీ అవలంభించిన విధానంలో ఖచ్చితంగా తప్పు వుంది. అది వాస్తవం. గ్రామస్థాయిలో కూడా అవినీతిని నిర్మూలించాలంటే చట్టాన్ని సమగ్రంగా చర్చించాలి, కనుక ఆ విషయమ్మై ఆలోచించండి. ఇక బిల్లు గూర్చి చూస్తే డిస్క్వాలిఫికేషన్ గూర్చి అందులోవుంది. ఇది జనవరి రెండు నుంచే కమెన్స్ చేస్తామన్నారు. ఇదివరలో ఇద్దరు పిల్లలు అన్నారు, ముగ్గురు పిల్లలు కాదు అన్నారు. ఇది వచ్చేలోపు ఒక సంవత్సరం దాకా ఫరవాలేదన్నారు. ఎందుకంటే ఆలోపు యింకో పిల్లవాడు కలుగవచ్చు అన్నారు. మినహాయింపులన్నారు. అన్నీ కూడా అది కమెన్స్ అయినప్పటి నుంచే డిస్క్వాలిఫికేషన్ అన్నారు. ఇవి లిఖిత పూర్వకంగా యివ్వాలి అంటారు. ఇవన్నీ చూస్తే, యిద్దరు, ముగ్గురు 10 మంది పిల్లల దాకా పోతుంది. ఇలా చేస్తూ మీరు ప్రొవిజను పెట్టడంలో అర్థం లేదు. ఇది టెక్నికల్‌గా చెప్పడం తప్ప మరేం కాదు. అసలిది భార్యా భర్తలకు సంబంధించిన విషయం. దాని గూర్చి మూడు చోట్ల అభివర్ణించారు. ఏదో చేద్దాం ప్రభుత్వం మారింది కదా, టెక్నికల్‌గా చేయాలని తప్ప మరోలా అవిపించడంలేదు. మీకు

అవకాశం వచ్చింది· దానిని సద్వినియోగం చేసుకోండి· ఒక కాంప్రెహెన్సివ్ లెజిస్లేషన్ చేయండి· మనం ఎన్నో హౌస్ కమిటీలు వేశాము· ఎన్నో కోట్లాది రూపాయల కుంభకోణాలు జరిగాయని తేలాయి· హౌస్ కమిటీ రిపోర్టు యిచ్చిన తరువాత, ఎన్ని కోట్ల రూపాయలో తేలిన తరువాత ఒక నయాపైసయినా రికవరీ చేశారా? అది లేకపోగా మళ్లీ ఎలక్టు కావడం, ఈ పద్ధతి తప్పడం లేదు· కనుక మీరు చక్కటి సహకార సంఘ వ్యవస్థను గ్రామా స్థాయిలో తీసుకు వచ్చేందుకు సమగ్ర చట్టాన్ని తీసుకురండి· ఆ తరువాత ఈ 13 వ నెం· బిల్లు తీసుకోండి· ప్రస్తుతానికి దీనిని ఉపసంహరించుకోండని మీ ద్వారా మనవి చేస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఈ సహకార సంఘాల చట్టం గూర్చి సభ్యులంతా చెప్పారు· దానిని చర్వితచరణం చేయడం అనవసరం· నేను ప్రధానంగా చెప్పేదేమంటే యిప్పుడు మంత్రిగారు చెప్పిన 12వ నెం· బిల్లును వ్యతిరేకిస్తున్నాను· అందులో చెప్పినట్లు స్పెషలాఫీసరు పరిపాలన అవసరం లేదు· కాకపోతే పంచాయతీలలోలాగే మీరు వాళ్లను అధ్యక్షులుగా కొనసాగిస్తూ ఎన్నికలు జరపండి· 13వ బిల్లును తక్షణం చేయండి· నేను దానిని బలపరుస్తున్నాను· ఎందుకంటే ఇదివరకు యిద్దరు మహిళా సభ్యులను నామినేట్ చేసుకుని ఎన్నికలు ఇండైరెక్టుగా పెట్టడం అన్నది కాంగ్రెసు సాంప్రదాయం· వాళ్లను కొనుక్కునే పద్ధతి కనుక వాళ్లు దానిని ప్రోత్సహిస్తారు· ప్రత్యక్ష ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధం· దానిని అమలు చేయండి· గౌరవ సభ్యులు చెప్పారు· కొన్నింటికి మాత్రమే వర్తింప చేయండి· కొన్నింటికి వర్తింపచేయవద్దు· అలాంటిది మంచి పద్ధతి· బోగస్ సొసైటీలు చాలా వున్నాయి· చేనేత, చేపల రంగాలు, లేబర్ కాంట్రాక్టు సొసైటీలు యిలాంటి వాటిలో చాలా బోగస్ వ్యవహారాలున్నాయి, వాటిని ఏరివేయడానికి నిజాయితీగల విజిలెన్స్ ఆఫీసరును పెట్టినట్లయితే, ప్రభుత్వ, ప్రజా ధనాలు మిగిలే అవకాశం, దుర్వినియోగం కాకపోవడం జరుగుతుంది· అందుకని బోగస్ 12·3
సొసైటీలను ఏరి వేయడానికి ఒక మంచి నిజాయితీ గల విజిలెన్స్ ఆఫీసరును ఎవరినైనా మ·
మీరు పెట్టి సంవత్సరం పొడుగునా చూసినట్లైతేఅసలు బోగస్ అనేది ఏదో తెలిసిపోతుంది· ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా మిగలడానికి అవకాశం ఉంటుంది· ప్రభుత్వానికి ఉపయోగంగా ఉంటుంది· బోగస్ సొసైటీల పేరుమీద డబ్బు కాజేసే వాళ్లు ఉన్నారు· ఆడిట్ అనేది ప్రతి సంవత్సరం జరగకుండా, 4, 5, 6, సంవత్సరాలకు జరుగుతుంది· ఆడిట్ ఎలా జరుగుతుంది? ఇది కూడా ఒక పెద్ద బోగస్‌గా మారింది· ప్రతి సంవత్సరం ఆడిట్ జరిగే విధంగా సరైనా చర్యలు తీసుకోనేటటువంటి ప్రొవిజన్ పెట్టాలని కోరుతున్నాను· సొసైటీలు సెంట్రల్ బ్యాంకు, అపెక్సు బ్యాంకు వారు రెండు శాతం తీసుకొంటున్నారు· రాష్ట్ర లెవల్లో 2 శాతం సెంట్రల్ బ్యాంకు తీసుకొంటే సొసైటీకి 1 1/2 శాతం ఇస్తుంది· అసలు ఇంచుమించు పనిచేసి వసూలు చేసేది సొసైటీ అట్ల అప్పి అర్థ రూపాయి ఇల్లు కప్పేవాటికి వేసం అన్నట్లుగా మా దగ్గర మోటు సామెత ఉంది·

వసూలు చేసే వాటికి 1 1/2 శాతం ఇస్తున్నారు. ఎపెక్సు బ్యాంకుకి కేవలం రిజర్వు బ్యాంకు నుంచి వచ్చింది సెంట్రల్ బ్యాంకు ఇస్తుంది. ఆపేటిలో ఈ పేటిలో క్రెడిట్, డెబిట్స్ వ్రాసే ఆయనకి 2 శాతం, అదే పర్సంటేజీ రాష్ట్రానికి అంతో ఇంతో ఉండాలి, సొసైటీలు వసూలుచేస్తాయి కాబట్టి వాళ్ళకి మూడుశాతం ఇచ్చి, వాళ్ళ ఇద్దరికి ఒక శాతం చొప్పున ఇచ్చినట్లైతే సొసైటీకి ఖర్చులు వెళతాయి. అధికారాన్ని, ధనాన్ని దుర్వినియోగం చేసిన సొసైటీకి ఒక నెలలోపల యాక్షన్ తీసుకొనేటటువంటి పద్ధతి ఉండాలి. డబ్బు మింగినవాడి ఆస్తి ఇతరులపేరు మీద మార్చుకొనే లోపలనే అది జరగాలి. మీరు ఇప్పుడు సెక్షన్ 51 ఎంక్వైరీ మొదలు పెడుతున్నారు. ఆ ఎంక్వైరీకి ఒక నెలలోపల జిల్లా స్థాయిలో జరిపేలా ఒక మిషనరీ అనేది ఉండాలి. అది యాక్షన్ తీసుకొనేదిగా ఉండాలి. ఆస్థిని జప్తు చేసేలా ఉండాలి. అది చాలా అవసరం. మా సి.సి. బ్యాంకును (నల్గొండ జిల్లా) మీకు ఎగ్జాంపులుగా చెప్పుతున్నాను. 80 శాతం వసూలుచేసిన సొసైటీకి లోనుఇవ్వడం లేదు, ఏమీ వసూలు కాని సొసైటీలో ఇస్తున్నారు. డబ్బు కట్టిన వాటికి అప్పు రావడంలేదు. అదే విధంగా కొందరు ఏమి చేస్తున్నారంటే సొసైటీలో ఇతరుల దగ్గర అప్పుతెచ్చి దానితో నిలువ బాకీని తీర్చివేసి, తిరిగి అధికారులు, అధ్యక్షుడి ప్రమేయంతో, రెండవదఫా ఋణాన్ని పొందుతున్నాను. ఇందుకుగాను, 25 శాతం ఎక్స్ట్రాగా బ్యాంక్ అధికారాలు కమిషన్ రూపములో తీసుకుంటున్నారు. అందుకని ఇటువంటి దుర్వినియోగం జరగకుండా వేయడానికి సొసైటీలపైన యాక్షన్ తీసుకునే పద్ధతి ఉండాలని కోరుతున్నాను. మాదగ్గర దుర్వినియోగం అయిన డబ్బు గురించి నేను మంత్రిగారి, ఛైర్మన్‌గారి ముందరే చెప్పాను. ఎన్నికల ఖర్చు సొసైటీల మీద రుద్దడం బాగాలేదు. మిగతా ఎన్నికల ఖర్చులన్ని ప్రభుత్వాలు భరించి ఈ సొసైటీల ఎన్నికల ఖర్చు మాత్రం వాళ్ళ నెత్తిన రుద్దడం బాగుండలేదు. అసలు ఆదాయం లేని వారి మీద రుద్దడం మూస్తే మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్లు ఉంది. అందుకని ఎన్నికల్లో కొద్దిమొత్తం అయినా మీరు భరించడానికి ఏమైనా ఇబ్బంది ఉన్నదా ఆలోచించమని నేను కోరుతున్నాను. ఇటువంటి కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకొని వాటిని సక్రమంగా చేయమని చెప్పుతున్నాను. మరి వడ్డీరేటు అనేది నేను చెప్పాను. సకాలంలో అప్పు కడితే వడ్డీ మాఫీ చేసే పద్ధతిని తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగించింది, కాంగ్రెసు ప్రభుత్వం దానిని తీసివేసింది. మీరు తిరిగి కొనసాగించడం వల్ల ఎక్కువ వసూలు కావడానికి సొసైటీలు బాగుపడడానికి ఉపయోగం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఇది ప్రభుత్వానికి సొసైటీ వారికి ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. క్రొత్త సొసైటీలు ఏర్పాటు చేసుకొంటామని కొంతమంది అప్లైచేస్తే వాళ్ళు ఏమీ చేసినారంటే వంద సొసైటీలకు అప్లికేషన్సు వచ్చినాయి. అందులో బోగస్‌వి ఉన్నాయని విచారించే శక్తిలేక దానిని అక్కడ ప్రక్కన పెట్టినటువంటి పద్ధతి ఉంది. రాష్ట్ర రిజిస్ట్రారుగాని, కో ఆపరేటివ్ డిపార్టుమెంట్ ప్రభుత్వం లెవల్లోగాని ఒక విజిలెన్సు ఆఫీసరును పెట్టి ఎంక్వైరీ చేసే పద్ధతి కొనసాగించితే బోగస్ సొసైటీలేవో తేల్చేడానికి అవకాశం వుంది. అపని చేయండి. వాళ్ళను తిప్పలు పెట్టడం, అసలు బోగస్ సొసైటీలకు ఇవ్వడం, నిజాయితీ సొసైటీలను తిప్పలు పెట్టడం అట్లా పరిస్థితి

తయారు అయినది. ఇటువంటిది కాకుండా వెంటనే మీరు ఎంక్వైరీ చేసి ఏది వాస్తవమో తేలేటటువంటి పద్ధతిలో ఉండాలని చెప్పి నేను కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఈయొక్క బిల్లుకు సంబంధించినంతవరకు గౌరవ సభ్యులు చాలా సూచనలు చేశారు. అందరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సభ్యులు చాలామటుకు బిల్లు గురించి బిల్లులోని సహకార సంఘాల గురించి వాటి ఫంక్షన్సు గురించి చెప్పారు. వారి అనుభవంతో చెప్పినారు. చాలా మటుకు వీటిని కూడా పరిశీలించడం జరుగుతుంది. ముఖ్యంగా మాట్లాడిన వాళ్ళలో మిస్‌ఎప్రొప్రియేషన్ సొస్సైటీలలో ఎక్కువగా జరుగుతున్నది. అనేది చెప్పారు. దాంట్లో వాస్తవాలు కూడా ఉన్నాయి. నేను కాదనడంలేదు. చాలా సొస్సైటీలలో ఈ మిస్‌ఎప్రొప్రియేషన్ జరుగుతోంది. ఇమిడియట్‌గా యాక్షన్ తీసుకోడానికి సరైన విధంగా చేయడం కూడా లేదు. అది కూడా ఎగ్రీ అవుతున్నాను. టి కాంపొనెంట్ గురించి గౌరవసభ్యులు మాట్లాడినారు. వారు మాట్లాడిన టి. కాంపొనెంటు రైతులకు ఇబ్బందిగా ఉంది అని వాటిని గురించి చెప్పారు. ఆర్.బి.ఐ., నాబార్డు వాళ్ళు ఈ యొక్క టి. కాంపొనెంటు గురించి అతి తొందరలో నిర్ణయం తీసుకొంటారు. వారు నిర్ణయం తీసుకొనినదాని తరువాత గురించి పరిశీలించడం జరుగుతుంది. తప్పకుండా చేస్తామని చెప్పి మీ ద్వారా తెలియజేస్తున్నాను. చంద్రమోహన్‌రెడ్డిగారు పెయిడ్ సెక్రటరీల గురించి చెప్పారు. ఈ విషయంకూడా ప్రభుత్వ దృష్టిలో ఉంది. నిజంగా పెయిడ్ సెక్రటరీల సమస్య ఈనాడు ప్రాథమిక సమస్యగా తయారైంది. దీనివల్ల ఎన్నో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దాని గురించి ఏమి చేయాలో అతి తొందరలో నిర్ణయం తీసుకొంటాము. శ్రీ వెంకటయ్య పాపులేషన్ గురించి చెప్పారు. పాపులేషన్ విషయంలో ఒక క్లాజు పెట్టారని చెప్పారు. ఇది ఒక ప్రొగ్రెసివ్ క్లాజు, ఈ దేశంలో జనాభా విపరీతంగా పెరుగుతున్నదేది మీ అందరికి తెలుసు. పంచాయితీరాజ్ చట్టంలోని, మున్సిపల్ చట్టంలోని అన్నీ జనాభా విషయమై ఈ నిబంధనల చట్టాల్లోకూడా పెట్టాము. అందుకనే ఈయొక్క కో ఆపరేటివ్ యాక్టులోకూడా పెట్టడం జరిగింది. అదేవిధంగా శ్రీనివాసులురెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా రెమ్యునరేషన్ ఎవరైతే ఆఫీసర్సుకు ఇస్తున్నారో రెమ్యునరేషన్ డబ్బులు అన్ని పాడుచేసే అవకాశం ఉందని కూడా చెప్పారు. అలాంటిది కాకుండా మేము వారికి ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వమని ఆర్.సి.ఎస్.కు చెప్పాము. అలాగే మిస్‌యూజ్ కాకుండా చేయుమని చెప్పి రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ ద్వారా మేము తెలియచేశాము. అదే విధంగా అంజనేయులుగారు, చాలా విషయాలు కనస్ట్రక్టివ్‌గా ప్రస్తావించారు. వారికి నాయొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎలక్షన్సు పోస్టుపోను గురించి అందరూ చెప్పారు. మీకు తెలుసు, ఈనాడు తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ ఎన్.టి. రామారావుగారి నాయకత్వంలో గత ప్రభుత్వం దీనిమీద నిర్ణయం తీసుకోవడం జరిగింది. మరీ మొన్న అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి, అసెంబ్లీ ఎన్నికల తరువాత కొత్త ప్రభుత్వం ఏర్పడింది.

కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే క్యాబినేట్ మీటింగులో సహకార ఎన్నికల గురించి కూడా చర్చ జరిగిన సంగతి వారికి తెలియజేస్తున్నాను. మరి గత ప్రభుత్వం అప్రజాస్వామ్యంగా నామినేషన్ పద్ధతి ప్రవేశ పెట్టి ఏరకంగా అయినా వారు అధికారంలోకి రావాలని, వాళ్ళయొక్క సమస్యలను భర్తీచేయడానికి ప్రయత్నం చేశారు. ఆయొక్క క్లాజును తీసివేయాలనే ప్రయత్నం ఉంది.

(శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డిగారు అధ్యక్ష స్థానంలో వున్నారు.)

12.40 మ. మేము నిజంగా అదే పద్ధతిలో, అదే సిస్టంలో ఎన్నికలు పెట్టినట్లయితే ఆటోమాటిక్‌గా అధికార పార్టీకి చెందిన అనుకూలమైన ఛైర్మనన్‌లు వచ్చే అవకాశముంది. కాని అలాంటి పద్ధతి వుండకూడదు. ఇది ప్రత్యేకంగా నాన్‌పొలిటికల్‌గా వుండే ఆర్గనైజేషన్ ....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా.

ఛైర్మన్:- రాజుగారూ కూర్చోండి.

శ్రీ కె. బాపిరాజు:- మేము ఏమీ చేశాము. దాని రిజల్ట్ ఏమి? ఇవన్నీ ఎందుకండి. మీరు చేసేదేదో చెప్పండి. మాకు తోసింది మేము చేశాము. మీరు చేసేదేమిటో చెప్పండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- మీ గొడవతో దీనికి లింక్ ఉంది. కాబట్టి చెబుతున్నాను. ఎందుకంటే చట్టములో మార్పులు, చేర్పులు చేయవలసిన అవసరము వచ్చింది కాబట్టి తాత్కాలికంగా మూడు నెలల కోసము అధికారము మేము ఆర్.సి.ఎస్.కు ఇస్తున్నాము. అంతేతప్ప మరొకటి ఏమీ కాదు. తాత్కాలికంగా ఈ ప్రొవిజన్ ఎన్నికల కోసము మూడు నెలలు మాత్రమే అని ఈ బిల్లులో పెట్టడం జరిగింది. అదేవిధంగా ఎంప్లాయిస్ సొసైటీలున్నాయి. ప్రభుత్వ ఎంప్లాయిస్‌గాని, ఆర్గనైజేషన్ ఎంప్లాయిస్‌గానీ ఎవరయితే వున్నారో వారిని మీరు బార్ చేశారని చెప్పారు. వారికి సంబంధించిన సొసైటీలలో వారు మెంబరుగా వుండవచ్చు. వారు కంటెస్ట్ చేయవచ్చు. వారికి సంబంధములేని సొసైటీలలో మాత్రం వారు వుండకూడదు. అనే ఉద్దేశముతో ఆ క్లాజును ఇందులో పెట్టాము.

కాంప్రహెన్సివ్ యాక్ట్‌ను గురించి పెద్దలు విద్యాసాగరరావుగారు చెప్పారు. నిజంగా కో ఆపరేటివ్ చట్టములో చాలా మార్పులు ఈనాడు చట్టములో ప్రతిపాదించాము. అదే విధంగా చాలా విషయాలు ముఖ్యంగా మిసప్రాప్రియేషన్ గురించి చెప్పారు. ఒకసారి చూసే

4500 ప్రాథమిక అగ్రికల్చరల్ సొసైటీలు ఏవయితే వున్నాయో, వాటిల్లో చాలా సొసైటీలు ఈనాడు నాన్‌వయబుల్‌గా వున్నాయి· చాలా సొసైటీలు నష్టాల్లో నడుస్తున్నాయి, బ్యాంకులు నష్టాల్లో నడుస్తున్నాయని మనవి చేస్తున్నాను· వీటిని గురించి మనము చర్చించుకొనడానికి ప్రభుత్వము కూడా సీరియస్‌గా కొన్ని మార్పులు తేవాలని, దానికి తగ్గట్లుగా అడ్మినిస్ట్రేటివ్‌ది రిఫారమ్స్ పార్ట్‌కు సంబంధించినంతవరకు పరిశీలన చేస్తామని మనవి చేస్తున్నాను· గౌరవ సభ్యులు పెద్దలు రాఘవరెడ్డిగారు, బోగస్ సొసైటీల గురించి చెప్పారు· ఇది నిజంగా సీరియస్‌గా ఇష్యూ· వాస్తవాలు ఇందులో కొన్ని వున్నాయి· వాటికి సంబంధించినంతవరకు వారు చెప్పిన సలహాలకు అనుగుణంగా మేము తప్పనిసరిగా సెపరేట్‌గా అధికారులతో బోగస్ సొసైటీలను ఎలిమినేట్ చేయడం కోసము, డిస్కస్ చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుంది· ఆడిట్ రిపోర్ట్సు తొందరలో రావాలని వారు కోరారు· అది పరిశీలన చేస్తాను· పర్సంటేజ్ గురించి మాట్లాడారు· దాన్ని మేము పరిశీలన చేస్తామని ఈ సందర్భంలో తెలియజేస్తున్నాను· ఈనాడు డెమొక్రాటిక్ – ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగాలనే ఉద్దేశముతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది· అందువల్ల ఈ బిల్లును గౌరవ సభ్యులందరూ ఆమోదించాలని విన్నవించుకొంటున్నాను· ఈ విషయంలో అందరూ సహకరించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):– అధ్యక్షా మహాశయా, మంత్రిగారి సమాధానము విన్నతరువాత ఒక డవుట్ వచ్చింది· ఈ మధ్య సెంట్రల్ కో ఆపరేటివ్ ప్రెసిడెంటులు అందరూ కలిసి కొన్ని కోట్లు ఖర్చు పెట్టి ప్రపంచమంతా తిరిగి వచ్చారు· అసలు సొసైటీలన్నీ నష్టాల్లో వున్నాయి· అయినప్పటికీ కోట్లు ఖర్చు పెట్టినారు· ఏమైనా చట్టాల్లో ఈ విధంగా మార్పులు చేయాలని వారేమైనా సలహా లిచ్చారా?

ప్రాక్టికల్ ఎక్స్‌పీరియన్స్‌లో లంకేల కొడేరు గ్రామంలో 40 లక్షల రుపాయలు తినేశారు· దానిమీద అనేక సందర్భాలలో ప్రభుత్వ దృష్టికి తెచ్చాము· ఏమి చర్యలు తీసుకోలేదు, సరికదా, అదే వెస్ట్ గోదావరి జిల్లాలో 4 కోట్లు తినేశారు· అక్కడ నుండి అధ్యక్షులు మొత్తం దేశమంతా తిరిగారు· అలాగే రాష్ట్రమంతా కూడా తిరిగారు· నరుడికి వంద ఏండ్ల వయస్సు· వ్యాజ్యానికి వెయ్యి ఏండ్ల వయస్సని సామెత వుంది· అందువల్ల ఈ చట్టం ప్రకారం చూస్తే వాళ్ళ కోర్టుకు పోయి (తిన్నవాళ్ళు) వాళ్ళు చనిపోయేవరకు, వాళ్ళ పిల్లలు చనిపోయే వరకు ఈ వ్యవహారము తేలకుండా వుంటుంది· అందువల్ల రాబోయే మూడు మాసాలకు తెచ్చే ఈ చట్టములో లీగల్‌గా, తినేసిన వారి మీద, దుర్వినియోగము చేసిన వారి మీద తక్షణమే చర్యలు తీసుకొనే ఆలోచన మన ప్రభుత్వానికి వుందని అనుకొంటున్నాను· ఆ విధంగా ఆలోచనచేసి, పకడ్బందీగా చట్టాన్ని ప్రవేశపెడుతున్నారా లేదా?

శ్రీ డి. చిన్నమల్లయ్య:- అధ్యక్షా, మా ముందు అంజనేయులుగారు మాట్లాడారు. దానిపై క్లారిఫికేషన్ ఇవ్వాలి. ఇంకా రెండు మూడు అంశాలకు క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరముంది. కో ఆపరేటివ్ సొసైటీలలో రిజిష్టరు చేసే విధానము ఏ జిల్లావి ఆ జిల్లాకు వర్తింప జేయడంలో ఇంతవరకు విఫలం చెందారు. కరీంనగర్ కో ఆపరేటివ్ సొసైటీలో రిజిస్టరు చేయటానికి హైదరాబాదు వస్తున్నారు. మామూలు మత్స్యకార్మిక సంఘాలు, చేనేత సహకార సంఘాలలో రిజిస్టరు చేసుకోడానికి దూర ప్రాంతాలకు తిరగలేక పోతున్నారు. గీత కార్మిక సంఘాలున్నాయి. వీరందరు కూడా సహకార సంఘాల సభ్యులుగా తమయొక్క డబ్బులను సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకులో జమ చేస్తున్నారు. అయితే వారు సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకు సభ్యులు కారు. వారందరినీ సభ్యులుగా చేరుస్తారా? వారికి లోన్సు లేవు. లోన్సు ఇస్తారా? లోన్సు ఇవ్వకపోతే కనీసం వారిని సభ్యులుగా చేర్చుకోడానికి అవకశాం లేకుండా పోతున్నది. ఏండ్ల తరబడి వారు జమ చేసిన డబ్బుకు బ్యాంకుల్లో వడ్డీ ఇవ్వడం లేదు. లాభాలు వచ్చే అవకాశం లేదు. అటువంటి ఇబ్బందిని తొలగించడానికి ఇప్పుడు కాకపోయినా వచ్చే చట్టములో పొందుపరచడానికి అయినా చర్యలు తీసుకుంటారా? వారు కట్టిన డబ్బు వాపసు ఇవడానికి కూడ ఒప్పుకోవడం లేదు. కనుక నేను చెప్పిన సలహాను దృష్టిలో పెట్టుకొని తగు తక్షణ చర్యలు చేపడతారా?

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, 1987లో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు ఏక గవాక్ష పద్ధతి ద్వారా ఆనాడు, కో ఆపరేటివ్ ఎన్నికలు జరిపి గ్రామీణ ప్రాంతాలలో వున్నటువంటి రైతుల కోసము ఎంతో చక్కగా మేలు కల్గిస్తే, కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, దొడ్డిదారిన వాళ్లు ఆనాడు నామినేటెడ్ పద్ధతిన ఎన్నికలు...

ఛైర్మన్:- క్లారిఫికేషన్ ఓన్లీ.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:- మాకూ అవకాశమివ్వండి. 1991లో దొడ్డి దారిన కాంగ్రెసువారు అధ్యక్షులను ఎన్నుకొన్నారు. ఆనాడు అది ప్రజలకు ఇబ్బంది కలిగించింది. ఈనాడు తెలుగుదేశం పార్టీ ఈ యొక్క ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో.....

(ఇంటరప్షన్స్)

ఎందుకు చెబుతున్నానంటే ఇప్పుడున్న కాంగ్రెసు సభ్యులు దానికి అబ్జెక్షన్ చెప్పడం మంచిది కాదు. ఎంతో చరిత్రాత్మకంగా ప్రజల్లోకి తిరిగి వెళ్లడం కోసము, ఈనాడు ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్షా, తమద్వారా ఒకటి మనవి చేయదలచుకొన్నాను. సభ్యులు క్లారిఫయి చేస్తారా లేక మంత్రులు క్లారిఫయి చేస్తారా? ఇది క్రొత్త సంప్రదాయాన్ని తీసుకొనివస్తున్నారని నేను అనుకొంటున్నాను. సభ్యులు ఏమైన క్లారిఫికేషన్ కావాలనుకున్నప్పుడు, మంత్రులను అడుగుతారు. కాని ఈరకంగా ఎక్స్‌ప్లనేషన్స్ ఇవ్వడం మంచిదికాదు మేము చూసి చూసి చాలా ఎక్స్‌పీరియన్స్ సంపాదించాము. అయ్యా మీరు ఇప్పుడే వచ్చారు. కాస్త బాగా నేర్చుకోండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– ఇప్పటివరకు చాలా మంది అధికార పార్టీ సభ్యులు మాట్లాడుతూ, కాంగ్రెసు పార్టీకి కో ఆపరేటివ్ సహకార సంఘాలప్పై చిత్తశుద్ధి లేదని, తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత ఈ సహకార సంఘాలను ప్రక్షాళన చేయటం కోసము ఈ బిల్లును తీసుకొని వచ్చారని అన్నారు. వారికి చిత్తశుద్ధివుంటే . . .

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:–(శ్రీ కన్నా లక్ష్మీనారాయణను ఉద్దేశించి):- మీరు కూడా క్లారిఫికేషన్స్‌కే కన్‌ఫైన్ అయితే బాగుంటుంది. బాపిరాజుగారూ, టేక్ కేరాఫ్ ఇట్. 12.20 మ.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):– అధ్యక్షా, మీ అనుమతితో మాట్లాడుతున్నాను. వారు ఇంటర్‌ఫియర్ కావొద్దు. నిజంగా వారికి చిత్తశుద్ధి వుంటే ఈ బిల్ నెం. 12ను ఉపసంహరించుకోవాలి, లేదా సహకార సంఘాల ఎన్నికలు జరిగేంతవరకూ ప్రస్తుతం వున్న బాడీస్‌ను కంటిన్యూ చేయాలి. మీకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం వుంటే ప్రస్తుతం వున్న బాడీస్‌ను కంటిన్యూచేసి ఎన్నికలు జరుపుతారా? ఈ బిల్లులో మూడు మాసాలలోగా ఎన్నికలు జరుపుతామన్నారు, ఖచ్చితంగా ఆలోగా ఎన్నికలను నిర్వహిస్తారా లేక పోస్ట్‌పోన్ చేస్తారా? మీరు ఎప్పటిలోగా సహకార సంఘాల ఎన్నికలు జరుపుతారని సభాముఖంగా అడుగుతున్నాను. ఆరోజున బోగస్ మెంబర్‌షిప్‌ను ఎవాయిడ్ చేయడానికి శర్మ కమిషన్ రిపోర్టు ప్రకారంగా 10 రూపాయలనుంచి వంద రూపాయలదాకా మెంబర్‌షిప్ రుసుమును వసూలుచేయడం జరిగింది. ఎందుకంటే కేవలం 10 రూపాయలే వసూలు చేసినట్లయితే బోగస్ మెంబర్‌షిప్ అవకాశం ఏర్పడి నిజమైన రైతులకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో ఆరోజున అలా చేయడం జరిగింది. అందువల్ల మీరు ఎప్పటిలోగా ఎన్నికలు జరుపుతారో స్పెసిఫిక్‌గా చెప్పాలని అడుగుతున్నాను. ఈ బిల్లుద్వారా మీరు పర్సన్ ఇన్‌ఛార్జ్‌ను వేసుకొని, 10 రూపాయలతో మీ ఇష్టం వచ్చినట్లు బోగస్ మెంబర్‌షిప్‌ను వేసి ఎన్నికలు జరిపించుకోవాలన్న ఉద్దేశమే తప్ప ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని లేదన్నది ఈ బిల్లువల్ల అర్థమవుతోందని మనవిచేస్తున్నాను. ఈ రోజున అటువైపు మంత్రులుగా కూర్చున్న పెద్దలంతా రైతులకు వడ్డీలో 5 1/2 శాతం

రిబేట్ ఇస్తే గత ప్రభుత్వం ఎందుకు ఆ బాకాయిలను చెల్లించవలేదని అడిగారే, అలాంటప్పుడు మీరు ఎప్పటిలోగా రైతుల బకాయిలను చెల్లిస్తారో చెప్పాలని అడుగుతున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయము)

ఆ బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తారో మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి. (శ్రీమతి వై. సీతాదేవిని ఉద్దేశించి) ఎందుకమ్మా అంత తొందర. నన్ను చెప్పనివ్వండి. ఈ పెద్దలంతా మేము అధికారంలోకి వస్తే మళ్ళీ రైతులకు ఇంట్రెస్ట్ మీద రిబేట్ ఇస్తామని చెప్పారు. మీ ప్రభుత్వం వచ్చిన సందర్భంగా ఆ పాలసీని కంటిన్యూచేస్తారా అన్నది మంత్రిగారు చెప్పాలి. నేను స్పెసిఫిక్‌గా చెపుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే బిల్ నెం. 12ను ఉపసంహరించుకోండి. లేకుంటే మీ చిత్తశుద్ధి అర్థం కాదని చెపుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- అధ్యక్షా, సీతాదేవిగారిని అధ్యక్ష స్థానంలో కూర్చోబెడితే బాగుంటుంది, ప్రతిదానికీ రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు...

శ్రీ యం. ఆంజనేయులు (పెందుర్తి):- అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రిగారిని అడిగే క్లారిఫికేషన్ ఏమిటంటే మోడల్ బిల్లులోని ప్రధాన సారాంశానికి అనుగుణంగా, ప్రభుత్వం ఆమోదించిన దానికి అనుగుణంగా సమగ్రమైన చట్టాన్ని తీసుకువస్తారా లేక ఇప్పుడు తాత్కాలికంగా తీసుకువచ్చిన సవరణలో సరిపుచ్చుతారా? మోడల్ బిల్లులో వుండే ప్రొవిజన్స్ ప్రాతిపదికగా మేము సమగ్రమైన చట్టాన్ని తీసుకువస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అయితే అదే రోజు పత్రికలలో (మేము పరిశీలిసుంతన్నామని) అని గౌరవ మంత్రిగారు చెప్పినట్లు వచ్చింది. ఆ రెండింటికీ కొంత తేడా కనపడుతున్నది. మోడల్ బిల్లులోని ప్రధానమైన సారాంశాన్ని గనక అంగీకరిస్తే ఇప్పుడు తెచ్చిన క్లాజులు అందుకు భిన్నంగా వుంటాయి కాబట్టి అసలు మోడల్ బిల్లులోని ప్రధానమైన సారాంశాన్ని మీ ప్రభుత్వం అంగీకరిస్తుందా లేదా? దానికి అనుగుణంగా ఎన్నికల అనంతరం అయినా సమగ్రమైన చట్టాన్ని తీసుకువస్తారా లేదా? ఇక రెండవది ఏమిటంటే స్పెషల్ ఆఫీసర్స్ విషయం పేర్కొన్నారు. స్పెషల్ ఆఫీసర్స్‌గా ప్రభుత్వాధికారులే ఉంటారని ఆ క్లాజులో ఎక్కడా లేదు. ప్రభుత్వాధికారులు మాత్రమే స్పెషల్ ఆఫీసర్స్‌గా నియమింపబడతారని నేను అర్థం చేసుకొంటున్నాను. దానిని మీరు అంగీకరిస్తారా? దీనికి సంబంధించి హామీ ఇస్తారా? లేక ఒక క్లాజులో రెమ్యునరేషన్ విషయం రెయిజ్ చేశారు. రిజిష్ట్రార్ విల్ డిసైడ్ రెమ్యునరేషన్ అన్నారు. ఇఫ్ దోజ్ స్పెషల్ ఆఫీసర్స్ ఆర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అది ఎడిషనల్ ఛార్జ్ మాత్రమే అవుతుంది. అప్పుడు ది క్వశ్చన్ ఆఫ్ రెమ్యునరేషన్ విల్ నాట్

ఎర్నెడ్. రెమ్యునరేషన్ అని ఎప్పుడైతే పెట్టారో అప్పుడు అనధికారులను కూడా అపాయింట్ చేసే అవకాశం ఉంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో ఇట్లాంటిది అంబిగ్యువస్‌గా పెట్టి అనధికారులను కూడా పెట్టి డి.ఆర్. చేత, డి.సి.ఓ. చేత వేయించుకొన్న అనుభవాలు ఉన్నాయి. అలాంటి మార్గంలోనే మీరు కూడా ప్రయాణించదలచుకొన్నారా లేక ప్రజాస్వామ్యం మీద విశ్వాసంతో వాస్తవాలు చెప్పి అధికారలను మాత్రమే పరిమితం చేయదలచుకొన్నారా? ఇక మరొక అంశం ఏమిటంటే వెయ్యి, పదిహేను వందల మందికి ప్రాతినిధ్యం వహించేటటువంటి ఒక గ్రామ సర్పంచును 21 (ఎ) క్రింద డిస్‌క్వాలిఫై చేస్తే సరే కాని సర్పంచునుంచి పార్లమెంట్ సభ్యుడివరకూ డిస్‌క్వాలిఫికేషన్ గురించి చెప్పారు, రెండు పోస్టులు వుండకూడదన్నారు. బాగానే ఉంది. కాని మునిసిపల్ కౌన్సిలర్స్, కార్పొరేషన్ కార్పొరేటర్స్‌గాని – దాదాపు 10 వేల మందికి ప్రాతినిధ్యం వహించేవారి సంగతి మనం మాట్లాడలేదు. ఇది గమనించారో లేదో చూడవలసిందిగా కోరుతున్నాను. మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుడైతే డిసిక్వాలిఫై చేయబడతారు, కాని 10, 15 వేలు లేదా 20 వేల మందికి ప్రాతినిధ్యం వహించే కార్పొరేటర్ మాత్రం డిస్‌క్వాలిఫై చేయబడలేదు. తరువాత మిగతా కాలంలో ఛైర్మన్ మాత్రమే డిస్‌క్వాలిఫై చేయబడతారు. ఇట్లాచేస్తే మనం కొంతమంది ప్రొఫెషనల్స్‌ను కోల్పోతామన్న విషయం గమనించారా? ఫైనల్‌గా మీరు డిస్‌క్వాలిఫికేషన్ గురించి, ప్రభుత్వ ఉద్యోగులగురించి చెప్పారు. దీనిని ఆయా క్లాజెస్‌కు సంబంధించిన దానిలో చేర్చవచ్చు. కాని దానిలో చాలా ఇబ్బందులు ఉన్నాయి. మనం ఎపెక్స్ బాడీస్‌లోకి పోవడానికి కూడా ఆ క్లాజ్‌కు మాత్రమే పరిమితం చేయబడింది. ఉదాహరణకు మునిసిపల్ ఎంప్లాయిస్ వారి సొసైటీలో చేరవచ్చు. కాని మునిసిపల్ ఎంప్లాయిస్ లేదా ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ మొదలైనవారు బిల్డింగ్ సొసైటీలో వుండదలచుకొంటే ఈ క్లాజు ప్రకారం అనర్హులవుతారు. కాబట్టి ఏదో ఒక ప్రొవిజన్ పెట్టుకొని ఈ క్లాజు నుంచి మినహాయింపు ఇవ్వకపోతే భవిష్యత్తులో ఇబ్బంది అవుతుంది. ఇక కో ఆపరేటివ్ ఆక్టు క్రింద నేషనల్ ఫెడరేషన్స్ ఉన్నాయి. వాటిల్లో మిగతా రాష్ట్రాలనుంచి శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు పాల్గొంటున్నారు. కాబట్టి దీనికి సంబంధించిన క్లాజ్ గనక పెట్టినట్లైతే మన శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు వాటిలో రిప్రజెంట్ చేయకుండా చేసినవాళ్లమవుతాం. అందువల్ల ఇలాంటి ఇంప్లికేషన్స్ గురించి ఆలోచించాకే ఈ ప్రతిపాదన పెట్టారా అనేది నేను తెలుసుకోగోరుతున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ రాఘవరెడ్డిగారి 1-00
సూచన బాగుందని అన్నారు. నేను చెప్పేది ఏమంటే, విజిలెన్స్ ఆఫీసర్‌ను పెట్టి బోగస్ మ.
సొసైటీల విషయంలో ఎంక్వయిరీ చేయించండి. బోగస్ సొసైటీల ద్వారా దుర్వినియోగం అయ్యే ప్రజాధనం మిగులుతుంది, రెండవది – ఎపెక్స్ బ్యాంక్స్‌కు రెండు పర్సెంట్ యిచ్చి సొసైటీలకు ఒకటిన్నర శాతం యివ్వడం వల్ల కోట్లాది రూపాయలు మిగులుతాయి.

ప్రపంచ యాత్రలు చేయవచ్చు. సొసైటీలు దివాలా తీసే అవకాశం వుంటుంది. సొసైటీల పర్సెంటేజ్ పెంచవలసిందిగా అడిగాను. మూడవది – సొసైటీల రిజిస్ట్రేషన్‌లో లోపం జరుగుతోందని చెప్పాను. ఆడిట్ కూడా తక్షణమే చేయించవలసిన అవసరం వుంది. లోకల్ ఫండ్ ఆడిట్‌లోని అధికారులు ఎలా వున్నారంటే, ఎలా తినాలో సలహా యిచ్చే పద్ధతిలో వున్నారు. ఆడిట్‌లో మంచి వారిని పెట్టి ప్రతి సంవత్సరం ఆడిట్ జరిగే విధంగా చూడవలసిందిగా చెప్పాను. అందులో బాగున్నదేదో, బాగా లేనిదెదో నాకు అర్థం కాలేదు. కేటగారికల్‌గా చెప్పమనండి? రైతు సకాలంలో డబ్బు చెల్లిస్తే వడ్డీ మాఫీ యిచ్చే విషయంలో, వారు బకాయిలు యివ్వలేదంటున్నారు, వీరు యివ్వలేదంటున్నారు. మేము శాసనసభలో మొత్తుకున్నా. ఆనాడు వర్తింప చేయము అని చెప్పిన పెద్దలు ఈనాడు కావాలని అడుగుతున్నారు. నాకు అర్థం కావడం లేదు. చిత్తశుద్ధి గురించి మాట్లాడుతున్నారు, ఆ విషయం వారికే తెలియాలి. కొంతమంది పెద్దలు మొత్తం మింగి, కేసులు మాఫీ చేయించుకున్న ఉదాహరణలు వున్నాయి. చెప్పడానికి సిద్ధంగా వున్నాను.

శ్రీ జి. హనుమంతరావు (మార్టూరు):– అధ్యక్షా, బిల్లులోని కొన్ని వాస్తవ పరిస్థితులను గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. కొన్ని సింగిల్ విండోస్‌కు, కో ఆపరేటివ్ సొసైటీలకు పెయిడ్ సెక్రటరీలను యిద్దరు చొప్పున ఎపాయింట్ చేశారు. వారిద్దరి శాలరీ కలిపి సంవత్సరానికి రూ. 70 వేల దాకా, రు. 80 వేల దాకా అవుతుంది. ఈ విధంగా రెండు, మూడు సంవత్సరాలలోనే షేర్ క్యాపిటల్ లిక్విడేట్ అయి సొసైటీ దివాలాతీసే పరిస్థితి వుంది. గత ప్రభుత్వంలో యిద్దరిని యిచ్చారు. చాలా సింగిల్ విండోస్ విథిన్ షార్ట్ పీరియడ్ లిక్విడేట్ కాబడుతున్నాయి. ఏ రకంగా సేవ చేస్తారు? అవసరం లేని చోట పేయిడ్ సెక్రటరీలను తీసివేసి, వయబుల్‌గా వున్న చోటనే పెయిడ్ సెక్రటరీలను యివ్వాలని కోరుతున్నాను. లేనట్టయితే భారంకాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ ముఖ్యంగా ఎలక్షన్ టైమ్ గురించి చెప్పారు. మేము మూడు నెలల కాలవ్యవధి మాత్రమే అడిగాము. ప్రభుత్వం ఈ ఎన్నికలు జరిపే విషయంలో చాలా పట్టుదలతో వుంది. అందులో ఏమాత్రం అనుమానానికి ఆస్కారం లేదు. అతిత్వరలో ఎన్నికలు పెట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మోడల్ యాక్ట్ గురించి అడిగారు, పరిశీలిస్తున్నామని చెప్పాము. అది పరిశీలన చేసిన తరువాత దాని మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. స్పెషల్ ఆఫీసర్స్‌ను గురించి అడిగారు. ఈ ప్రొవిజన్ ప్రకారం గవర్నమెంట్ ఆఫీసర్స్‌ను మాత్రమే కాకుండా నాన్ అఫిషియల్స్‌ను కూడా చేయడానికి అవకాశం వుందని చెబుతున్నాను. ఆ అనుమానానికి అస్కారం లేదు. గత ప్రభుత్వం చేసినట్లుగా మేము ఎప్పుడూ చేయము అధ్యక్షా! ఖచ్చితంగా ఆఫీసర్స్‌ను మాత్రమే వేసి న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

రాఘవరెడ్డిగారు ఎంతో స్పెసిఫిక్‌గా అడగారు· బోగస్ నొస్సైటీల విషయంలో వారు చక్కటి సజెషన్ యిచ్చారు· వారిచ్చిన తప్పనిసరిగా యిమీడియేట్‌గా ఎన్నికలు పెట్టి వాటిని ఎలిమినేట్ చేయడానికి, ఖచ్చితమైన చర్య తీసుకుంటామని ఈ సందర్భంగా వారికి తెలియజేస్తున్నాను· ఆడిట్ గురించి చెప్పారు· చాలా వేల్యుబుల్ సజెషన్· వారిచ్చిన అన్ని సజెషన్స్ బాగున్నాయి, పరిశీలిస్తాము· ఆడిట్ గురించి పరిశీలన చేయడం జరుగుతుంది· మార్జిన్ విషయంలో నాబార్డ్ వారితో సంప్రదించవలసిన అవసరం వుంది కనుక వాటి గురించి కూడా తప్పకుండా మేము చేస్తాము అధ్యక్షా· ఇది నాబార్డ్‌తో లింక్ వున్న సమస్య· హనుమంతరావుగారు మాట్లాడుతూ పెయిడ్ సెక్రటరీలను గురించి చెప్పారు· ఈ సమస్యను గురించి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తుంది· పెయిడ్ సెక్రటరీలను ఏ విధంగా వయబుల్‌గా వుండే విధంగా, వారి సమస్యను ఏ విధంగా పరిష్కరించాలనేది ప్రభుత్వం అతిత్వరలో నిర్ణయం తీసుకుంటుందని మీ అందరికీ తెలియజేస్తున్నాను· ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, మేము కూడా పాస్ చేయిస్తాము· మంత్రిగారు ఎన్నికలు జరిపిస్తారనే నమ్మకం మాకు వుంది· మోడల్ యాక్టును దృష్టిలో వుంచుకొని సవరణ చేస్తారో, లేదో క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:-తప్పకుండా మోడల్ యాక్టు గురించి పరిశీలన చేస్తాము·

Chairman:- Now the question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Temporary Provisions) Bill, 1995 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

<u>Clauses</u>

Chairman:- Now the question is:

"That clauses 2 to 6, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 to 6, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Chairman:- I shall now request the Minister to move the motion for passing the Bill.

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Temporary Provisons) Bill, 1995 be passed."

Chairman:- Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Temporary Provisions) Bill, 1995 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Chairman:- Now the question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1995 be taken into consideration."

(pause)

The motion was adopted and the Bill was considered.

Clauses 2 to 4

Chairman:- There are no amendments to clauses 2 to 4. Now, the question is:

"That clauses 2 to 4 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 to 4 were added to the Bill.

Clause 5

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That add the following as second proviso to Clause 5:

"Provided further that where a President is elected by Direct Election he shall represent the Society as a delegate to the Financing Bank or other Societies."

Chairman:- Motion moved.

Now the question is:

"That add the following as second proviso to clause 5:

"Provided further that where a President is elected by Direct Election, he shall represent the Society as a delegate to the Financing Bank or other Societies."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chairman:- Now the question is:

"That clause 5, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 5, as amended, was added to the Bill.

Clauses 6, 7, 1, Enacting Formula and Long Title

Chairman:- Now the question is:

"That clauses 6 and 7, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 6 and 7, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

1·10 మ· Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1995 be passed."

Chairman:- Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1995 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

(శ్రీమతి వై· సీతాదేవి అధ్యక్ష స్థానంలో వున్నారు)

## 4. 1995 ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ చట్టముల (సవరణ) బిల్లు.
## (1995సం.పు 17వ ఎల్.ఎ. బిల్లు.)

Sri G. Muddukrishnama Naidu:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill 1995 be taken into consideration."

Chairman:- Motion moved. Discussion on consideration of the Bill.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ముందు 1989లో అమెండ్ చేశాము. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అని పెట్టారు. దానిని 1991లో అమెండ్ చేస్తూ బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అని పెట్టారు. ఎలక్టెడ్ బాడీ అని పెట్టారు. అయితే ఇప్పటి వరకూ ఎలక్షన్స్ జరపలేదు. మొన్న జరిగిన యు.జి.సి. రికమెండేషన్స్ వల్ల ఎలెక్టెడ్ బాడీస్ వద్దని ఎక్కువ మంది చెబుతున్నారు. 1991లో పెట్టినా ఇంత వరకూ ఎన్నికలు నిర్వహించలేదు. 3 సంవత్సరాలుగా వేకెన్సీలున్నాయి కనుక బాడీని రికాన్‌స్టిట్యూట్ చేసి ఎలక్టెడ్ బాడీని తొలగించి, నామినేషన మీద యూనివర్సిటీలను సక్రమంగా నడపాలని పెట్టాము. అన్ని యూనివర్సిటీలకు బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌ను మారుస్తూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చేస్తూ, ఈ సవరణ చేశాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):- అధ్యక్షా, ఈ విషయంలోకి పోయే ముందు స్టేట్‌మెంట్ ఆఫ్ అబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ ఒకసారి మంత్రిగారికి గుర్తు చేస్తున్నాను."According to the existing provisons in the various University Acts of the State, there are provisions for having the elected members also long with the Ex-Officio Members and nominated members in the composition of the Boards of Management." అని ఉంది. ప్రజాస్వామ్యదేశంలో, ప్రజాస్వామ్యబద్ధంగా చట్టం మారుస్తున్నాము అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు అన్యాయాలు, అక్రమాలు చేసేంది అని ముద్దుకృష్ణమనాయుడుగారు మాట్లాడుతుండేవారు. ఆదర్శం గురించి చెప్పి, నామినేటెడ్ బోర్డు వేసేందుకు, ఎలెక్టెడ్ బోర్డ్‌ను తీసివేయాలని ప్రయత్నం చెయ్యడం ఏ ప్రజాస్వామిక సూత్రాలను ఆధారంగా చేసుకుని చేస్తున్నారు? 10 రోజులుగా జరుగుతున్న ఈ సభలో ఇంతకు ముందు కో ఆపరేటివ్ యాక్ట్. మార్కెటింగ్ యాక్ట్ వంటివి పెడుతూ ఏ విధంగా మాట్లాడారు, వెంటనే ఈ బిల్లు పెడుతూ రీజన్స్ ఎట్లా ఉన్నాయో ఒకసారి వారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు జరపలేదు. పంచాయతీరాజ్ వ్యవస్థ పట్ల నమ్మకం లేదు. ఇష్టం వచ్చినట్లు చేశారు అని చెప్పిన ఈ పార్టీ, ఇప్పుడు అధికారంలోకిరాగానే ఎలెక్టెడ్ బాడీని తొలగించి, నామినేటెడ్ బాడీని వెయ్యడం ఎంత వరకూ

సమంజసం అని అడుగుతున్నారు. వారు చెప్పే ఉపన్యాసాలు, చెప్పే మాటలకు, చేసే చేతలకూ ఎంత తేడా ఉందో, ఎంత పొంతన లేకుండా ఉందో అర్థం చేసుకోవాలి. బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఉన్నప్పుడు మేము తప్పు చేశామనుకుంటే, మీరు ఆ పద్ధతిని సక్రమంగా చెయ్యండి. పద్ధతి మార్చే అవసరం లేదు. అటానమస్ పద్ధతిలో ఉన్న వాటిని గవర్నమెంట్ తన చేతుల్లోకి తీసుకోవడం ఏమిటి? ముద్దుకృష్ణమనాయుడుగారు లెక్చరర్, ఎడ్యుకేషన్ మంత్రిగారు కూడా. లోపాలు తెలిసిన మనిషి. ఈ యాక్ట్ ఏ విధంగా ఉపయోగపడాలో తెలిసిన మనిషి. వారి చేతుల మీదే ఈ బిల్లు ద్వారా నామినేషన్ పద్ధతి పెడితే ఇదేమవుతుందో అర్థం కావడం లేదు. అప్రజాస్వామిక పద్ధతిలో పోతున్నారు. యూనివర్సిటీలు అటానమస్‌గానే ఉండాలి. పార్టీ చేతుల్లోకి పోరాదు. ఈ బిల్లు యూనివర్సిటీల యాక్ట్‌ది. అంబేద్కర్ యూనివర్సిటీని ఏ ఆశయంతో ఓపెన్ యూనివర్సిటీగా పెట్టామో, దానికి విరుద్ధంగా జరుగుతోంది. పద్మావతి యూనివర్సిటీ – మహిళా విశ్వవిద్యాలయము గురించి రామారావుగారి ప్రభుత్వం గతంలో ఉన్నప్పుడే యాక్ట్ పెట్టారు. ఆనాటి యాక్ట్, ఆనాటి సిద్ధాంతాలు ఏ పద్ధతిలో ఎట్లా ఉన్నాయో ముద్దుకృష్ణమనాయుడుగారు పెట్టిన దీనిలో ఎట్లా ఉన్నాయో – అందుకు పార్టీ అంగీకారం ఉందో లేదో కానీ, ఈ యాక్ట్‌లో వారి అభిప్రాయాలను పొందుపరచిన ప్రకారం యూనివర్సిటీల కంట్రోల్, నియామకాలు, లెక్చరర్ల నియామకాలు కంప్లీట్‌గా గవర్నమెంట్ చేతిలో పెట్టుకోవడం న్యాయంగా లేదు. ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలి. ఎలెక్టెడ్ బాడీస్ కంటిన్యూ చేయాలి. ఇది అప్రజాస్వామిక పద్ధతి. విరమించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):– అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి మంత్రిగారు యూనివర్సిటీలలో స్వయం ప్రతిపత్తిని పెంపొందించాలని చెబుతున్నారు. దానికి ఇది హానికరమైందిగా భావిస్తున్నాను. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వారు ఎన్నికలు జరపలేదు కనుక దాని వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు కనుక తీసేస్తాము అని చెప్పడం భావ్యం కాదు. అసలు ఎన్నికలు జరిపితే కదా ప్రయోజనం ఉందో లేదో తెలిసేది. ఎన్నికలే జరపకుండా ప్రయోజనం లేదని చెప్పడం సరైంది కాదు. ముఖ్యంగా ఈ రోజు యూనివర్సిటీలలో పెద్ద యెత్తున రాజకీయ జోక్యం జరుగుతోంది. దీని వల్ల సరస్వతీ నిలయాలుగా ఉండాల్సిన విద్యాలయాలు అక్రమాలకు, అవినీతికి నిలయాలుగా మారాయనేది ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈ రాజకీయ జోక్యం వల్ల యూనివర్సిటీలలో అక్రమాలు జరుగుతున్నాయి. పెద్దయెత్తున అవినీతి కార్యక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. మంత్రిగారికి బాగా తెలుసు. గత మూడు సంవత్సరాలుగా ఆంధ్రయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జయరామిరెడ్డిగారు వచ్చిన తరువాత లంచగొండితనం పెరిగి, ఉద్యోగులకు నియమకం చేసి, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా, వారి కులానికి చెందిన వారినే 50 శాతం పైగా నియమించారు. గతంలో రాజకీయ పార్టీలను ఆశ్రయించి, రాజకీయ నాయకుల సహకారంతో వైస్ ఛాన్సలర్‌గా వచ్చి అటువంటి తప్పుడు పనులకు ఒడిగట్టడం జరిగింది. దానికోసం ఉన్నత విద్య నందించవలసిన యూనివర్సిటీలు నాశనం

అవుతున్నాయి. ఏ యూనివర్సిటీలోనూ సక్రమంగా వర్కింగ్ డేస్ ఉండడంలేదు. 180 రోజులు వర్కింగ్ డేస్ ఉండవలసి ఉండగా 100 రోజులు, 120 రోజులకంటే జరగడం లేదు. పరీక్షల నిర్వహణ గతంలో మాదిరిగా ఉండడం లేదు. నాయకులు ఏ రకంగా రిగ్గింగ్ చేస్తున్నారో, విద్యార్థులు ఆ విధంగా కాపీలు చేస్తున్నారు. అది కూడా చెయ్యలేని వారికి డబ్బు తీసుకుని మార్కులు వేస్తున్నారు. ఇది నా ఆరోపణ కాదు. యూనివర్సిటీలలో పరిశీలన చేసే వారు చెబుతున్నారు. కృష్ణదేవరాయ యూనివర్సిటీలో ఒక కామర్స్ రీడర్ డబ్బు తీసుకుని, మార్కులు వేశారని సస్పెండ్ చేస్తే, గతంలో మంత్రిగారొకరు రికమెండ్ చేసిన, సస్పెన్షన్‌ను రద్దు చేసేందుకు రికమెండ్ చెయ్యడమే కాకుండా ప్రొఫెసర్‌గా ప్రమోషన్ ఇచ్చారు. యూనివర్సిటీలలో స్వయం ప్రతిపత్తి ఉండడం లేదని మనవి చేస్తున్నాను. యూనివర్సిటీ అధికారులు అధికారంలో ఉండే పెద్దల సహకారంతో యూనివర్సిటీలను నడుపుతున్నారు. ఇది పోవాలి. ముఖ్యంగా రీసెర్చి వర్క్, దానిపైన కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంటే, దానిలో కూడా కాపీ పి.హెచ్.డి.లు దొంగ పి.హెచ్.డి.లు వచ్చి డాక్టరేట్ బిరుదులు పొందుతున్నారు. ఇవన్నీ ఎందుకు వస్తున్నాయంటే వారికి 1.20 మ.
ఇవ్వాళ వాడుకునే సౌంకర్యం పోతోంది. ఇప్పుడు కూడా ఈ బిల్లులో మీరు పేర్కొన్నట్లుగా ఎం.ఎల్.ఎ. లను తీసి వేశారు. మేము కూడా సంతోషిస్తున్నాము. ఇంతకు ముందు యూనివర్సిటీ మేనేజ్‌మెంట్‌లో ఒకరిద్దరు ఎం.ఎల్.ఏ. లను వేస్తే వారు చదువు గురించి, యూనివర్సిటీ డెవలప్‌మెంట్ గురించి ఆలోచించ లేదు. ఎన్.ఎమ్.ఆర్. పోస్టులు ఇప్పిస్తామని మేనేజ్‌మెంట్ బోర్డులో డబ్బులు తినే వాళ్ళున్నారు. దానిని తొలగించాలని మేము కూడా మనవిచేస్తున్నాము. మేనేజ్‌మెంట్ బోర్డు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అని ఏదయితే పెడుతున్నారో ఆ పేరు మార్చిన దానికి అభ్యంతరం లేదు కాని పేరు ఏదయినా ప్రజాస్వామ్య పద్ధతులలో ఎన్నికయిన వారు ఆ కౌన్సిల్‌లో ఉంటారు. అప్పుడు మాత్రం ఇది మాట్లాడడానికి అవకాశం ఉంది తప్ప ఎవరినో నామినేషన్ క్రింద నియమించి తద్వారా దాని పైన మంత్రిగారు పెత్తనం చేయాలనుకుంటే ఇప్పటికే పూర్తి దీన స్థితికి వచ్చాయి. సక్రమంగా ఉండడం లేదు. ఎకడమిక్ ఇయర్ కూడా సరిగా ఉండడం లేదు. విద్యా ప్రమాణాలు దెబ్బ తినే ప్రమాదం ఉంది. కోట్లాది రూపాయల డబ్బు కేంద్ర ప్రభుత్వం డబ్బు కానివ్వు, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది కానివ్వు ఇవ్వాళ ఉన్నత విద్యా సంస్థలుగా ఉన్న విశ్వవిద్యాలయాలలో ఖర్చు పెడుతున్నాము. కోట్లాది రూపాయల ప్రజా డబ్బు ఖర్చు పెడుతున్నప్పుడు సక్రమంగా వినియోగిస్తున్నారా, లేదా, విద్యా ప్రమాణాలు పాటిస్తున్నారా, లేదా, అక్కడ కనీసం వర్కింగ్ డేస్ ఉన్నాయా, లేదా అని చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ప్రభుత్వానికి మనవి చేసేది ఏమంటే ఎన్నికలకు పారిపోయి భయపడవలసిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రామారావుగారికి ఎన్నికలంటే చాలా ఇంటరెస్టు. ఇన్ని ఎన్నికలు పెడుతున్నారు — పంచాయతీ ఎన్నికలు, మండల ఎన్నికలు, సహకార సంఘాలకు ఎన్నికలు పెడుతున్నారు. ఇన్ని ఎన్నికలు నిర్వహించే ప్రభుత్వం ఒక యూనివర్సిటీలో సెనేట్స్, సిండికేట్స్, ఎగ్జిక్యూటివ్‌కు ఎన్నికలు జరపడం వల్ల నష్టం లేదు. అందువల్ల వాటికి ఎన్నికలు పెట్టడం మంచిది అబాధ్యతనించి తప్పుకుంటే, మెజారిటీ ఉందని కనుక ఈ నీప

పాస్ చేసుకుంటే మాత్రం అత్యంత అప్రజాస్వామిక బిల్లుగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఈనాడు ఎన్నికలు పెట్టడానికి అవకాశం ఉన్నప్పుడు యూనివర్సిటీలకు వెళ్ళాలని ప్రజలకు ఆసక్తి ఉంటుంది కాబట్టి ఎవరికి పరిపాలనలో ఆసక్తి ఉంటుందో వారిని ముందుకు తీసుకు రావడానికి, సక్రమంగా యూనివర్సిటీస్‌కు నడిపించడానికి తోడ్పడినట్టు ఉంటుంది కాబట్టి బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. విద్యా మంత్రిగారికి మరొక మనవి ఏమంటే స్టూడెంటు యూనియన్ బాడీలకు ఎన్నికలు నిర్వహించడం లేదు. వారు ఎందుకు నిర్వహించలేదో మనకు తెలియదు. గత ప్రభుత్వానికి ఎట్లా అయినా దొడ్డి దారి పద్ధతి తెలుసు కాబట్టి ఎన్నికలు నిర్వహించే శక్తి ఉండదు కాబట్టి తెలుగుదేశ ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించే దానికి శ్రద్ధ ఉంది కాబట్టి ఏమాత్రం వెనుకంజ వేయనక్కర లేదు. స్టూడెంట్ యూనియన్ ఎలక్షన్సు జరపాలి. కాంగ్రెస్ హయాంలో కాలేజి ఎలక్షన్లు లేవు. పంచాయత్ ఎలక్షన్సు లేవు, ఏ ఎలక్షన్లు వారికి జరిపే ధైర్యంలేదు కాబట్టి ఎన్నికలు జరిపితే వచ్చే ఫలితాలు వారికి తెలుసు కాబట్టి వారు జరపలేదు. మనం అట్లా కాదు. మనకు వెనుకంజవేయవలసిన అవసరం లేదు. ఈ బిల్లును మంత్రిగారు ప్రతిష్ఠకు పోకుండా ఉపసంహరించుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. స్టూడెంటు యూనియన్ ఎలక్షన్సు పెట్టవలసిందిగా మనవి చేస్తున్నాను. ఎం.ఎల్.ఎ.లను మినహాయించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. పేరు మార్చడానికి అంగీకారం తెలుపుతూ ప్రభుత్వం వారు దీనిని పునరాలోచన చేయాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ):- అధ్యక్షా, గత ప్రభుత్వం ఎన్నికలు జరపలేదు అన్నటు వంటి కారణం చూపిస్తూ ఇప్పుడు వచ్చిన నూతన ప్రభుత్వం ఎన్నికలు జరిపించవలసింది పోయి నామినేటెడ్ పద్ధతిని పాటించడం జరుగుతోంది. యూనివర్సిటీలలో నామినేట్ చేసే పద్ధతి చాలా అప్రజాస్వామికమయినా పద్ధతి తప్ప ఇంకొకటి కాదు. ఏదయినా ప్రజాస్వామ్య పద్ధతులలో ఎన్నికలు జరపాలి. అది అందరికీ సమంజసంగా ఉంటుంది. రాష్ట్రంలో ఉన్న అనేక యూనివర్సిటీలు చాలా అధ్వాన్న పరిస్థితులలో నడుస్తున్నాయి. అనేక అవకతవకలు జరుగుతున్నాయి. వి.సి.లుగా ఉన్న వారు ముఖ్యంగా గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్శిటీకి సంబంధించి వి.సి.గా ఉన్న వారు చాలా అక్రమాలకు పాల్పడుతున్నారని తెలుస్తున్నది. ఇది అనేక సందర్భాలలో శాసన సభలో చర్చకు వచ్చిందన్న విషయం పత్రికలలో చూడడం జరిగింది. గత ప్రభుత్వం జరపలేదని చెప్పి కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఎన్నికలు జరపకుండా ఉండడం సరియైనది కాదు. ఎన్నికలు జరపాలి. ఇంతకుముందు మిత్రులు రామకృష్ణగారు మాట్లాడుతూ ఎం.ఎల్.ఎ.లు ఉండకూడదు, గతంలో ఉన్న ఎం.ఎల్.ఎ.లు పొరపాటు చేశారు కాబట్టి ఉండకూడదన్నది మంచిది కాదు. గత ఎం.ఎల్.ఎ.లు పొరపాటు చేస్తే ఇప్పుడువున్న ఎం.ఎల్.ఎ.లు చేయాలనేది లేదు. ఎం.ఎల్.ఎ.లు తప్పకుండా ఉండాలి. అది కూడా దృష్టిలో ఉంచుకుని చేయండి. స్టూడెంటు ఎలక్షన్లు జరిపించవలసిన అవసరం ఉంది.

కొన్ని కారణాలవల్ల జరపకుండా ఉన్నారు. విద్యా సంఘాల నుంచీ రిప్రజెంటేటివ్స్ ఉంటే వారి సమస్యలు రిప్రజెంట్ చేయడానికి వీలు ఉంటుంది. యూనివర్సిటీ సమస్యలు కూడా తెలియజేయడానికి ఉంటుంది. అక్కడ కొన్ని తప్పులు జరగకుండా వారు కూడా చూస్తారు. అందుకని ఈ బిల్లును తీసుకురాకుండా ఉపసంహరించుకోవాలని మీ ద్వారా ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

Chairman:- I am to announce to the House that a working lunch has been arranged for ther Hon'ble Members by the side of committee Room No. (1) of the New Assembly Buildings at 1.30 P.M. All the Hon'ble Members ar requested to participate in the lunch.

The House is adjourned for forty five minutes.

(The House then adjourned at 1.28 P.M.)

(సభ తిరిగి మధ్యాహ్నం గం. 2.15 ని.లకు సమావేశమయినది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు) 2.1? మ.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, భోజనం ఏర్పాటు చేశారు. సంతోషం. కానీ మనతో పాటు విలేఖరులు పాపం పొద్దున నుంచీ సాయంకాలం వరకు ఇక్కడ కష్టపడి పని చేస్తున్నారు గదా. వాళ్ళకు భోజనం పెట్టే వాళ్ళు ఎవరు లేకుండా పోయారు. ఆ మాత్రం ప్రభుత్వానికి దయ లేకపోతే ఎలా? ఇప్పుడయినా ఒకసారి తమరు ఆర్డరు ఇస్తే వారందరు భోజనం చేసి వస్తారు.

మిస్టర్ స్పీకర్:- దానికి అభ్యంతరం లేదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, విశ్వవిద్యాలయాల బిల్లును నామినేషన్ పద్ధతిన తెలుగుదేశ ప్రభుత్వం మరల ప్రవేశపెట్టడాన్ని మా పార్టీ తరఫున పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. ఎందుగురించి అంటే ఏ సంస్థలో అయినా ఎన్నికలు చాలా అవసరం. ఒక వైపు ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో అవసరం అని చెబుతూ నామినేట్ చేయడం ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను. ఇప్పటికీ అయినా ఈ ఎన్నికలు పెట్టాలని ముద్దుకృష్ణమనాయుడుగారు ఈ బిల్లులో సవరించుకుంటే బాగుంటుందని కోరుతున్నాను. రెండవది ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ కనీసం మూడు మాసాలకు ఒకసారి సమావేశం కావాలని,

అవసరం వున్నచో ఇంకా తరచుగా సమావేశం కావచ్చుని అంటున్నారు. అవసరం అనేది
విడిచిపెట్టి మూడు మాసాలు అంటే చాలా ఎక్కువగా అవుతుంది కాబట్టి దానిని కనీసం రెండు
మాసాలకు తగ్గించుకోవడం చాలా మంచిదిగా నేను భావిస్తున్నాను. అదే రకంగా నాన్–
అఫీషియల్ మెంబర్స్ విషయానికి వచ్చినప్పుడు కొంత మందికి అవకాశం కల్పిస్తున్నారు.
దానిలో అక్కడ యూనివర్శిటీకి సంబంధం వున్న వాళ్ళు ఎక్స్–అఫిషియో మెంబర్స్‌కు కొంత
మందికి అవకాశం కల్పిస్తున్నారు. మరి దానిలో స్థానికంగా వున్న శాసన సభ్యులకు కూడా
2.20 అవకాశం కల్పిస్తే బాగుంటుందని నేను కోరుతున్నాను. యూనివర్సిటీల్లో ఒకప్పుడు సెనేట్
మ. మెంబర్స్‌ను ఎన్నుకొనే పద్ధతి ఉండేది. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా ఎన్నుకోబడే
అవకాశం ఉండేది. ఏది ఏమైనా ప్రభుత్వం నామినేట్ చేసే పద్ధతిలో ఎం.ఎల్.ఎ.లకు
కూడా అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, యూనివర్సిటీల వి.సి.లను నియమించేటప్పుడు కొన్ని పేర్లను గవర్నర్‌గారికి సూచించడం జరుగుతుంది. అయితే కొన్ని సందర్భాలలో సీనియార్టీని, విద్యార్హతలను ప్రక్కకుపెట్టి, తమకు ఇష్టం వచ్చిన వారిని నియమించుకొంటున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఉన్నప్పుడు వారికి తోచిన వారిని, ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వారికి తోచిన వారిని నియమించుకొంటున్నారు కాని, సీనియార్టీని, ప్రతిభను, విద్యార్హతలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. దానిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. అదేవిధంగా వి.సి.లు తమ పదవీ కాలం పూర్తయ్యే వరకు కొనసాగేటట్లు చూడాలి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియమింపబడిన ఛైర్మన్లు, వి.సి.లు అందరూ దిగిపోవాలని తెలుగుదేశం ప్రభుత్వం ఈ మధ్య ఆదేశించినట్లు కనపడుతున్నది. ఒక ప్రజాస్వామ్య పద్ధతిలో అధికారంలోకి వచ్చిన పార్టీ వారు నియమించిన వారిని వాళ్ళ కాలపరిమితి పూర్తి చేసుకోకముందే, మీ ప్రభుత్వం ఓడిపోయింది, కాబట్టి మీరు దిగిపోవాలన్నది న్యాయం కాదు. ఛైర్మన్లే వ్యక్తిగతంగా దిగిపోవడానికి సిద్ధమయితే అభ్యంతరం ఉండదు. కాని పచ్చ జండాలు పట్టుకొని, తెలుగుదేశం కార్యకర్తలు ధర్నాలు, ఉద్యమాలు చేయవలసిన అవసరం ఏముంది అధ్యక్షా, ఇది మంచి పద్ధతి కాదు. ఇవన్నీ మీకు చిన్న, చిన్న విషయాలు కావచ్చు. కాని ఇవి చాల పెద్ద పొరపాట్లు, గతంలో కూడ విద్యాశాఖ మంత్రిగా చేసిన ముద్దుకృష్ణమనాయుడుగారు పవిత్ర దేవాలయాలయిన విశ్వవిద్యాలయాల పవిత్రత దెబ్బతినకుండా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ ఎం. శేషగిరిరావు:– అధ్యక్షా, యూనివర్సిటీల యొక్క అమెండ్‌మెంట్ బిల్లును నేను పూర్తిగా బలపరుస్తూ, ఇందులో కొన్ని నగ్న సత్యాలు బయటపెట్టవలసిన అవసరం ఉంది. ఈవేళ హయ్యర్ ఎడ్యుకేషన్ మీద నాలుగ్గైదు వందల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాం. అటువంటప్పుడు అటానమస్ బాడీలుగా ఉండే యూనివర్సిటీలోని బోర్డ్ ఆఫ్

మేనేజ్‌మెంట్‌లోని మెంబర్లకే అన్ని అధికారాలను అప్పజెప్పే విషయమై ఒకసారి ఆలోచించాలి· యూనివర్సిటీల్లో ప్రతి వారానికి, పది రోజులు ఎక్కడో ఒకచోట ఉద్యమాలు తలెత్తుతున్నాయి· ఎక్కడో లోటు ఉంది· కొన్ని సందర్భాల్లో నాన్-టీచింగ్ స్టాఫ్, అక్కడ ఉన్న విద్యార్థులే ఎడ్యుకేట్ చేస్తే, లెక్చరర్స్ సంతకాలు చేస్తున్నారు· యూనివర్సిటీల పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో మీకు ఒక ఉదాహరణ చెబుతాను· ఈవేళ ఈ అమెండ్‌మెంట్ బిల్లులో భాగంగా జె·ఎన్·టి·యు కూడ ఉంది· ప్రతి యూనివర్సిటీ పరిధిలోనూ ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి· అయితే ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ వాళ్ళు తమ సిలబస్‌ను, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను రూపొందించుకొంటున్నారు· కామన్ సిలబస్ లేదు· దానితో విద్యార్థులలో కూడా అలజడి వస్తున్నది· ఒక యూనివర్సిటీలో మొదటి సంవత్సరంలో ఉన్న సబ్జెక్ట్సు వేరే యూనివర్సిటీలో రెండవ సంవత్సరంలోగాని, మూడవ సంవత్సరంలో గాని ఉంటున్నాయి· ఈ విధమైన ధోరణి వల్ల అసలు చదువు రాకుండా చేసే పరిస్థితులేర్పడుతున్నాయి· యూనివర్సిటీ చేసే నిర్ణయాలు ఇంత దారుణంగా ఉంటున్నాయి· కాబట్టి స్టేట్ వైడ్‌గా ఒకే యూనిఫార్మ్ పాలసీ అన్ని యూనివర్సిటీల్లో ఉండేటట్లుగా చేయవలసిన అవసరం ఉంది· లేకపోతే దీని వల్ల చాలా ప్రమాదం ఉంది·

అదే విధంగా యూనివర్సిటీల్లో పనిచేసే లెక్చరర్స్, ప్రొఫెసర్స్ విషయం తీసుకొంటే మధ్యాహ్నం రెండు గంటల తరువాత కాలేజీల్లో ఎంత మంది ఉంటారో చూడవలసిందిగా మనవి చేస్తున్నాను· ఎప్పుడయితే మనం నాలుగైదు వందల కోట్ల రూపాయలను హయ్యర్ ఎడ్యుకేషన్ మీద పెడుతున్నామో, దాని వల్ల క్వాలిటేటివ్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు అందించాల్సిన బాధ్యత యూనివర్సిటీల మీద ఉంది·

మిస్టర్ స్పీకర్:- బిల్లు గురించి మాట్లాడండి·

శ్రీ ఎం· శేషగిరిరావు:- అపాయింట్‌మెంట్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్స్‌లో లోపాల వలన ఇటువంటి ఇబ్బందులన్నీ వస్తున్నాయి· మేనేజ్‌మెంట్ మెంబర్స్‌ను నియమించేముందు ఒకసారి సమగ్రంగా ఆలోచించాలి· లేకపోతే కష్టం· రెండవది మీకు తెలుసు, మన రాష్ట్రంలో చాలా ప్రయివేట్ మేనేజ్‌మెంట్ కాలేజీలు ఉన్నాయి· అన్నీ చెడ్డవని చెప్పడం లేదు కాని, మంచి ప్రయివేట్ మేనేజ్‌మెంట్‌లకు ప్రోత్సాహం కూడ లేకుండా చేయడం చాల దారుణం· మూడవది ఎకడమిక్ మేటర్స్, ఎగ్జిక్యూటివ్ మేటర్స్ వేరు· అయితే ఎగ్జిక్యూటివ్ కమిటీ వాళ్ళే ఎప్పుడు కాలేజీలు తెరవాలో చెబుతున్నారు· ఎన్ని రోజులు సెలవులు ఇవ్వాలో వారే చెబుతున్నారు· 180 రోజులని వాళ్ళు ఫిక్స్ చేశారు· కాని 100 రోజులు కూడా కాలేజీలు జరగడం లేదు· ఆ విధంగా జరగకపోవడానికి గల ప్రధాన కారణాలను మనం ఆలోచించాలి· యూనివర్సిటీల్లోని ఎగ్జిక్యూటివ్ బాడీస్ యొక్క పనితీరు మీద విద్యార్థుల తల్లిదండ్రులకున్న అసంతృప్తి వల్ల 15, 18 వేల రూపాయలు ఖర్చుపెట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయివేట్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో చేర్పిస్తున్నారు· ప్రభుత్వం

మాత్రం హయ్యర్ ఎడ్యుకేషన్ మీద నాలుగ్వైదు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నది. ఒకప్రక్క ఆ డబ్బు దండుగవుతున్నది, ఇటు ప్రక్క తల్లిదండ్రులు ప్రయివేట్ కళాశాలలను ఆశ్రయిస్తున్నారు. దీనికి కారణం ఎవరో ప్రశ్నించుకోవాలి.

ఇందాక చాలా మంది సభ్యులు చెప్పారు ఎలక్షన్స్ పెట్టాలని. అది పాత పద్ధతి. కాలేజీల్లోనూ, యూనివర్సిటీల్లోనూ ఎలక్షన్సు గతంలో పెట్టాం. దానివల్ల ఎంత మంది విద్యార్థులు ప్రాణాలు తీసుకొన్నారో ఒకసారి ఆలోచించండి. కులాలు అక్కడ నుండే స్టార్ట్ అవుతున్నాయి. అరాచక శక్తులు అక్కడ నుండే తయారవుతున్నాయి. రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం వేరే రకంగా వారిని ప్రోత్సహిస్తున్నందువల్ల మొత్తం వ్యవస్థ దెబ్బ తినే పరిస్థితి ఉంది. మొత్తం 180 రోజులు కాలేజీలు నడుపవలసి ఉండగా, అందులో 55 రోజులు సెలవులు. ఈలోపు స్ట్రైక్‌లు. కాబట్టి నాలుగ్వైదు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే అర్థరహిత విధానాన్ని మార్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకోసం సమగ్రమైన విద్యా చట్టం కావాలి. ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ విజయవంతంగా నడవాలంటే పేరెంట్స్ కో ఆపరేషన్ కావాలి. కాని యూనివర్సిటీ బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్‌లలో పేరెంట్స్ లేరు. ఇది అంతా చూస్తూ ఉంటే పనిపాటలు లేకుండా, జీతాలు డ్రా చేసుకోవడం తప్ప మరొకటి కాదనిపిస్తున్నది. ఇప్పటి విద్యామంత్రిగారు చాలా పేరు ప్రతిష్ఠలు తెచ్చుకొన్నవారు. మరి వారు ఈ విషయంలో శాయశక్తులా, వారికి ఉన్న అనుభవాన్ని ప్రభుత్వం యొక్క ఇమేజ్‌ను పెంచే విధంగా చేసేందుకు వినియోగించి, సమగ్ర విద్యా చట్టాన్ని తెచ్చి, ఎక్కడెక్కడయితే లొసుగులు ఉన్నాయో, వాటి అన్నింటిని సరిదిద్దుతూ, విద్యా రంగంపై పెడుతున్న కోటానుకోట్ల రూపాయల నష్టాన్ని నివారించి, ప్రధానంగా క్వాలిటేటివ్ ఎడ్యుకేషన్‌ను విద్యార్థులు పొందేటట్లుగా చూడవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.ఎం.ఎన్.వి. ప్రసాద్ (తాడికొండ):- అధ్యక్షా, ఈ చట్టం ప్రకారం
2.30 చూస్తే, ఇది అంత ఉపయోగకరమైన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌గా కనబడటం లేదు. దీనిలో
మ. చాలా విషయాలు సర్కగర్భంగా కావాలని దాటవేసినట్లు కనిపిస్తోంది. ఒకటి, పూర్వం బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంటు ఉన్నప్పుడు ఎక్కడైతే అవకాశం వుందో అక్కడ ఎస్.సి. సభ్యుడు ఉండేవారు. ఇప్పుడు దీనిలో ఆయన కనబడటం లేదు. కారణాలు ఏమైనా ఇప్పుడిప్పుడే విద్యలో అభివృద్ధి చెందుతున్నటువంటి తరగతులకు చెందిన వారు ఈ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో సభ్యుడిగా లేకపోవడం మంచిది కాదని నా అభిప్రాయం. అటానమస్ బాడీ యిది. దీనిని ఎవరూ కాదనరు. కాని ఎన్నో పరిస్థితులు ఉదయిస్తున్నాయి. తోటి సభ్యులు నాగార్జున యూనివర్సిటీ గురించి చెప్పారు. ఆ యూనివర్సిటీ నా నియోజకవర్గంలో వుంది. ఒకే ఒక్క ఎస్.సి. వి.సి.గా అక్కడ వుంటే, ఆయనపై ఆరోపణలు చేసి ఆయనకు ఎక్స్‌టెన్షన్ లేకుండా చేశారు. మా తోటి సభ్యుడు చెప్పినట్లు గత 3 సంవత్సరాలలో సరైన

పద్ధతులలో ఎగ్జామినేషన్సు జరిగాయి. కాలేజి స్టూడెంట్సు ఎవరూ కూడా యూనివర్సిటీ మెట్లు తిరగకుండా వాళ్ల కాలేజిలకు సర్టిఫికెట్సు పంపించారు. చాలా కోర్సులు వచ్చాయి. సెల్ఫ్ ఫైనాన్సు వచ్చాయి. ఎంతో కాలం పని చేయని నాన్–టీచింగు, టీచింగు స్టాఫ్‌ను పని చేయించడం జరిగింది. మంచి ఎడ్మినిస్ట్రేటరుగా పేరుతెచ్చుకున్న ఆ ఎస్.సి. వి.సి.ని కంటిన్యూచేయలేదు. చేయమని నేను అడగటం లేదు. ఆయన వెళ్లిపోయారు. ఏ ఇంటరెస్టున్న ఉన్నప్పటికీ రుజువు కానీ ఆరోపణలు చేసి అక్కడ నుంచి ఆయనను మార్చడం జరిగింది. ఉన్నత విద్యా చదువుకుని, హయ్యరు పొజిషన్‌లో వున్న అటువంటి వ్యక్తిని గురించి చేసిన రుజువు కాని ఆరోపణల గురించి ఇంతటి మహాసభలో చెప్పడం భావ్యం కాదని భావిస్తున్నాను. అదే విధంగా స్థానిక కార్యకలాపాలు ప్రభుత్వ దృష్టికి తేవడానికి స్థానికంగా వుండే ఎం.ఎల్.ఎ.ని ఒకరిని దీనిలో పెట్టాలి. లేకపోతే యూనివర్సిటీలో ఏమి జరుగుతోందో తెలియదు. ప్రభుత్వానికి లైజన్‌గా కూడా ఉపయోగపడతారు. కౌన్సిల్ వేసేటప్పుడు చాలా ప్రాక్టికల్‌గా వుండేలా చూడాలి. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులలో ఒకరిని కనీసం కౌన్సిల్‌లో వుండేలా చూడాలి. ఒక పేరెంట్ కౌన్సిల్‌లో వుంటే యూనివర్సిటీలో ఏమి జరుగుతోందో తెలుస్తుంది. నేను ఈ ప్రభుత్వాన్ని విద్యార్థులకు, అందరికీ ఉపయోగపడేలా కౌన్సిల్‌ను రూపొందించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ఈ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలుసను 1976లోనే పెట్టడం జరిగింది. అప్పుడు వి.సి.ల కాన్ఫరెన్సు జరిగినప్పుడు ఎలక్షను వద్దని, ఖర్చుతో కూడుకున్న పని అని, యూనివర్సిటీలలో వివాదాలు, రాజకీయాలు చోటుచేసుకుంటున్నాయని, కాంగ్రెసు ప్రభుత్వ హయాములోనే రద్దు చేసి నామినేషను పద్ధతి మీదనే సిండికేటు పేరుతో చేస్తూ వచ్చారు. 1982లో మళ్లీ దానిని రివైజు చేసి ఎలక్షను కాంపోనెంటు పెట్టారు. దాని తర్వాత వి.సి.ల కాన్ఫరెన్సు, యు.జి.సి.లు రికమెండు చేశాయి. అప్పుడు నెంబరాఫ్ గ్రాడ్యుయేషన్స్ తక్కువ. కాలేజీలు తక్కువ. ఎలక్షన్లు కూడా ఈజీగా వుండేవి. యూనివర్సిటీ గ్రాడ్యుయేట్సు నుంచి సిండికేటు మెంబర్సు కావాలి, సెనేటు నుంచి సిండికేటు కావాలి. నామినల్ రోల్సు తయారు చేయడానికి లక్షలు ఖర్చు అవుతుంది. ప్రతి 3 ఎళ్లకు ఎన్నికలు నిర్వహించాలి. మేధావులు, భారతదేశ వ్యాప్తంగా యు.జి.సి. కూడా రికమెండు చేసింది. వి.సి.ల కాన్ఫరెన్సులో 1986లో వద్దన్నారు. దాదాపుగా భారతదేశంలో ఎక్కడా ఎన్నికలు పెట్టడం లేదు. 1986లో మేము ఎమెండు చేశాం. 1989లో కూడా చేశాం. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్ అన్నాము. 1991లో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు అందులో 12 మంది నామినేటెడ్ ఎక్స్ అఫిషియో మెంబర్సుగాను, 7 గురిని ఎలెక్టెడ్ పెర్సన్సుగాను పెట్టారు. 1991 నుంచి 1994 వరకూ 3 ఏళ్లు గడచినా వారు ఎన్నికలు జరపలేదు. దాని తర్వాత జ్ఞానన్ కమిటీని వేశారు. వాళ్లు 1992లో రిపోర్టు యిచ్చారు. అందులో యూనివర్సిటీ బాడీస్‌లో ఎన్నికలు వద్దని చెప్పారు. దాని తర్వాత సెంట్రల్ ఎడ్వయిజరీ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ – హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంటు అధ్యక్షతన విద్యాశాఖా మంత్రుల

సమావేశంలో జ్ఞానన్ కమిటీ రిపోర్టు క్షుణ్ణంగా పరిశీలించి, ఎన్నికలు పెట్టడం కష్టమని చెప్పడం జరిగింది. వీటన్నిటినీ దృష్టిలో వుంచుకుని, 7 పోస్టులు ఖాళీగా 1991 నుండి ఉన్నవి ఫిలప్ చేయలేదు కాబట్టి, కంపాక్టు బాడీగా వుంటుందని ఆలోచించాము. కొన్ని యూనివర్శిటీస్‌లో జనరల్‌గా 13 మంది వస్తున్నారు. ఎస్.వి. యూనివర్శిటీ వంటివాటిల్లో 14, 15 మంది వస్తే కొన్ని యూనివర్శిటీలలో 10 మందితో ఎగ్జిక్యూటివ్ కౌన్సిలును ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఎలక్టెడ్ కాంపొనెంటును తొలగించి ప్రాక్టికల్‌గా వుంటుందని చేయడం జరిగింది. గాదె వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ డెమొక్రసీ అన్నారు. కాంగ్రెసు వారు ఎలక్టెడ్ బడీస్ అన్నారే తప్ప ఎన్నికలు పెట్టలేదు. పదవీ కాలాన్ని గడిపేసి వెళ్లిపోయారు. ఇవే కాదు, వారు పంచాయతీలు, కో ఆపరేటివ్‌లు ఏ ఎన్నికలూ పెట్టలేదు. యూనివర్శిటీలకు కూడా పెట్టలేదు. ఊరికే వాటిని పెట్టుకుని లాభం లేదు. అవసరం లేదనే ఉద్దేశంతో వాటిని తొలగించడం జరిగింది. 1983 నుండి 1989 వరకూ ఏ పద్ధతిని కొనసాగించామో దానినే ఎడాప్టు చేయడం జరిగింది. ఎం.ఎల్.ఎ.లను పెట్టాలని కొందరు, అవసరం లేదని కొందరూ అన్నారు, యూనివర్శిటీలలో రాజకీయ పక్షాలను పెట్టకూడదని, ఎం.ఎల్.ఎ.లను వద్దని మా నాయకులు ఎన్.టి.రామారావుగారు స్పష్టంగా చెప్పడం జరిగింది. అందుకే ఎం.ఎల్.ఎ.లను పెట్టలేదు. మేము కావాలంటే మా ఎం.ఎల్.ఎ.లను ఇన్‌క్లూడ్ చేసుకోగలము. మీరు ఎం.ఎల్.ఎ.లను పెట్టారు, మేము తీసి వేశాము. అదే మా పార్టీ గొప్పదనం. ఎం.ఎల్.ఎ.లు లేకుండా ఎకడమిషియన్సుతో, మంచి ఎక్స్‌పర్ట్సుతో కానిస్టిట్యూట్ చేయడం జరుగుతోంది. రామకృష్ణగారు చెప్పారు. కాపీలు కొడుతున్నారని. యూనివర్శిటీలలో అవినీతి, అక్రమాలు అన్నారు, కాంగ్రెసు పార్టీ వారి పరిపాలనలో ఎక్కడ చూసినా అక్రమాలు, అవినీతి జరిగాయి. ఎక్కడ వీలుంటే అక్కడ దోపిడీ విధానం జరిగింది. దానిని సెట్‌రైట్ చేయడానికే ప్రజలు మాకు మాండేట్ యిచ్చారు. యూనివర్శిటీ డబ్బును శ్కాంలో – ఫెయిర్‌గ్రోత్‌లో ఇన్‌వెస్టు చేసి దాదాపు కోటి
2-40 రూపాయలు దక్కుతాయని చేశారు. అటువంటివి ఎన్నో జరిగాయి. కాంగ్రెస్ హయాంలో
మ. ఎం.ఎల్.ఎ.లను తీసుకున్నారనేది వాస్తవం. అపాయింట్‌మెంట్లలోగానీ, ఎడ్మినిస్ట్రేషన్‌లో గానీ అక్రమాలు జరిగాయి కాబట్టి తప్పకుండా ఎంక్వయిరీ వేయిస్తాము. చర్య తప్పకుండా, తీసుకుంటాము. దాని గురించి మీరేమీ చెప్పనవసరం లేదు. బాల్‌రెడ్డిగారు ఎం.ఎల్.ఎ.లు ఉండాలన్నారు. అదే విధంగా రంగారెడ్డిగారు కూడా కావాలన్నారు. మా ముఖ్యమంత్రి రామారావుగారు రాజకీయ ప్రమేయం ఇందులో వద్దన్న కారణంగా దీనిని తీసివేస్తున్నాము. శేషగిరి రావుగారు చెబుతూ ఎలక్షన్ల వలన విద్యార్థులు నష్టపోతున్నారు కాబట్టి ఎలక్షన్లు వద్దని చెప్పారు. యూనివర్శిటీలు సక్రమంగా పని చేయడం లేదని కూడా అన్నారు. తప్పకుండా యూనివర్శిటీలు సక్రమంగా పనిచేసేవిధంగా చర్యలు తీసుకుంటాము. ప్రసాదరావుగారు మాట్లాడుతూ నాగార్జునా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌ను తొలగించామని అన్నారు. వారికి వేరే ఉన్నత పదవి లభించింది కాబట్టి వారు వెళ్లిపోవడం జరిగింది. కొత్త వ్యక్తిని నియమించాము. అది ఎస్.సి. క్యాండిడేట్ రిజర్వేషన్ పోస్టు అన్నారు. అర్హులయిన ఎస్.సి. క్యాండిడేట్ ఎవరియినా ఉంటే తప్పకుండా వారికి ఇవ్వడానికి మా

ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. భారతదేశ చరిత్రలో మొట్టమొదటి సారిగా ఎస్.టి. వ్యక్తిని వైస్ ఛాన్సలర్ వేసిన ఘనత మా ముఖ్యమంత్రి శ్రీ రామారావుగారికే దక్కుతుంది. జె.ఎన్.టి.యు వైస్ - ఛాన్సలర్‌గా వేసిన ఆ వ్యక్తి ప్లానింగ్ కమీషన్‌కు వెళ్ళడం జరిగింది. ఎస్.సి.లకు, ఎస్.టి.లకు వెనుకబడిన వర్గాలకు వైస్ ఛాన్సలర్ల అపాయింట్‌మెంట్ విషయంలో ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేస్తూ, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నేను మీద్వారా అధికారంలో వున్న వారికి మనవి చేసేది ఏమిటంటే స్కామ్‌లోను, జె.ఎన్.టి.యులోనూ స్కాండల్స్ జరిగాయని...

(అంతరాయం)

నన్ను చెప్పనివ్వండి సార్, అధ్యక్షా, నన్ను మాట్లాడనివ్వండి. నేను మాట్లాడిన తరువాత వారికి అవకాశం ఇవ్వండి. నేను డిప్యూటీ లీడర్ని. మా పార్టీ తరఫున నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మీ ప్రభుత్వంలో మీ గురునాధరావుగారే చెప్పిన సమాధానాన్ని ఇప్పుడు గుర్తు చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, వారు ఇంతకుముందు ఇక్కడ కూర్చొని లేచి లేచి మాట్లాడేది అలవాటు అయింది. ఇప్పుడు అవకాశం లేదని ఊరికే మాట్లాడుతున్నారు. మొన్ననే ఎన్నికలు జరిగాయి. ఇంతకుముందు మేము అధికారంలో వున్నాము. వారు ఇప్పుడు అధికారంలోకి వచ్చారు. వారు మాటిమాటికి మా మీద ఛార్జి పెడుతున్నారు. ఎన్ని స్కామ్‌లు అయినాయో, ఎన్ని స్కాండల్స్ అయినాయో వారికి ధైర్యం, దమ్ము ఉంటే ఎంక్వయిరీ చేసుకోమనండి. మాకు అభ్యంతరం లేదు. మేము ధైర్యంగా చెబుతున్నాము. మళ్ళీ మళ్ళీ మీరు ఈవిధంగా మాట్లాడితే క్షమించేది లేదని చెబుతున్నాను.

ఇప్పుడు యూనివర్సిటీ అనేది అటానమస్ బాడీ. ఇందులో ఏ రాజకీయాలకూ పోకుండా ఇంతకుముందు నామినేషన్ పద్ధతి, ఎలక్షన్ పద్ధతి బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఉండేది. ప్రొఫెసర్లు, లెక్చరర్లు అవిధంగా కోరడం జరిగింది. అది ఆలోచించి చేయవలసి వచ్చింది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు పెట్టారు. ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ చేసి, మెగా సిటీ చేసి 30, 40 లక్షల మందికి ఎలక్షన్ పెట్టడం జరుగుతున్నది. ఎలక్షన్ పద్ధతి ఉన్నా అంతా తీసివేసి నామినేషన్ పెట్టారు. మేము మా వద్ద యూనివర్సిటీలో మెంబర్లుగా వున్న వాళ్ళంతా డబ్బులు తిన్నారు అన్నారు. మీ వద్ద వున్న ఎం.ఎల్.ఎ.లు మంచివారు.

మరి మీరు వారికి అవకాశం ఇవ్వండి. పసుపు కుంకుమ రంగుల వారు కలిసారని ఇందాక చెప్పారు. వాళ్లను వేయండి. మమ్మల్ని వేయకండి. మావి మూడు రంగులు. వాళ్లవి రెండు రంగులు కాబట్టి వేయండి.

మేము ఈ బిల్లును మాపార్టీ తరఫు నుండి ప్రొటెస్టు చేస్తున్నాము.

శ్రీ కె. విద్యాధరరావు:- మేము వారు స్కామ్‌లలోనూ, స్కాండల్స్‌లోనూ ఇన్‌వాల్వ్ అయినారు అని అంటున్నామని జనార్ధనరెడ్డిగారు చెబుతున్నారు. మీ అవినీతి గురించి ప్రజలు తీర్పు ఇచ్చారు. జె.ఎన్.టి.యు వైస్ ఛాన్సలర్ స్కామ్‌లో ఇన్‌వాల్వ్ అయినారు. ఫెయిర్ గ్రోత్ సర్వీసెస్‌కు ఇన్వెస్ట్ చేశారని మీ సహచర మంత్రి అప్పుడు స్పష్టంగా సమాధానం చెప్పారు. So, Sir, I request him to correct his statement. The previous Government was totally involved in the scam and JNTU had invested in Fair Growth Services.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- గురునాథరావు ఏమి రిప్లయి ఇచ్చారో, చాలామంది డిపాజిట్ చేసి....

(నవ్వులు)

Mr. Speaker:- That is not connected to the subject here.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఏంటి మీ నవ్వులు? నన్ను చెప్పనివ్వండి.

(అంతరాయం)

Mr. Speaker:- Please take your seats.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వారు పొరపాటు చేస్తే యాక్షన్ తీసుకొమని చెబుతున్నాను. మేము అవినీతిపరులం కాబట్టి ఎలక్షన్లలో మమ్మల్ని గెలిపించలేదని వారు చెబుతున్నారు. వాళ్లు చేసిన వాగ్దానాల ప్రకారం వాళ్లు ఎలక్షన్లలో గెలిచారు. ఇప్పుడు రిజైన్ చేసి కంటెస్టు చేయమనండి. ఎంతమంది గెలుస్తారో చూద్దాము.

శ్రీ టి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, మేము 74 మందిమి ఎం.ఎల్.ఏలం 5 ఏండ్లు ఆ పక్కన కూడా ఉండి చూశాము. వాళ్లు నెలరోజులుగా అక్కడ కూర్చుంటున్నారు. ఇప్పుడు వాళ్లను రిజైన్‌చేసి గెలవమనండి., ఆ 26 కూడా రారు. అందులో అనుమానం ఏమీలేదు. మీ 16 మందికి భిక్షం పెట్టమన్నా ప్రజలు పెట్టరు. మీరు ఏదో వచ్చారు. 5 ఏండ్లు వుండండి. ఆ 26 లేకుండా చేయదలచుకోలేదు.

Mr. Speaker:- Now, the question is: 2.50 మ.

"That the Andhra Pradesh University Acts (Amendment) Bill, 1995 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

(Clause - 2)

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

"That in sub-clause (ii) of Clause 2 for the words "during the pleasure of the Governor" substitute "for a term of three years."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That in sub-clause (ii) of Clause 2 for the words "during the pleasure of the Governor" substitute "for a term of three years."

(Pause)

The amendment was lost.

Mr. Speaker:- Now, the question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

"That in (ii) under Clause II- Other Members in Clause 3 insert the words "or Agriculture profession" between the words "medical profession" and "or from such other fields."

"That in Sub-Clause (2) under Clause 2 other Members of Clause 3 for "during the pleasure of the Governor" substitute "for a term of three years."

Mr. Speaker:- Motion moved.

Now, the question is:

"That in (ii) under Clause II - Other Members in Clause 3 insert the words "or Agriculture Profession" between the words "medical professions". and "or from such other fields."

"That in Sub-Clause (2) under Clause 2 other Members of Clause 3 for "during the pleasure of the Governor" substitute "for a term of three years."

(Pause)

The amendment was lost.

Mr. Speaker:- Now, the question is:

"That Clause 3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 3 was added to the Bill.

Clause - 4

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

"That in (ii) under Clause II- Other Members of Sub-Clause (1) of Clause 4 insert the words "or Agriculture" between the words "Medical" and "professions".

"That in Sub-Clause (2) under Class 2 - Other Members Clause 4 for "during the pleasure of the Governor" substitute "for a term of three years"."

Mr. Speaker:- Motion moved Now, the question is:

"That in (ii) under Class II - Other Members of Sub-Clasue (1) of Clause 4 insert the words "or Agriculture" between the words "Medical" and "profession"."

"That in Sub-Clause (2) under Class 2 - Other Members of Clause 4 for "during the pleasure of the Governor" substitute "for a term of three years"."

(Pause)

The Amendment was lost.

Mr. Speaker:- Now, the question is:

"That Clause 4 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 4 was added to the Bill.

Clause - 5

Sri B. Venkateswara Rao:- Sir, I beg tc move:

"That in Sub Clause (2) under Class II - Other Members of Clause 5 for "during the pleasure of the Governor" substitute "for a term of three years".

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That in Sub Clause (2) under Class II - Other Members of Clause 5 for "during the pleasure of the Governor" substitute "for a term of three years".

(Pause)

The amendment was lost.
Mr. Speaker:- Now, the question is:
"That Clause 5 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 5 was added to the Bill.

Clause - 6

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

"That in Sub-Clause (2) under Classes II - Other Members of Clause 6 for "during the pleasure of the Governor" substitute "for a term of three years".

Mr. Speaker:- Motion moved, Now, the question is:

"That in Sub Clause (2) under Class II- Other Members of Clause 6 for "during the pleasure of the Governor" substitute "for a term of three years"."

(Pause)

The amendment was lost.

Mr. Speaker:- Now, the question is:

"That Clause 6 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Clause 6 was added to the Bill.

Clause-7

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

"That in Clause 7 for 'Cease' substitute 'Continue'."

Mr. Speaker:- Motion mvoed. Now, the question is:

"That in Clause 7 for 'Cease' substitute 'Continue'."

(Pause)

The amendment was lost.

Mr. Speaker:- Now, the question is:

"That Clause 7 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Clause 7 was added to the Bill.

**CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE.**

Mr. Speaker:- Now, the question is:

"That the Clause I, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, Enacting Formula, and Long Title were added to the Bill.

Sri G. Muddu Krishnama Naidu:- Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh University Acts (Amendment) Bill, 1995 be passed."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh University Acts (Amendment) Bill, 1995 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed .

**5. 1995 ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల (అమ్మకముల పన్ను వసూలు విరమణ కాల నిర్బంధ) బిల్లు (1995 సం.పు. 16వ నెం. ఎల్.ఎ. బిల్లు.)**

Sri G. Muddu Krishnama Naidu (Deputising the Chief Minister):- Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Small Scale Industries (Restriction on Sales Tax Holiday) Bill, 1995 be taken into consideration."

Mr. Speaker:- Motion moved. Now, the discussion.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ఇది సింపుల్ ఎమెండ్‌మెంట్. ఇది 1989లో జి.ఓ.ఎం.ఎస్.నెం. 498 ద్వారా కొన్ని కార్పొరేషన్లు - హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ తప్ప - మిగతా ప్రాంతాలలో రు. 60.00 లక్షల లోపు పెట్టుబడి పెట్టే స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ అన్నిటికి టాక్సు హాలీడే 5 ఏళ్ళదాకా ఇవ్వాలని అందులో ప్రతిపాదించారు. రు. 35 లక్షల దాకా ఇవ్వాలని ఆ జి.ఓ.లో ఉంది. ఆ తరువాత చిన్న చిన్న యూనిట్లకు కూడా వారి యొక్క క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్ తక్కువ ఉన్నపుడు రు. 35 లక్షలు క్లెయిమ్ చేయడం బాగుండదనే ఉద్దేశ్యంతో 100 శాతం క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్, లేదా రు. 35 లక్షలు, ఏది తక్కువైతే అదని గవర్నమెంటు మెమో నెం. 2125/జె.ఎ.89/లో దానికి క్లారిఫికేషను ఇవ్వడం జరిగింది. దానిమీద కొందరు హైకోర్టుకు వెళ్ళగా ఒక జి.ఓ.పైన ఒక మెమోద్వారా క్లారిఫికేషను ఇవ్వడం మంచిది కాదు. దానిని ఒక యాక్టు చేస్తే బాగుంటుందని హైకోర్టు సలహా ఇచ్చినమేరకు ఈ బిల్లు తేవడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఇది సింపుల్ బిల్లు కాబట్టి సేల్స్‌టాక్సులో గవర్నమెంటుకు కోటానుకోట్ల రూపాయల నష్టంవచ్చే విధంగా ఉంది కాబట్టి ప్రభుత్వం ఈ బిల్లును అసెంబ్లీ ముందుకు తేవడం జరిగింది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ముద్దు కృష్ణమనాయుడుగారు ఈ బిల్లును ప్రవేశపెడుతూ సేలియంట్ ఆబ్జెక్ట్స్ చెప్పారు. మొదట్లో క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంటు 100 శాతం ఉండాలని, లేకపోతే రు.35/- లక్షలు వారికి టాక్సు హాలీడే ఇవ్వాలని పరిశ్రమలకు సంబంధించినంతవరకు నిబంధన పెట్టడం జరిగింది. ఆ తరువాత హైకోర్టుకు వెళ్ళే అది కాదు. ఖచ్చితంగా రు. 35 లక్షలు ఇవ్వాల్సిందే క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్ తక్కువ అయినప్పటికీ, విచెవర్ ఈజ్ లెస్. But the Hon'ble High Court said "we are not concerned with this, unless you bring amendment to the Act"... దీనికి సంబంధించిన జి.ఓ. ఇష్యూ చేసినంత మాత్రాన సరిపోదు. రు. 35 లక్షలు ఇవ్వాల్సిందేనని తీర్మానం చేసిన తరువాత రిట్ పిటిషన్ డిస్మిస్ చేసిన తరువాత, ఇప్పుడు ఈ విధంగా నిర్ణయం చేసిన రు. 35 లక్షలకు మించకుండా రాష్ట్రంలోని లఘుపరిశ్రమలు అన్నిటిని కూడా అభివృద్ధి చేయాలని, వాటికి ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ లిమిట్ పెట్టడం కంటే...1989లో ఉన్న ధరలకూ ఇప్పటికీ, కమొడిటీస్‌లోనూ, ఎసెన్షియల్ కమోడిటీస్‌లోనూ, అలాగే ఆనాడు ఉన్న రా మెటీరియల్ కాస్ట్‌లోనూ, చాలా డిఫరెన్సు ఉంది కాబట్టి, ఈ క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంటు పెరిగింది కాబట్టి ప్రతి రెండు సంవత్సరాలకూ, మూడు సంవత్సరాలకూ రివైజ్ చేసి, టాక్స్ హాలీడే రేట్లలో కాని టర్నోవర్‌టాక్సులో కాని క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్‌లో కాని సేల్స్‌టాక్సును సవరిస్తే బాగుంటుందనే అభిప్రాయం ఉంది. ఏదైనా ఇది మంచిదే. లిమిట్ చేయడం మంచిదనే అభిప్రాయం ఉంది. ఇది కొంచెం లిమిట్ చేసి, డెవలప్ చేయవలసిన అవసరం ఉంది. అన్‌ఎంప్లాయ్‌మెంట్ ఎక్కువ ఉన్నపుడు, లిబరలైజ్డ్ పాలసీ ఎక్కువ ఉన్నప్పుడు, స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌ను

డెవలప్ చేసే స్థితిలో – రేట్లు పెరిగిపోతూ ఉన్నాయి, కాస్టు పెరిగిపోతూ ఉంది· దాని ప్రకారం ఈ సేల్స్‌టాక్స్ కొంతవరకూ ఇన్‌క్రీజ్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయం ఉంది· I hope that the Government is not against the new policy that is announced by the State Government to encourage the private industries. And we have to go necessarily for atleast Rs.60.00 lakhs in Small Scale Industries. It is better to enhance it to Rs.1.00 crore and this Rs. 35.00 lakhs may be enhanced to Rs.50.00 lakhs. I am making this suggestion. You work out the details and find out what is the total amount that we have to pay to the Small Scale Industries Entrepreneurs. That was not stated here. I think, it is better if the Hon'ble Minister gives us the details of: How many Small Scale Industries are there? How much benefit you have paid to them? What is the loss occurred to the Government. All these were not stated in the Bill. We request the Hon'ble Minister that in his reply he should disclose us about the number of industries existing, loss occurred to the Govt. etc. He should highlight the points in the House. Thank you, Sir.

శ్రీ కె· సుబ్బరాజు:– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును మేము హృదయపూర్వకంగా సపోర్టు చేస్తున్నాము· నేను ఒక మాట మాత్రమే చెబుతాను· ఎక్కువగా మాట్లాడదలచుకోలేదు· ఈ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌కు సంబంధించనంతవరకు ఈ బిల్లును మేము పూర్తిగా సపోర్టు చేస్తున్నాము· కాకపోతే, అనేక రకాల వేధింపు చర్యలకు లోనయ్యే పరిస్థితిలో, స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌ను ప్రోత్సహిస్తున్నాము అని చెప్పే పరిస్థితిలో, ఈ టెర్మ్‌లోన్, వర్కింగ్ క్యాపిటల్, ఇవన్నీ కూడా స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ పేరుతో, బ్యాంకుపేరుతో, రకరకాలుగా ఇవ్వడంవల్ల ఇబ్బంది జరుగుతున్నది· ఇది అంతా బ్యాంకులద్వారా వారికి సహకరించే చర్య తీసుకుంటే మంచిది· అలాగే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ను ప్రోత్సహించే విషయంలో, ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలంటే, ఆ ట్రాన్స్‌ఫార్మర్ కాస్ట్‌ను చిన్న పరిశ్రమల యజమానుల దగ్గర వసూలు చేసే పరిస్థితి ఉన్నది· ప్రతి చిన్న దానికి వేధింపు చర్యలకు గురిచేసే ఇటువంటి వాటిని నివారించే చర్యలు తీసుకోవలసిందిగా తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎం·ఏ· గఫూర్ (కర్నూలు):– ఈ బిల్లు ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఆదాయాన్ని 3·00
సమకూర్చడం కాబట్టి బాగానే ఉంది, కానీ నాకు భయం కలిగించే విషయం ఏమిటంటే మ·
ఈ బిల్లు 1989 నుండి అంటే రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో అమెండ్ అవుతుందని చెప్పారు·

రాష్ట్రంలో ఈనాడున్న అనేక కారణాలవల్ల ముఖ్యంగా మార్కెట్ లేకపోవడంవల్ల కావచ్చు· రా మెటీరియల్ సమస్య కావచ్చు, లేదా బ్యాంకుల సహకారం లేకపోవడం కావచ్చు, అనేక పరిశ్రమలు మూతపడుతున్నాయి· రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో ఇంప్లిమెంట్ చేస్తే, మూలధనానికి నూటికి నూరు శాతం ట్యాక్స్ హాలీడే అలా చేస్తామన్నారు· అంతకు మించి ఈ టర్నోవర్ ఏదయితే ఉందో దానికి టాక్స్ వసూలు చేస్తామన్నారుకానీ ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టోర్స్‌వారు ఈ మూలధనంతో నిమిత్తం లేదు, టర్నోవర్‌మీద రు· 35 లక్షలు ఇవ్వాలని చెప్పడం జరిగింది· ఈ యాక్ట్‌ని రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో ఇంప్లిమెంట్ చేస్తే రాష్ట్రంలో ఇప్పటికే 30,000 చిన్నతరహా పరిశ్రమలు మూతపడ్డాయి· అలా చేసినట్లయితే రాబోయే కాలంలో ఈ చట్టంవల్ల ఇంకా అనేక పరిశ్రమలు మూతపడే స్థాయికి వస్తాయని నాకు భయం కలుగుతోంది· అసలు కొత్తగా ఉపాధి కల్పించాల్సిందిపోయి ఉపాధినీ కోల్పోయేపని చేస్తే మంచిది కాదు· 'రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్' అనే దానిని మరొక్క సారి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను· రెండవది ఇప్పుడున్న వాతావరణంలో మూలధనం అనేది పెరుగుతుంది· చిన్న పరిశ్రమ స్థాపించాలన్నా ఎక్కువ మూలధనం అవసరం· కాబట్టి టాక్స్ హాలీడే లిమిట్ ఎన్‌ఫోర్స్ చేస్తే బాగుంటుంది· అసలు 5 సంవత్సరాలు ఎందుకు పెట్టారో కాంగ్రెస్‌వారి మీద ప్రేమనో ఏమో, 31 మార్చితో అయిపోతుందని అంటున్నారు· దయచేసి ఈ టాక్స్ హాలీడే గురించి పరిశీలించినట్లయితే మరికొన్ని పరిశ్రమలు రాష్ట్రంలో నెలకొనే అవకాశాలు ఉన్నాయి· కాబట్టి ఈ విషయాన్ని విచారించ వలసిందిగా తమద్వారా కోరుతున్నాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ చిన్నతరహా పరిశ్రమలను అభివృద్ధి చేయ వలసిన అవసరం ఉంది· వారిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ముందుకు వస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాను· ప్రోత్సహించడంలో వారికి ఉన్న రాయితీలు, టాక్స్ వసూలు చేసే విధానంలో 5 సంవత్సరాల మినహాయింపు ప్రవేశపెడుతున్నారు· ప్రతి 5 సంవత్సరాలకు ప్రభుత్వం మారుతూ ఉంటుంది· కాబట్టి 10 సంవత్సరాలకు పెంచితే బాగుంటుంది· చూస్తూ చూస్తూ 5 సంవత్సరాల కాలం గడిచిపోతుంది· కుటీరపరిశ్రమలు, చేతివృత్తుల పనులు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ క్రిందకు వస్తాయి· స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌వారు ఈ చిన్నతరహా పరిశ్రమలకు లోన్స్ ఇవ్వడంలో చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారు· లోన్స్ కోసం వెళ్ళేవారి చెప్పులు అరిగితేగానీ లోన్స్ దొరకడం లేదు· చిన్న ఉదాహరణ చెబుతాను· స్టీకిల్ సీట్స్ తయారుచేసే కుటీరపరిశ్రమలో పనిచేసే వ్యక్తి ఎస్·ఎఫ్·సి· దగ్గరకు వెళ్ళి రు·50 వేలు అడిగాడు· ఈ రు· 50 వేలకు 5 సంవత్సరాలనుండి తిరుగుతున్నారు· రు·50 వేలు లోన్ అతనికి లభించే పరిస్థితి లేదు· అతనేమి ఎక్కువ అడగడం లేదు· ఈనాడు ఎస్·ఎఫ్·సి· పెద్దవారికే లోన్ ఇచ్చేట్లు ఉందా అని అడుగుతున్నాను· చిన్న పరిశ్రమలన్నింటినీ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ క్రిందకు తేవలసిన అవసరం ఉంది· సోదరుడు చెప్పినట్లు రాష్ట్రంలో ఎన్నో పరిశ్రమలు మూతపడే ప్రమాదాలు ఉన్నాయి· వారికి ఎలక్ట్రిసిటీ విషయంలోకానీ బాకీల ఇన్‌స్టాల్‌మెంట్ విషయంలోకానీ ఏమయినా చొరవ తీసుకుంటున్నారా? ఇన్‌స్టాల్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు· నీ ఫ్యాక్టరీ క్లోజ్ చేసుకో,

దానిని అమ్ముతామని అంటూ ఉంటారు. అది రెండు లక్షల రూపాయలది అయితే దానిని అమ్మితే యాభైవేల రూపాయలు కూడా రావు. నేను ఐదువేల రూపాయలు కడతాను అన్నాకూడా వీరికి పర్మిట్ వేయడంలేదు. ఎవరియతే.నిరుద్యోగులు, స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ గురించి వచ్చినవారు ఉంటారో వారికి తెలియక వారిని ఇబ్బందిపెట్టడం జరుగుతోంది. ఒకవేళ పెట్టినట్లయితే వర్కర్స్ మేనేజ్‌మెంట్ సరిగ్గా లేకపోవడంవల్ల వారికి ఎన్నో నష్టాలు కలుగుతున్నాయి. ఆ నష్టాలు వచ్చినప్పుడు వారు ప్రీమియం కట్టలేకపోతున్నారు. అటువంటి వారు ఫ్యాక్టరీ మూసివేస్తారనే ఉద్దేశ్యంవల్ల వారికి ఏ మాత్రం సహాయం అందించడం లేదు. కాబట్టి స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌ని మూతపడనివ్వకుండా కాపాడవలసిన బాధ్యత ఉంది. వారు కట్టే ప్రీమియం ఇన్‌స్టాల్‌మెంట్ సిస్టమ్‌లో కట్టే విధంగా చేయాలనీ, టాక్స్ మినహాయింపు కాలపరిమితి 5 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు పెంచాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ ఎల్. రమణ (జగిత్యాల):– అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు ప్రభుత్వానికి ఆదాయం పెంచే విధంగా ఉంది కాబట్టి ఈ బిల్లుకి ప్రధానంగా మద్దతు తెలుపుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– రిప్లయి బై ది మినిస్టర్.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, మన రాష్ట్రంలో చిన్న పరిశ్రమలను అభివృద్ధి చేద్దామనే ఉద్దేశ్యంతో 3.10.89న జి.వో.ఎం.ఎస్.నం. 498 ప్రకారం స్మాల్ స్కేల్ యూనిట్‌సకి అంతా 5 సంవత్సరాలు టాక్స్ హాలీడే ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రు.35లక్షల వరకు ఇవ్వాలని నిర్దేశించారు. కాని ప్రభుత్వ ఉద్దేశము రు. 35 లక్షలు మాగ్జిమం అని చెప్పి అనుకున్నా ఈ యూనిట్స్‌వారి క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ రు. 5 లక్షలు, రు.10 లక్షలూ పెట్టినవి కూడా రు. 35 లక్షల టాక్స్ ఎగ్జంప్షన్‌కి రావాలనే ఉద్దేశ్యం లేదు. దానికి తరువాత గైడ్‌లైన్స్ ఇస్తూ 15.9.90 నాడు కొన్ని క్లారిఫికేషన్స్ చేశారు. దాని ప్రకారం 100 శాతం క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కానీ లేదా రు. 35,00,000/–లు ఏది తక్కువయితే అది దానిని మాడిఫై చేస్తూ హైకోర్టు జి.వో.ని అమెండ్ చేశారు. దానిమీద కొందరు కోర్టుకి వెళ్ళారు. దానిని ఛాలెంజ్ చేశారు. ఆ అర్.పి. నం. 16570/91 వల్ల హైకోర్టువారు ఈ జి.వో.ని ఒక మెమోద్వారా మాడిఫై చేయడం మంచిదికాదని, విడిగా యాక్టుద్వారా చేయడం మంచిదని సలహా ఇచ్చారు. ఇది అయ్యేదాకా దీనిని అలా చేయమన్నారు కాబట్టి ఈ విధంగా చేస్తే ఎన్ని ఇండస్ట్రీస్ పెట్టారని అంటే దాదాపు 1,969 ఇండస్ట్రీస్‌కి ఇటువంటి టాక్స్ ఎగ్జంప్షన్ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా చేస్తే దాదాపు రు.111 కోట్ల దాకా, అంటే రు. 35 లక్షలు లేదా క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ ఎంతయితే ఉందో అంతదానికి అలా కావచ్చు. రు. 35 లక్షలు ఉంటే దాదాపు రు. 689 కోట్లు అవ్వడానికి వీలుంటుంది. అదే విధంగా ఫ్యూచర్ డిమాండ్‌లో 2,399 యూనిట్స్ రావడానికి అవకాశం ఉంది. ఈ ఎగ్జంప్షన్ వాడుకోడానికి ఈ విధంగా అయితే రు. 265 కోట్ల

5-10 మ. అనుకున్న ప్రకారం ఇవ్వాలి. లేదంటే మొత్తం 35 లక్షలు ఇవ్వాలనుకొంటే 8 కోట్లు ఇవ్వవలసిన అవసరం వస్తుంది. ఈ విధంగా లెఖ్ఖిస్తూ ఉంటే దాదాపు 5 వందల కోట్ల రూపాయల వరకు మన ప్రభుత్వానికి ఆదాయం రావడానికి వీలు పడుతుంది. వారు తక్కువ ఖర్చుతో ఎక్కువ డబ్బు సంపాదించుకొనే ఆస్కారం ఉంది. కాబట్టి అది ఈ ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం కాదు. కాబట్టి దానిని పర్మిట్ చేయాలన్న ఉద్దేశ్యంతో చేయడం జరిగింది. ఇప్పటివరకు ఈ టాక్స్ ఎగ్జమ్షన్ క్రింద 62 కోట్ల 97 లక్షల రూపాయలు టాక్స్ హాలీడే క్రింద రాయితీ ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు పరిశ్రమలవారితో సంప్రదింపులు చేస్తున్నారు ఈ ఇన్వెస్ట్‌మెంట్ కాస్ట్ పెరుగుదల గురించి. ఇంకా సభ్యులు ఇచ్చిన సమాచారాన్ని కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఈ టాక్స్ హాలీడే 31.3.1995 వరకు ఉంది. దీనిని పొడిగించమని గౌరవసభ్యులు కోరారు. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ సంపాదించుకొనే మార్గం లేకుండా వారికి ఎంత అయితే టాక్స్ ఎగ్జమ్షన్ ఇవ్వాలని అనుకొన్నామో అంతవరకే పర్మిట్ చేయడానికి ఈ బిల్లు ఉద్దేశించాము. ఈ విధంగా చేయకపోతే ప్రభుత్వానికి దాదాపు 557 కోట్ల రూపాయలు నష్టం వచ్చే అవకాశం ఉంది. అన్‌డ్యూ ఎన్‌హాన్స్‌మెంటుని మనం ఆపుతున్నాము. ఈ ఫెసిలిటీని వాడుకొనే వారు 68 యూనిట్స్‌వారే. ఇవి 1989 నాటికి ప్రొడక్షన్‌కి వచ్చినవే. ఇవి 60 లక్షల రూపాయల లోపు ఉండే వారికే కాబట్టి, హైదరాబాదు, విశాఖపట్టణం, మిగతా ప్రాంతాలలో వచ్చేవి కాబట్టి మీరు చెప్పేవి, వేటికి సంబంధం లేదు. అందుకనే ఈ బిల్లుని ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. కోర్టు జడ్జిమెంటు ప్రకారం ఈ బిల్లుని తెచ్చాము. సభ్యులు ఈ బిల్లుని పాస్ చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker:- Now, the question is:

"That the Andhra Pradesh Small Scale Industries (Restriction on Sales Tax Holiday) Bill, 1995 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

(Considered)

Mr. Speaker:- I shall now put the Clause to vote.

**Clause - 2**

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

"That in clause 2 for the words "March, 1995" substitute the words "March, 2000"

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That in clause 2 for the words "March, 1995" substitute the words"March, 2000"

(Pause)

The amendment was lost.

Mr. Speaker:- Now, the question is:

"That clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

Mr. Speaker:- There are no amendments to Clause-3 clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That clause 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and

Clause 3, Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

Sri G. Muddukrishnama Naidu:- Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Small Scale Industries (Restriction on Sales Tax Holiday) Bill, 1995 be passed."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Small Scale Industries (Restriction on Sales Tax Holiday) Bill, 1995 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

6. 1995 ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమిషన్
(సవరణ) బిల్లు. (1995 సం.పు. 11వ నెం. ఎల్.ఎ. బిల్లు.)

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 1995 be taken into consideration."

Mr. Speaker:- Motion moved. Now, discussion.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, సుప్రీంకోర్టు తీర్పు అనంతరం రాష్ట్రంలో ఒక పర్మినెంట్ మెకానిజం ఉండాలన్న ఉద్దేశ్యంతో ఆనాడు బి.సి. కమీషన్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. బి.సి. కమిషన్‌కి జస్టిస్ పుట్టుస్వామిగారిని అధ్యక్షులుగా నియమించడం జరిగింది. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బి.సి. కమిషన్‌ను తుది నివేదిక వరకు ఆగకుండా మధ్యకాలిక రిపోర్టు ఇవ్వమని కోరగా కమీషన్‌వారు అలాంటి ప్రొవిజన్ చట్టములో లేదు కనుక మేము ఇవ్వలేమని తెలిపారు. అలా ప్రభుత్వం ఏదైనా పర్టిక్యులర్ క్యాస్ట్‌ని కమీషన్‌వారు తమ యొక్క తుది నివేదిక వరకు ఆగకుండా మధ్య కాలికంగా నివేదికను ఇవ్వడానికని చెప్పి ఈ సూటబుల్ ప్రొవిజన్ ఆ యాక్ట్‌లో ఇన్‌కార్పొరేట్ చేయడం జరిగింది. ఎప్పుడైనా ఒకవేళ రెఫరెన్స్ ఇచ్చినట్లయితే ఈ కులాల గురించి మధ్యకాలిక రిపోర్ట్ ఇవ్వడానికని చెప్పి పవర్స్ ఇవ్వడం జరిగింది అని మనవిచేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ఈ బిల్లుని మేము సమర్థిస్తున్నాము. ఈ దేశములో మండల్ కమిషన్ రిపోర్టు తరువాత సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారు ఈ రాష్ట్రములో వెనుకబడిన కులాల వారిపైన ఉన్న అభిమానము కొద్ది - కొద్ది మంది సమాజంలో వారి వారి కులాలను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చాలని ఫైట్ చేస్తున్న విషయం మీకందరకు తెలిసిందే. ఈ విషయాలను పరిశీలించుటకు జస్టిస్ పుట్టుస్వామి అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ముస్లిం సోదరులతోబాటు, కాపులను మొత్తం 14 కులాల వారిని వెనుకబడిన తరగతుల క్రింద చేరుస్తూ ఒక జి.ఓ. ఇవ్వడం జరిగింది. దానిపై కొంతమంది కోర్టుకి వెళితే సింగిల్ బెంచ్ ఆ రోజు స్టే ఇవ్వడం జరిగింది. తరువాత ప్రభుత్వం డివిజన్ బెంచికి వెళ్లడం జరిగింది. వెనుకబడినతరగతుల వారికి ఇచ్చిన ఫెసిలిటీస్ ఏవైతే ఉన్నాయో వాటిని క్రొత్తగా చేర్చిన వారికి విద్యాసంస్థలు మొదలైన వాటిలో ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది. దాని గురించి కొంత డబ్బు కూడా రిలీజ్ చేయడం జరిగింది. అయితే 14 కులాలను చేర్చాలని ప్రభుత్వం ఏదైతే జి.ఓ. ఇచ్చిందో దానిపై డివిజన్ బెంచ్ స్టే ఇచ్చింది. ఈ రోజు ఇక్కడ ఉన్న ప్రభుత్వం దానిపైన ఏమి చర్యలు తీసుకోబోతోంది. ఈ పాలసీపై చిత్తశుద్ధితో ఉన్నారా? జస్టిస్ పుట్టుస్వామి కమీషన్ ఫోర్స్‌లో ఉంది. ఆ కమీషన్ రాష్ట్రం మొత్తం తిరిగి ఏఏ కులాలను వెనుకబడిన తరగతులలో చేర్చాలన్న రిక్వెస్టుని ఏగ్జామిన్ చేస్తోంది. దానికి కావలసిన ఖర్చు భరించాల్సి ఉంది. ఈ రోజు

రాష్ట్రంలో ఉన్న అన్ని పనులను డెవలప్‌మెంటు యాక్టివిటీలను ప్రభుత్వం ఆపిన పరిస్థితి ఉంది. వెనుకబడిన వర్గాలలో ఉన్న క్లారిఫికేషన్ మార్గానికి చాలా రిక్వెస్టులు కమీషన్ ముందు ఉన్నాయి. దానిని ఏమి చేయబోతున్నారు. ప్రభుత్వ పాలసీ ఏమిటి? ఈ విషయంలో మీ ప్రభుత్వ స్టాండ్ ఏమిటో మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, నేను ఈ బిల్లును బలపరుస్తున్నాను. ఇది దారిద్ర్య నిర్మూలన, గ్రామీణ పేదవారి అభివృద్ధికోసం కృషిచేయడంకోసం అంకితమైనదని అందుకే ఈ బిల్లును చేయడం జరిగిందని అంటున్నారు. అయితే దారిద్ర్య నిర్మూలన అంటూ చీమలు దూరే సందుయిస్తే, ఏనుగులు దూరే పరిస్థితి చేయకండి. వాస్తవ పరిస్థితుల కనుకూలంగా పేదవారికి సేవచేయడం కోసమని ప్రస్తుత శాసనసభ్యులు చెప్పారు. అయితే గతంలో కాంగ్రెస్ 14 కులాలను యిందులో చేరుస్తూ ఆర్డినెన్స్ కోరినప్పుడు ఒక కులాన్ని చేర్చవలసిందిగా కోరితే, వీలు లేదు అన్ని కులాలను కలిపి కోరితేనే యివ్వగలుగుతామని చెప్పినందువల్ల, ఈనాడే కార్యక్రమం చేయబడింది. అయితే దీనిని నేను బలపరుస్తున్నాను. ఎందుకు బలపరుస్తున్నానో చెప్పవలసిన అవసరమెంతైనా ఉంది. దీని ఆంతర్యాన్ని తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. గత ప్రభుత్వం చేసినట్లుగా కాకుండా చాలా జాగ్రత్తగా బాధ్యతాయుతంగా పరిపాలనా నిర్వహణ చేయవలసిన అవసరం మీకుంది. మంది ఎక్కువ అయితే మజ్జిగ పల్చన అన్నట్లు, అనేక కులాలు తీసుకువచ్చి యిందులో చేర్చడం, వీటికి ప్రత్యేకమైన బడ్జెటు లేక కష్టపడవలసి వస్తుంది. ఉదాహరణకు యస్.సి., యస్.టి.లకు బడ్జెట్ చాలా ఉంది. వారికి కేంద్రంనుంచి కూడా ప్రత్యేక బడ్జెటు వస్తుంది. రాయితీలు వున్నాయి. మరి బి.సి.లకు అటువంటిది లేదు. అలాంటప్పుడు ఉన్న 94 కులాలలోనే యింకో 14 కులాలను చేర్చడం అంటే ఎలా? అంటే కులాలకు నేను వ్యతిరేకిని కాదు. మనవద్ద దానికి అనుకూలమైన వాతావరణం లేదు. ఏదైమైనప్పటికీ పేదవారిని, దరిద్రులను, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారిని బాగుచేయడం ఈనాడు ప్రభుత్వోద్దేశ్యం. దానికి అనుగుణమైన పరిస్థితులు, ఆర్థిక వనరులు, రాజకీయ వనరులు, సాంకేతిక వనరులు, విద్య, విజ్ఞాన రూపంలో కావలసినవి సమకూర్చి, దానికి సరిపడే విధంగా ప్రభుత్వం ఆర్థిక వనరులు యివ్వాలి. వాటిని దృష్టిలో పెట్టుకుని బడ్జెటును కేటాయించాలి. అలాంటప్పుడు ఎన్ని కులాలను కలిపినా నాకెటువంటి అభ్యంతరం లేదని చెపుతూ ఈ బిల్లును బలపరుస్తున్నాను. 3.20 మ.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఈ బిల్లు గత ప్రభుత్వం చేసిన ఆర్డినెన్స్‌కు బదులుగా వచ్చింది. గత ప్రభుత్వం ఎన్నికల ముందు జనాలను మభ్యపెట్టడానికి ఆదరాబాదరాగా ఈ ఆర్డినెన్సును జారీచేసింది. కొన్ని కులాలను బి.సి.లలో కలుపుతూ చేయడం జరిగింది. ఉదాహరణకు ఒక బంధువు మన యింటికి భోజనానికి వచ్చాడనుకోండి. ఒకతను భోజనం చేస్తూ ఉంటే, బంధువు వస్తే భోజనం పెట్టి, భోజనం అయిపోయిన తరువాత చేయి కడుక్కుంటూ వుంటే, ఏమే వారికి నేయి వేసి, నాకు నూనె వేయవలసింది, అలా ఎందుకు

చేయలేదని అడిగాడట. మీరు ఎలాగూ యిచ్చింది ఏమీ లేదు. జనాలందరికీ ఆ విషయం తెలుసు. ఊరికే ఆర్డినెన్సు చేస్తే లాభం ఏమిటి? ఫలానా కులాన్ని మైనారిటీలను కలిపాము అంటున్నారు. ఏదో చేశామంటే చేశారు. అందుకే ప్రయోజనం సున్న. ఫలితం సున్నా యిచ్చారు వారు. కనుక ఈ పద్ధతిలో బిల్లు వేయడం సమంజస్మైన పద్ధతి కాదు. ఒకప్రక్క కమీషను వేశారు. ఆ కమీషను రాష్ట్రంలో వున్న కులాలను గూర్చి, ఏ కులం వారైతే యిందుకోసం అప్లికేషను పెట్టుకున్నారో ......

(అంతరాయం)

ఆర్థిక, సాంఘిక పరిస్థితులకు అనుగుణంగా సమగ్రమైన పరిశీలన చేసి ఆయా కులాలను బి.సి.లలో చేర్చాలా లేదా అన్నది కమీషను ఉద్దేశ్యం. కమీషను దాని రిపోర్టు ఇవ్వాలి. అయితే మధ్యలోనే రిపోర్టు అడిగారు. ఇంతవరకూ మధ్యంతరంగా రిపోర్టు ఏదైనా కమీషను ఇచ్చిందా? లేదా. నిజంగా యిది ఎన్నికల కోసం చేయబడిన ఆర్డినెన్సు. అయితే ఇది అందరికీ తెలిసిందే. అందుకే దాని ఫలితం సున్న వచ్చింది.

(అంతరాయం)

నూనె పోయలేదు. నెయ్యి వేయలేదు. ఏమీలేదు. కాకపోతే అప్పటికప్పుడు జనాలను మభ్యపెట్టడానికి కాకపోతే, ఓట్లు పొందడానికి కాకపోతే మరి దేనికన్న విషయం ప్రజలు గ్రహించారు. సున్న చూపించారు. అసలు కమీషను పూర్తిగా అధ్యయనం చేసి రిపోర్టు పెట్టేవిధంగా చేయండి. అప్పుడు తప్పకుండా కొన్ని కులాలకు ప్రయోజనం చేకూరుతుంది. కులాలు పెరిగిన కొద్దీ బడ్జెటులో కొరత ఏర్పడుతుంది. కనుక బడ్జెటు శాతం మీరు పెంచకుండా దీనిని పెంచే ప్రయోజనం లేదు. దీనివల్ల మిగతా వెనుకబడిన వర్గాల వారందరికీ కూడా అపనమ్మకం, భయం కలగడానికి అవకాశం ఉంది. దీనిని గుర్తించాలని మీద్వారా ప్రభుత్వానికికి మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, గత ప్రభుత్వం ఈ బిల్లును గూర్చి వెనుకబడిన కులాల కమీషనుకు యిచ్చిన తరువాత కూడా మధ్యలో ఇంటీరియం రిపోర్టు కోరడం, తొందరపాటు నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పకతప్పదు. మన సభ్యులు కోపోద్రేకానికి రావద్దని కోరుతున్నాను. వారు ఎలక్షన్స్‌ను దృష్టిలో పెట్టుకునే, మహా సభలలో చెప్పారు ఆ కులం ఈ కులం అంటూ, ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు యిష్టం వచ్చినట్లు లోపాలుచేయడం. కొన్ని ఆర్డినెన్సుల ద్వారా, అవే తొందరపాటు చర్యలు చేపట్టడాన్ని మనం వ్యతిరేకించాలి. ఎందుకంటే కమీషను ముందు పెట్టి, కమీషను రిపోర్టు అందకుండానే, రాష్ట్రం మొత్తంలో వెనుకబడిన తరగతుల వారెందరున్నారు, కులాలేవి అన్న వాటిని పరిశీలించడానికి సమయం, వ్యవధి చాలా అవసరం. కొంత సమయం వారికి యిచ్చి రిపోర్టు వచ్చేదాకా ఆగాలి. కానీ తొందరపడి చర్యలు తీసుకోవడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం. మైనారిటీలను కాపులను బి.సి.ల క్రిందకు తీసుకొని వస్తున్నామని అన్నారు.

దీనివల్ల ఓట్లను ఆశించారు. కానీ 48 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత కూడా, 40 సంవత్సరాల పాటు మైనారిటీల ఓట్లన్నీ కాంగ్రెసుకే వుండేవి. మరి ఈ మైనారిటీలను బి.సి.లలో చేర్చామని చెప్పినా కూడా యిది ఎలక్షను స్టంటని ప్రజలకు తెలుసు. అందుకే వారు ఓట్లు వేయలేదు. కమిషనువారు కాపులను బి.సి.లలో కలుపలేదు. కమీషను మాత్రం ప్రభుత్వం ద్వారా రెకమెండ్ చేయాలని మంత్రిగారు చెప్పారు. 14 కులాలను యిందులో చేర్చామని, అయితే కులాల లిస్టు కావాలి. ఆ పేర్లను స్పష్టంగా చెప్పలేదు. నా నియోజకవర్గంలో బోథ్ క్షత్రియులున్నారు. వారిని నార్త్‌లో అంటే యు.పి., యం.పి.లలో బి.సి.ల లోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లో వున్న వీరిని మన ఆంధ్రప్రదేశ్‌లో ఎఫ్.సి.లుగా వుంటున్నారు. ఎన్నో సంవత్సరాలనుంచే రిప్రజెంటేషన్స్ యిస్తున్నాం. నేను 10 సంవత్సరాలనుంచీ రిప్రజెంట్ చేస్తున్నాను. వారిని బి.సి.లలో చేర్చమని. అయినా వాళ్ళను బి.సి.లలోకి తీసుకోలేదు. అడిగితే అది సెంట్రల్ గవర్నమెంటు చేయాలంటున్నారు. కేంద్రప్రభుత్వానికి కూడా నేను రిప్రజెంట్ చేశాను. స్టేట్ గవర్నమెంటును కూడా చేయమన్నాము. వారు చేసినట్లు నాకనిపించలేదు. ఈ రోజు ఈ విషయంలో కమిషన్‌ను రికమెండ్ చేయమంటూ చెప్పాము. ప్రభుత్వం చిత్తశుద్ధితో వారిని గూర్చి ఆలోచించి బి.సి.లలో చేర్చమని ముఖ్యమంత్రిగారికి ఎన్నో పర్యాయాలు విజ్ఞప్తులు చేయడం జరిగింది. దయచేసి దానిని అంగీకరించండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఇవాళ ఎవరైతే గంగపుత్రులు సిటీలో ఉన్నారో 3.30 వాళ్ళు కొంత బ్యాక్‌వర్డుగా కనబడవచ్చు. ఇప్పుడు మారు మూల గ్రామాల్లో చేపలు మ. పట్టుకొనే వాళ్ళు వాళ్ళ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నారు. వాళ్ళను ఎస్.సి.లుగా ట్రీట్‌చేయమని కోరగా దానిని ఇంతవరకు చేయకపోవడం కూడా సమంజసం కాదు. పార్ధివాస్ అనే తెగ వాళ్ళను తెలంగాణాలో పిట్టలవాళ్ళు అని అంటారు. భార్య ఏమో ఎస్.టి. క్రింద భర్త ఏమో బి.సి. క్రింద ఉన్నప్పుడు మేము కోరేది ఏమిటంటే, మీ బి.సి. లిస్టులో నుంచి వాళ్ళను తీసివేసి ఎస్.టి. లిస్టుకు పంపమని కోరుతున్నాను. ఉత్తర హిందూస్థాన్‌లోనూ, ఇతర రాష్ట్రాలలోనూ ఇదే జరుగుతున్నది. ఈ రకంగా వ్యత్యాసాలు ఉన్నాయి కాబట్టి దీన్ని దృష్టిలో వుంచుకోవలసిందిగా కోరుచున్నాను.

శ్రీ కె. వెంకటరావు:– అధ్యక్షా, వెనుకబడిన తరగతుల కమీషన్ సవరణ బిల్లును నేను సంపూర్ణంగా సమర్థిస్తూ మరి ఇప్పటికే పుట్టుస్వామిగారి కమీషన్ క్రింద వచ్చేటటు వంటి కులాలు ఏవైతే ఉన్నాయో వాటిని బి.సి.ల క్రింద తీసుకొనుటకు అభ్యంతరం ఎవరికీ వుండకపోవచ్చు ఇప్పటికే సుమారుగా 94 కులాలు వెనుకబడిన తరగతుల జాబితాలో ఉన్నాయి. మరి వాటికి కావలసినటువంటి ఆర్థిక స్థోమత అడిగినదానికన్నా చాలా తక్కువగా ఇవ్వడం జరుగుతున్నది. కేంద్రప్రభుత్వం కూడా చెబుతూ ఉంది. కావలసిన వనరులు సమకూర్చడం, ఈ వర్గాలకు కావలసినటువంటి ముఖ్యమైన కోరిక. అయితే ఆర్థిక స్థోమతలేనటువంటి పరిస్థితి జరుగుతున్నది. 1983 దగ్గర నుంచి 1989 వరకు తెలుగుదేశం ప్రభుత్వం, శ్రీ ఎన్.టి. రామారావుగారి నాయకత్వంలో అట్టడుగునవున్న

వర్గాల అందరికి అన్ని విధాల సహకారం అందించి సామాన్య ప్రజలను జీవన స్రవంతిలో బ్రతికేటట్లు వాళ్ళను ఆర్థికంగా, సామాజికంగా, సాంఘికంగా అభివృద్ధి చెందేటట్లు కృషిసల్పారు. ఈ విధంగా అన్ని రకాలుగా ఆదుకొనేటటువంటి ప్రభుత్వం ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం ఈనాడు మళ్ళీ అధికారంలోకి రావడం సంతోషించతగ్గ విషయం. ఈనాడు పేద వర్గాల్లైన చేనేతవారు ఉన్నారు. అగ్నికుల క్షత్రియులు, కల్లుగీత ప్రధానవృత్తిగా ఉన్నవారు ఉన్నారు. అలాగే కమ్మరి, కుమ్మరి కార్మిక చేతివృత్తుల వారు ఎవరైతే ఉన్నారో అందరూ కూడా ఆర్థికంగా, సామాజికంగా అన్నివిధాల ఆదుకొనేదానికి సమాజంలో వాళ్ళు ముందుకు వెళ్ళడానికి ఎక్కువ నిధులు పెట్టి, బి.సి. కార్పొరేషన్ ద్వారా కానీయండి ఆర్థిక సౌకర్యం ఏర్పాటుచేయాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించినంతవరకు కొన్ని వివరణలు అడిగారు గౌరవసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారు, ఆయన లేరు నేను మాత్రం వివరణ ఇస్తాను, మేము 14 కులాలను చేర్చమని చెప్పాము, వాటి పరిస్థితి ఏమిటి అని అడిగారు. దాని గురించి హైకోర్టులో హియరింగు అయినది, జడ్జిమెంటు రిజర్వులో ఉంది, కనుక వివరాలు చెప్పను. పుట్టుస్వామి కమీషన్ గురించి అడిగారు. పుట్టుస్వామి కమీషన్‌వారు ఇప్పుడు ర్యాండం సర్వే చేశారు. మొన్న17, 18 తేదీలలో డిస్ట్రిక్టు కోఆర్డినేటర్సును ఏర్పాటు చేశారు. వాళ్ళు రాష్ట్రం లోపల సర్వే చేయడం మొదలు పెడుతున్నారు. అదేవిధంగా లోదాస్ గురించి బాల్‌రెడ్డిగారు అడిగారు పుట్టుస్వామి కమీషన్‌కు 65కులాల వాళ్ళు అప్లై చేసినారు. లోదాస్ కూడ ఉన్నారు. కమీషన్ రిపోర్టు రాగానే గవర్నమెంటు పరిశీలనచేసి దానిమీద చర్య తీసుకోవడం జరుగుతుంది. మిగతా విషయాలు కొన్ని డెవలప్‌మెంటునకు సంబంధించినవి. వాటిని గవర్నమెంటు తప్పకుండా పరిశీలన చేస్తుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, పుట్టుస్వామి కమీషన్ వారు ఇంటీరియం రిపోర్టు ఏమైనా ఇచ్చినారా, వాళ్ళు రిపోర్టు ఇస్తే అది అమలుపరుస్తారా లేదా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, 8 కులాలకు సంబంధించి ఇంటీరియం రిపోర్టు ఇవ్వమని గతంలో ఉన్న ప్రభుత్వం అడిగింది. దానిమీద ఇంటీరియం రిపోర్టు ఇవ్వలేదు.

Mr. Speaker:- Now, the question is:

"That the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 1995 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2, 3, Clauses 1- 3, Enacting Formula and Long Title.**

Mr. Speaker:- The question is:

"That Clauses 2 to 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

Motion was adopted and Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 1995 be passed."

Mr. Speaker:- Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 1995 be passed."

(Pause)

Motion was adopted and the Bill was passed.

Sri A. Madhava Reddy:- Sir, I beg to move:

That Sri Venkateswara Institute of Medical Sciences (Deemed University) Bill, 1995 be taken into consideration.

Mr. Speaker:- Motion moved.

**7. 1995 శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞానసంస్థ (విశ్వ విద్యాలయంగా భావింపబడు) బిల్లు. (1995 సం. పు 14వ నెం. ఎల్.ఎ. బిల్లు.)**

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, తిరుపతిలో ఒక సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ కార్డియాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీలలో చికిత్స ఏర్పాటుచేయ డానికి తిరుమల-తిరుపతి దేవస్థానము వాళ్ళు ల్యాండు అదేవిధంగా ఫండ్సుఇవ్వడం, మళ్ళీ వాళ్ళు సొస్పైటీరిజిస్ట్రేషన్ యాక్ట్ల క్రింద రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఈరోజు శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞానసంస్థ అనే పేరుతో ఒక సంఘంగా రిజిష్టర్ చేయబడింది. ఈ రోజు మెడికల్ స్టాండర్డ్సు పెంచడానికి, రీసెర్చి ఫెసిలిటీస్ పెంచడానికి అదేవిధంగా సూపర్‌స్పెషాలిటీ పోస్టుగ్రాడ్యుయేట్‌కోర్సు అదేవిధంగా డిప్లొమా, డిగ్రీ పరీక్షలు నిర్వహించుటకు దీనికి యూనివర్శిటీ హోదా కల్పించాలని ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది.

(శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

నిమ్స్‌కు ఏ విధంగా అయితే యూనివర్శిటీ హోదా కల్పించినారో అదేవిధంగా దీనికి కూడా యూనివర్శిటీ హోదా కల్పించాలని ఈ బిల్లు ప్రవేశపెట్టబడింది.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి (సనత్‌నగర్):- అధ్యక్షా, ఎమెండుమెంటులో డీమ్డ్ అనే పదాన్ని డ్రాపు చేయడం జరిగింది. అది ఎందుకు చేశారో మంత్రిగారు బహుశ రిప్లైలో

ప్రస్తావిస్తారు అనుకొంటాను. ఫైనాన్షియల్ మెమొరాండం చూస్తే తాత్కాలికంగా దీనికి ఇప్పటివరకు ఒరిజనల్‌గా టి.టి.డి. వారు ఇచ్చినటువంటిది నిమ్స్‌తో సమానంగా తీసుకు
3.40 రావడానికి ఏ విధంగా జరుగుతుందో వారు చెప్పడం జరిగింది. అయితే ప్రభుత్వము
మ. నిమ్స్‌కు ఇచ్చిన గ్రాంట్స్ వివరాలు కూడా దీనిలో తెలపడం జరిగింది. అయితే గవర్నింగ్ కౌన్సిల్‌లో చూస్తే యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ నామినీ దీనిలో ఒకరు మెంబరుగా వుంటారు. I do not know what is the role of the University Grants Commission in a set up like this. There is no mention in the financial memorandum as to Whether in future any grant will be given by the University Grants Commission. I plead my ignorance on this. I request the Minister to clarify during his reply as to what sale, the University Grants Commission will play in future in case of this University. I would like to draw the attention of the Hon'ble Minister to Clause(a) in which it is stated that the Hon'ble Chief Minister of Andhra Pradesh will be the Chairman of the Institute. We have in the State, a precedent, where the Chief Minister of Andhra Pradesh was the Chancellor of Telugu University and whenever the Chief Minister of any State is the Chancellor of the University, the University Grants Commission is not giving funds. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఒకవేళ భవిష్యత్తులో యు.జి.సి. ఫండ్స్ ఇచ్చే అవకాశముంటే, దానికి నామెన్‌క్లేచర్ కూడా మార్చే అవకాశముంటుందేమోననే అనుమానము నాకుంది. సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లర్నింగ్ అనేది కూడా డీమ్డ్ యూనివర్సిటీగా వుంది. అక్కడ ఛైర్మన్ నామెన్‌క్లేచర్ లేదని అనుకుంటాను. అక్కడ వైస్‌ఛైర్మన్ అనే పదముంది. గనుక యూనివర్సిటీ యాక్ట్ క్రింద రాకపోయినా, యు.జి.సి.కి సంబంధించినంతవరకు ఫయినాన్షియల్‌గా ఏదయినా అసిస్టెన్స్ వచ్చే పరిస్థితి భవిష్యత్తులో జరిగే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, అవసరమైన ఆలోచన చేయ వలసిన అవసరముంది. గతములో ఈ ఇన్‌స్టిట్యూట్ స్థాపించినప్పుడు ఇనిషియల్ స్టేజిలో చాలా పొరపాట్లు జరిగినట్లు చెప్పడం జరిగింది. ఇంచుమించు 30 లక్షలు కూడా ఖర్చు పెట్టి కొన్నిమార్పులు చేయవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. Now, this should also be taken care of if any future expansion, development and progress are planned, so that we do not get involved in this kind of vesting of powers.

When we go into the objectives, the main objectives of the Institution are, among other things, the development of

super specialities in medicine and surgery, various sophisticated branches of medicine and sciences and highly specialised areas of medical and surgical practices". అనేమాట చెప్పడం జరిగింది. ఇది చాలామంది ఉద్దేశంగా నేను భావిస్తున్నాను. అయితే ఇలాంటి ఫెసిలిటీ ఇవ్వడానికి కావలసిన ఎక్విప్‌మెంట్ కాని, మాడరన్ టెక్నాలజీతో కూడుకొన్న ఎన్నో ఎక్విప్‌మెంట్స్ మనకు లభ్యమవుతున్నాయి. ప్రపంచమంతటా ఎలాంటి ఇంప్రూవ్‌మెంట్స్ మనము చేయాలన్నా, మనకు దేశములో వున్న ఎక్విప్‌మెంట్ కన్నా బయటి నుండి తీసుకోవలసిన అవసరం వస్తుందనే విషయాన్ని మనము గమనించవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. అంతేగాకుండా, గతములో నిమ్స్‌లో గాని తిరుపతి ఇన్‌స్టిట్యూట్‌లో కాని some undesirable matters have cropped up, some irregularities have also cropped up. ఏదయినా గానీ, ప్రపంచవ్యాప్తంగా, చాలా రీసర్చ్ జరుగుతున్నది. కొత్త టెక్నాలజీ వస్తున్నది. ఉన్న టెక్నాలజీ ఇంప్రూవ్ చేస్తున్నారు. అయితే మనము బయటినుండి దిగుమతి చేసుకోవచ్చు. అలాంటి సమయంలో ఒక విషయాన్ని చాలా జాగ్రత్తగా గమనించవలసిన అవసరం ఉంటుంది. మనము కొటేషన్ తెప్పించేటప్పుడు, ఎక్విప్‌మెంట్ పర్చేజ్ చేయాలని అన్నప్పుడు, మన ప్రొసీజర్స్ బాగా టైం కన్‌స్యూమ్‌గా వుంటాయనే అభిప్రాయం ఉంది. I think all of us have to agree on point. So, when the quotations are sent to us, there is a considerable time lapse between the finalisation and the supply of the equipment for which the orders are placed. So, what happens in this context is, in course of time, there is the second generation and the third generation equipment that is available in the international market. As Hon'ble Members would be aware Sir, that whenever such things take place particularly in medical field, as any other electronic field, there is always a scope for the prices coming down in the international market. I have personally seen as to what equipment is available today. In course of time, the prices come down. Now, this factor is not taken into consideration. As a result of this, what is happening is that the quotations are goint to be finalised at the prices which have been quoted in the final quotations and subsequently at the time of supply, the prices in the international market come down. This benefit does not accrue to the institution and this factor has to be

kept in mind and very carefully considered in future transactions. So, to overcome this to plan for this, I think a very professional approach has to be adopted. దీన్ని దృష్టిలో పెట్టుకొని చాలా జాగ్రత్తగా ఆలోచిస్తూ, ఈ ఇన్స్టిట్యూట్ వ్యవహారాన్ని ముందుకు నడపవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. ఇది సందర్భం కాదు. అయినా మనము దీనిలోనే కాకుండా, ఇంకా ప్రభుత్వ కార్పొరేషన్స్, మిగతా ఆర్గనైజేషన్స్లో కూడా ఇలాంటి విషయాలను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరముంటుంది. యింకొకటి, ఎంతో మంది వైద్య సౌకర్యాలను కల్పించాలనే ఆలోచనతో వున్నప్పుడు మనము ఆ పరిసర ప్రాంతాలలో వున్న – ముఖ్యంగా రూరల్ ఏరియాస్లో వున్న పేదవారికి అక్కడ సంచార సిబిరాలను ఏర్పాటు చేసేవిధంగా ఒక కంటిన్యుయస్ ప్రాసెస్ వుండే విధంగా చేస్తే బాగుంటుంది. గవర్నరు ప్రసంగంపై ముఖ్యమంత్రిగారు మండల్వారీగా సంచార హెల్త్ ఫెసిలిటీస్ ఏర్పరచాలని ప్రభుత్వ ఆలోచనగా అన్నారు. ఈ సందర్భంగా నాదొక మాట. I think I am a little unfortunate to have my name starting with "S". We became a back benchers because of that, and in spite of raising my hand and asking for time for clarification...

(ఇంటరప్షన్స్)

ఆ విధంగా నాకు మాట్లాడే అవకాశం దొరకలేదు. నేను హడవుగా వున్నా దొరకలేదు అధ్యక్షా. ఆ రోజు ముఖ్యమంత్రిగారిని ఒక క్లారిఫికేషన్ అడగాలని అనుకున్నాను. సంబంధిత మంత్రిగారు దీనికి క్లారిఫికేషన్ చెబితే బాగుంటుంది. ఎప్పటి నుండి దీన్ని అమలు పెడతారనే విషయాన్ని అడిగాను. though it is not related to the Bill, though it is not related to the clauses of the Bill, I think I take the liberty of requesting the Minister, through you to give us an opportunity to let us known when it is likely to be brought into force. I want to draw the attention of the Hon' ble Minister to Clause 40 which is about "the continuation of office, salaries and allowances and other conditions of the services of the officers, teachers and employees of the Institute... గవర్నింగ్ కౌన్సిల్కుండే పవర్స్ గురించి ప్రస్తావన చేసే క్లాజులో ఈ విధంగా తెలియజేయడం జరిగింది. గతములో ఇదే ఇన్స్టిట్యూట్లో నిమ్స్ నుండి ఒక అధికారిని స్పెషల్ పే ఇస్తూ అక్కడే పెట్టడం జరిగింది.
3.50 విత్ఔట్ ఎనీ స్పెషల్ క్వాలిఫికేషన్ అనే మాట నాకు తెలిసిన ఇన్ఫర్మేషన్. Four Members
మ. to be elected by the Academic Senate. అనేమాట చెప్పడం జరిగింది. ఇంతకు ముందు డిఫరెంట్ యూనివర్సిటీస్కు సంబంధించిన యాక్ట్సును ఎమెండ్ చేయడానికి

గతంలో ఈ సభలో బిల్ నెం· 17ను పాస్ చేయడం జరిగింది· ఆ బిల్లులోని స్టేట్‌మెంట్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో ఏమి చెప్పడం జరిగిందంటే – 'No advantage will result from having elections to the posts of members of Boards of Management." These two are presented by the same Government to the House on the same day. These two are contradictor to each other. I request the Hon. Minister through you to make necessary amendments either to concede this or that, otherwise it will be difficult to explain to the people of the State why double standards are being adopted.

(Interruptions)

We have been reduced to 26. We accept with great himility the verdict of the people. Irrespective of the fact as to what we did was good or bad to the people of the State, we have to go by the majority the ruling party enjoys. I am requesting the Government through you to consider this so that there will not be any difference in these two Bills.

Finally, I would like to draw your attention to the composition of the Governing Council. As we have seen, recently ప్రభుత్వం హెల్త్ మేటర్స్‌లో ఒక ఎడ్వయిజర్‌ను నియమించడం జరిగింది· I see from the composition of the Governing Council that Officer has not been provided any place here. అలాంటి అధికారికి ఇందులో ఎలాంటి స్థానం కల్పించబడలేదు· ఈ ప్రభుత్వం ఉండేంతవరకే తాత్కాలికంగా ఈ పదవి వుంటుందన్న ఉద్దేశంతో ఈ విధంగా చేయడం జరిగిందేమో· ఇంత పెద్ద ఇనిస్టిట్యూషన్‌ను మీరు డెవలప్ చేస్తున్నప్పుడు, ప్రజలకు సేవ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నప్పుడు అపారమైన అనుభవం కలిగిన అడ్వయిజర్‌నరే దీనిలో ఇన్‌వాల్వ్‌చేసే విషయం కూడా మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను· ఆయనకు గతంలో దీనితో ప్రమేయం ఉంది· అంతే కాకుండా పేద ప్రజల గురించి మిత్రపక్షలవారు కొన్ని ఎమెండ్‌మెంట్స్ ఇచ్చారు· దాని గురించి వారు మాట్లాడారు· అయితే మంత్రిగారిని నేను మీద్వారా అడిగేది ఏమిటంటే నిమ్స్‌లో పేద ప్రజలకు ఏ విధంగా కొన్ని ప్రత్యేకమైన సౌకర్యాలు కల్పిస్తున్నారో అక్కడ కూడా ఈ విధంగా చేయదలచుకొన్నారా అని అడుగుతున్నాను· ఇక్కడ నిమ్స్‌లో ఉండే విధంగా తిరుపతిలో సంచార వైద్య శిబిరాలను రెగ్యులర్ ప్రాతిపదిక మీద ప్రవేశపెట్టాలని కోరుతూ, ప్రత్యేకంగా పూరర్ సెక్షన్స్‌కు బాగా లాభం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· నేను చాలా వేచి వున్న తరువాత –After a long

time, I got this opportunity. I am very thankful to the Chair for giving me this opportunity.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, నలుగురు కౌన్సిల్ మెంబర్లను ఎన్నుకొనేందుకు ఇందులో ప్రొవిజన్ పెట్టారు. అది సమంజసంగా ఉంది. అయితే గత బిల్లులో డెమొక్రటిక్ ప్రొసీజర్కు విరుద్ధంగా నామినేషన్ పద్ధతిని పెడితే దానిని విత్‌డ్రా చేసుకొమ్మని మేము రిక్వెస్ట్ చేశాము. భవిష్యత్తులోనైనా దానిని ఎమెండ్ చేయాలని కోరుతున్నాను. ఎప్పుడైనా సరే డెమొక్రసీలో ఎలక్షన్ పద్ధతే ముఖ్యం. కాబట్టి అందులో మార్పు ఉండవద్దని కోరుతున్నాను.

Sri Gade Venkat Reddy:- There is contradiction.

Sri Vanka Satyanarayana:- Whatever it may be. In Venkateshwara Institute of Medical Sciences - దానిని తొలగించాలని కోరుతున్నాను. శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎమెండ్‌మెంట్ బిల్లును మేము పూర్తిగా బలపరుస్తున్నాం. ఈ సందర్భంలో మీకు మనవిచేసేది దేవస్థానంవారు దీనికి 35 కోట్లు ఖర్చుపెట్టారు. 6 కోట్లరూపాయలు రికరింగ్ ఎక్స్‌పెండిచర్ కొరకు కూడా ఏర్పాటుచేశారన్నారు. అది చాలదు కాబట్టి సంవత్సరానికి కోటి రూపాయలు ఇస్తామని చెప్పారు. నేను మనవిచేసేది వెంకటేశ్వరస్వామివారి దగ్గర చాలా డబ్బు ఉంది. కాబట్టి అదనంగా మనం పొందవచ్చు. అందరికీ ఆరోగ్యం కావాలని కోరుతున్నాము కాబట్టి, దైవ కార్యక్రమాలలో ఇది కూడా ఒకటి కాబట్టి, ఆ సంస్థపై మన పెత్తనం వుండాలి కాబట్టి సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు ఇచ్చి అక్కడినుంచి 5, 6 కోట్ల రూపాయలు తీసుకోవచ్చు. ఆ విషయం ఆలోచించమని కోరుతున్నాను. ఇక నేను ఒక ముఖ్యమైన విషయం చెప్పదలచుకొన్నాను. గ్రామాలలో సూపర్ స్పెషాలిటీస్ అందుబాటులో ఉండడం చాలా అవసరం. ఎందుకంటే అందరూ హైదరాబాదుకు రాలేరు, అదేవిధంగా పేదవారు అటు కర్నూలుకుగానీ, విశాఖపట్టణానికి గానీ వెళ్ళలేరు. అందువల్ల పేదవారికి ఈ సంస్థ బాగానే ఉంది. అట్లాగే సూపర్ స్పెషాలిటీస్ వున్న హాస్పిటల్స్ కొన్ని ఉన్నాయి. ఉదాహరణకు తణుకులో వెంకటరమణమ్మ మెమోరియల్ హాస్పిటల్ ఉంది. అలాంటి హాస్పిటల్స్‌కు ఆస్థిపాస్తులు కూడా ఉన్నాయి. ఇక్కడ హైదరాబాదులోని నిమ్స్‌లో పనిచేసే స్పెషలిస్టులు ప్రతి శుక్ర, శని, ఆదివారాల్లో అక్కడికి వెడతారు. అది గ్రామాలలోని ప్రజలకు అందుబాటులో ఉంది. అలాంటప్పుడు అలాంటి హాస్పిటల్స్‌ను కాలేజీలుగా మార్చడం అవసరం. అంటే కాలేజీలకు అనుమతివ్వాలి. ప్రైవేట్ కాలేజీలనగానే కమ్యూనిస్టులు కూడా ప్రైవేటు కాలేజీలను బలపరుస్తున్నారని మీరు అనవచ్చు. గతంలో జరిగిన ప్రైవేటు కాలేజీలో ఎపిసోడ్ ఆంధ్రదేశానికంతటికీ తెలుసు. కోట్లాది రూపాయలు లంచాలు పుచ్చుకొన్నారన్న కామెంట్‌తో ఆనాటి ముఖ్యమంత్రిగారు వెళ్ళిపోయారు. ఈ ఇనిస్టిట్యూషన్ను కూడా ....

శ్రీ కె· బాపిరాజు:- ఎవరు తీసుకొన్నారు? ఇప్పుడు అవన్నీ ఎందుకు?···

శ్రీ వంకా సత్యనారాయణ:- మీరు హైకోర్టు తీర్పుకు బద్ధులవుతారుకదా?···

శ్రీ కె· బాపిరాజు:- చెక్ తీసుకొన్నారా చెప్పండి···

శ్రీ వంకా సత్యనారాయణ:- ఎవర్కైనా కోట్లు తీసుకొనేవారు చెక్ తీసుకుంటారా? అది ప్రజాభిప్రాయం, ఆ విషయం మీకు కూడా తెలుసు·

శ్రీ కె· బాపిరాజు:- నాకు తెలియదు·

శ్రీ వంకా సత్యనారాయణ:- లంచాలు తీసుకొనేవారెవరూ వెక్కులు తీసుకోరు· భీమవరంలో కాలేజీ వచ్చిందంటే దాని అర్థం ఏమిటి? అది ప్రజాభిప్రాయం, మీకు తెలిసిన విషయమే·

చైర్మన్:- బాపిరాజుగారూ, మీరు తరువాత చెప్పవచ్చు కదా?····

శ్రీ వంకా సత్యనారాయణ:- భీమవరంలో కాలేజీ వచ్చిందంటే దాని అర్థం ఏమిటి? అక్కడ స్థలం లేదు· బిల్డింగ్స్ లేవు· ఏమీ లేవు· ఎవిరిబడీ నోస్, ఇటీజ్ ఎ ఫ్యాక్ట్· రాజుగారు వాస్తవాలను ఒప్పుకొంటారు·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, through the Hon'ble Speaker, I would like to make an appeal to the House. There are some healthy parliamentary practices which are essential for the smooth functioning of the House. We have to address the Chair. If any bitterness has been created from the inception of the House, it all started with the Congress-I members. They went into the history and geography. Now it is taking other dimensions. In our Rules, it is very clear that we have to confine to the subject which is just before the House. Large number of Members, for a variety of reasons, are going against it. My appeal to all the Members, cutting across Party liens, is, let us confine ourselves to the subject on hand so that we can finish our legislative work.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, సూపర్ స్పెషాలిటీస్ వున్న హాస్పిటల్స్ పేద 4·00 వారికి అందుబాటులో ఉండే ఫిలాసఫీని మనం ఆమోదించినప్పుడు, వెంకటరమణమ్మ సాయినిస్టిట్యూషనను కూడా గుర్తించాలనీ మనవిచేస్తున్నాను· మంత్రిగారు ఈ బిల్లును మూవ్ చేస్తూ బిల్లు ఉద్దేశం చాలా చక్కగా చెప్పారు· రాష్ట్రవ్యాప్తంగా వున్న అనేక

పి.హెచ్.సి.లు డాక్టర్లు లేక ఖాళీగా వున్నాయి. ఉన్న డాక్టర్లు కూడా అక్కడ వుండకుండా పట్టణాలలో వుంటున్నారు. డాక్టర్లు వున్నా మందులు ఉంటున్నాయా? మందులు లేవు. మందులు లేని ఆసుపత్రులు, డాక్టర్లులేని పబ్లిక్ హెల్త్ సెంటర్స్, డాక్టర్లు వున్నా పట్టణాల్లో నివాసం, పేదవారికి అందుబాటులో వైద్యంలేని విషయం మీరు కూడా గుర్తిస్తారనే అనుకుంటున్నాను. కమర్షియల్ టాక్సెస్ మినిస్టర్‌గారు ఈ విషయం చెబుతూ ఉంటే, ఇదంతా వేస్ట్ అంటున్నారు. ఈ విషయం చాలా ముఖ్యమైనది. ఈ బిజినెస్ ట్రాన్సాక్షన్స్ చూసినప్పుడు వైద్యం అనగానే పేదవారు, ఇన్‌స్టిట్యూషన్స్ అన్నా, సూపర్ స్పెషాలిటీస్ అన్నా, వాటిలో తమ స్థానం ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారనే విషయం మనవిచేస్తున్నాను. తిరుపతి దేవస్థానం తరఫున పెట్టే సూపర్ స్పెషాలిటీస్ విషయంలో, దేవస్థానం వారిని రిక్వెస్ట్‌చేసి అధికంగా డబ్బు తీసుకొని చేయాలని కోరుతున్నాను. మూడు సబ్జెక్ట్సులోనే సూపర్ స్పెషాలిటీస్ ఏర్పాటుచేశారు. ఇంకా ఎక్కువ సబ్జెక్ట్సులో ఏర్పాటు చేయాలి. ఇది రాయలసీమ ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ముఖ్యంగా పేదవారికి అందుబాటులో వుండే విధంగా చేయాలి. గుండె సమస్య వస్తే ఆపరేషన్‌కురు. 80 వేలు, రు. 90 వేల దాకా ఖర్చవుతోంది. పేదవారు అంత ఖర్చు చేయలేరు. దేవుడి నుండి డబ్బు తీసుకోవచ్చు. ఆ విధంగా పేదవారికి డబ్బు పెట్టినప్పుడు, బిలో పావర్టీ లైన్‌లో ఉన్నవారికి ఉచిత వైద్యం, లేదా నామినల్‌గా ఫీజు వసూలుచేసి వైద్యం పేదవారికి అందుబాటులో ఉండే ఫిలాసఫీని మీరు ఆమోదించారు కనుక దానికి పూర్తి ప్రొవిజన్స్ పెట్టవలసిందిగా కోరుతూ ఈ అవకాశం యిచ్చిన తమరికి నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ ఫి. సుబ్బయ్య (పలమనేరు):- అధ్యక్షా, రాయలసీమలో, చిత్తూరు జిల్లాలో ఆనాడు ఏర్పాటుచేసిన సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్‌ను ఆ విధంగా వదలివేయకుండా దాన్ని హైదరాబాదులోని నిమ్స్ స్థాయికి, తిరుపతి యూనివర్సిటీగా రూపొందించడం ఎంతో ఆనందదాయకం, సంతోషదాయకం. దీన్ని ఏర్పాటు చేస్తున్న పూజ్యులు ముఖ్యమంత్రిగారికి, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిగారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది రాయలసీమకే కాకుండా, ప్రత్యేకంగా చిత్తూరు జిల్లా వాస్తవ్యులకు అందరికీ కూడా సంతోషించదగిన విషయం. అందుకు చిత్తూరు జిల్లా ప్రజల తరఫున నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ సందర్భంగా ఒక విషయం ప్రస్తావించదలచుకున్నాను. ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్‌ను చూస్తే, దేవస్థానం దానికి కావలసిన నిధులు సమకూరుస్తున్న విషయం తెలుస్తోంది. ప్రభుత్వపరంగా హైదరాబాదులోని నిమ్స్‌కు ప్రతి సంవత్సరం రు. 4 కోట్లు పైన విలుకు సెల్ఫ్ సఫిషియెన్సీ వచ్చేవరకు యివ్వడం జరిగింది అధ్యక్షా. ఒక్కొక్కసారి దేవస్థానం వారు నిధులను విడుదల చేసే విషయంలో ఎన్నో తర్జనభర్జనలు పడి, అతి కష్టంమీద దానికి

కావలసిన నిధులు సమకూర్చిన విషయం తమకు కూడా తెలుసు. అటువంటి ఆర్థిక సమస్యలకు లోను కాకుండా దేవస్థానం వారు దానికి కావలసిన నిధులు సమకూర్చినట్లయితే సంతోషమే. అక్కడ ఏదయినా నిధుల కొరత ఏర్పడినా, లేదా డీమ్డ్ యూనివర్సిటీ చేసినందువల్ల ఆర్థికభారం పెరగవచ్చు. క్రొత్తగా అక్కడ యినిస్టిట్యూషన్స్, నర్సింగ్ కాలేజీ అటువంటివికూడా పెట్టే అవకాశం, అవసరం వుంది కాబట్టి దానికి కావలసిన నిధులు దేవస్థానం సమకూర్చలేకపోవచ్చు. అందువలన ప్రభుత్వం తరపున రెండు లేక మూడు సంవత్సరాలు అయినా రు. 4 కోట్లకు తక్కువ కాకుండా ప్రతి సంవత్సరం యిచ్చి, స్థాయిని పెంచాలి. రెండు, మూడు సంవత్సరాల్లో అక్కడ కావలసిన సదుపాయాలు ఏర్పడడానికి చర్యలు తీసుకోవాలని మంత్రిగారికి తమద్వారా విన్నవించుకుంటూ వున్నాను. ఈ యినిస్టిట్యూషన్‌ను యూనివర్సిటీగా చేసినందువల్ల చిత్తూరు జిల్లావాసులందరి తరపున

కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమరికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఈ బిల్లును బలపరుస్తున్నాను. అదే సందర్భంలో కొన్ని సూచనలు కూడా తీవ్రంగా చేయదలచుకున్నాను. తమరికి జ్ఞాపకం వుండే వుంటుంది. నిమ్స్ టేక్ చేసేవాడు. డీమ్డ్ యూనివర్సిటీ స్థాయికి చట్టం తెచ్చినప్పుడు, బిల్లు మీద చర్చ జరిగినప్పుడు ఆనాడు కాంగ్రెస్ వారు వాకౌట్ చేశారు, ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా వుండకూడదు, వారికి యితరత్రా చాలా పనులు వుంటాయి. ఆ పనులతోపాటు ఇది కూడా ఎక్కడ చేయగలరు, వద్దు అని ఆనాడే చెప్పాను. చెప్పినప్పటికీ అలాగే వుంచారు. ఎన్నికలు పెట్టాలి అన్నాను. పేదవారికి 40 శాతం అని ఆనాడు చెప్పారు. పేదవారికి 40 శాతం మందికి, ఉచిత వైద్యం వుండాలనే క్లాజు పెట్టండని ఆనాడే అన్నాను. గౌరవ ముఖ్యమంత్రిగా ఆనాడు ఉన్న రామారావుగారు ఏమి చెప్పారంటే 'నేను ఉన్నాను, నాకు చెప్పండి. 40 శాతం అమలు జరుపుతాము' అని అన్నారు. శాసనసభలో రికార్డు ఉంది. 'ఎప్పటికీ రాఘవరెడ్డి శాసనసభ్యుడుగా వుండడు. మీరు ముఖ్యమంత్రిగా వుండరు. బిల్లులో వుంటే వుంటుంది. చట్టంలో కూడా పెట్టండి. అంటే ఒప్పుకోలేదు. ఈనాడు చివరకు వచ్చేవరకు యిష్టం వచ్చిన వారిని తీసుకుంటున్నారు. ఇష్టంలేని వారినీ వదలి వేస్తున్నారు. ఈ యూనివర్సిటీ విషయంలో కూడా ఒకటి చెప్పదలచుకున్నాను. 50 శాతం వరకు, వారు చేసే ప్రతిదానిలో వైద్యం కానివ్వండి, విద్య కానివ్వండి, పేదవారికి అవకాశం వచ్చే విధంగా చట్టంలో పెట్టండి. అందువల్ల ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. ముఖ్యమంత్రిగారిని ఛైర్మన్‌గా చేసినా, వారికి తీరదు. నిమ్స్ అనుభవం మనం తీసుకుందాము. ముఖ్యమంత్రిగారు వున్న రామారావు దిగిపోయి, చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చినప్పుడు కాకర్ల సుబ్బారావుగారిని దోవపట్టించారు. ఆ తరువాత వచ్చిన ముఖ్యమంత్రి రాజిరెడ్డిగారిని దోవ పట్టించారు. ఈ విధంగా అసలు ఇబ్బంది పడే 4.10
పరిస్థితి వచ్చింది. చట్టం చేసేటప్పుడే చూసుకోవాలి. మనం ఉండకపోయినా, చట్టం సా.

మాత్రం ఉంటుందని గమనించుకోవాలి. ప్రజలకు ఉపయోగపడే విధంగా శాస్త్రీ పరిశీలన చేసే విధంగా చట్టం ఉంటే మంచిదని నా అభిప్రాయం. మా పార్టీ కూడా అదే అభిప్రాయ పడుతోంది. 50 శాతం పేద ప్రజలకు పెట్టండి. ఛైర్మన్‌గా ముఖ్యమంత్రిని కాకుండా వేరే వారిని పెట్టండి. ప్రభుత్వానికి ఎప్పుడయినా పరిశీలించుకునే అవకాశం ఉంటుంది కనుక వేరే వారిని ఛైర్మన్‌గా చెయ్యండి. మరొకటి, నలుగురయినా శాసనసభ్యులను పెట్టండి. ఆ ప్రాంతం వారు కావచ్చు. శాసనసభ ఎంపిక చేసిన వారు కావచ్చు. ఎవరినయినా పెట్టండి. అట్లా చేస్తే ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత ఉంటుంది. సక్రమంగా జరిగే అవకాశం ఉంటుంది. దాని డబ్బు వాటాలలో పెట్టాలన్నారు. షేర్స్ కొనాలని ఉంది. కొన్ని షేర్స్ కంపెనీలు దివాళా తీస్తే, ఇదీ దివాలా తీసే ప్రమాదం ఉంది.కనుక బ్యాంకులలోనో, ఇతరత్రా డబ్బు గ్యారంటీ గల ఆర్థిక సంస్థలలోనో పెట్టండి. మరొక సంగతి. క్లాజ్ 11, సబ్ క్లాజ్ 10లో ఛైర్మన్ నామినేషన్ ప్రకారం అన్నారు. పాలక మండలిచే ఎన్నుకోబడిన వారుంటే మంచిది. నామినేషన్ సవ్యమైన పద్ధతికాదు.మరొక చోట ఫ్యాకల్టీ నుంచి నామినేషన్ అన్నారు. అట్లా వద్దు. వారినే పెట్టుకోమనండి. వారినే ఎంపిక చేసుకో మనండి. ఇటువంటివి ఉన్నాయి. ఆడిట్ రిపోర్టును శాసనసభలో పెట్టే విధంగా ఉండాలి. శాసనసభకు జవాబుదారీగా లేని విధంగా యూనివర్సిటీలుండడం సమంజసం కాదు. ఆడిట్ రిపోర్టు సభలోకి వస్తే ఆర్థిక వ్యవహారాలు తెలుసుకునే వీలుంటుంది. పి.ఎ.సి. ముందుకు వచ్చే అవకాశం ఉంటుంది. శాసనసభ చెక్ దాని మీద ఉంటుంది. అట్లా చేస్తే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. ఈ నాలుగైదు మార్పులకు అంగీకరిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. జి. విజయరామారావు:- అధ్యక్షా, ఈ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన కేంద్రం బిల్లు పెట్టారు. శాసనం ద్వారా రాష్ట్రప్రజలకు దీర్ఘకాలిక జబ్బులు - గుండె జబ్బులు, మూత్రపిండాల జబ్బులు, మెదడు నాళాల జబ్బులు దూరం చేసేందుకు కృషి జరుగుతుందని భావిస్తూ, ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు అభినందిస్తున్నాను. హైదరాబాదులో ఇటువంటి సంస్థ 'నిమ్స్'ను ఎప్పుడో స్థాపించుకున్నాము. కనుక 'నిమ్స్' ద్వారా సంక్రమించు కున్న అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ఈ సంస్థను పటిష్టంగా, పకడ్బందీగా రూపొందించవలసిన అవసరం ఉంది. 'నిమ్స్'లో చాలా గందరగోళాలు ఉన్నాయి. స్వయం ప్రతిపత్తి గల సంస్థ అయినా పాలక మండలిలో, పాలక వర్గంలో మొదటి నుంచీ కూడా అవినీతి స్థాయిలో కొనసాగిపోయింది. ఈ శాసనసభ కమిటీ కూడా ఆ విషయం నిర్ధారణ చేసింది. రాబోయే వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థలో అటువంటి లోపాలు రాకుండా, కట్టుదిట్టాలు చేసే అవసరముంది. చాలామంది గౌరవసభ్యులు చెప్పారు. 'నిమ్స్'కు ప్రభుత్వపరంగా నిధులను ఇస్తున్నాము. టోకెన్ మాసంగా మనం రు. 1 కోటి రెండు సంవత్సరాలనుంచీ ఇచ్చినా మిగతా నిధులు టి.టి.డి.వారు ఇస్తున్న దృష్ట్యా నిధుల సమస్య ఉండదు. గమనించే విషయం ఏమంటే పుట్టపర్తి సాయిబాబా నిర్వహిస్తున్న వైద్య విజ్ఞాన సంస్థ రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ కూడా ఏ మూలలో గుండెజబ్బులున్నవారు ఉన్నా,

వారికి సదుపాయం కల్పిస్తున్నది. ఇంతా అక్కడకు వెళ్ళి రిజిస్ట్రేషన్ చేసుకుని వస్తున్నారు గవర్నమెంట్ ఇనిస్టిట్యూషన్స్ – ఉస్మానియా, గాంధీ, నిమ్స్‌లో గుండె జబ్బులవంటి వాటికి నివారణకు అవకాశం ఉన్నా నిధుల కొరతవల్ల జరగడం లేదు. తిరుపతిలో పెట్టే ఈ సంస్థకు టి.టి.డి. నుంచి నిధులు వస్తున్నాయి కనుక గుండె జబ్బుగల రోగులను ఆదుకోడానికి, ఏ మాత్రం ఇబ్బందిలేకుండా టి.టి.డి. నిధులను మళ్ళించాలి. ఆ సంస్థకు ఇబ్బంది రాకుండా చూడాలి. పాలక మండలిలో కానీ, వివిధ శాఖలలో అధ్యాపకులను నియమించేటప్పుడుకానీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించేలా చూడాలి. సరిగ్గా రిజర్వేషన్ విధానం పాటించడం లేదు. పాటించేలా చెయ్యాలి. ఇటువంటి లోపాలు లేకుండా చూడాల్సిన అవసరం ఉంది. ముందు ముందు కూడా ఈ సంస్థద్వారా అత్యున్నత పరిశోధనా విభాగాన్ని నెలకొల్పే అవసరముంది. మెడికల్ సైన్స్‌లో ముఖ్యంగా వైద్య విజ్ఞాన రంగంలో వెనుకబడి ఉన్నాము. దానికి సంబంధించిన సంస్థలను పటిష్ఠంగా ఆర్గనైజ్ చెయ్యడంలేదు. 'నిమ్స్' రాష్ట్ర స్థాయిలో కానీ వేరే హాస్పటల్స్‌లో కానీ ఈ అవకాశం తక్కువగా ఉంది. కనుక పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చెయ్యవలసిన అవసరముంది. దానికి తోడు రోజురోజుకూ సూపర్ స్పెషాలిటీస్ నెలకొల్పుతూ పోతే ప్రభుత్వపరంగా ఉన్న ఉస్మానియా, గాంధీ, వివిధ జిల్లాలలో గల ప్రభుత్వ హాస్పటల్స్ రోజు రోజుకూ దిగజారుతున్న పరిస్థితులు చెప్పారు. అక్కడ చాలామంది నిపుణులైన డాక్టర్లున్నారు. కొన్ని సందర్భాలలో మెషినరీ ఉండడం లేదు. ఉంటే సక్రమంగా వాడుకోలేని పరిస్థితి కొన్నిచోట్ల ఉంది. గాంధీలో కానీ, ఉస్మానియాలో కానీ ముఖ్యంగా ఈ గుండెజబ్బులు, నెఫ్రాలజీకి సంబంధించి, యూరల్ యూనిట్స్‌లో సక్రమంగా వాడుకోవడం లేదు. మంత్రిగారు అక్కడున్న లోపాలను సరిచేస్తే ఈ సూపర్ స్పెషాలిటీల మీద భారం తగ్గుతుంది. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళే అవసరం ఉండదు. ప్రభుత్వపరంగా నియమించే పరికరాలు తుప్పుపట్టే పరిస్థితిలో గల మెషినరీలను, హాస్పిటల్స్‌ను చూసి, వాటిమీద శ్రద్ధతీసుకోవాలని, పనిచేసేలా చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ పెట్టి, ఈ బిల్లును తీసుకువస్తున్నందుకు తెలుగుదేశం ప్రభుత్వానికి అభినందనలు. గతంలో 1988–89లో స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థగా శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ ఏర్పాటు చేసిన ఘనత కూడా వారికే దక్కింది. ఒకటి మాత్రం కోరుతున్నాను. నిజాం సంస్థకు ప్రభుత్వం ఖర్చు భరిస్తుంది కనుక ఆ పద్ధతిలో వెంకటేశ్వరా యూనివర్సిటీ – వైద్య విజ్ఞాన సంస్థకు కూడా భరిస్తామన్నారు. బిల్లును సమర్థిస్తున్నాను. కానీ కొందరు సభ్యులు చెప్పారు. టి.టి.డి. నిధులు చాలా ఉన్నాయి. ప్రభుత్వం భరించే అవసరమేమిటని అన్నారు. టి.టి.డి.కి చాలా కోట్ల డబ్బు వచ్చినప్పటికీ మన రాష్ట్రంలోని 7 కోట్ల ప్రజలే కాదు భారతదేశం మొత్తంలో కూడా మనకున్న ధర్మాన్ని, భక్తిని, చాటి చెప్పి, టి.టి.డి. తరఫున కళ్యాణ మండపాలు కడుతున్నారు. మండలాలలో రామాలయాలు కడు తున్నారు. దీనికి ఈ దేవస్థానం నుంచి డబ్బు ఖర్చు చేసే అవసరముంది. ఎంత డిమాండ్ ఉన్నా టి.టి.డి. డబ్బు ఖర్చు చెయ్యలేక పోతున్నది. సరిపోవడం లేదు.

ధర్మంకోసం పాటుపడడమే కాకుండా కళ్యాణ మండపాల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నారు. దీనికే సరిపోకపోతే దానికి కూడా ఖర్చు చేస్తారనడం భావ్యం కాదు. ప్రభుత్వమే భరించేందుకు స్వయంగా ముందుకు వచ్చింది. 1993-94లో రు. 1 కోటి ఇచ్చారు. 1994-95లో కూడా రు. 1 కోటి ఖర్చు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది కనుక ఈ ప్రభుత్వం కూడా చెయ్యాలని సూచిస్తున్నాను. ఎంత ఖర్చయినా మానవసేవే మాధవ సేవ కనుక తప్పులేదు. ఉస్మానియాలో పరికరాల విషయంలో, స్కానింగ్ విషయంలో మిగతా ఆపరేషన్స్‌కు అవసరమైన థియేటర్స్ వంటివి ఆధునికంగా డెవలప్ చేసుకునే అవసరం ఉంది. ఉస్మానియా హాస్పిటల్ ఉన్నప్పటికీ....

(ఇంటరప్షన్స్)

ఉస్మానియా గురించి చెబుతుంటే ఎందుకు బాధ పడుతున్నారు? నిమ్స్ గురించి చెప్పలేదా?

ఛైర్మన్:- బిల్లు గురించి చెప్పండి.

4.20 సా. శ్రీ డి. నాగేందర్:- వారు మాట్లాడుతున్నప్పుడు ప్రతి దానికి అడ్డు పడడం ఏమిటి?.

ఛైర్మన్:- స్కీమ్స్ వదిలేసి ఒక్కసారిగా ఉస్మానియా గురించి చెబుతున్నారని అంటున్నారు. అడ్డుపడడం కాదు. బిల్లు గురించి మాట్లాడితే సరిపోతుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- బిల్లు గురించే మాట్లాడుతున్నాను. నిజామ్ హాస్పిటల్ గురించి వారెందుకు మెన్షన్ చేస్తున్నారు మరి? అదే మాదిరిగా ఉస్మానియాని సూపర్ స్పెషాలిటీ క్రింద తీసుకురావడానికి మనవిచేస్తున్నాను. హైదరాబాదు సిటీలో జనాభా పెరిగి పోతున్నారు. ఇక్కడ మీరే చెప్పారు. వైద్య సదుపాయాలు కలుగజేస్తాము- కార్డియాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ అన్నీ చేస్తామని వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థలో అని అంటున్నారు. అలాగే ఉస్మానియాని తీర్చి దిద్దడానికి మీకు బాధ్యత ఉంది. విదేశాలలో పరికరాలున్నాయి. వాటిని చేర్చుకోలేకపోతున్నాము. 5, 6 సంవత్సరాలయింది. కులీ కుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీ నుంచీ థియేటర్ కట్టాము. ఒక సెంటర్ ఏర్పాటు చేసుకున్నాము. అయినా కూడా వాటిని తీసుకురావడానికి జాప్యం అవుతోంది. తెలుగుదేశం ప్రభుత్వం హయాములో మొదలయిన దానిని గత 5 సంవత్సరాలు చేయలేకపోయారు. ఇప్పుడయినా ఆరోగ్య మంత్రిగారు తీసుకువస్తారని ఉస్మానియాను మెరుగు పరుస్తారని మీద్వారా కోరుతున్నాను.

Sri K. Bapi Raju:- Mr. Speaker Sir, I am very happy at the introduction of this particular Bill because this confers it the status of Deemed University. Earlier also the Telugu Desam Government had the opportunity of introducing a Bill

for the Nizam's Institute of Medical Sciences. Unfortunately, it was introduced at the fag end of their tenure. It was the last Bill in their regime. Sri A. Madhava Reddy was also there then and I was sitting in the opposition. Then, I have initiated discussion on the Bill. I made all kinds of efforts. The then Hon'ble Speaker, Sri G. Narayana Rao was kind enough to see that the Bill was introduced. Previously, the Congress Government also had made efforts. But, finally, they could not see that the Bill is passed on the last day. Again, the Bill is introduced. The Hon'ble Chief Minister has mentioned that he is going to have teams from Vijayawada. I request that the issue need not be handed over to any other Minister for this Bill helps the betterment of the people of that area. What I advise sincerely is that such things should not be delayed. They should be taken betimes. There is nothing to add or to delete. It is quite a good Bill and I appreciate it.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు శశిధర్‌రెడ్డిగారు సత్యనారాయణగారు, సుబ్బయ్యగారు, రాఘవరెడ్డిగారు, విజయరామారావుగారు, బాల్‌రెడ్డిగారు, బాపిరాజుగారు వారి అమూల్యమైన సలహాలు, అభిప్రాయాలు తెలియజేసినందుకు ప్రత్యేకమయిన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈ బిల్లులో నేను మొదటే చెప్పడం జరిగింది. నిమ్స్‌కు ఎలాంటి సవరణలు తెచ్చి బిల్లు తెచ్చామో ఇవ్వాళ స్విమ్స్ విషయంలో కూడా అవే పాటించడం జరిగిందని చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు మాట్లాడుతూ పేదలకు ఉచిత సదుపాయాలు కలిగించాలని దృష్టికి తెచ్చారు. ఈ రోజు నిమ్స్‌లో కూడా ఎవరయితే వైట్ కార్డ్స్ కలిగిన పేషెంట్స్ ఉన్నారో వారి అందరికి రు. 30 వేలు ఇస్తున్నామన్న సంగతి తెలుసు. హార్ట్ సర్జరీలో కాని, బ్రెయిన్ సర్జరీ, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్, క్యాన్సర్ ట్రీట్‌మెంట్, స్పైనల్‌కార్డ్ సర్జరీ వీటన్నిటికీ రు. 30 వేలు ఇవ్వడం జరుగుతోంది. అదే విధంగా ఔట్ పేషెంట్సుకి ఫ్రీ ట్రీట్‌మెంట్, ఇన్‌పేషెంట్సుకు 50 శాతం ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరుగుతోంది. మిడిల్ ఇన్‌కం గ్రూప్ వారికి 10 నుంచి 20 శాతం వరకూ కన్సెషన్ ఇవ్వడం జరుగుతున్నదని కూడా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అదేవిధంగా స్విమ్స్ లో కూడా పేదలకోసం తప్పకుండా ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. డీమ్డ్ యూనివర్శిటీ విషయానికి వచ్చేసరికి డీమ్డ్ యూనివర్సిటీ సెంట్రల్ యాక్టు కాబట్టి ఆనాడు యు.జి.సి. నుంచి మెడికల్ అండ్ హెల్త్‌కు డబ్బులు మనకు ఎప్పుడూ కూడా ఇవ్వడం లేదు. ఇవ్వరు కాబట్టి మన రాష్ట్ర పరిధిలో

ఉన్న డిఫ్త్ డిలీట్ చేయడం జరిగింది. అదే విధంగా రాఘవరెడ్డిగారు ఎన్నో ఎమెండుమెంట్స్ ఇచ్చారు. అందులో ముఖ్యంగా ఇనిస్టిట్యూషన్స్‌కు సంబంధించిన ఇన్వెస్ట్‌మెంట్స్ ఏవయితే ఉన్నాయో పబ్లిక్ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్‌కు వచ్చినట్లయితే బాగుంటుందని అన్నారు. తప్పకుండా ఈ విధంగానే దానికి ఎమెండుమెంటు తీసుకురావడం జరుగుతుందని అసన్నీచేయడం జరుగుతుందని కూడా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రు.30 వేలు ఇచ్చేది సరిపోదని టి.టి.డి. ద్వారా ఎక్కువ ఇస్తే బాగుంటుందని అన్నారు. ఈ విషయం కూడా ఆలోచించడం జరుగుతుంది. ఎందుకంటే పేదప్రజానీకానికి కనీసం కొంతయినా చేయాలని, వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి ఈరోజు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో పి.జి. స్టూడెంట్సుకు మిగతా డిప్లొమా కోర్సు ఇవన్నీ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో, ఉద్దేశ్యంతో ఈ రోజు ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. బాపిరాజుగారు, మిగతా పెద్దలు గత ప్రభుత్వంలోనే ఆర్డినెన్సు ఇచ్చారన్న విషయం చెప్పారు. ఏవయినా సదుపాయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వాస్పత్రానికి బాగోలేదు. డాక్టర్లు లేరు, మెడిసిన్సు సరిపోవడం లేదని, మా దృష్టికి తెచ్చారు. ఈ మధ్యన మీ అందరికీ తెలుసు, పి.హెచ్.సి.లలో రు.30 వేల వరకూ సంవత్సరానికి ఉన్న దానిని మెడిసిన్స్‌కు రు. 70 వేల వరకూ పెంచడం జరిగింది. అదేవిధంగా సబ్ సెంటర్స్‌కు రు. 3 వేలున్న దానిని రు. 5 వేల వరకూ పెంచాము. టీచింగ్ హాస్పిటల్స్‌కు రు. 6 వేల నుండి రు. 10,500 వరకూ పర్ బెడ్‌కి పెంచడం జరిగింది. డైట్ విషయంలో కూడా పెంచడానికి ఆలోచన చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఏది ఏమయినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజానీకానికి అట్టడుగున ఉన్న హరిజన, గిరిజన, బలహీన వర్గాల వారికి వైద్య సదుపాయాలు కలిగించాలనే ఉద్దేశ్యంతో మాండలిక రాజ్యాంగ వ్యవస్థను ఆరోజు తెలుగుదేశ ప్రభుత్వ హయాములో ఎన్.టి.రామారావుగారి నాయకత్వంలో చేపట్టిన సందర్భంలో ప్రతి మండలానికి ఆ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నాము, ఏ ఉద్దేశ్యంతో ఒక నమ్మకంతో, విశ్వాసంతో చేశామో అవి అమలులోకి వచ్చేసరికి మీరు చెప్పిన అభిప్రాయాలతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఖాళీలను భర్తీ చేసినప్పుడుచాలామంది డాక్టర్లు పి.హెచ్.సి.లకు వెళ్ళడం లేదు. రిక్రూట్‌మెంట్ విషయంలో ఇంకా ఛేంజెస్ తీసుకురావాలి. వాటి విషయంలో కూడా కొంత ఆలోచించడం జరుగుతుంది. అంతేకాకుండా ఛేంజ్ చేయడానికి, ఉన్న పద్ధతులను మార్చి అక్కడ ఉండే డాక్టర్లు పనిచేయడానికి సంబంధిత నియమనిబంధనలను విధించాలనే ఉద్దేశ్యంతో చేయడానికి ఆలోచిస్తున్నాము. ఏది ఏమయినప్పటికీ ప్రజా ప్రతినిధుల సహకారంతో మీ మద్దతుతోబాటు మీ సలహాలు, అభిప్రాయాలు అన్నిటిని కూడా తప్పకుండా ఈ ప్రభుత్వం ఆలోచించడం జరుగుతుంది. సామాన్య ప్రజానీకానికి వైద్య సదుపాయాలు అందించడం కోసం, ఇంకా మెరుగుపరచడం కోసం మీ సహకారంతో ముందుకు వెళ్ళడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గతంలో నిమ్స్‌కు ఏవయితే నియమనిబంధనలున్నాయో అదే విధంగా ఈ బిల్లుకు ఉన్నాయి. అందుకని ఈ

బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. అట్టడుగున ఉన్న హరిజన, గిరిజన బలహీన వర్గాలకు ఇంకా పెంచాలని అన్నారు. ఆ విషయం గురించి ఆలోచించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎక్విప్‌మెంట్ విషయంలో చెప్పారు. చాలా హాస్పిటల్స్‌లో ఎక్విప్‌మెంట్ కొని వాడడం లేదని చెప్పారు. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్ గురించి విజయరామారావుగారు, బాల్‌రెడ్డిగారు చెప్పారు. అవన్నీ కూడా గత నెల నుంచే చూస్తున్నాను. ఉన్న వాటిని మెరుగుపరచడానికి ఆలోచన చేయడం జరుగుతుందని; ఈ బిల్లును ఆమోదించవలసిందిగా మీ అందరినీ కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నేను చెప్పినది ఏమో చట్టంలో చేర్చమంటున్నాను. 4.30 మంత్రిగారు మమ్ములను ఎస్యూరెన్స్ ద్వారా తృప్తి పడమంటున్నారు. ఈ ఎస్యూరెన్స్ సా. ఎస్యూరెన్స్‌గానే వుంటుంది. ఇప్పుడు మంత్రిగారు చెప్పినట్లు నిమ్స్‌లో 50 శాతం పేద వాళ్ళకు ఇచ్చి ఉచితంగా చేస్తున్నారని చెబుతున్నది నిజం కాదు. వైట్ కార్డు వున్న వాళ్ళ నుంచి కూడా డబ్బులు తీసుకుంటున్నారు. ఉదాహరణలు ఎన్ని చూపించమంటే అన్ని మంత్రిగారికి చూపిస్తాను. అందుకొరకు చట్టంలో చేరిస్తే హక్కుగా ఉంటుంది. లేకపోతే దయగా ఉంటుంది. అది వుండే పరిస్థితి. అందుకని చట్టంలో చేర్చండి. ఇప్పుడు మంత్రిగారు అంగీకరించారు. పబ్లిక్ ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్స్‌లో డబ్బులు పెడుతున్నారని ఆ విధంగా అమెండ్‌మెంట్ ఇచ్చి వున్నారు. ఆ అమెండ్‌మెంట్‌ను యాక్సెప్ట్ చేస్తే సరి పోతుంది. అలాగే ఈ విషయాలన్నీ కూడా అమెండ్‌మెంట్‌లో పెట్టాలి. రెండది ఈ నామినేషను ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఇప్పుడు నామినేట్ చేయబడిన ఇద్దరు అనే దానికన్నా ఆ ఫాకల్టీలో వాళ్ళకు తెలిసిన వాళ్ళను వాళ్ళే పెట్టుకుంటారు. అలాగే మిగతా ఇద్దరిని కూడా నామినేట్ చేసే దానికన్నా అది పెట్టండి. ఛైర్మన్‌గా ముఖ్యమంత్రిగారిని పెడితే దానిని చూడడానికి ముఖ్యమంత్రిగారికి ఎక్కడ తీరిక వుంటుంది. ఆరోగ్య మంత్రిగారిని అయినా లేకపోతే మరొక మంత్రిగారిని అయినా పెట్టండి. దానివలన ఏమయినా ప్రయోజనం వుంటుందేమో చూడండి. కనీసం దానిమీద శ్రద్ధ పెట్టే వాళ్ళు అయినా వుండాలి. ఉస్మానియా ఆసుపత్రి దురవస్థ చూడడానికి కూడా శక్యము కావడం లేదు. కనీసం నెలకు ఒకసారి అయినా దానిని మంత్రిగారు దర్శిస్తే దానియొక్క పరిస్థితి అర్థం అవుతుంది. చెప్పుకోవాలంటే చెప్పుకోలేని పరిస్థితి ఇది. సభలో ఎన్నోసార్లు ఈ సమస్య మీద చర్చ తీసుకువచ్చాము. మంత్రిగారు దేనికి స్పష్టంగా చెప్పలేదు. ఏదో జనరల్‌గా చెప్పి వదలివేశారు. అందుకని ఈ అమెండ్‌మెంట్‌ను అంగీకరిస్తున్నారా లేదా అనేది చెప్పాలి. దానితోబాటుగా మంత్రిగారు అంగీకరించిన విషయమే ఇప్పుడు ఇందులో నేను పెట్టమన్నది. అందుకని నామినేటెడ్ సిస్టం పెట్టడం ఏ మాత్రం మంచిది కాదు. అందుకని వాళ్ళను ఎలెక్ట్ చేసుకోనియ్యండి. అలాగే 50 శాతం కేవలం పేదలకు వైద్యమే కాదు, వైద్యంతోబాటు దానిలో చేరే విద్యార్థులు - వీరందరికి వుంటుంది. అలాగే రిజర్వేషన్ పాటించబడుతుంది. ఇవన్నీ క్లియర్‌కట్‌గా వుండడం మంచిది. రేపు పొద్దున చట్టంలో లేకపోతే ఎవరు ఏది ఇష్టం వచ్చినట్లు అది అప్లయ్ చేయడానికి అవకాశం

ఉంటుంది. ఎప్పుడు మనమే వుండము. చట్టం అన్నప్పుడు చట్టం చట్టంగానే ఉండాలి. ఇప్పుడు మండలాలు చేశారు. ప్రయత్నం చేసి చట్టాన్ని ఎన్నిమార్లు మార్చుదామన్నా మార్చనేయలేరు. కొన్ని ఎలా వుంటాయంటే అది చట్టం అన్నప్పుడు మార్చపోతే కంఠానికి పట్టే పద్ధతుల్లో వుంటాయి కనుక చట్టం చేయమని నేను కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- గౌరవనీయ మంత్రివర్యులు ఇచ్చిన సమాధానాన్ని దృష్టిలో పెట్టుకుంటే వారు చెప్పిన పద్ధతిలో పేద వర్గాలకు ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పిస్తాము అన్న దానిలో ఇవాళ వైట్ కార్డులు వున్న వాళ్లను కూడా అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్న పరిస్థితి వున్నది. యాక్చువల్‌గా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం క్రొత్తగా ఎవ్వరికి వైట్ కార్డులు ఇవ్వడం లేదు. అందువలన పేదవర్గాల వాళ్లు కార్డులు లేక ఉచిత వైద్యం పొందలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి వున్నది. దానిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. గౌరవనీయ ముఖ్యమంత్రిగారు తెలుగుదేశ ప్రభుత్వంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కోసం విజయవాడలో పునాదిరాయి వేశారు. తరువాత ప్రభుత్వం దాని గురించి పట్టించుకోలేదు. మరల మొన్న మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు విజయవాడ నగరంలో నిమ్స్ త్వరితగతిన ఏర్పాటు చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవడం మంచిది.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:- అధ్యక్షా, రాఘవరెడ్డిగారు చెప్పిన దానికి ఇంకో విషయం నేను చెప్పదలచుకున్నాను. ముఖ్యమంత్రిగారు గాకుండా ఇంక ఏ మంత్రిని అయినా పెట్టమన్నారు. జిల్లా మంత్రిని అయినా, ఇద్దరిలో ఎవ్వరినీ అయినా ఒకరిని పెట్టవచ్చు. అయితే ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను. ఆ రోజు ముఖ్యమంత్రిగారిని అడగాలనుకుంటే వీలు పడలేదు. ఆరోగ్యశాఖా మంత్రిగారిని అడగాలనుకుంటే ఆయన మరి ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయంలో వారికి వివరాలు తెలియక చెప్పడం లేదో లేకపోతే అవసరం లేదనుకొని చెప్పడం లేదో తెలియడం లేదు. మండల్ స్థాయిలో సంచార వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తామని ఆ రోజు ముఖ్యమంత్రిగారు గవర్నర్ అడ్రస్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రిప్లయ్ ఇస్తూ చెప్పడం జరిగింది. అది ఎప్పుడు మొదలు పెడతారనే విషయం మంత్రిగారు చెబితే బాగుంటుందని మనవిచేసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, పేద వర్గాలతో, బడుగు వర్గాల వారితోనే అధికారంలోకి వచ్చామని తెలుగుదేశం పార్టీవారు చెప్పుకుంటున్నారు. వారికి అందుబాటులో ఏమి చేస్తారో చూడవలసిన అవసరం వున్నది. వాళ్లకు ఏమయినా పెంచవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది. ప్రభుత్వపరంగా పేదవాళ్లకు వైట్‌కార్డులు వున్న వాళ్లకు బైపాస్ సర్జరీ విషయంలోను, మూత్రపిండాల మార్పిడి విషయంలోను రు.30 వేలు ఇస్తున్నాము. ఇవ్వాళ్టిరోజులలో ఆ రు.30 వేలు సరిపోవటంలేదు. రు.30 వేలది ఇప్పుడు లక్షరూపాయలవరకు పెరిగిపోతున్నది. మిగతా 70వేల రూపాయలు రోగితేలేక వస్తున్నాడు. ఆపరేషన్ చేయించుకోవడం లేదు. ప్రభుత్వ ఆర్డరు కాగితం మీదనే పరిమితం అవుతున్నది.

అంటే కాగితం మీదనే అతనికి మేము రు. 30 వేలు గ్రాంట్ చేశాం అని ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి యొక్క నిధినుంచి అతనిని ఇవ్వడం జరుగుతున్నది. ఇచ్చినతరువాత ఆపరేషన్ చేయించుకోడానికి వెడితే మిగతా డబ్బు కట్టమని అంటే వాడు కట్టలేని పరిస్థితి వున్నది. అందుగురించి తమద్వారా నేను ఆరోగ్య మంత్రిగారిని అడిగేది, అయ్యా రు. 30 వేలు సరిపోవడం లేదు. దానిని ఇంకా కొంచెము పెంచి తీరాలి. వారి హాస్పిటల్స్‌లోనే, వారి అధికారులే, వారి డాక్టర్లే ఇవాళ లక్ష రూపాయలు కట్టమని అన్నప్పుడు అతను ఎక్కడి నుంచి తెచ్చి కడతాడు? లక్ష రూపాయల వరకు పెంచడానికి తెలుగుదేశ ప్రభుత్వం ముందుకు వస్తుందా అని అడుగుతున్నాను. తప్పకుండా రావాలని అడుగుతున్నాను. దీని గురించి ఇప్పుడు మాకు హామీ ఇవ్వాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, రాఘవరెడ్డిగారు, శశిధర్‌రెడ్డిగారు, బాల్‌రెడ్డిగారు మాట్లాడారు. దీనికి ఛైర్మన్ విషయంలో ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా వుంటూ మంత్రిగారు కూడా వైస్ ఛైర్మన్‌గా వున్నారు. అదే విధంగా టి.టి.డి. ఛైర్మన్ కూడా వైస్ ఛైర్మన్‌గా వుంటారు. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా వున్నట్లయితే గతంలో వారు నిమ్స్‌ను ఏ స్థాయికి తీసుకువెళ్ళారో అందరికి తెలుసు. గ్రామీణ ప్రాంతంలో వుండే సామాన్య ప్రజానీకం కూడా ఏ హాస్పటల్‌కు వెళ్ళాలి అంటే నిమ్స్‌కు తీసుకెళ్ళండనే పరిస్థితి వున్నది. ఆ స్థాయికి తీసుకురావడం జరిగింది. ఈ రోజు వున్న పరిస్థితి అందరికి తెలుసు. అదేవిధంగా రు. 30 వేల విషయానికి వచ్చినప్పుడు అక్కడ వాళ్ళ ఆర్థిక పరిస్థితిని బట్టి రు. 30 వేలు గాకుండా అక్కడ డైరెక్టర్‌గారు 10 నుంచి 20 శాతం వరకు కూడా కన్సెషన్ ఇవ్వడం జరుగుతుంది. ఈ రోజు నిమ్స్‌లో కూడా ఇస్తున్నాము. అదే విధంగా అక్కడ కూడా చట్టంలో తీసుకురావాలంటే ఆర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకోవాలి. టి.టి.డి. వాళ్ళు దానికి అయ్యే ఖర్చు కూడా గతంలో రు.35 కోట్లు రు. 36కోట్ల వరకు ఖర్చు పెట్టారు. ఇంకా ఎన్నో కోట్లరూపాయలు ఖర్చు పెట్టవలసిన అవసరం వున్నది. హాస్పటల్‌ను చాలా ఇంప్రూవ్ చేయవలసిన అవసరం వున్నది. మరి ఆర్థిక పరిస్థితిని కూడా మనం దృష్టిలో వుంచుకోవాలని కూడా ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. అదే విధంగా పెద్దలు మాట్లాడుతూ విజయవాడలో కూడా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ విషయం చెప్పారు. వాస్తవానికి అక్కడ గతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌కు శంకుస్థాపన చేయడం జరిగింది. రెండున్నర కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కూడా కన్‌స్ట్రక్షన్ చేయడం జరిగింది. గత 5 సంవత్సరాలలో ఏ మాత్రం కూడా పట్టించుకోలేదు. దాని విషయంలో కూడా ఆలోచించడం జరుగుతుందని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా సంచార వైద్యశాలల గురించి శశిధర్‌రెడ్డిగారు అడిగారు. ఈ రోజు మండలాల్లో వుండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సక్రమంగా నడిచేటట్లు చూడవలసిన అవసరం వున్నది. ఎందుకంటే శాసన సభ్యులందరికి కూడ తెలుసు. నేను గత 20 రోజుల నుంచీ చూస్తున్నాను. చాలామంది శాసనసభ్యులు అయ్యా, మా దగ్గర డాక్టర్లు లేరూ, బిల్డింగ్ లేదనో, మందులు లేవనో

ఇలా కంప్లయింట్‌చేయడం జరుగుతున్నది. ఈ రోజు రాష్ట్రంలో 10 వేల మంది డాక్టర్లు నిరుద్యోగులు అయినప్పటికి కూడా గ్రామాలకు వెళ్ళి పనిచేయుటకు నిరాకరిస్తున్నారు. వాస్తవానికి మనమంతా గ్రామాల నుంచి వచ్చిన వాళ్ళమే. వాళ్ళందరు కూడా గ్రామాల నుంచి వచ్చిన వాళ్ళే. మరి గ్రామాలకు వెళ్ళి పనిచేయాలంటే చాలా బాధ పడుతున్నారు. ఇది అర్థం కాని పరిస్థితి అయింది. ఈ రోజు గ్రామాలలో వుండే డాక్టర్లను పట్టణాలకు తీసుకురావాలని రిక్వెస్ట్ చేస్తూ శాసనసభ్యులు రిప్రజెంట్ చేసిన స్లిప్స్ వందల కొలది నా దగ్గర వున్నాయని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అందుకని అందరు కూడా చిత్తశుద్ధిగా గ్రామాలలో వుండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేయాలంటే, అవి సక్రమమైన పద్ధతిలో నడవాలంటే డాక్టర్ల అపాయింట్‌మెంట్ విషయంలోని నిబంధనలను కొన్నిటిని మార్చవలసిన అవసరం వున్నది. దీనికి అందరి సహకారం వుండేటట్లు అయితే చేస్తాము. మొదలు ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను స్ట్రెంగ్తెన్ చేయవలసిన అవసరం వున్నది. ముఖ్యంగా బాపిరాజుగారు చెప్పినట్లు గత ప్రభుత్వంలోనే ఆర్డినెన్స్ తీసుకు వచ్చారు. ఒక ఆదర్శవంతమైన విధానంతోటి ఈ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్‌ను నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. అందుకని దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:- సంచార వైద్యశాలల గురించి చెప్పలేదు. సంచార వైద్యశాలలు ఎప్పుడు పెడతారని అడగడంలో తప్పు లేదు. If he does not want to clarify or if he does not want to say anything, then we leave it to you, Sir. Hon'ble Minister can come out with an answer.

ఛైర్మన్:- బిల్లుకు దీనికి సంబంధం లేదు. దయచేసి బడ్జెట్ సెషన్‌లో అడగండి. అప్పుడు సమాధానం దొరుకుతుంది.

4.40 సా. The question is:

"That Sri Venkateswara Institute of Medical Sciences (Deemed University) Bill, 1995 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clause - 2

"That clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

## Clause-3

Sri A. Madhava Reddy(Minister for Health and Medical Education):- Sir, with your permission, I beg to move:

"That in the marginal heading of Clause 3 Omit "Deemed and in sub-clause(1) of Clause 3 Omit "a Deemed".

Chairman:- Motion mvoed. The question is:

"That in the marginal heading of Clause 3 Omit "Deemed and in sub-clause(1) of Clause 3 Omit "a Deemed."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri A. Madhava Reddy:- Sir, with your permission, I beg to move:

"That for sub-clause(2) of Clause 3 substitute the following:

"(2) The Institute shall function as a University established under a State Act and funded and maintained by the Tirumala Tirupathi Devesthanams, Tirupathi, as per Section III(4) (ii) of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 read with the Second Schedule thereof."

Chairman:- Motion moved. The question is:

"That for sub-clause (2) of Clause 3 substitute the following:

"(2) The Institute shall function as a University established under a State Act and funded and maintained by the Tirumala Tirupathi Devasthanams, Tirupathi, as per Section III(4)(ii) of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Emdowments Act, 1987, read with the Second Schedule thereof."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chairman:- The question is:

"That Clause 3, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 3, as amended, was added to the Bill.

## Clause-4

Sri B. Venkateswara Rao:- Sir, with your permission, I beg to move:

"That in Clause 4 add the following as sub-section(b) and re-number sub-section(b) to (e) as (c) to (f).

"To provide free medical aid of excellent nature to the poor and needy without any discrimination to the extent of half of its activities in all disciplines."

Chairman:- Motion moved. The question is:

"That in Clause 4 add the following as sub-section(b) and re-number sub-sections (b) to (e) as (c) to (f).

"To provide free medical aid of excellent nature to the poor and needy without any discrimination to the extent of half of its activities in all disciplines."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Chairman:- The question is:

"That clause 4 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 4 was added to the Bill.

## Clauses 5 to 8

Chairman:- There are no amendments to Clauses 5 to 8 and they are before the House. The question is:

"That Clauses 5 to 8 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 5 to 8 were added to the Bill.

## Clause-9

Sri A. Madhava Reddy:- Sir, with your permission, I beg to move:

"That after item (7) in Clause 9 insert the following:-

"(8) The Director, Nizam's Institute of Medical Sciences, Hyderabad.";

(ii) In clause 9 renumber the existing items (8) to (16) as items (9) to (17);

(iii) Omit existing item (17);

(iv) In clause 9 of item (17) insert the following:-

"The Registrar of the University shall act as the Secretary of the Governing Council."

Chairman:- Motion moved. The question is:

"That after item (7) in Clause 9 insert the following:-

"(8) The Director, Nizam's Institute of Medical Sciences, Hyderabad.";

(ii) In Clause 9 renumber the existing items (8) to (16) as items (9) to (17);

(iii) Omit existing item (17);

(iv) In Clause 9 of item (17) insert the following:-

"The Registrar of the University shall act as the Secretary of the Governing Council."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri B. Venkateswara Rao:- Sir, with your permission, I beg to move:

"That in sub-clause(15) of Clause 9 for "nominated by the Chairman" substitute "elected by faculty."

Chairman:- Motion moved. The question is:

"That in sub-clause(15) of Clause 9 for "nominated by the Chairman" substitute "elected by faculty."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Sri B. Venkateswara Rao:- Sir, with your permission, I beg to move:

"That add the following after sub-clause(17) of Clause 9

"(18) Four Legislators to be elected by the members of Andhra Pradesh Legislature from among themselves."

Chairman:- Motion moved. The question is:

"That add the following after sub-clause (17) of Clause 9

"(18) Four Legislators to be elected by the members of Andhra Pradesh Legislature from among themselves."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Chairman:- The question is:

"That Clause 9, as amended, do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 9 as amended was added to the Bill.

Clause-10

Sri A. Madhava Reddy:- Sir, with your permission, I beg to move:

"That in sub-clause(2)(f) of Clause 10 for "stocks, funds, shares or securities" substitute "Public Financial Institutions ensuring maximum security for the amounts invested."

Chairman:- Motion moved. The question is:

"That in sub-clause(2)(f) of Clause 10 for "stocks, funds, shares or securities" substitute "Public Financial Institutions ensuring maximum security for the amounts invested."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chairman:- The question is:

"That Clause 10 as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 10 was amended was added to the Bill.

Clause - 11

Sri A. Madhava Reddy:- Sir, with your permission, I beg to move:

"That in Clause 11 Omit item (5) and renumber items (6) to (10) as items (5) to (9)."

Chairman:- Motion moved. The question is:

"That in Clause 11 Omit item (5) and renumber items(6) to (10) as items (5) to (9)."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Sri B. Venkateswara Rao:- Sir, with your permission, I beg to move:

"That in sub-clause(10) of Clause 11 for "nominated by the Chairman from amongst the Governing Council" substitute "elected by the members of the Governing Council from among themselves."

Chairman:- Motion moed. The question is:

"That in sub-clause(10) of Clause 11 for "nominated by the Chairman from amongst the Governing Council" substitute "elected by the members of the Governing Council from among themselves."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Chairman:- The question is:

"That Clause 11, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 11, as amended was added to the Bill.

<u>**Clauses 12 to 20**</u>

Chairman:- There are no amendments to Clauses 12 to 20 and are before the House. The question is:

"That Clauses 12 to 20 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 12 to 20 were added to the Bill.

<u>**Clause-21**</u>

Sri B. Venkateswara Rao:- Sir, with your permission, I beg to move:

"That in sub-clause(e) of Clause 21 for "nominated by the Director" substitute "elected by the Faculty."

Chairman:- Motion moved. The question is:

"That in sub-clause(e) of Clause 21 for "nominated by the Director" substitute "elected by the Faculty."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Chairman:- The question is:

"That Clause 21 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 21 was added to the Bill.

<u>**Clauses 22 to 36**</u>

Chairman:- There are no amendments to Clauses 22 to 36 and they are before the House. The question is:

"That Clauses 22 to 36 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 22 to 36 were added to the Bill.

## Clause 37

Sri B. Venkateswara Rao:- Sir, with your permission, I beg to move:

"That add the following at the end of Clause 37

"The Annual Report along with Audit Report shall be placed on the Table of the House after their approval by the Governing Body."

Chairman:- Motion moved. The question is:

"That add the following at the end of Clause 37:

"The Annual Report along with Audit Report shall be placed on the Table of the House after their approval by the Governing Body."

(Pause)

The motion was negatives and the amendment was lost.

Chairman:- The question is:

"That Clause 37 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 37 was added to the Bill.

## Clauses 38 to 41

Chairman:- There are no amendments to Clauses 38 to 41 that are before the House. The question is:

"That Clauses 38 to 41 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 38 to 41 were added to the Bill.

## Clause 1

Sri A. Madhava Reddy:- Sir, with your permission, I beg to move:

"That in sub-clause(i) of Clause 1 Omit "Deemed".

Chairman:- Motion moved. The question is:

"That in sub-clause (i) of Clause 1 Omit "Deemed".

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chairman:- The question is:

"That Clause 1 as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1 as amended was added to the Bill.

**Enacting Formula**

Chairman:- There are no amendments to Enacting Formula which is before the House. The question is:

"That the Enacting Formula do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Enacting Formula was added to the Bill.

**Long Title**

Sri A. Madhava Reddy:- Sir, with your permission, I beg to move:

"That in Long Title Omit "Deemed."

Chairman:- Motion moved. The question is:

"That in Long Title Omit "Deemed."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chairman:- The question is:

"That Long Title, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Long Title as amended, was added to the Bill.

Sri A. Madhava Reddy(Minister for Health and Medical Education):- Sir, I beg to move:

"That Sri Venkateswara Institute of Medical Sciences (Deemed University) Bill, 1995 be passed."

Chairman:- Motion moved. The question is:

"That Sri Venkateswara Institute of Medical Sciences (Deemed University) Bill, 1995 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

**8. 1995 ఆంధ్రప్రదేశ్ చెఱకు (సరఫరా మరియు కొనుగోలు క్రమబద్ధీకరణ)**

**(సవరణ) బిల్లు. (1995 సం.పు 8వ నెం. ఎల్.ఎ. బిల్లు.)**

Sri N. Prasanna Kumar Reddy (Minister for Sugar Industry):- Sir, I beg to move:

"That the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) (Amendment) Bill, 1995 be taken into consideration."

Chairman:- Motion moved.

**శ్రీ ఎన్. ప్రసన్నకుమార్ రెడ్డి:-** అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యం.....

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సార్, నిన్న డిప్యూటీ స్పీకర్‌గారు ఛైర్‌లో ఉన్నప్పుడు పంచాయతీరాజ్ మినిస్టర్‌గారు బిల్లుమీద రిప్లయ్ ఇస్తున్నప్పుడు, ఎలక్ట్రోరల్ రివిజన్స్ గురించి, డివిజన్ ఆఫ్ టెరిటోరియల్ కానిస్టిట్యూయన్సీస్ కానివ్వండి. బి.సి.ల రిజర్వేషన్ గురించి కానివ్వండి. ఆ వివరాలన్నీ టేబుల్‌మీద పెడతామన్నారు. అందరికీ ఇస్తే సంతోషమే. కాని ఇంతవరకు ఇవ్వలేదు...

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

మిస్టర్ స్పీకర్:- బిల్స్ అన్నీ అయిపోయిన తరువాత అని చెప్పాను. ఐ హోప్ ఆల్‌రెడీ ఇన్‌ఫార్మ్‌డ్ ది మినిస్టర్.

శ్రీ ఎన్. ప్రసన్నకుమార్ రెడ్డి(కోవూరు):- అధ్యక్షా, రాష్ట్రంలో 36 షుగర్ ఫ్యాక్టరీస్ ఉన్నాయి. కో-ఆపరేటివ్ సెక్టార్‌లో 18, పబ్లిక్ సెక్టార్‌లో 8 మరియు ప్రయివేట్ సెక్టార్‌లో 10 ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇవి కాక 48 ఖండసారి ఫ్యాక్టరీలున్నాయి. చక్కెర ఫ్యాక్టరీలు కొనుగోలు చేసిన చక్కెరప్పైన మెట్రిక్ టన్ను ఒక్కింటికి 22 రూ.ల పన్ను విధించడం జరుగుతున్నది. పెరిగిన మొలాసిస్ ధరను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర

వనరులను దృష్టిలో పెట్టుకొని చట్టంలో వున్న విధంగా కొనుగోలు పన్నును 30 రూ·లు
కాకుండా 100 రూ·లకు పెంచుటకు వీలుగా చట్టాన్ని సవరించడం జరిగింది· ఈ సవరణ
4·50 ప్రకారం మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ·90/– చొప్పున తేది 10–11–1995 నుండి
సా· విధించేందుకు నోటిఫికేషను తేది 9–1–95న యివ్వడం జరిగింది· ఈ కొనుగోలు పన్ను
నుండి పెంపకందార్లకు మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ·10/– చొప్పున, మరియు
రూ·10/– ఎ·పి· షుగర్‌కేన్ డెవలప్‌మెంటు ఫండుకు చెరుకు పండించే ప్రాంతాలలో రోడ్ల
అభివృద్ధికోసం, సంక్షేమ పథకాలకోసం కేటాయించడం జరిగింది· లెవీ షుగర్ ప్రైస్
నిర్ణయించడంలో పెంచిన షుగర్ టాక్సును కూడ దృష్టిలో ఉంచుకోవలసిందిగా గవర్నమెంట్
ఆఫ్ ఇండియాకు తేది 9–1–95న లేఖ వ్రాయడం జరిగింది· ఈ బిల్లును ఆమోదించ
వలసిందిగా గౌరవసభ్యులను మీద్వారా కోరుతున్నాను·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– ఎల్·ఎ·బిల్లు నెం· 8 ఆఫ్ 1995ను మా పార్టీ వ్యతిరేకిస్తోంది అధ్యక్షా, చాలా గట్టిగా వ్యతిరేకిస్తోంది· ఇది 1961లో చేసిన చట్టం· 33 సంవత్సరాల తరువాత మొదటిసారిగా రైతు బాంధవులం, రైతులకు ఎప్పుడూ సహాయపడేవాళ్లం అని చెప్పి ఓట్లు తీసుకున్న తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న ఎమెండుమెంటు· మొట్టమొదటిసారిగా 33 సంవత్సరాల తరువాత భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఒకేసారి రూ·30 నుంచి రూ· 100 వరకూ పెంచి, బిల్లును ప్రవేశపెట్టడం చాలా బాధాకరం· అందులోనూ, రైతు బాంధవుడు కీర్తిశేషులు నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారు ఎప్పుడూ రైతుల గురించి ఆలోచించేవాడు, వారి కుమారుడు ఈ బిల్లును ప్రవేశ పెట్టడం చాలా బాధాకరమైన విషయం· ఒకవేళ ఆయనే బ్రతికివుంటే తప్పకుండా వారి కుమారుడికి సలహా యిచ్చివుండేవారు· రైతు వ్యతిరేకమైన బిల్లు అని సలహా యిచ్చేవారు· దురదృష్టవశాత్తు వారు మన మధ్య లేరు· అధ్యక్షా, మీరు కూడ రైతు కుటుంబం నుంచి వచ్చిన వారే· మొత్తం మనం ఈ శాసనసభలో దాదాపుగా 16 బిల్లులు సభముందు పెట్టుకున్నాం· చర్చించుకున్నాం· వాటన్నిటికంటే యిది టక్కపలచని చిన్న బిల్లు, 4 పేజీల బిల్లు· దీనిలో ఉద్దేశం మాత్రం రైతు మీద తాటికాయంత బరువుపడే విధంగా వుంది· ఇక్కడ ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, మిత్రపక్షాలు ఉన్నాయి· ఈ బిల్లుమీద వారు ఎలా స్పందిస్తారో తరువాత తెలుస్తుంది· ఇందాక రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒకరికి నెయ్యి, మరొకరికి నూనె పోస్తామని చెప్పి, ఏదీ పొయ్యలేదు అన్నారు· కానీ తెలుగుదేశం పార్టీ మాత్రం మిత్రపక్షాలకు కృత్రిమమైన, కల్తీ తేనె పోసింది· దాని ప్రభావం వచ్చే రోజులలో తెలుస్తుంది· రాఘవరెడ్డిగారికి అనారోగ్యం చేస్తే మేమే ఆదుకోవాలి· ఇందులో ఉద్దేశం మాత్రం అదే· 1961లో తెచ్చిన ఈ చట్టానికి సవరణ చేసి రూ·30 నుంచి రూ· 100లకు పెంచారు· భారతదేశంలో హయ్యస్టు టాక్సు ఈ షుగర్‌కేన్ పైన వేయడం జరిగింది· ఇక్కడ మన రాష్ట్రంలో షుగర్‌కేన్ లోయస్టు ప్రొడక్షను జరుగుతోంది· మహారాష్ట్రలో ప్రొడక్షను ఎక్కువ ఉంది· కర్మాగారాలు కూడ ఎక్కువ ఉన్నాయి· టాక్సులు మాత్రం తక్కువ· ఇంతేకాకుండా

నేను కొన్ని సూచనలు, ఉదాహరణలు మాత్రమే మంత్రిగారి దృష్టికి తీసుకురాదలిచాను. కేంద్రప్రభుత్వం 'భార్గవ ఫార్ములా' ప్రకారం ఈ లాభాలు వచ్చేదానిలో 50 శాతం రైతులకు యివ్వాలని ఉంది. ఆ విషయం ఇక్కడ దృష్టిలో పెట్టుకోలేదు. అంతేకాకుండా ఈ పెంచిన పన్నును సెపరేట్‌గా ఉంచి, రైతులకు పంచిపెట్టేవారు. ఇప్పుడు దీనిని సాధారణ మైన రెవెన్యూలో చేర్చారు. కర్మాగారాలు నడిపేవారికి, కోఆపరేటివ్ సొసైటీలు నడిపేవారికి తప్ప రైతులకు లాభం జరగదు. విపరీతమైన నష్టం కలిగి, బరువు పడుతుంది. షుగర్‌కేన్ ఉత్పత్తి ఆంధ్రరాష్ట్రంలో దెబ్బతింటుంది. ఆంధ్రరాష్ట్రంలో కోఆపరేటివ్ సెక్టార్‌లో నడుస్తున్న షుగర్ మిల్లులలో ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్సు చాలా పెట్టుబడులు పెట్టాయి. ఈ నిర్ణయంవల్ల యిప్పటికే దాదాపు 18లో 4 మిల్లులు మూతబడినవి కాక మిగతావి కూడ మూతబడే ప్రమాదం ఉంది. ప్రజలు పెద్ద ఎత్తున నష్టపోయే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇటీవలనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 లైసెన్సులు కొత్తగా యిచ్చారు. ఈ నిర్ణయం వల్ల ఆ 15 కూడ వచ్చే అవకాశం లేదు. నేను మనవిచేసేదేమంటే, మీరు క్రొత్తగా నిర్ణయం తీసుకుని, చట్టం చేసేటప్పుడు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకుని చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గతంలో 1983లో ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినపుడు గౌరవనీయులు ముఖ్యమంత్రి రామారావుగారు అనాడు షుగర్‌కేన్ పండించే రైతులకు మేలుజరగాలని మంచి ఉద్దేశంతో— నేను వారిని అభినందిస్తున్నాను. రైతులను 3-4 బస్సులలో ప్రభుత్వ ఖర్చులు పెట్టుకుని మహారాష్ట్రంలో నడుపుతున్న షుగర్‌కేన్ కర్మాగారాలు, పండించే పంటలు చూసి రమ్మని పంపించారు. ఆ విషయం నేను గుర్తుచేస్తున్నాను. మీరు మరచిపోయారో ఏమో. వాగ్దానాలు మరచిపోయారు. మీద్వారా ముఖ్యమంత్రిగారికి ఆ సంగతి గుర్తుకు తెచ్చుకోమని కోరుతున్నాను. ఈ రకంగా రైతుల మీద భారం పడే నిర్ణయాలు చేయడం చాలా బాధాకరం. ఈ బిల్లు సమంజసం కాదు. మా పార్టీ తరఫున ఒకటి మనవిచేస్తున్నాను. దీనిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. ఒకవేళ దీని విషయంలో ఆలోచన చేయాలనుకుంటే దీనిని సమగ్రమైన విచారణ చేసి అమలు చేయాలి. రాయలసీమ, తెలంగాణా, కోస్తాలలో ఈ పంట పండించేవారితోను, పారిశ్రామికవేత్తలలోను, అన్ని పార్టీలవారితోను సంప్రదించి ఒక నిర్ణయం చేయకపోతే, యిది నిజంగా రైతులకు మేలు జరగదని, లాభం జరగదని, అందువల్ల ఒకటికి రెండుసార్లు ఆలోచన చేసి రూపొందించాలని మనవిచేస్తున్నాను. చాలా బిల్లుల విషయంలో మేము సహకరించాము. 33 సంవత్సరాల తరువాత ఈ రకంగా వారిపైన భారం పడేవిధంగా నష్టం కలిగేలా నిర్ణయం చేయడం మంచిది కాదు. మాపార్టీ ద్వారా దీనిని ఉపసంహరించుకోమని, దీనిలో మంచి చెడ్డలను మరొకసారి ఆలోచించి నిర్ణయం తీసుకోమని కోరుతూ ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:— ఈ విధంగా టన్నుకు 100 రూపాయలు పర్చేజ్‌టాక్స్ 5.00 షుగర్‌కేన్ మీద వేయడానికి అనుమతి తీసుకొని 90 రూపాయలే 10-1-95నుంచి సా.

విధించడానికి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. మరి ఈ పది రూపాయలు రెట్రాస్పెక్టివ్‌తో వేస్తారో ఏమో నాకు తెలియదు. మనదేశంలో ఎక్కడా కూడా, ఇంత పర్చేజ్ టాక్స్ వేయలేదు. మీరు ఇంకొకటి క్లియర్ చేయవలసి ఉంది. ఖండసారి పరిశ్రమలమీద కూడా ఈ పర్చేజ్ టాక్స్ వేస్తున్నారా లేదా? ఇక్కడ అది ఇవ్వలేదు. ఖండసారి పరిశ్రమల మీద కూడా వేసే అవకాశం ఉంది. ఇందులో పేర్కొంటే స్పష్టంగా తెలిసేది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా టన్నుకు రు. 30 వేశారు. దానికి 16 రూపాయలు రైతులకు తిరిగి ఇచ్చారు. 14 రూపాయలు రహదారి అభివృద్ధి గురించి వేశారు. ఆ రెవెన్యూలో రు. 30 జమ వేయలేదు. ఇప్పుడు 90 రూపాయలు రెవెన్యూలో ఇన్‌క్లూడ్ వేస్తున్నారు. అది బడ్జెట్‌లోకి వస్తుంది. కాబట్టి రైతులకు ఇచ్చే రాయితీ లేదు. ఆ ప్రాంతాల అభివృద్ధికి అవకాశం లేదు. ఇది చాల విచిత్రమయిన విషయం. ఈ ప్రభుత్వం దీనిని వేరే విధంగా కేటాయించడానికి కూర్చున్నారు. ఇది అర్థం చేసుకోవాలి. ఇది కాకుండా పర్చేజ్ టాక్స్‌లో పరిశ్రమల అభివృద్ధి గురించి 50 శాతం, రైతులకు 50 శాతం రావాలని భార్గవ్‌గారు స్పష్టంగా పేర్కొనడం జరిగింది. మిగిలింది ఆ ప్రాంత అభివృద్ధి, రహదారి అభివృద్ధి, రైతుల అభివృద్ధికి ఖర్చు చేయాలి. ఇది భార్గవ్‌గారు చేసిన సూచన. మన రాష్ట్రంలో చక్కెరకు సంబంధించి 8 ప్రభుత్వ పరిశ్రమలు ఉన్నాయి. 18 కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇందులో ప్రభుత్వధనం ఇన్‌వాల్వ్ అయివుంది. ఈ పరిశ్రమలకు కూడా ఇది వర్తిస్తుంది కనుక తీవ్రమయిన నష్టానికి ప్రభుత్వం గురి కావలసి ఉంటుంది. పబ్లిక్ రంగంలో వున్న పరిశ్రమలతో విశ్లేషణ చేస్తే ఆ పరిశ్రమలకు విపరీతంగా నష్టం సంభవిస్తున్నది. చాలా కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు ఇప్పటికే దివాలా తీశాయి. ఇటువంటి పరిస్థితిలో రైతులకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడే ఈ పరిశ్రమల పైన మీరు నిర్దాక్షిణ్యంగా పర్చేజ్ పన్ను వేస్తే అసలు దివాలా తీసే పరిస్థితిలో వున్న వాటి పరిస్థితి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఇవి కాక ఇంకా ప్రైవేటుగా 6 పరిశ్రమలు వున్నాయి. షుగర్ చాలా ముఖ్యమయిన పరిశ్రమ. మనరాష్ట్రంలో రైతాంగం ఎక్కువగా పండించే పంట. రైతులు కూడా దీనిపైన ఆధారపడి ఉన్నారు. కాబట్టి ఈనాడు నిర్దాక్షిణ్యంగా పన్నువేయడం న్యాయంకాదని మనవిచేస్తున్నాను. మనకు లెవీ షుగర్ ఇతర రాష్ట్రాలలోకన్నా 40 రూపాయలు తక్కువ ధరకు లభిస్తుంది. మీరు ఈ టాక్స్ వేయడం వలన దాని రేటు పెరుగుతుంది. దానితో నిత్యావసర వస్తువుల పంపిణీలో కూడ దీని రేటు పెరుగుతుంది. దీని ప్రభావం వలన షుగర్ పరిశ్రమ పూర్తిగా అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉందని గమనించాలి.

కేంద్రప్రభుత్వం కొత్త పరిశ్రమలకు ప్రస్తుతం లైసెన్సులు ఇస్తున్నట్లుగా తెలుస్తున్నది. వాళ్లకు పెట్టుబడి కావాలి. కాబట్టి కొత్త పరిశ్రమలకు కూడా రాయితీ ఇవ్వవలసి ఉంటుంది. కాబట్టి ఈ పర్చేజ్ టాక్స్ వేసేదానిపై పునరాలోచించవలసిందిగా ప్రత్యేకంగా మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతులు ఏ విధంగా ప్రయోజనం పొందాలి. ఆ ప్రాంతం అభివృద్ధి ఏవిధంగా జరగాలి. ఏ విధంగా డబ్బు వచ్చేదానికి ప్రయత్నం చేయాలనేదానికి విశ్లేషణ చేసిన తరువాత పర్చేజ్

టాక్సు వేస్తే బాగుంటుంది గానీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం వలన రైతులకు, షుగర్ ఫ్యాక్టరీలకు నష్టమే. ఈ అఖిలపక్ష పరిశీలన అయిన తరువాత వచ్చే సెషన్‌లో మంత్రిగారు ఈ బిల్లును తెస్తే బాగుంటుందని మీద్వారా మనవిచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి:- అధ్యక్షా, ఇంతకుముందు మంత్రిగారు ఈ చెరకు పర్చేజ్ బిల్లుమూలంగా దీనిమీద 30 రూపాయల నుండి 100 రూపాయల వరకు టన్నుకు పన్ను అదనంగా పెరుగుతుంది అని చెప్పడం జరిగింది. మన రాష్ట్రంలో ఉన్న పంచదార పరిశ్రమ చూస్తే చాలావరకు సిక్ అయిన పరిస్థితి ఉంది. ఆ ఫ్యాక్టరీలలో పనిచేసే వందలాది కార్మికులు పనిలేకుండా బజారున పడవలసిన పరిస్థితి మనం చూస్తున్నాము. అట్లాగే కోఆపరేటివ్ రంగంలోవున్న 18 పరిశ్రమలలో 4 సిక్ అయిన పరిస్థితి కనపడుతున్నది. ప్రైవేటు సెక్టారు పరిశ్రమలో కూడా సిక్ అయిన పరిస్థితి మనం చూస్తున్నాము. ఒక్కసారి ఇంత టాక్సు పెంచడం వలన ఇన్‌డైరెక్ట్‌గా పంచదార కొనుక్కొనే వినియోగదార్లకు భారం పడుతుందనీ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే పంచదార ధర పేద ప్రజలకు, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితి చూస్తున్నాము. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వడం వలన పేద ప్రజలకు కొంత ఉపయోగంగా వుంది. పంచదార ధర పెరగడంవల్ల, పేద, మధ్యతరగతి ప్రజల 5.10
పైన అదనపు భారం పడుతుంది అనేది కూడా ఈ నూతన ప్రభుత్వం ఈనాడు ఆలోచించ సా.
వలసిన అవసరం ఉన్నది. ఈ రకంగా ఒకేసారి ఇంత టాక్సు పెంచడంవల్ల ఇక్కడ ఉన్న పరిశ్రమలు మూతపడే అవకాశం ఉన్నది. మధ్య, పేద తరగతుల ప్రజలపైన అదనపు భారం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి, ఇంతకుముందు గౌరవసభ్యులు చెప్పిన విధంగానే దీనిని వాయిదా వేసి, అందరితోటి, ఒక సమావేశం వేసి దీనిపై సమగ్రంగా చర్చించిన పిదప ఒక నిర్ణయం తీసుకోవడం బాగుంటుందని మా పార్టీపైపు నుంచి మేము కూడా కోరుతున్నాము. అట్లా కాకుండా ఈ బిల్లును ఈ సమావేశాలలోనే పాస్ చేసుకున్నట్లయితే ప్రజలకు పెద్దఎత్తున నష్టం జరుగుతుందని మేము భావిస్తున్నాము. అట్లా కాకుండా దీనిని సమగ్రంగా చర్చించాలని, ఆ రకమైన పద్ధతిలో ఈ బిల్లును తీసుకురావాలని మా పార్టీపైపు నుంచి మేము ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):- అధ్యక్షా, మంత్రివర్యులు ప్రవేశపెట్టిన బిల్లు ఈ ఆర్థిక వనరులను సమీకరించుకోవాలనే కార్యక్రమంలో భాగంగానో, లేకపోతే ఎంబనే ఇంత తొందరగా ఈ బిల్లు పెట్టిన విధానం చూస్తే మాకు అనిపిస్తుంది - సెక్రటేరియట్‌కు వెళ్ళినా, లేకపోతే మరెక్కడకు వెళ్ళినా కానీ, ఫైనాన్సు గురించి మాట్లాడితే , రు. 1500 కోట్లు డౌన్ ఆఫ్ ది బడ్జెటు కూడా పెట్టడం జరిగిందని,

ఇప్పట్లో, డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదని, బోర్డులు కూడా పెట్టారు. ఏమైనా గానీ, మంత్రివర్యులు పెంచుతూ ఉన్నారు. ఒక విషయం మీద్వారా మంత్రిగారికి తెలియ జేస్తున్నాను. పర్చేజ్ టాక్స్ ఈ రాష్ట్రంలో కాని, వేరే రాష్ట్రాలలో కాని క్రొత్త కాదు. గౌరవసభ్యులు ఆందోళన చెందినట్లు నేను కూడా చెందుతున్నాను. కాని, బీహారులో దాదాపు 12 శాతం, పంజాబులో 9 శాతం, కర్నాటకలో దాదాపు 10 శాతం, తమిళనాడులో 13 శాతంగా ఉన్నాయి. కేరళలో కూడా ఉంది. కాని, ప్రత్యేకించి వారిని నేను కోరేది ఏమిటంటే, ఇది ఫ్యాక్టరీ యాజమాన్యాలనుంచి వారికి వచ్చే లాభాల నుండి ప్రభుత్వం ఆశించి తీసుకోగలిగితే తప్పులేదు. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. అంతవరకూ సమర్థనీయమే. ఎందుకంటే, ఒక్కొక్క ఫ్యాక్టరీ తమ ఫ్యాక్టరీల లాభాలను చూపించే టప్పుడు కోట్ల రూపాయలలో చూపిస్తున్నారు. ఉదాహరణకు కె.సి.పి. లాంటి ఫ్యాక్టరీలు గత సంవత్సరం ఎంతో గొప్పగా రు.25 కోట్ల లాభం వచ్చినట్లు వారు ప్రకటించడం జరిగింది. కాని రైతులకు ఇచ్చేటప్పటికి వారికి మనసు ఒప్పుకోవడం లేదు. ఎవరూ కూడా సహకరించడం లేదు. కనుక మంత్రిగారు ఇందులో గ్రహించవలసింది ఏమిటంటే, మీరు పెంచే రు. 90/- టాక్సు వల్ల ఇప్పుడే ఫ్యాక్టరీల దగ్గర కాని, బయట గాని, ఒక వాతావరణం వచ్చింది. ఇది రైతాంగం దగ్గర తీసుకుంటారు. రైతాంగం యొక్క చెరకు ధరల నుంచి తీసుకుంటారు అనే ఒక మాట వినవచ్చింది. ఈ పర్చేజ్ టాక్స్ లేకపోయినా, ఖండసారి ఫ్యాక్టరీలలో ధరలు పెంచడం వల్ల దీనిని ఆసరాగా తీసుకుని వారు రైతాంగానికి ఇచ్చే మొత్తాలు తగ్గిస్తారు. కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకుని రైతాంగం మీద ఈ భారం పడకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. రాష్ట్రంలో రు.500/- 8.5 మీద డిక్లేర్ చేశారు. ప్రక్కనే ఉన్న తమిళనాడులో రు.525/- అడ్వైజరీ ప్రైస్ ప్రకటించడం జరుగుతోంది. మధ్యప్రదేశ్‌లో రు.700 దాకా ఇస్తున్నారు. మహారాష్ట్రలో రు. 750, ఉత్తరప్రదేశ్‌లో రు.700, పంజాబులో 725 ఇస్తున్నారు. అక్కడ మనకంటే రికవరీ తక్కువ ఉంది. కనుక దీనిని దృష్టిలో పెట్టుకుని, ఇక్కడ కూడా ఆ ధరలు వచ్చే సందర్భంలో రైతాంగం ప్రక్కనే మీరు నిలబడి ఫ్యాక్టరీ యాజమాన్యాలు దీనిని ఆసరాగా తీస్కోకుండా రైతులకు ఇప్పించగలిగేలా చూడండి. అటువంటి పరిస్థితులలో మీరు చట్టాన్ని చేసుకుని పెట్టాలని కోరుతూ, స్టేట్ అడ్వైజరీ ప్రైస్‌కు స్టాట్యుటరీ బైండింగ్ లేదు కాబట్టి మనం ఏది ప్రకటించినా కూడా ఫ్యాక్టరీవారు ఇచ్చే పరిస్థితిలో లేరు, తప్పించుకునే పరిస్థితులలోనే ఉన్నారు. స్టేట్.అడ్వైజరీ ప్రైస్ కూడా ఈ యాక్ట్‌లో పెట్టాలని కోరుకుంటున్నాను.

ఇప్పటికే చాలా ఫ్యాక్టరీలలో ట్రాన్స్‌పోర్ట్ సబ్సిడీ కాని, ఎరువుల సబ్సిడీ కాని, రవాణా సబ్సిడీ కాని ఇస్తున్నారు. దీనిని ఇవ్వడంవల్ల, దీనిని అడ్డం పెట్టుకుని, ఆ ఇన్సెన్‌టివ్స్ అన్నీ తగ్గించే ప్రమాదం ఉంది కాబట్టి, ఖచ్చితంగా చర్యలు తీసుకుని ఇప్పించాలని కోరుతున్నాను. ఎన్.ఆర్.డి.(నాన్ రికరింగ్ డిపాజిట్స్) అన్నీ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ నుంచి కలెక్టు చేస్తున్నారు. ఇప్పటికే అప్పులు తీరిపోయిన తరువాత ఈ డిపాజిట్లు కలెక్టు చేస్తున్నాము కాబట్టి ఇప్పటికైనా ఆ డిపాజిట్లు ఆపివేయండి.

రైతాంగానికి 5, 10 రూపాయలు కలిసి వస్తాయి. కాబట్టి ఆ విధంగా చేయాలని కోరు తున్నాను. ఇప్పటిదాకా 16 రూపాయలు ఉన్న పర్చేజ్ టాక్స్‌లో రు.10/- రైతాంగానికి ఇచ్చేవారు. రు. 22/- ఉన్నపుడు రు. 16/- ఇచ్చేవారు. మీరు ఈ రోజున రు.90/- పెంచిన సందర్భంలో ప్రభుత్వం ఖచ్చితంగా రైతాంగానికి వాటాగా రు.35/- ఇవ్వాలని మేము కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. గోపాలకృష్ణా రెడ్డి(శ్రీకాళహస్తి):- అధ్యక్షా, షుగర్ మినిస్టర్‌గారు ఆర్థిక పరిస్థితులలో దీనిని తీసుకురావలసిన పరిస్థితిని చెప్పక తప్పదు. దీంట్లో కొన్ని ప్రాక్టికాలిటీస్ చూడవలసిన పరిస్థితి ఉంది. ముఖ్యంగా కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు, ప్రైవేటు మేనేజ్డ్ షుగర్ ఇండస్ట్రీస్ దీనిని ఎబ్జార్బ్ చేయకుండా రైతుల నెత్తిన వేసే పరిస్థితి ఉంది. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ గవర్నమెంటు ఓన్డ్‌గా ఉన్నవి, రైతులమీద వేసే విధానం లేకుండా వారు ఎబ్జార్బ్ చేసుకోలేని పరిస్థితులలో ఇవి నాన్ ఫంక్షనింగ్ అయ్యే ప్రమాదం ఉంది. 3, 4 లక్షల టన్నులు ఆడే ఫ్యాక్టరీ ఈ రు.90/- సెస్ వల్ల సుమారు రు. 3 కోట్లకు పైగా ఎబ్జార్బ్ చేసుకోవలసి ఉంటుంది. గత సంవత్సరం రు. 50 లక్షలు కట్టవలసి ఉంటే, ఈ సంవత్సరం రు. 3 కోట్లకు పైగా కట్టవలసిన పరిస్థితి ఉంది. వారు రైతులమీద వెయ్యలేక, ఆర్థికంగా వారి పరిస్థితి మూలిగే నక్కమీద తాటికాయ అన్నట్లుగా ఉన్నది. వాటిని పరిగణనలోకి తీసుకుని, వాటిని పూర్తిగా నడవలేని స్థితి కల్పించకుండా వాటికి ఆర్థిక సహాయం ఇచ్చి, వెసులుబాటు కలిగించి, లాభాలను తీసుకొచ్చే కార్యక్రమాన్ని గురించి ఆలోచించాలని మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తూ, రైతులమీద భారం పడకుండా, ఫ్యాక్టరీల లాభాలనుంచే ఇచ్చేటట్లుగా చర్యలు తీసుకోవాలని మీద్వారా వారిని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎ. బాబూరావు (ఉయ్యూరు):- అధ్యక్షా, ఈ రోజు ఈ బిల్లులో ప్రతిపాదించిన పర్చేజ్ టాక్స్ పెంపుదల నేను సమంజసంగా ఉందని భావిస్తున్నాను. ముఖ్యంగా మనం ఒకటి గమనించాలి. 1961లో రు.30/-గా పర్చేజ్ టాక్స్ నిర్ణయించగా, అప్పుడు చెఱకు ధర రు.60/- సుమారుగా ఉండేది. ఈ రోజు చెఱకు ధర రు.600/-గా ఉంది. మనం పర్సంటేజి చూసినపుడు ఈ పెంపుదల ఎక్కువ కాదు. అయితే, చాలామంది సభ్యులు చెప్పినట్లుగా షుగర్‌కేన్ రైతుకు ఏవిధంగానూ ఎఫెక్టు కాదు అని నేను భావిస్తున్నాను. ఎందుకంటే, షుగర్‌కేన్ ప్రైస్ నిర్ణయం చేసే పరిస్థితిలో, సెంట్రల్ గవర్నమెంట్ నిర్ణయించిన ధర, స్టేట్ గవర్నమెంట్ ఇచ్చిన అడ్వైజరీ ధర, ప్లస్ రికవరీ ధర కలిపి షుగర్‌కేన్ ధర నిర్ణయం అవుతుంది. కాని ఈ పర్చేజ్ టాక్స్ దానికి ఎఫెక్టు కాదు. షుగర్ కేన్ ప్రొడక్షన్ ధర పెరిగితే, దానికి సెంట్రల్ గవర్నమెంట్ వారు లెవీధర నిర్ణయించడంలో ఈ ఫ్యాక్టర్‌ను తీసుకున్నప్పుడు లెవీ ధర పెరుగుతుంది. లెవీ ధర అంటే, సుమారు 40శాతం ప్రొడక్షన్ అయిన షుగర్ లెవీ కాబట్టి, ఈ ఇష్యూలో ప్రైస్ బాగా పెరిగితే కిలోకు ఒక రూపాయకు మించి పెరగడానికి వీలులేదు. పేద ప్రజలకు మనం ఇచ్చే కిలో, రెండు కిలోలకు, ఒక్క పైసాగాని, రెండు పైసలు కాని, నెలకు పెరిగేటటువంటి పరిస్థితులున్నాయి.

రైతు డైరెక్టుగా ఎఫెక్టు కాదు. కాని ఇన్‌డైరెక్టుగా షుగర్ ధర పెరిగినపుడు ఫ్రీ మార్కెట్ సేల్ ధరకు, లెవీ ధరకు ఉన్న వ్యత్యాసాలను లాభంగా తీసుకుని ఈ భార్గవ ఫార్ములా ప్రకారం రైతులకు వచ్చే లాభం తగ్గుతుంది. రైతులకు వచ్చే భాగం తగ్గడానికి అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే, రైతులకు ఇచ్చే రు. 10/-పర్చేజ్ టాక్స్ 5.20 సా. పెంచితే, వారికి ఆ రకంగా కాంపెన్‌సేట్ అవడానికి అవకాశం ఉంటుంది. ఈ భార్గవ ఫార్ములాలో కూడా బైప్రొడక్షన్స్‌ని లెక్కలోకి తీసుకోలేదు. మొలాసిస్ కానివ్వండి వేరేవి కానివ్వండి వాటిని తీసుకోలేదు. మొలాసిస్ విషయానికి వస్తే దాదాపు 4 శాతం దిగుబడి తగ్గుతుంది. అది డీ కంట్రోల్ చేసినప్పుడు సుమారు 4 శాతం అంటే ఒక లక్ష టన్నులు ప్రొడక్షన్ చేసే ఫ్యాక్టరీకి 4,000 టన్నుల మొలాసిస్ ప్రొడ్యూస్ అవుతోంది. అప్పుడు రు.140/- ఉన్న ధర ఈనాడు రు. 2,000/-లకు పైగా అవుతుంది. ఈ ధర వ్యత్యాసం చూస్తూ ఉంటే ఒక్కో ఫ్యాక్టరీ దాదాపు లక్ష టన్నులు ప్రొడ్యూస్ చేస్తూ ఉంటే ఫ్యాక్టరీకి దాదాపు 70 నుండి 80 లక్షల రూపాయలు లాభం వస్తుంది. మొలాసిస్ ధరలు పరిగణనలోకి తీసుకొని షుగర్‌కేన్ పండించే రైతులకు ఈ ధర నిర్ణయించడంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని దానికి కావలసిన సహాయం చేయవలసినదిగా కోరుతున్నాను. అలాగే కేంద్ర ప్రభుత్వంవారిని ఈ భార్గవ ఫార్ములా ప్రకారం ఎప్పటికప్పుడు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం లెక్కలు తేల్చి రైతులకు రావలసిన భాగం ఇప్పిస్తే రైతులకు న్యాయం జరుగుతుంది. కాబట్టి రైతులకు రావలసినది రైతులకు ఇప్పించాలని కోరుతూ ఈ బిల్లును సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది రైతులకు సంబంధించిన బిల్లు. చెరకు పండించేవారికి పన్నులు వేస్తున్నారంటే దీనియొక్క ప్రభావం ఎంత ఉంటుందో ఊహించాలి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్రంలో అధికారంలోకి రాగానే ఎరువులమీద సబ్సిడీ తీసేస్తే, తెలుగుదేశం వారు రైతుల గురించి పోరాడారు. అంటే రైతులకు అన్యాయం జరుగుతూంటే వారు ఇలా చేశారనేది మనవిచేస్తున్నాను. నిన్న కాక మొన్న సర్‌ఛార్జీని 10 శాతం నుండి 20 శాతానికి పెంచారు. ఏదో రు. 30 నుండి రు. 60 కి పెంచుతారేమో అని అనుకున్నాను కానీ మూడింతలు అంటే రు. 100/-కి పెంచారు. అసలు ఇంత పెంచవలసిన అవసరం ఎందుకు వచ్చిందని అడుగుతున్నాను. ఇప్పటికే ధరలు మండిపోతున్నాయి. మన కమర్షియల్ టాక్స్ మినిస్టర్ అశోక గజపతిరాజుగారు రెవిన్యూ వస్తుందని నవ్వుతున్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకానికి రు. 3000 కోట్ల రూపాయలు సబ్సిడీని పూర్తి చేసుకోవాలనే ఉద్దేశ్యంలో ప్రతి దానిమీద ధరలు పెంచుతున్నారు. ఇలా చేస్తే ఎలా? అసలు ఇలా పెంచవలసిన అవసరం లేదు. ఈనాడు మన రాష్ట్రంలో పండించిన చెరకును రైతులు కర్నాటకకు ఎందుకు పంపిస్తున్నారు? ఇలా పంపుతూపోతే ఇక్కడి కోఆపరేటివ్ మిల్స్‌కిగానీ, ప్రైవేట్ మిల్స్‌కిగాని ఏమీ వచ్చే పరిస్థితి ఉండదు. మనవన్నీ పక్క రాష్ట్రాలకు పోయే ప్రమాదం ఉంది అంటే మహారాష్ట్రకో, కర్నాటకకో పోయి ఈ చెరకును ఆడించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల రెవెన్యూ

తగ్గిపోతుంది. కానీ వీరు రెవెన్యూ ఎక్కువ రావాలని ఆశిస్తున్నారు. కానీ ఇలా ఇతర రాష్ట్రాలకు వెళితే రెవిన్యూ తగ్గుతుంది. ఇప్పటికి మన రైతులు గిట్టుబాటు ధర విషయంలో చాలా ఆందోళన చెందుతున్నారు. నిన్న కాక మొన్న కరీంనగర్ జిల్లానుండి మా నాయకుడు దీనికి సంబంధించి తమకు పంపించడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితిలో రైతులను ఆదుకోవాలంటే ఈ బిల్లును ఉపసంహరించుకోవడం చాలా మంచిదని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు వల్ల ఇంతకు ముందు రు. 30 టాక్స్ వసూలుచేసేది ఇప్పుడు రు. 100/- వరకూ పెంచడం జరిగింది. ఈ రు. 30 టాక్స్ వేసేటప్పుడు అందులోంచి రు. 16/- రైతులకు ఇచ్చేవారు. మిగతా రు.14/- లు ఫ్యాక్టరీ యాజమాన్యం వారు పెట్టుకొని అక్కడుండే రోడ్లు, ప్రాజెక్ట్లు మొదలయిన అభివృద్ధి కార్యక్రమాలకోసం వాడుకునేవారు. మొన్ననే ఓ.యన్.జి.సి. బ్లో అవుట్ వల్ల అక్కడ బ్రిడ్జస్ పాడయిపోయాయి. తరువాత లోడెడ్ వాహనాలవల్ల అక్కడి రోడ్లన్నీ పాడైపోయాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 2 నెలలు అవుతోంది. ఇప్పటికే దాదాపు రు. 180 కోట్లు ప్రజలపైన టాక్స్ వేయడం జరిగింది. పెట్రోల్‌పైన, డీజిల్‌పైన, నిత్యావసర వస్తువులపైన, కిరోసిన్‌పైన ఇలా వేయడం జరిగింది. పేద ప్రజల వద్దకు వెళితే వారంతా కిలో రెండు రూపాయల బియ్యం దొరుకు తున్నాయి కాని అన్ని రేట్లు పెరిగిపోతున్నాయి, మేము ఈ బియ్యం బుక్కి ఉత్త మంచినీళ్లు తాగాలా అని తెలంగాణా భాషలో అంటున్నారు. ఇప్పుడు ఇటువంటి పరిస్థితి ఏర్పడింది. మంచినీరు కూడా లేదు. రైతులకు, కార్మికులకు, పేద ప్రజలకు న్యాయం చేసేవారు కాబట్టి ఎంతో మెజారిటీతో గెలిచారు. పదవిలోకి రాగానే ఇలా టాక్స్‌లు వేస్తూ ఉంటే ఎలా? ముఖ్యంగా చెరకు పండించేవారికి ఎంతో ఇబ్బంది అవుతోంది. ఈ టాక్స్‌ల వల్ల అంటే రైతులమీద టాక్స్ వేసిందే, ఇండస్ట్రీస్‌మీద టాక్స్‌వేసిందే, అంతా కూడా పరోక్షంగా ప్రజలమీదే పడుతుంది. కాబట్టి మంత్రిగారికి మనవి చేసేదేమంటే, రు.100/-కి టాక్స్ పెంచుతున్నారు. దేనికోసం ఖర్చుపెడతారు. వంద రూపాయలకి టాక్స్ పెంచవద్దన్నా పెంచుతున్నారు. మా పార్టీ తరఫున సలహా ఏమంటే ఈ బిల్లుని విత్‌డ్రా చేసుకుంటే మంచిది. ఉన్నది ఉన్నట్లుగా పెడితే బాగుంటుంది. కానీ తమకు బలం ఉందని ఎవరు చెప్పినా వినే పరిస్థితిలో లేరు. దయచేసి ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోమనండి. కావాలంటే రైతుల ఆధ్వర్యంలో మాట్లాడి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని తమద్వారా మనవిచేస్తున్నాను. అసలీ వంద రూపాయల టాక్స్‌ని ఏ విధమయిన డెవలప్‌మెంట్ యాక్టివిటీకోసం వాడుకుంటారు. లేకపోతే దీనిని కూడా రెండురూపాయల కిలో బియ్యం పథకానికి వాడుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఒక వైపున రాష్ట్రంలో పంటలులేని పరిస్థితిలో పండించిన పంటకు గిట్టుబాటు ధర లేనటువంటి పరిస్థితిలో చెరకు రైతులపై ఒక్కసారి

దాదాపు మూడింతలు పన్నుని విధించడం చాలా దురదృష్టకరమయిన విషయం. ఇన్ని సంవత్సరాలు అనేక రకాలుగా అటు కేంద్రప్రభుత్వంనుండి, ఇటు రాష్ట్రప్రభుత్వం నుండి రైతాంగంమీద అనేక రకాలయిన పన్నులు విధించడం వల్ల రైతాంగం ఆత్మహత్యలకు కారకులైన కాంగ్రెస్‌వారు మొసలికన్నీరు కార్చడం దురదృష్టకరమయిన విషయం. ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాలి. ఇది గోరుచుట్టుపై రోకలి పోటులాంటి పరిస్థితి అని అభిప్రాయపడుతున్నాను. కావున పై పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లుని ఉప సంహరించుకోవడము లేదా అన్ని పార్టీలవారితో కూడిన కమిటీతో చర్చించడం మంచిదనేది మా సూచన.

మిస్టర్ స్పీకర్:- రిప్లయి బైది మినిస్టర్.

శ్రీ ఎన్. ప్రసన్నకుమార్ రెడ్డి:- అధ్యక్షా, మా నాయకుడు ముఖ్యమంత్రి రామారావుగారికి రైతులపట్ల ఎంతో అభిమానం ఉంది. రైతుల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ యొక్క ధ్యేయం అని మనవిచేస్తున్నాను. ఈ కొనుగోలు పన్ను నుండి అంటే పెంపకందార్లకు మెట్రిక్ టన్ను ఒక్కింటికి ఇప్పటివరకూ రు. 10/- ఇస్తున్నారు. ముఖ్యమంత్రిగారు అదనంగా రైతులకు ఇంకో పది రూపాయలు అంటే మొత్తం రు. 20/- ఇవ్వాలని ఈనాడే నిర్ణయం తీసుకోవడం జరిగింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులంతా బల్లలు చరిచారు.)

5.30 సా. అధ్యక్షా, కోదండరెడ్డిగారు మాట్లాడుతూ శ్రీనివాసులు రెడ్డిగారు బ్రతికి ఉంటే ఈ విధంగా జరిగేది కాదు అన్నారు. శ్రీ శ్రీనివాసులు రెడ్డిగారు మరణించిన తరువాత కాంగ్రెస్ నాయకులకు ఇంత అభిమానము వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈనాడు గౌరవ సభ్యులందరూ రైతులకు అన్యాయం జరుగుతోందని అంటున్నారు. కానీ, ఇందులో రైతులకు అన్యాయం జరగదు. దీనితో రైతులకు సంబంధం లేదు. విఠల్‌రెడ్డిగారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనిది మన రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నారని అన్నారు. ఈనాడు మద్రాసులో 15.15 శాతం టాక్స్ వేసి యిన్‌సెంటివ్ అన్నారు. అదే విధంగా మద్రాసులో రైతులకు ఇవ్వడం లేదు. మన రాష్ట్రములో ఇప్పటి వరకు 10 రూపాయలు ఇస్తున్నారు. మనం ఇంకో పది రూపాయలు పెంచడం జరిగింది. ఇకపోతే ప్రొడక్షన్ లోయస్ట్‌లో ఉందని శ్రీ కోదండరెడ్డిగారు మాట్లాడడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రొడక్షన్‌లో 6వ స్థానములో ఉంది. ఇది కేవలం షుగర్‌కేన్ పర్చేజ్ టాక్స్ కానీ, రైతుల పైన కాదు. రైతులకు ఎటువంటి అన్యాయం జరగదు. శ్రీ రామారావుగారి నాయకత్వంలో ఎక్కడైనా రైతులకు అన్యాయం జరుగుతుంది అంటే ఒప్పుకొనే ప్రసక్తే లేదు. మా తెలుగుదేశం ప్రభుత్వం రైతుల సంక్షేమం, బడుగువర్గాల సంక్షేమంకోసం ఉందని మనవిచేస్తున్నాను. ఎట్టి పరిస్థితులలో రైతులకు అన్యాయం జరగదు. దీనిని గౌరవసభ్యులు అంతా ఆమోదించాల్సిన అవసరం ఉందని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు):– అధ్యక్షా, రాష్ట్రంలో 18 షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. దానిపైన 20 రూపాయల నుంచి 90 రూపాయలు వరకు పెంచడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. 100 రూపాయల వరకు పెంచడానికి బిల్లులో సవరించబోతున్నారు. ఈ విధంగా 90 రూపాయలు పెంచడం ద్వారా కో–ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు దివాళా తీసే పద్ధతి ఉంది. ఎంత డబ్బు వాళ్ల నుంచి ప్రభుత్వానికి వస్తుంది. కాస్త వివరాలు చెప్పాలని గౌరవమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ప్రసన్నకుమార్ రెడ్డి:– అధ్యక్షా, ఈ పర్చేజ్ టాక్స్ వల్ల కో–ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలకు నష్టము జరగదు. ఈ సీజన్‌లో తొమ్మిది చక్కెర ఫ్యాక్టరీలలో సుమారు 22 1/2 లక్షల టన్నులు క్రషింగ్ జరపగలవు. చోడవరం 3 లక్షల టన్నులు, భీమసింగ్ 3 లక్షల టన్నులు, ఏటికొప్పాక 2 లక్షల టన్నులు, తుని రెండు లక్షల టన్నులు, భీమడోలు రెండు లక్షల టన్నులు, నెల్లూరు 3 లక్షల టన్నులు, చిత్తూరు మూడున్నర లక్షల టన్నులు, రేణిగుంట మూడు లక్షల టన్నులు, నిజామాబాదు రెండు లక్షల టన్నులు. ఈ కెపాసిటీతో మొత్తం 18 కో–ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. వీటిలో పాలకొల్లు, గురజాల క్రష్ చేయడం లేదు. అన్నీ కలిపి సుమారు మొత్తం 30 లక్షలు క్రషింగ్ జరుగుతోంది. అటువంటిది ఏదైనా ఫ్యాక్టరీలకు నష్టము జరుగుతుంది అనుకొంటే డెవలప్‌మెంట్ ఫండు నుంచి 10 రూపాయిలో 7 రూపాయిలో కేటాయించబడుతుంది. 1994–95 సీజన్‌కి గాను సుమారు 5 కోట్ల 40 లక్షల రూపాయలు ఈ ఫండ్స్‌కి జమగా వస్తుంది. కుంటుపడుతున్న ఫ్యాక్టరీలకు అప్పు ఇవ్వడమనేది సభ్యులకు తెలిసినదే.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):– అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వ మంత్రులకు, ప్రభుత్వానికి రైతులపైన ఉన్న అభిమానానికి అభినందిస్తున్నాను. రైతులపై చిత్తశుద్ధి ఉంటే మీరు అన్ని పార్టీలవారితో సంప్రదించి ఈ విషయంపై సరైన నిర్ణయానికి వస్తే బాగుంటుంది. అప్పటివరకు ఈ బిల్లు పెండింగ్‌లో పెట్టాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారి తండ్రిగారైన శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి గారంటే కాంగ్రెస్‌వారికి నిజంగానే గౌరవం ఉండేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ప్రసన్నకుమార్ రెడ్డి:– రైతులపై ఎటువంటి పరిస్థితులలోనూ భారం పడదని మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు ఇచ్చిన సలహాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వంతో సంప్రదించి పరిశీలిస్తాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– రైతుల సంక్షేమం గురించి చెపుతున్నారు. హర్రిబర్రిగా ఈ బిల్లుని పాస్‌చేయవలసిన పని లేదు. బయట అయితే అఖిల పక్షపార్టీల సమావేశం పెట్టండి. లేకపోతే దీనిని సెలక్ట్ కమిటీకి పంపించండి. మహారాష్ట్ర, కర్నాటక, వెళదాము. అక్కడి పరిస్థితులు చూద్దాము. ఎంతసేపూ మద్రాసు విషయం చెపుతారేమిటి? నెల్లూరులో ఉంటాము కదా అని మద్రాసు విషయమే మాట్లాడతానంటే ఎట్లా?

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– ఇంతకుముందు నేను క్లియర్‌గా అడిగాను. ఇంతకు ముందుకన్న 500 రూపాయలు 8.55కు పెంచారు. ఇంతకు ముందు ట్రాన్స్‌పోర్ట్ సబ్సిడీ మిగతా 4 సబ్సిడీలకు ఇన్‌సెన్‌టివ్స్ ఇచ్చారు. అది తప్పకుండా ఇచ్చే విధంగా, వాటిని పెంచకుండా తగ్గించే ప్రమాదం ఉంది అని ఇప్పటికే ప్రచారం ఉంది. అవి ఇప్పించడానికి ప్రత్యేక బాధ్యతను మంత్రిగారు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:– ఈ బిల్లు విషయంలో ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకాభిప్రాయంతో ఉన్నాయి. దీని విషయంలో ఒకసారి ఆలోచన చేసి చూడండి. తమరు సెలక్టు కమిటీకి పంపించాల్సిన అవసరం లేదన్నారు. రైతులను, పారిశ్రామిక వేత్తను మంత్రులను పిలిచి ఒక సమావేశం ఏర్పాటు చేసి అవసరమైతే పక్క రాష్ట్రాలలో ఏ విధంగా అవలంభిస్తున్నారో చూసి ఒక నిర్ణయం తీసుకొంటే బాగుంటుంది. అప్పటివరకు ఈ బిల్లుని పెండింగ్‌లో పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ప్రసన్నకుమార్ రెడ్డి:– అధ్యక్షా, రైతులకు ఎటువంటి సంబంధం లేదు. రైతులకు ఎటువంటి భారము పడదు. ఇది పంచదార పైనే కాని, కేన్ పైన కాదు. రైతులకు సంబంధం లేదు. ఫ్యాక్టరీలు భరించుకొంటాయి. గౌరవసభ్యులు ఆందోళన చెందవలసిన పనిలేదు. ఇంకా ఏమైనా అంశాలు ఉంటే చెప్పండి.

శ్రీ వి. జనార్ధనరెడ్డి:– మంత్రిగారి దగ్గర నుంచి మేము అడిగిన ప్రశ్నలలో ఒక్కదానికీ సమాధానం రాలేదు. 30 రూపాయలు టాక్సు వేస్తున్నారు. ఆ టాక్స్‌లో 16 రూపాయలు రైతులకు ఇవ్వడం జరుగుతోంది. 14 రూపాయలు డెవలప్‌మెంట్ క్రింద, ఫ్యాక్టరీవారు రోడ్లకి, బ్రిడ్జిల గురించి ఇవ్వడం జరుగుతోంది. ఆ విధంగా 30 రూపాయలు డివైడ్ చేస్తున్నారు. మీరు 100 రూపాయలు పెంచి 90 రూపాయలు ఇస్తున్నాము. 10 రూపాయలు కన్సెషన్ అంటే ఎట్లా? 30 రూపాయల నుంచి 20 రూపాయలు చేయండి. మీరు న్యాయం చేసినవారు ఔతారు. ఈ 90 రూపాయలు మరి ఏ అకౌంటు
5.40 సా. లోకి వెళుతుంది. అది డెవలప్‌మెంటు కొరకు ఇవ్వడం లేదు. కనుక దానిని నేను ప్రొటెస్టు చేస్తూ కూర్చుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:– నో క్లారిఫికేషన్స్.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:– అసలు మేము నిర్మాణాత్మకమైన సూచనలు చేశాం. ఇప్పుడు 90 రూపాయలు రైతులకు యిస్తున్నాం అన్నారు. రాయితీలు ఏమీ యివ్వడం లేదని వారంటున్నారు. గౌరవనీయులైన వెంకటేశ్వరరావుగారు చెప్పారు. ఇదివరకు ప్రివిలేజ్ 30 రూపాయలు వుండేది. ఎన్.టి.ఆర్. ప్రభుత్వంలో 16 రూపాయలు రైతులకు 14 రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకు యిచ్చారు. ఇప్పుడు 100 రూపాయలు, 90 రూపాయలు ఇస్తున్నాం అంటున్నారు. రైతులకు ఏమీ లేకుండా, ఆ ప్రాంతంలో

అభివృద్ధి పనులన చేపట్టకుండా, మీరు రెవెన్యూ వచ్చే విషయమే మీరు చూస్తున్నారు. మీరు దొడ్డిదారిన మీ ప్రభుత్వానికి ఆదాయం కోసం చూస్తున్నారు. కాబట్టి మంత్రిగారు మాకు సరైన సమాధానం చెప్పాలి. అన్ని పార్టీల వారూ పరిశీలన చేసి చెప్పారు. వారంతా నిరశిస్తున్నారు. వారు ఏమీ సమాధానం చెప్పడం లేదు. నిరశన తెలుపుతూ నేను కూర్చుంటున్నాను.

శ్రీ డి. నాగేందర్: కోఆపరేటివ్ సొసైటీలకు యిది బాగుందేమో కానీ రైతులను చాలా యిబ్బందుల పాలు చేస్తోంది. కనుక ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. కనుక దీనిని విరమించుకోండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- మీరు ఈ బిల్లును మొండి వైఖరితో, పట్టుదలతో చేయాలను కోవడం శోచనీయం. మీ పట్టుదల విక్రమార్కుని పట్టుదలలా ఉంది. అయినా మంత్రి వర్యులు రైతులకు నష్టం జరిగినా సరే, ఏదో తమకు రెవెన్యూ వస్తుందనే రీతిలో వున్నారు. మీ వ్యతిరేక విధానానికి మేము నిరశన తెలుపుతున్నాం. సెలక్టు కమిటీకి పంపమంటున్నారు. విరమించుకోండి అంటే పట్టించుకోవడం లేదు. ఈ బిల్లు లోపాయకారీగా మీకు రెవిన్యూనిస్తోంది కనుక పెట్టాలంటున్నారు. 3 వేల కోట్ల సబ్సిడీ ఖర్చు పెట్టడానికి దీనివల్ల మీకు అవకాశం దొరికింది. చక్కెర ధర పెరగకుండా చేయలేరు. దీనివల్ల వినియోగదారులకు ఏమీ లాభం లేదు. ప్రతిపక్షాలన్నీ దీనిని వ్యతిరేకిస్తున్నాయి. కనుక దీనిని మీరు విరమించుకోండి. అధ్యక్షా, మీరు నో క్లారిఫికేషన్స్ ఫర్‌దర్‌గా అంటున్నారు.

(అంతరాయం).

శ్రీ పి. పురుషోత్తమరావు:- రైతులకు నష్టం కలిగించే ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను.

Mr. Speaker:- Now, the question is:

"That the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) (Amendment) Bill, 1995 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES**

"That clauses 2 and 3, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

Clauses 2 and 3, clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

Sri N. Prasanna Kumar Reddy:- I beg to move:

"That the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) (Amendment) Bill, 1995 be passed."

Mr. Speaker:- Motion mvoed. Now, the question is:

"That the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) (Amendment) Bill, 1995 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## పంచాయతీరాజ్ శాఖామాత్యుల ప్రకటన

Sri K. Ramachandra Rao, Minister (PR & RD):- Sir, Yesterday during the debate on the Panchayat Raj Act, 1994 (Amendment) Bill, 1995 I made an observation regarding, application of reservations for Elective Officers in Panchayat Raj Bodies under the new act. I stated in that connection that we will apply reservation by rotation taking into account the reservations made in the elections in 1987. Since then the matter has been carefully examined. I would like to clarify as follows:

1. The reservations for the Elective Offices in Panchayat raj Institutions were made in 1987 according to the Mandal Praja Parishad, zilla Praja Parishad and Zilla Abhivrudhi sameeksha Mandali Act,1987.

2. The reservations for these offices now will be in accordance with the provisions of the Constitution 73rd Amendment and the A.P.P.R. Act, 1994 along with the amendments to it as approved by the House yesterday that would come into force immediately after the Governor's Assent.

3. The percentage of reservations has changed considerably on account of constitutional and statutory provisions now.

4. Also new Elective Offices (viz) territorial constituencies for the Mandal Parishads and Zilla Parishads have been provided now.

In view of all these facts and particularly in view of the Act made in consonance with the Constitution, we will have to examine whether the rotation should start afresh or whether the reservations made earlier should be taken into consideration.

Appropriate decision would be taken at an early date.

Sri Gade Venkat Reddy:- Speaker Sir,

Mr. Speaker:- No clarification after the statement is made. No clarification.

Sri Gade Venkat Reddy:- I am not asking on the Statement. The point for consideration is this: Yesterday, the Hon'ble Minister promised to give all the copies of the directions or guidelines meant for demarcation of the electoral constituencies or relevant information which is stated on the floor of the House. We requested copies of them and they agreed to give. They have not given. But this is a policy statement that was made regarding the reservation to Backward Classes.

Sri K. Ramachandra Rao:- Those copies will be given now.

## ప్రకటనలు:

### 1. అర్జీల సమితి ఏర్పాటు గురించి.

Mr. Speaker:- I am to announce to the House that I have nominated the following Members to be on the Committee on Petitions:

1) Sri Mohd. farook, Dy. Speaker .. Chairman
2) Sri P. Chalapathi Rao .. Member
3) Sri C. Ramachandra Reddy .. Member
4) Sri P. Srinivas Reddy .. Member
5) Sri Y.S. Vivekananda Reddy .. Member
6) Sri Ch. Mallaiah .. Member
7) Sri J. Venkaiah .. Member

I am also to announce to the House that I have appointed Sri Mohd. Farook, Deputy Speaker will be the Chairman of the Committee.

### 2. విశేషాధికారాల సమితి ఏర్పాటు గురించి.

I am also to announce to the House that I have appointed the following Members to be on the Committee on Privileges:

1) Sri A.V. Suryanarayana Raju .. Chairman
2) Sri Abdul Rehman Shaik .. Member
3) Sri D. Achutaramaiah .. Member
4) Sri A. Rajendra Prasad .. Member
5) Sri D. Dayakara Reddy .. Member
6) Sri Dayakara Rao .. Member
7) Sri R. Gandhi .. Member
8) Sri B.C. Govindappa .. Member
9) Sri T. Ramesh Reddy .. Member
10) Sri V.V.S.S. Chowdary .. Member
11) Sri J.C. Diwakara Reddy .. Member
12) Sri K. Subba Raju .. Member
13) Sri Pathuru Ramaiah .. Member
14) Sri P. Ramaswamy .. Member
15) Sri R. Damodar Reddy .. Member

I am also to announce to the House that I have appointed Sri A.V. Suryanarayana Raju as the Chairman of the Committee.

**లఘువర్చ:**

**జంటనగరాలకు కృష్ణానదినుండి త్రాగునీరు సరఫరా చేయుటప్పై**

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ జంటనగరాలలోనూ చుట్టుప్రక్కల ఉన్న
5.50 సా. రంగారెడ్డి జిల్లాలోను మంచినీటి సమస్య చాలా రోజుల నుండి ఎంతో ఇబ్బందికరంగా ఉన్న సంగతి మన అందరికి తెలుసు. మొట్టమొదటగా ఈ హైదరాబాదు సిటీ అన్నది ఒక్క తెలంగాణా ప్రాంతంవారికే కాకుండా మొత్తం రాష్ట్ర ప్రజలకు సంబంధం ఉంది. దేశ ప్రజలకు సంబంధం ఉంది. హైదరాబాదు సిటీ డెవలప్‌మెంటు విషయంలో వేరే ఉద్దేశ్యాలు పెట్టుకోకుండా పెద్ద భావనతో అభివృద్ధి పరచుకొనేందుకు ముందుకు రావాలి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలనే నేను మనవిచేస్తున్నాను. హైదరాబాదు సిటీ 1591లో ఏర్పడడం జరిగింది. 1591లో ఏర్పడిన తరువాత మరి 1891లో హైదరాబాదు సిటీకి రక్షిత మంచినీటి సౌకర్యం ఏర్పాటుచేయడం జరిగింది. మొట్టమొదట ఉస్మాన్‌సాగర్ చెరువు ఉంది. అక్కడ నుంచి 2 లక్షల 20 వేల మందికి 0.12 ఎం.జి.టి. నీరు తీసుకొనేవారు. కొన్ని రోజుల తరువాత ఆ నీరు మంచిది కాదని తెలుసుకొని మానివేసి, 1898లో మీరాలం ట్యాంకు నుంచి 3 లక్షల మంది జనాభా వుండగా 0.24 ఎం.జి.టి. ప్రతిరోజు తీసుకోవడం జరుగుతుండేది. దానితో సరిపోక ప్రజలకు బాగా ఇబ్బంది వస్తుంది అనే ఉద్దేశ్యంతో – ఆ రోజుల్లో హైదరాబాదు స్టేట్ ఉండేది. అప్పుడు ఉన్న గవర్నమెంటు 1923లో ఉస్మానసాగర్ చెరువును కట్టి ఇవ్వడం జరిగింది. అయితే ఆ రోజుల్లో 4 లక్షల జనాభా ఉంటే 6 మిలియన్ల గ్యాలన్ల నీరు 24 గంటలు నీరు వచ్చేది. మరి 1927లో హిమాయత్‌సాగర్ చెరువు కట్టడం జరిగింది. 4 లక్షల 80 వేల మందికి 8 ఎం.జి.టి. ల నీరు ఇవ్వడం జరుగుతుండేది 1956 వరకు, ఆంధ్రప్రదేశ్ ఏర్పడేవరకు ఉస్మాన్‌సాగర్ హిమాయత్‌సాగర్‌ల నుండి వచ్చే నీరు జంటనగరాల ప్రజలకు సరిపోయేది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి హైదరాబాదు సిటీ రాజధాని అయ్యాక ప్రజలు ఇక్కడికి రావడం అయినది. నిజంగానే మంచినీటికి ఇబ్బంది కరమైనా కూడా 24 గంటలు నీరు వచ్చేది. జనాభా రోజురోజుకి పెరుగుతున్న కొద్దీ ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లలోని నీరు సరిపోక ఆ రోజుల్లో ఉన్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మంజీరా ఫస్ట్ ఫేజ్‌కు శంకుస్థాపనచేయడం, 1965లో మంజీరా ఫస్టు ఫేజ్ రావడం జరిగింది. అప్పుడు 12 లక్షల 50 వేల మందికి 60 మిలియన్ల గ్యాలన్ల నీరు సరిపోతూ ఉండేది. అదేవిధంగా 1981లో మంజీరా సెకండు ఫేజ్ రావడం జరిగింది. 26 లక్షల 80 వేల మంది జనాభా అయితే 90 మిలియన్ల గ్యాలన్ల నీరు సరఫరా అయ్యేది. మరి రానురాను 1991లో సుమారు 44 లక్షల మంది జనాభా ఉంటే 120 మిలియన్ల గ్యాలన్ల నీరు అవసరం ఉంటే 110 మిలియన్ల గ్యాలన్ల నీరు సరఫరా చేయడం జరిగేది. ఈ రోజు 1994లో సుమారు 46 లక్షల మంది జనాభా వున్నారు. 150 మిలియన్ల గ్యాలన్ల నీరు ప్రతి రోజు అవసరం ఉంటే ఇప్పుడు 63 మిలియన్ల గ్యాలన్ల నీరు సరఫరా చేయడం జరుగుతోంది. మరి 5 సంవత్సరాలలో 62 లక్షల మంది జనాభా తయారు అవుతారు. అప్పటికి 240 మిలియన్ల గ్యాలన్ల నీరు అవసరం అవుతుందనే ఉద్దేశంతో కృష్ణా జలాలను తీసుకువచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. 185 నుండి నీటి సమస్య

తీవ్రమైన కొద్ది 2 రోజులకు ఒకసారి రాత్రిపూట సమయంలో ఎప్పుడో నీరు వదలడం జరిగింది. హైదరాబాదు సిటీలో మున్సిపల్ ఏరియాలో మంచినీరు గురించి మహిళలకు ఎంతో ఇబ్బందికరంగా ఉండేది. వారికి ఏ సమయంలో నీరు వస్తుందో తెలియదు. కానీ, వారు బిందెలు కుళాయిల దగ్గర పెట్టుకొని తెలంగాణాలో నల్లాలు అంటారు. కుళాయిల వద్ద బిందెలు పెట్టివేసి కుళాయిలు తెరచి ఉంచి నిద్రపోయేవారు. నీటివచ్చినప్పుడు వస్తే వాళ్ళు అప్పుడు లేచి నీరు పట్టుకొనేవారు. ఒక ప్రాంతానికి 2 గంటలప్పుడు నీరు వస్తే ఒక ప్రాంతానికి 3 గంటలప్పుడు నీరు వచ్చేది. ఈ విధంగా మంచినీటికి ఎంతో ఇబ్బంది కలిగేది. ఆ సమయంలో మేము ప్రతిపక్షంలో ఉండి ఖాళీ కుండలతో ఊరేగింపులు, ధర్నాలు, నిరాహార దీక్షలు వేయడం జరిగింది. ఆ రోజుల్లో కూడా నిద్రపోలేదు, నిద్ర పోనీయలేదు మిమ్ముల్లను. అయితే మేము చేసిన ఆందోళన చూస్తే జంటనగరాల ప్రజలు, ఏక కంఠంతో ఇక్కడ ఉన్న నాయకులు, అన్ని పార్టీల వారు కూడా భేదాభిప్రాయాలు లేకుండా కృష్ణానదీ జలాలు కావాలని కోరడం జరిగింది. ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి, అప్పుడు కూడా ముఖ్యమంత్రిగా ఉన్నారు. వారు కృష్ణా జలాలు కావాలా లేక గోదావరి జలాలు కావాలా అని ఒక ప్రశ్న రూపకంగా వేసి మీరే తేల్చుకోండి అని చెప్పడం జరిగింది. మాకు కృష్ణాజలాలు కావాలని అడిగినప్పుడు వారు ఒప్పుకోలేదు. దానిమీద వారు జి.ఓ.ఎం.ఎస్.నెం. 371 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, తేది 22.7.86 ద్వారా ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీని వేయడం జరిగింది. దానికి అప్పటి ఇరిగేషన్ సెక్రటరీ, ఎక్స్-అఫీషియో సెక్రటరీ జె. రాజారావుగారు ఛైర్మన్‌గా ఉన్నారు. వారు కాక ఏడుగురు సభ్యులు ఉన్నారు. రిటైర్డు చీఫ్ ఇంజనీర్సు, రిటైర్డు సూపరింటెండెంటు ఇంజనీర్సు, రిటైర్డు ఇంజనీర్సు- వారితో ఒక కమిటీని వేసి రిపోర్టు ఇవ్వమని చెప్పడం జరిగింది. వారు బాగా ఎగ్జామిన్ చేసిన తరువాత, సర్వే చేసిన తరువాత 8 మందిలో ఆరుగురు కృష్ణానదీ జలాలే కావాలని చెప్పడం జరిగింది. ఇద్దరుమాత్రం గోదావరి జలాలు కావాలని చెప్పడం జరిగింది. దానిమీద ముఖ్యమంత్రి ఇక్కడ ఎనౌన్సు చేస్తూ నేను ప్రజలతో మాట్లాడిన తరువాత నిర్ణయిస్తాను అన్నారు. ఆ రోజుల్లో ఒట్టిగా డిలే ట్యాక్టిక్‌తో ఇంతవరకు డిలే చేసారని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. 1987లో వారు ప్రజలతో మాట్లాడతానని చెప్పి జూబ్లీ హాలుకు కొంత మందిని పిలిపించి మాట్లాడి, ఏ ప్రజలు అయితే వచ్చినారో ఆ ప్రజలందరు రిప్రజెంటేషన్ ఇచ్చి కృష్ణానదీ జలాలు కావాలన్నప్పుడు మళ్ళీ దానికి కూడా నమ్మకం లేకుండా అసెంబ్లీలో ఉన్న ఫ్లోరు లీడర్సుతో మాట్లాడి నేను నిర్ణయిస్తాను అని అన్ని పార్టీలవారితో ఇక్కడ ఫ్లోరు లీడర్సుతో మాట్లాడారు. అందరూ కూడా కృష్ణానదీ జలాలు తీసుకురావాలని చెప్పడం జరిగింది. అది ఒప్పుకోవడం జరిగింది. 1987లో ఎక్స్‌పర్టు కమిటీ రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. రోజురోజుకు మంచినీటి సమస్య బాగా పెరిగిపోతూ ఉంది. ప్రజలకొరకు మేము చేసే ధర్నాలు కానీ, అన్ని పార్టీలు వాళ్ళు కలసి అడగడం ఇవి అన్నీచేసిన తరువాత చిట్టచివరికి కృష్ణాజలాలు తిరిగి తెస్తామని ఒప్పుకోవడం జరిగింది. అంత పెద్ద నది నాగార్జునసాగర్ నుండి నీరు తేవాలని 6.00 సా.
చెప్పి వట్టిగా ఒప్పుకున్నంత మాత్రాన సరిపోదు. దానికి సెంట్రల్ గవర్నమెంట్ అర్బన్ డెవలప్‌మెంట్ వారి అప్రూవల్ కావాలి. ప్లానింగ్ కమిషన్ అప్రూవల్ కావాలి. టెక్నికల్

అప్రూవల్ కావాలి. ఇవన్నీ తీసుకున్న తరువాత, శంకుస్థాపన చేస్తే బాగుంటుంది కానీ, అప్పటి ముఖ్యమంత్రిగారికి తెలుసునో తెలియదో కానీ వారు ఎటువంటి అప్రూవల్ లేకుండా చేశారు. సెంట్రల్ గవర్నమెంట్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్, ఎన్విరాన్‌మెంటల్ వారి అప్రూవల్ కూడా కావాలి. అటువంటిది లేకుండా, అప్పుడు మునిసిపల్ మినిస్టరుగా మోహన్‌రెడ్డిగారు వుండిరి. వారి ఫోటో ఇందులో ఏమీ లేదు. అప్పుడున్న మేజర్ ఇరిగేషన్ మినిస్టరుగా క్రిష్ణమూర్తిగారి, తుమ్మల నాగేశ్వరరావుగారి ఫోటోలనే వేసి బ్రోచర్ తయారు చేసి, పేరుకు మాత్రం అక్కంపల్లి వద్ద శంకుస్థాపన చేయడం జరిగింది. ఆ రోజులలో కృష్ణానదీ జలాల గురించి, జంటనగరాల గురించి ప్రత్యేకంగా మీరు ఎంత డబ్బు ఖర్చు చేశారనేది మాకు తెలియజేయండని మేము అడిగాము. అన్ని పార్టీల నోపదులతో నేను మనవిచేసేది ఒకటి. అక్కడకు ఎక్కడనుండి వచ్చినా, ఏ ప్రాంతము నుండి వచ్చినా హైదరాబాదులో నివసించే వారికి మంచినీరుచాలా అవసరం. ఇది రాజకీయ సమస్యగా తీసుకోకుండా, ప్రజల సమస్యగా భావించాలని నేను వారితో మనవిచేస్తున్నాను. అయితే వారు 19-11-1988లో శంకుస్థాపన చేశారు. కానీ ఎటువంటి సర్వే చేయలేదు. లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద నల్గొండ ప్రజలకు 30 టి.ఎం.సి. నీరు కావలెననే ఉద్దేశముతో అది అక్కడ ఇరిగేషన్‌కు వాడుకోవాలని చెప్పడం జరిగింది. అక్కంపల్లి రిజర్వాయర్‌కాక అనంతా రిజర్వాయర్ పనులు చేయడం కానీ – నేను చెప్పేది ఏమిటంటే, నల్గొండ ప్రజలు కృష్ణానది జలాలను వ్యవసాయానికి వాడుకొనే విషయంలో మేము ఏవిధంగాను అడ్డురామని, వారికి సహాయము చేయాలనే మేము కోరుకుంటామని ఇప్పుడు కూడా నేను తెలియ జేస్తున్నాను. అయితే ఇరిగేషన్‌కని చెప్పి, త్రాగడానికి నీరు లేకుండా చేస్తే ఇబ్బందులకు గురవుతామని మనవిచేస్తున్నాను. అటువంటిది వారక్కడ ఎందుకు శంకుస్థాపన చేస్తున్నారో తెలియదు. కానీ లిఫ్ట్‌గా అక్కడ నుండి 30 టి.ఎం.సి.ల వాటరు లిఫ్ట్ చేయాలంటే సుమారుగా 200 మెగావాట్స్ పవర్ అవసరముంది. అంత పవర్ ఎక్కడ నుండి తీసుకొని వస్తారో వారికే తెలుసు. నేను చెప్పలేను. హైడ్రాలిక్ జనరేషన్ అక్కడ ఉంటారి. శ్రీశైలం నుండి పవర్‌ను తీసుకొన్నచో నీటిమట్టము తగ్గినప్పుడు, పవర్ జనరేషన్ తగ్గుతూ వుంటుంది. ఎప్పుడయితే లిఫ్ట్ ఇరిగేషన్ అక్కడ తేసుకుంటారో వ్యవసాయానికి 364-365 రోజులు నీరు అవసరం వుంటుంది. కానీ అక్కడ సీజన బట్టి అవసరముండేది. మంచినీరు సంవత్సరం పొడవునా ప్రజలకు అవసరముంటుంది. నీరు ఎప్పుడూ అవసర ముంటుంది కనుక, ఎప్పటికీ పర్మనెంటుగా నీరు వచ్చేదానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రములో ఇరిగేషన్ నుండి పర్మిషన్ అవసరముంటుంది. తరువాత, ఎకనామిక్ ఎఫైయిర్ మినిస్ట్రీ సెంట్రల్ గవర్నమెంటు నుండి ప్రపంచ బ్యాంకు లోను గురించి పర్మిషన్ తీసుకోవలసి ఉంటుంది. వారు ఇక్కడిచ్చిన నోటులో ఒక మాట కూడా 5 సంవత్సరాలలో మేము ఏమి చేశామనేది చెప్పలేదు. ఇప్పుడిప్పుడే మొదటి దశ ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహాయంతో చేపట్టడం జరుగుతున్నది. ఈ విషయంలో చర్చలు తుది దశలో వున్నాయని మంత్రిగారు చెప్పారు. ఎక్స్‌పర్ట కమిటీవారు 16.5 టి.ఎం.సి. వాటరు సిటీకి ఫేజ్డ్ మ్యానర్‌లో అంటే ఫస్టు, సెకండ్ థర్డ్ ఫేజ్‌లలో తేవాలని అన్నారు. వారు ఏదయితే డబ్బులు కేటాయించారో 10,20, 25 లక్షలు ఇది ఇంజనీర్లు జీతాలకే

కేటాయించారు. తరువాత 1989లో వారు ఎలెక్షన్స్‌లో ప్రభుత్వములోకి రాలేదు. ఓడిపోయారు. జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత మరల వారు ఎక్స్‌పర్ట్ కమిటీగా వాటర్ అండ్ పవర్ కన్సల్టెన్సీ సర్వీస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారిని నార్త్ ఇండియా ఇంజనీర్స్‌తో కమిటీని వేశారు. ఇది వారి రిపోర్ట్. వారు అందరు ఎం.ఎల్.ఏ.లను, ప్రజలను, ఎక్స్‌పర్ట్స్‌ను పిలిచారు. తరువాత వారు కూడా డిస్కస్ చేయడం జరిగింది. వారు కృష్ణానదీ జలాలను ఫస్టు ఫేజులో తీసుకొని వస్తే మంచిదని చెప్పడం జరిగింది. 5.5 టి.ఎం.సి. వాటర్. 1990 మార్చిలో కమిటీని ఎపాయింట్ చేస్తే, వారు 1991 మేలో రిపోర్టు ఇచ్చారు. వారు రిపోర్టు ఇచ్చిన తరువాత మా ప్రభుత్వము రాగానే ఒక ప్రాజెక్టు రిపోర్టును తయారుచేసి పంపాము. హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ సప్లయి అండ్ సివరేజ్ బోర్డువారు 1991లో దీనికి రిపోర్టు తయారుచేసి, దీనికి 1,300 కోట్ల రూపాయలు ఎస్టిమేట్ వేసి, దీన్ని వాటర్ అండ్ సివరేజ్ బోర్డులో కలపడం జరిగింది. మునిసిపల్ మినిస్టర్‌గారువున్నారు. వారు కావాలంటే మేము చేసిన కార్యక్రమం రిపోర్టును వారికి పంపుతాను. వారు చూసి నాకు తిరిగి వాపసు పంపినా పంపకపోయినా పర్వాలేదు. మేము అధికారంలో వున్నప్పుడు లేనప్పుడు కూడా ఒకేవిధంగా జంటనగరాలకు కృష్ణాజలాలు త్రాగేటందుకు తెప్పించాలని ఇతర ఎం.ఎల్.ఏ.లతో కలిసికట్టుగా పోయి మేము దేనికయినా సిద్ధంగా వున్నామని గట్టిగా చెప్పడం కూడా జరిగింది. ఆ రోజుల్లో ముఖ్యమంత్రులు మేము రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నామని కూడా మా ముఖ్యమంత్రికి చెప్పడం జరిగింది. ఇది హైదరాబాదు వాటర్ సప్లయి అండ్ సివరేజ్ బోర్డు దృష్టికి తెచ్చాము. రు. 1300 కోట్లకు ప్రాజెక్టు రిపోర్టును తయారు చేసి సెంట్రల్ గవర్నమెంటుకు పంపాము. డా.జె.సి. మహంతిగారు 1991లో ఎం.డి.గా వుండిరి. వారేమన్నారంటే 1991లో మేమేమీ పని చేయలేదని అన్నారు. అన్ని పనుల్కై, అన్ని అప్రూవల్ అయిన తరువాతనే శంకుస్థాపన చేయడం మంచిదన్న ఉద్దేశముతో మేము చేయడం జరిగింది. కాని వట్టి పేరుకు శంకుస్థాపన చేసి ఎవరి మెడలోనో పుస్తే కట్టేసి, మేము ప్రక్కకు పోతే బాగుండదనే ఉద్దేశముతో మేము చేయడం లేదు. మేము టెక్నికల్ క్లియరెన్స్ లేకుండా ఏదీ శంకుస్థాపన చేయలేదు. నాది పొరపాటుంటే మంత్రిగారిని చెప్పమనండి. 30 టి.ఎం.సి. నీటికి, దీనికి క్లియరెన్స్ వుందో లేదో వారికి తెలుసు. ఇప్పుడున్న ఎం.డి.గారే అప్పుడు ఎం.డి.గా వుండిరి. ప్రపంచ బ్యాంక్ వారికి లెటరు వ్రాయడం జరిగింది. మేము నాగార్జునసాగర్ నుండి నీరు తీసుకుంటున్నాము అని ఎన్.ఇ.సి. అడిగి వుంటిమి. I request you to see the terms of reference for appointing consultants to prepare a detailed project feasibility report as per the guidelines of World Bank. After this project is identified by the World Bank and the Engineers... అని వ్రాసి పంపించడం జరిగింది. వరల్డ్‌బ్యాంక్ ఇంజనీర్స్‌ను పంపించండి. ఈ ప్రాజెక్టును స్టడీచేయండి. వరల్డ్ బ్యాంక్‌లోనే వచ్చేందుకు ఏమేమి సలహాలు ఇస్తారో ఇవ్వండి అని 1991లో పంపాము. దానికి కావలసిన కరస్పాండెన్స్ కావాలంటే మీ దగ్గరకు పంపుతాను. మీరు చూడండి. నేను మొన్న కూడా ఇచ్చాను. 6-10 సా.

ఒక గౌరవ సభ్యుడు:- ఏమైంది అది?

(శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి అధ్యక్ష స్థానములో వున్నారు.)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, 1991లో ఆ రిపోర్టు పోయింది. అయిన తరువాత మనప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్‌కు లెటర్ వ్రాయడం జరిగింది. అంతకు ముందు సెంట్రల్ గవర్నమెంట్ పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్, ఎన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వారు 1991లో కొన్ని అభ్యంతరాలు లేవదీయడం జరిగింది. వాటన్నింటికీ అప్పటి మన సెక్రటరీ టి.ఆర్. ప్రసాద్‌గారు జవాబులిస్తూపోవడం జరిగింది. మేము ఎన్నోసార్లు ప్రైం మినిస్టరుగారినీ, సెంట్రల్ మినిస్టర్స్‌నూ కలవడం జరిగింది. దానికి సంబంధించిన లెటర్స్ నా దగ్గర ఉన్నాయి. మేము ప్రైం మినిస్టర్‌ను కలిసినప్పటి కాగితాలు ఉన్నాయి. అప్పటి ముఖ్యమంత్రిగారికి ప్రధానమంత్రిగారికి వ్రాసిన కాపీలు మొదలైనవి నా దగ్గర ఉన్నాయి. అవి మీకు పంపిస్తున్నాను. మీరు చూసి తిరిగి ఇవ్వండి. తరువాత వాటి కాపీ ఇస్తాను.

(ఈ సందర్భంలో శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిగారు లెటర్స్, తదితర వివరాలకు సంబంధించిన పత్రాలను ఛైర్మన్‌గారికి పంపించారు.)

మేము ఆనాడు ప్రధానమంత్రిగారికి గానీ, ముఖ్యమంత్రిగారికి గానీ వ్రాసిన లెటర్స్ కాపీలు ఉన్నాయి. ఇది అత్యంత ప్రధానమైన విషయం అన్న ఉద్దేశంతో మేము వారికి లెటర్స్ వ్రాయడం జరిగింది. సభలో ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుండేది. కాని వారు లేరు. దీనిని బట్టి చూస్తే జంటనగరాల పట్ల వారికి ఎంత చిత్తశుద్ధి ఉందో, ఈ సమస్యకు పరిష్కరించే విషయంలో వారికి ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతోంది. నేను వేరే చెప్ప నక్కరలేదు. ఇదంతా అయిన తరువాత ప్లానింగ్ కమిషన్‌వారు స్టేట్ గవర్నమెంట్‌కు అప్రూవల్ ఇవ్వడం జరిగింది. ఫ్యాక్స్‌ద్వారా రిపోర్టు పంపించడం జరిగింది. సెంట్రల్ గవర్నమెంట్ హౌసింగ్, అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ వాటర్ సప్లయి డివిజన్‌వారు. In view of the above clarification and assurance given by the State Government, the Planning Commission has no objection to this project being posed for the World Bank Assistance అని ప్లానింగ్ కమిషన్‌వారు కూడా ఒప్పుకోవడం జరిగింది. ఇది 27 సెప్టెంబర్ 1993లో మాకు రావడం జరిగింది. తరువాత ఈ టెక్నికల్ అప్రూవల్ అన్నది - the proposal ahs been cleared from all angles by the CPHEEO at an estimated ccst of Rs. 640 crores. The matter is reference to the Planning Commission అని రావడం జరిగింది. ఆ కాపీని కూడా మీకు పంపుతున్నాను.

(లెటర్ కాపీని ఛైర్మన్‌గారికి పంపించడం జరిగింది.)

అధ్యక్షా, ప్లానింగ్ కమిషన్ అప్రూవ్ చేసింది 27 సెప్టెంబర్ 1993న వచ్చింది. టెక్నికల్ అప్రూవల్, అర్బన్ డెవలప్‌మెంట్ వారు క్లియరెన్స్ ఇచ్చింది ఫ్యాక్స్‌ద్వారా వచ్చింది. అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీమతి ఇందూసేన్ అనే ఆవిడ రిపోర్టు పంపింది.

ఆమె 15·10·93న పంపిన దానిలో మీ స్కీమ్‌కు అసిస్టెన్స్ ఇవ్వమని వరల్డ్ బ్యాంక్‌కు రెకమండ్ చేశామని తెలిపారు· ఆమె రిపోర్ట్సులో – This Project has been cleared from the technical angle by the CPHEEO and by the Planning Commission vide their letter dt. 27.7.1993. Since the State Government attaches high priority to this project, I shall be grateful if it is posed to the World Bank for necessary assistance under intimation to all the persons. వారు లేవనెత్తిన అభ్యంతాలన్నింటికీ సంతృప్తికరమైన సమాధానాలు ఇచ్చాకే వారు ఈ చర్య తీసుకోవడం జరిగింది····

శ్రీ యం·బి· చౌహాన్:– అధ్యక్షా, లెటర్స్ చదవడం కాదు, ఏమైనా ఉంటే చెప్ప మనండి···

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– చెపుతున్నా కదా? మేము చేసిన కార్యక్రమాలేవో చెప్పుతున్నాం·

ఛైర్మన్:– లెటర్స్ చదవనవసరం లేదు···

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మేము ఏ కార్యక్రమాలు చేయలేదు అంటున్నారు· మేము చేసిన కార్యక్రమాలేమిటో చెపుతున్నాం· మేము దీనికి బడ్జెట్‌లో 1992–93లో 10 కోట్లు, 1993–94లో 15 కోట్లు, 1994–95లో 20 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది·

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు·)

వరల్డ్ బ్యాంక్‌వారితో మాట్లాడి ఈ కార్యక్రమాన్ని చేయాలన్న ఉద్దేశంతో ల్యాండ్ ఎక్విజిషన్ కూడా చేయడం జరిగిందని మీద్వారా మనవిచేస్తున్నాను· ల్యాండ్ ఎక్విజిషన్ కొరకు సుమారు 5,54,72,000 రూపాయలు ఖర్చుచేసి 741 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగింది· ఇంకా 350 ఎకరాలను సేకరించవలసి ఉంది· నేను ఆనాడు మినిస్టరుగా వున్నప్పుడు అప్పటి ప్రభుత్వ సెక్రటరీగారు నాకు పంపిన నోట్ కాపీలను మీకు పంపిస్తాను····

శ్రీ జక్కా వెంకయ్య:– అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్, వారు మంత్రిగా వున్నప్పుడు జరిగిన కరస్పాండెన్స్‌ను ఇట్లా అసెంబ్లీలో చదవవచ్చా? మీరు క్లారిఫికేషన్ ఇవ్వాలి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అసెంబ్లీలో మాట్లాడకపోతే ఇంకెక్కడ మాట్లాడతాం? మేము ఏమీ చేయలేదని మీరు అంటుంటే మేము చేసింది చెప్పాలి కదా?···

శ్రీ జక్కా వెంకయ్య:– మంత్రిగా వుండి ప్రభుత్వ రహస్యాలను కాపాడతామని ప్రమాణం చేసి ఇప్పుడు ఈ విధంగా చెప్పవచ్చా?····

శ్రీ డి· నాగేందర్:– కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేసిందని అడిగితే దానికి సమాధానం చెపుతున్నాం··

ఒక గౌరవసభ్యుడు:– గతంలో కాగితాలమీద తప్పిస్తే ఇంప్లిమెంటేషన్ ఏమీ లేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మా ప్రభుత్వం సర్వే చేయించాక 1993 వరకు కావలసిన అప్రూవల్స్ తీసుకొని శంకుస్థాపన చేయడం జరిగింది. 640 కోట్లకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి వరల్డ్ బ్యాంక్ లోన్‌కు అప్లయి చేయడం జరిగింది. వరల్డ్‌బ్యాంక్ లోన్ ఇవ్వకపోయినా స్టేట్ గవర్నమెంట్ ఈ స్కీమును తీసుకోవాలన్న ఉద్దేశ్యంతో సుంకేశుల వద్ద డెట్ స్టోరేజ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఫిల్టర్ పాయింట్ ఏర్పాటుచేసే ఉద్దేశంతో కోదండాపురం దగ్గర 371 ఎకరాల స్థలాన్ని సేకరించడం ప్రారంభమైంది. మూడు స్థలాలలో పంప్ హౌజ్ కట్టాలని నిర్ణయించడం జరిగింది. ఇక్కడ హైదరాబాదులో బి.ఎన్.రెడ్డినగర్ ఎదురుగా సాహెబ్‌నగర్ దగ్గర కూడా ఒక రిజర్వాయర్‌ను నిర్మించాలని ఒక స్కీమ్‌ను తయారుచేసి పనులను కూడా ప్రారంభించడం జరిగింది. ఆ పనులు ప్రారంభమై కొనసాగే దశలో వరల్డ్ బ్యాంక్‌వారు ఇక్కడకు వచ్చి కూర్చొని లోన్‌కొరకు క్లియరెన్స్ ఇచ్చే దశలో మేము అక్కంపల్లి దగ్గర శంకుస్థాపన చేశామని ఇక్కడ మళ్లీ డిస్కషన్స్ మొదలవుతున్నాయంటే దాని ఉద్దేశం ఏమిటి? నేను మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. అసలు గత 5 సంవత్సరాలలో స్థల సేకరణ జరిగిందా లేదా? సెంట్రల్ గవర్నమెంట్ అప్రూవల్ వచ్చిందా లేదా? టెక్నికల్ అప్రూవల్‌గానీ, ప్లానింగ్ కమిషన్ అప్రూవల్‌గానీ వచ్చిందా? లేదా? వరల్డ్ బ్యాంక్‌కు పంపించడం జరిగిందా లేదా? అవన్నీ వదలివేసి ఈవేళ మళ్లీ మొదటికి ఎందుకు వచ్చారని అడుగుతున్నాను. వరల్డ్ బ్యాంక్‌వారు ఈ నాలుగైదు సంవత్సరాలలో ఎన్నిసార్లు రాలేదు. వారు రావడం ఇదే మొదటిసారా?
6.20 సా. అసలు ఇదంతా ఏమిటని అడుగుతున్నాను. అధ్యక్షా, రికార్డులు మా దగ్గర వున్నాయనే విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రజలు ఎంతో బాధపడుతున్నారు. మంచినీరు దొరకక సోదరీమణులు దూరప్రాంతాలనుండి నీరు తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రపంచబ్యాంక్ వారు యిరిగేషన్‌కు, డ్రింకింగ్ వాటర్‌కు ముడిపెట్టవద్దని, రెంటూ మిక్స్ చేయవద్దని అన్నారు. ఇప్పుడు సింగూరు ప్రాజెక్టు వుంది. ఇది డ్రింకింగ్ వాటర్ మరియు యిరిగేషన్‌తో లింక్ వున్న ప్రాజెక్టు. నిజామాబాదులో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నప్పుడు, – సంతోష్‌రెడ్డి మొదలైన వారు అప్పుడు వున్నారు – తమకు నీరు వదలాలని వారు పోరాటం జరిపి నీరు విడిపించుకున్నారు, పంటలకోసం, త్రాగునీరు కూడా అక్కడకు పంపించడం జరిగింది. ఇరిగేషన్‌కు, డ్రింకింగ్ వాటర్‌కు ముడిపెట్టవద్దని మీద్వారా గౌరవసభ్యులకు, మంత్రిగారికి మనవిచేస్తున్నాను. నల్గొండకు లిఫ్ట్ యిరిగేషన్ ద్వారా యిచ్చే నీరు యివ్వండి. జంటనగరాలకు సెపరేట్ స్కీము పెట్టండి. సెపరేట్ స్కీమ్ వుంది. జరిగే పనులను జరగనీయండి. ప్రభుత్వానికి నా మనవి ఏమంటే, దీన్ని ప్రిస్టేజ్ యిష్యూగా తీసుకోవద్దు. జరిగే కార్యక్రమాలు, పనులు కొనసాగనీయండి. దీన్ని అనవసరంగా ప్రిస్టేజ్ యిష్యూగా చేసి ప్రజల నోళ్లలో దుమ్ము కొట్టకండి. వస్తూ వున్న కృష్ణమ్మ తల్లిని ఆపకండి. జంటనగరాల ప్రజలకు చాలా అవసరం. అత్యవసరం అయింది మంచినీరు. సోదరీమణులు దూరప్రాంతాలనుండి నీరు తెచ్చుకుంటూ, ఎంతో బాధపడుతున్నారు. ఇంకా నాలుగు రోజులు ఆగితే మంచినీరు దొరికే పరిస్థితి లేదు. ప్రజలు హైదరాబాదును వదలిపోతున్నారు. పార్టీలు వస్తూ, పోతూ ఉంటాయి. జరిగే పనులు

జరగనీయండి. ఆపకండి. 5 సంవత్సరాల కాలంలో మేము ఏ పన్నులూ వసూలు చేయు లేదంటున్నారు. చేసిన దానిలో తప్పు వుందని చెప్పండి, ఒక్క నిముషం కూడా అసెంబ్లీలో వుండకుండా రాజీనామా చేసి వెళ్ళిపోతాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు.)

ఇది అతి ప్రాముఖ్యతగల ప్రజల సమస్య. మేము ప్రతిపక్షంలో వుండి ఎంత పోరాటం జరిపామో, ఇంటర్నల్‌గా, మంత్రిపదవితో వుండి కూడా అంతే పోరాటం జరిపాము. ముఖ్యమంత్రిగారిని అనేకసార్లు అడగడం జరిగింది. స్థల సేకరణ విషయంలో నల్గొండ ప్రజలు ఎంతో ఆందోళన జరిపి, స్థల సేకరణ చేయకూడదు అంటే, నరసింహారెడ్డిగారు మునిసిపల్ శాఖామంత్రిగా వుండగా నేను, జనార్ధనరెడ్డిగారు మంత్రిగారితో మీటింగ్ పెట్టుకొని, వారితో మాట్లాడి "ల్యాండ్ ఓనర్స్ కోర్టుకు వెళ్ళకూడదు కావాలంటే ఎంప్లాయ్‌మెంట్ యిస్తాము" అని కూడా చెప్పడం జరిగింది. మంత్రిగారితో కూడా అదే విషయం చెప్పించడం జరిగింది. స్థలం కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు యిస్తామని సంబంధిత సెక్రటరీగారు కూడా చెప్పడం జరిగింది. మీద్వారా మంత్రిగారికి ఒక మనవి – ముఖ్యమంత్రిగారు సభలో లేరు. చాలా ముఖ్యమైన ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయి. సాహెబ్‌నగర్‌లో పనులు జరుగుతున్నాయి. కోదండపురం, సుంకేశుల దగ్గర కూడా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పుడు ఆపివేయడం బాగాలేదు. పార్టీ మారగానే మరలా కథ మొదలుపెట్టడం బాగాలేదు. ఈ కార్యక్రమాలను కానివ్వండి. జంటనగరాల ప్రజలపైన పగ పెట్టుకోవద్దు. పగ వుంటే నా మీద తీర్చుకోండి. ప్రజల మీద పగ పెట్టుకోవద్దు. వీటిని రాజకీయం చేయవద్దు. ఇది ప్రజల మంచినీటి సమస్యకు సంబంధించిన విషయం. మరలా ముఖ్యమంత్రిగారిని ఈ స్కీమ్ తీసుకురావలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, వారు పగ తీర్చుకోండని అంటున్నారు. పగ తీర్చుకుంటే కేసు పెట్టను అని వ్రాసి యిస్తారేమో కనుక్కోండి, లేనట్లయితే యిబ్బంది వస్తుంది.

శ్రీ పి. అశోకగజపతిరాజు:– అధ్యక్షా, మా గవర్నమెంట్ వున్నది ఎవరిపైన అయినా పగతీర్చుకోవడానికి కాదు. ప్రజల సమస్యలను సార్టౌట్ చేయడానికి ఈ ప్రభుత్వం వున్నది. దయచేసి సభ్యులు సమయం పాటిస్తే బాగుంటుంది. ఒక్కొక్కరు అరగంట, ముప్పావుగంట మాట్లాడితే మిగతా సభ్యులు మాట్లాడడానికి సమయం సరిపోదు. తద్వారా గందరగోళానికి పరిస్థితులు దారి తీయవచ్చు. అందరూ కోఆపరేట్ చేసి టైమ్ లోపల మాట్లాడి, విలువైన సలహాలు ఏమయినా వుంటే యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఈ రోజు మూడు గంటల ప్రాంతంలో యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అయిన శ్రీ సుధీర్‌కుమార్, ఎక్స్ ఎం.ఎల్.ఏ.ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. కాంగ్రెస్ ఎక్స్ ఎం.ఎల్.ఏ. మీద పగ తీర్చుకునే కార్యక్రమం మొదలయింది అనే ఉద్దేశంతో చెప్పాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, కాంగ్రెస్‌వారు చాలా క్రైమ్స్‌లో వున్నారు. Law will take its own course. Congress men are not above law.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వారికి 'లా' యిప్పుడే గుర్తు వచ్చిందేమో?

Sri P. Ashok Gajapathi Raju:- I would like to tell every Member cutting across the Party Lines, including my Telugu Desam Party Members, that they are not above the Law.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది ప్రజల సమస్య. మీరు ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే జంటనగరాల ఎం.ఎల్.ఏ.లను పిలవండి. అందరితో చర్చించండి. స్కీమ్ మార్చదలచుకుంటే ఎందుకు మార్చేదీ తెలియజేయండి. మీ పార్టీ, మా పార్టీ, ఎం.ఐ.ఎం. మజ్లీస్ బచావో, తహ్రీక్, బిజెపి పార్టీవారు వున్నారు. అందరితో డిస్కస్ చేసిన తరువాత చేయండి. హార్రిబర్రిగా కార్యక్రమం చేయడం, అక్కంపల్లి నుండి నీరు తెస్తాము అని చెప్పడం సరిగాదు. మరొకసారి అశోక్ గజపతిరాజు గారికి మనవిచేస్తున్నాను. కృష్ణాజలాలు హైదరాబాదుకు రావడానికి వారు కూడా ప్రయత్నం చేయాలి. చేస్తే బాగుంటుందని మనవిచేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- I request the Members not to pull my name. I am not individually against any good scheme. We are not like Congress men. We don't do the way in which they have done. With regard to the scheme, it was announced by the Hon. Chief Minister in 1988-89 itself. If anybody has come in the way, it is they .....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, వారిని పర్సనల్‌గా ఏమీ అనడం లేదు. నేను మనవిచేసేది ఏమంటే స్కీమ్స్ ఛేంజ్ చేస్తే...

Sri P. Ashok Gajapathi Raju:- I am on my legls. Is this the Parliamentary practice?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను నిలబడినప్పుడు వారు లేస్తే పార్లమెంటరీ ప్రాక్టీస్ ఎలా అవుతుంది?

Sri P. Ashok Gajapathi Raju:- As Minister for Legislative Affairs. I have a right to request all the Members to abide by time.

Sri P. Janardhan Reddy:- He may be a Minister. I am also a Member here.

Sri P. Ashok Gajapathi Raju:- You were also a Minister once upon a time. I know your democratic practice. I am also fully aware of your filibustering tactics. This is unbecoming of a Party. I appeal to the major Opposition Group in the House kindly to abide by democratic process. Let us make the legislative discussion more meaningful and less repetitive. Let it not be anticipatory in nature. Let it be used to make some useful syggestionss.

శ్రీ ఎం. రంగారెడ్డి:- అధ్యక్షా, కృష్ణాజలాల మీద.... 6.40 సా.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నన్ను పూర్తి చెయ్యనివ్వండి. ఒక్కనిమిషం టైం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- కూర్చోండి.

శ్రీ ఎం. రంగారెడ్డి:- వారు చెప్పారు. కావాలంటే నేను చెప్పిన తరువాత చెప్ప మనండి. మాకు కూడా అవకాశం ఇవ్వండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఒక్క నిమిషం, నన్ను కంప్లీట్ చెయ్యనివ్వండి.

(ఇంటరప్షన్స్)

ప్రతిపక్షంలో ఎట్లా ప్రవర్తించాలో నాకు తెలుసు. వారు ఇక్కడున్నప్పుడు రోశయ్యగారు ఎన్నిసార్లు చెప్పారు? స్కీంని మళ్లీ ఛేంజ్ చేస్తే కేంద్రప్రభుత్వానికి మళ్లీ పంపాలి. టెక్నికల్ రిపోర్టు తిరిగి పొందాలి. వరల్డ్ బ్యాంక్, ప్లానింగ్ కమిషన్‌కు పంపాలి. నాలుగైదు సంవత్సరాలు పడుతుంది. డిలే అవుతుంది. వెంటనే తీసుకోవాలి.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, as far as the Government is concerned the Government is at it. It is the responsibility of the Government to see that the people's problems are solved and the Government is at it. Another thing is, I request that an adequate comparison is to be paid. All those Members who are here in this House, when the previous Government was in power, know that during the last day of the last session how many items are kept for discussion on the Agenda and how then the House has abrruptly

adjourned and how the Government used to run a way from the House. The Telugu Desam Government is not going to run away from discussion. I am requesting all the Members through you to please limit themselves to the time allotted and please help the Government by offering constructive suggestions. Let them also help the Government in avoiding confrontation as far as the people's problems are concerned. This is exactly what we are trying to do.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేమేమీ పరిగెత్తలేదు. 5 సంవత్సరాల టైం ఉంది మీకు. మొదటి రోజులలో మేమూ ఇంతకంటే మంచిగానే నడిపాము. ఒక్క టాక్స్ కూడా వెయ్యలేదు.

శ్రీ ఎం. రంగారెడ్డి:- అధ్యక్షా, కృష్ణాజలాల మీద ఎంతో ప్రేమతో పెద్దలు జనార్ధనరెడ్డిగారు చెప్పారు. ఆ విషయంపై నేను ఏకీభవిస్తున్నాను. 1988లో ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న అన్నగారు రామారావుగారి నాయకత్వంలో కృష్ణా జలాలను తరలించాలనుకున్న సందర్భంగా చాలా అడ్డంకులు వచ్చిన విషయం మనకు తెలుసు. 1989వ సంవత్సరం తరువాత కాంగ్రెస్ ప్రభుత్వంలో జనార్ధనరెడ్డిగారు మంత్రిగా ఉన్నారు. హైదరాబాదుకు చెందిన వారు. ఆనాడు ఉండి కూడా కృష్ణా జలాలమీద ప్రేమ లేకుండా, ఈనాటి వరకూ 5 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏమీ పట్టించుకోకుండా, తిరిగి ఇప్పుడు దాని గురించి మాట్లాడడం అంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తున్నదని మనవిచేస్తున్నాను. వారికి తెలిసి ఉండాలి. కుండల ప్రదర్శన చేసిన ఘనత జనార్ధన రెడ్డిగారికే దక్కింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సబ్జెక్ట్ చెప్పండి. .

శ్రీ ఎం. రంగారెడ్డి:- సబ్జెక్టే చెబుతున్నాను. 1989 తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. 5 సంవత్సరాలలో ఏ మాత్రం కూడా మంచినీరు గురించి – కృష్ణా జలాల గురించి పట్టించుకోకుండా కేవలం ఎన్నికల సమయంలో 1993-94లో శంఖు స్థాపన చేశారు. బి.ఎన్.రెడ్డి నగర్‌లో పనులు జరుగుతున్నాయన్నారు. ఎక్కడా లేదు. 1988లోనే ఆనాటి ముఖ్యమంత్రి రామారావుగారి నాయకత్వంలో మంచినీరు కోసం శంఖుస్థాపన చేసి, త్రాగేనీటి కోసం, ఇరిగేషన్‌కు కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. తిరిగి కృష్ణాజలాలను తరలిస్తున్న ఘనత వారికే దక్కుతుంది. ప్రత్యేకంగా హైదరాబాదుకు నీరు రావడంకోసం అన్ని విధాలా కృషిచేస్తాము. కాంగ్రెస్‌వారు ఏదో చెబుతున్నారు. చెప్పే అధికారాన్ని వారు కోల్పోయారు. మేము మంచి నీరు తెప్పించి చెబుతామని మనవిచేస్తున్నాను. చిత్తశుద్ధి వారికుంటే రాజకీయాలు చెయ్యకుండా సహకరించాలి. హైదరాబాదు నగరం మంచినీటికి ఇబ్బంది పడుతోంది. కనీసం మంచినీరు కూడా ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం 5 సంవత్సరాలు అధికారంలో ఉంది. ఎక్కడకు పోయినా మంచినీరు లేదు.

ఏ కాలనీకి వెళ్లినా, ఏ బస్తీకి వెళ్లినా నీటికి కటకటే. మంచి ఉద్దేశంతో మేము నగరానికి నీరు తెస్తామంటే అడ్డుపడడం సమంజసం కాదు. కేంద్రం నిధులు వస్తాయనీ, ప్రధానమంత్రిగారి వద్దకు జనార్ధనరెడ్డిగారు వెళ్లారని అన్నారు. ఆయన అంతకు ముందు కుండల ప్రదర్శన చేశారు. 5 సంవత్సరాలు అధికారంలో ఉండి ఎందుకు పట్టించు కోలేదు. అప్పుడు మంచినీరు గుర్తు లేదా? అన్న నాయకత్వంలో ప్రజలు తెలుగుదేశం పార్టీకి అధికారం ఇచ్చారు. అన్న నాయకత్వంలో ఈ ఇబ్బంది తీరుస్తారనే నమ్మకంతో ప్రజలు తెలుగుదేశం సభ్యులను గెలిపించారు. తప్పకుండా రాబోయే రోజులలో నీరు తెస్తాము. రాజకీయం చెయ్యకుండా మాతో సహకరించండి. వారితో ఏకీభవిస్తున్నాము. అక్కంపల్లి రిజర్వాయరు నుంచో, ఎక్కడి నుంచో తెస్తాము. 1988లో ఆనాడు శంకుస్థాపన చేశారు. దానిని తప్పకుండా అమలుచేసి ఆ పద్ధతిలో నీరు తేవడానికి ప్రయత్నం చేయాలి. చేస్తారనే నమ్మకం ఉంది. హైదరాబాదుకు మంచినీరు కావాలి. దాని విషయంలో మేము కూడా నగర శాసనసభ్యులం కలసి చర్చిద్దాము. దానికి మా పార్టీ సభ్యుల తరపున తప్పకుండా సహకరిస్తామని మనవిచేస్తున్నాను. వారికుండే ఇబ్బందు లేమిటో చెప్పమనండి. వాళ్లు చెయ్యలేకపోయింది మేము చేసి చూపుతాము అని తెలియ చేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్:- వారు మంత్రిగారి తరపున మాట్లాడుతున్నారా?

శ్రీ ఎం. రంగారెడ్డి:- అదేం కాదు. జనార్ధనరెడ్డిగారు ఆనాడు మంత్రిగా ఉన్నారు. అప్పుడు మేమూ అడిగాము. కుండల ప్రదర్శన చెయ్యలేదు కానీ అడిగాము. మంచినీరు తేవడమే మా బాధ్యత. తప్పకుండా అడుగుతాము. సమస్య తీరాలనే దానిమీద వారు కూడా కలిసి రావాలని కోరుతున్నాను. అందరం కూర్చొని తప్పకుండా ప్రయత్నం చేస్తే సమస్య తీరుతుంది. కేవలం రాజకీయాలు చెయ్యకుండా అందరం కలిసి ఈ మంచినీటి సమస్య మీద పోరాడాలి.

శ్రీ డి. నాగేందర్:- చిన్న క్లారిఫికేషన్ అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో, ఇంకేం లేదు. చౌహాన్‌గారూ మాట్లాడండి.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్. 6.40 సా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అనవసరం. ఇప్పుడు క్లారిఫికేషన్ వద్దు, ఏమీ వద్దు. హౌస్‌ని నడవనివ్వండి.

శ్రీ డి. నాగేందర్:- క్లారిఫికేషన్ అడగకూడదా సర్.

శ్రీ ఎం.టి. చౌహాన్(దేవరకొండ):- అధ్యక్షా, భాగ్యనగర ప్రజలు దౌర్భాగ్యం. వాళ్లకు కృష్ణా, గోదావరి అని అనేక చర్చలు జరిగి జరిగి కాలయాపన జరిగి చివరకు 1988 నవంబరు 18న ఎన్.టి.రామారావుగారు నా నియోజకవర్గంలోని అక్కంపల్లిలో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ శంకుస్థాపన కార్యక్రమం పెట్టి నా నియోజకవర్గ ప్రజలు

ఏ రకంగా హైదరాబాదు నగర ప్రజలు గొంతు దాహానికి అలమటిస్తున్నారో – అంతకన్న రెట్టింపు అక్కడ అవుతున్నారు. ఇక్కడ త్రాగేనీరు, అక్కడ త్రాగునీరు, సాగునీరు ఇస్తామని అక్కంపల్లి రిజర్వాయర్ శంకుస్థాపన చేయడం జరిగింది. 6 రోజుల క్రితం మన ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు ఈ సభలో, 5 ఏళ్ల నాటి నుంచీ ఒక్కనాడు కూడా ఈ సభలో చర్చించనటువంటి అక్కంపల్లి గురించి ప్రస్తావించారు. హైదరాబాదు నగర ప్రజల గురించి 5 ఏళ్లు పరిపాలించిన వాళ్లు ఒక్క నిముషం ఆలోచించని దాని గురించి ముఖ్యమంత్రిగారు ప్రకటించిన దానికి సంతోషం వ్యక్తం చేస్తున్నాను. ఇప్పుడు మోహనరెడ్డిగారు మనముందు ఈ హౌసులో ఇచ్చిన రిపోర్టు. అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మళ్లీ ప్రారంభం చేసి ఈ హైదరాబాదు నగర ప్రజలకు త్రాగు నీరు ఇస్తామని, నల్గొండ జిల్లా ప్రాంతంలో 3 దశలుగా 3 లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు ఇస్తామని చెప్పినందుకు మా పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన ప్రభుత్వానికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఇది ఎట్లా వున్నదంటే ఈ పేపర్లు, పాత జి.ఓ.లు ఇవన్నీ చదువుతుంటే నాకు ఏమి జ్ఞాపకం వస్తున్నదంటే ఇళ్లు కాలిన తరువాత బావి తవ్వినట్లు. ఇంత కాలంగా హైదరాబాదు నగరం నాలుగు మూలలా హనుమంతుని తోక పెరిగినట్లు పెరుగు తుంటే ఈ మంచినీటి గురించి, ఎన్నడూ ఆలోచించారు? మాకలాంటివి ఏమీ లేదు. అభివృద్ధి కార్యక్రమాలు ఏవయినా, ఏ ప్రభుత్వం శంకుస్థాపన చేసినా దానిని ముందుకు తీసుకువెళతామని ఆనాడు మీరు అన్నారు. ఈనాడు ఎన్.టి.ఆర్. ప్రభుత్వం అంటున్నారు. అందరమూ అంటున్నాము. డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ ఎవర్ ఆన్ గోయింగ్ వర్క్స్ అని అందరూ అంటారు. అక్కంపల్లికి 10 కి.మీ దూరం పుట్టంగండి నుండి లిఫ్టు చేస్తారు. ఇంతకుముందు జనార్ధనరెడ్డిగారు చెప్పినట్లు సుంకేశుల 20 కి.మీ నుంచి పైపులైన్స్ ద్వారా కోదండాపురం రావలసిందే. అది 10 కి.మీ.లు 10 కి.మీ పైపులైన్కు ఖర్చు ఎంత? 20 కి.మీ పైప్ లైన్ ఖర్చు ఎంత? అక్కంపల్లిలో 300 ఎకరాలు ప్రభుత్వం కొనడానికి సిద్ధం అయింది. ప్రైవేటు పట్టేదార్ నుంచి అక్వైర్ చేయడానికి సిద్ధం అయింది. అక్కడ పెద్ద గోడౌన్ కట్టబడింది. అది శంకుస్థాపన చేయ వస్తుందనగా మొసలి కన్నీరు కార్చినట్లుగా కోదండాపురం వద్ద ఈ శంకుస్థాపన కార్య క్రమం పెట్టారు. హైదరాబాదు ప్రజలకు మంచినీరు కృష్ణానుంచి తీసుకురావడానికి ఎన్నడూ కూడా మేము వ్యతిరేకం కాదు. హైదరాబాదుకు మంచినీరు తీసుకురావడంలోనే- కృష్ణా జలాలని చాలా ఆలస్యంగా నిర్ణయం జరిగింది. దురదృష్టం. హైదరాబాదులో పెరిగిన వైశాల్యం చూస్తే ఇంకో 5, 10 సంవత్సరాలలో పెరిగే జనాన్ని చూస్తే అసలు ఈ కృష్ణాజలాలు శాశ్వత పరిష్కారం కానే కాదు. ఆనాడు మా పార్టీ చెప్పింది. గోదావరిలో కంతాలపల్లి 365 రోజులూ ఆటుపోట్లు లేని ప్రమాణాన బ్రహ్మాండమైన లోతు ఉన్నదాని నుంచీ తెమ్మంటే అలనాడున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు చాలా ఖర్చు అవుతుంది ఇది క్లియరెన్సు రాదని దానిని పక్కకు పెట్టి ఏమీ చేయలేదు. ఎన్.టి.ఆర్. ప్రభుత్వం తీసుకువచ్చిన దానికి 5 సంవత్సరాలలో 5 రూపాయలు కేటాయించకుండా ఎన్నికల కోసం హైదరాబాదు ప్రజలకు చెవులో పూలు పెడతామని, ఈ హైదరాబాదు ప్రజల ఓట్లు జుర్రుకుందామని, నా

నియోజకవర్గ ప్రజల ఓట్లు జుర్రుకుందామని ఎన్నికల ముందు ఈ కార్యక్రమం పెట్టినందుకు ముఖ్యమంత్రిగారు....

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సర్..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చెప్పనివ్వండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– రుజువు చేయమనండి. రు. 5 లు తేలేదని అంటున్నారు. నేనయినా రిజైన్ చేస్తాను. ఆయన్నయినా రిజైన్ చేయమనండి.

(అంతరాయం)

ఛాలెంజ్ చేస్తున్నాను.

శ్రీ ఎం.బి. చౌహాన్:– నీరు హైదరాబాదుకు రావలసిందే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నథింగ్ సీరియస్. ఏముంది? జనార్ధనరెడ్డిగారూ, కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మిత్రపక్షాలు పక్షపాతం చూపిస్తున్నారు. 5 రూపాయలు ఇవ్వలేదంటే లెట్ హిమ్ ప్రూవ్ ఇట్. ఐ ఛాలెంజ్ ఫర్ దట్. ఇవ్వలేదంటే నేను రిజైన్ చేస్తాను. ఇప్పుడు వెళదాము. ప్రొవైడ్ చేయలేదంటే నేను రిజైన్ చేస్తాను. వారు చేస్తారా? సభను పక్కదోవ పట్టిస్తున్నారు. కోదండాపురంలో 371 ఎకరాలు ఇచ్చాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు కూర్చోండి. ఏదయినా ఉంటే మీరు క్లారిఫికేషన్‌లో అడగవచ్చు.

(అంతరాయం)

శ్రీ పి. రామస్వామి:– కాంగ్రెస్ ప్రభుత్వంవారు కోట్ల రూపాయలు కేటాయించా మంటున్నారు. మీరేమీ చేయలేదంటున్నారు. మీరేమో కాంగ్రెస్‌వారు చేయలేదంటున్నారు. తమరు అధ్యక్షా, తమరు ఎవరినీ ఏమీ కంట్రోలుచేయడం లేదు. కేవలం రెండు పార్టీలకే చెందిన శాసనసభ కాదు. ప్రజలకు సంబంధించిన శాసనసభ, వాళ్ళేమి చేసింది, వీళ్ళేమి చేసింది రెండూ పెట్టమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కూర్చోండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అసలు విషయం మర్చిపోయి ఏదేదో చెబుతున్నారు. సమస్య గురించి మాట్లాడమనండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ కూర్చోండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఛాలెంజికి ఒప్పుకోమనండి. మిత్రపక్షాలని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

శ్రీ ఎం.టి. వాహాన్:- మేము ఛాలెంజ్ చేస్తాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇక్కడ కాదు. మీరు బయట చూసుకోండి. జనార్ధన రెడ్డిగారూ, దయచేసి కూర్చోండి. ఈ పద్ధతి మంచిది కాదు. కూర్చోండి.

శ్రీ డి. నాగేందర్:- వాస్తవాలను చెప్పమనండి. వాస్తవాలను తెలుసుకోనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి. వాహాన్‌గారూ, మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మినిస్టర్‌గారిని చెప్పమనండి. 5రూపాయలు ఖర్చు పెట్ట లేదని, మినిస్టర్‌గారిని, ఆఫీషియల్స్‌ను పంపించి సమాచారం తెప్పించుకోమనండి.

శ్రీ టి. మోహన్‌రెడ్డి:- నేను మీ మాదిరి అరిచే వాడిని కాదు. చక్కగా సమాధానం చెబుతాను. ఇలా అరుచుకుంటూ పోతే సమాధానం ఎట్లా వస్తుంది? అంతకన్నా అరచి సమా ధానం చెప్పగలను. మీరు మాట్లాడుతుంటే కామ్‌గా కూర్చుని వ్రాసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మోహన్‌రెడ్డిగారూ, కూర్చోండి.

శ్రీ వి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, చర్చల సందర్భంగా సాయంత్రం పూట కూడా
వేడెక్కుతోంది. అంత అవసరం లేదు. 45రోజుల క్రితం ప్రజలు తీర్పు ఇచ్చారు. We
must accept the verdict of the people. They have come here.
Wehther they have done this or that. ప్రజల యొక్క తీర్పుకు ఆమోదం
వారు అనుభవించి ఇక్కడకు వచ్చారు. కోదండాపురంలో రాళ్ళు కూడా పడ్డాయి. దండలు
వేయించుకున్నారు. జనార్ధనరెడ్డిగారు ఆవేశంతో అన్నా కూడా ఛాలెంజీలు అవసరంలేదు.
ఒకవేళ ఖర్చుపెడితే ఖర్చుపెట్టినట్లు చెప్పవచ్చు. కాకపోతే మాపార్టీ సభ్యుడు అన్నది 5
6-50 సంవత్సరాలు అగి 5 సంవత్సరాలు ఎందుకు చూపించలేదు? వారు రిజైన్ ఈ మధ్యలో చేయవచ్చు
సా. కదా? ఎందుకుచేయలేదు. నేను అడుగుతున్నాను. ఇప్పుడు మా మీద ఛాలెంజి చేసి రిజైన్
చేస్తామని వారు అంటున్నారు. వారు పార్టీలో మంత్రిగా ఉంటూ కూడా దెబ్బలాడిన మాట
వాస్తవం. మాకు వార్తలు వస్తున్నాయి. నేను ఎప్రిషియేట్ చేస్తున్నాను. అక్కంపల్లి
రిజర్వాయర్ కట్టాలని, అక్కడ నుండి నీరు తీసుకురావాలని శంఖుస్థాపన కూడా చేసిన
తరువాత ఎందుకు కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టారు? ఎందుకు లాస్ట్‌మినిట్‌లో నిర్ణయం
తీసుకున్నారు? కొన్నికోట్లు ఖర్చు చేసి వుంటే చేసివుండవచ్చు. ఎస్.ఎల్.బి.సి. విషయంలో
రు. 50 కోట్లు ఖర్చు చేసి తరువాత మాట్లాడకుండా వూరుకున్నారు. అందువల్ల ఎవరి
పార్టీ విధానాలను వారిని చెప్పుకోనీయండి. గతంలో గోదావరి నీటిని గురించి కూడ
చెప్పాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా,

శ్రీ పి. నాగేశ్వరరావు:- అనవసరమైన కమోషన్ ఎందుకు సర్?

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):- అధ్యక్షా, ట్విన్‌సిటీస్ వాటర్ స్కేర్‌సిటీ గురించి సిటీ ఎం.ఎల్.ఏ.లు మాట్లాడాలి. No problem is solved till now. Only discussion is going on.. You are allowing others..

శ్రీ ఎం.టి. చౌహాన్:- కావాలని ఈ రోజు అంటున్నాము. రేపు కూడా అంటాము.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మా పార్టీ గురించి, మా శాసనసభ్యులను గురించి నింద వేస్తే, మేము జవాబు చెప్పుకోవాలా, వద్దా?

శ్రీ ఎం.టి. చౌహాన్:- హైదరాబాదు ప్రజలకు మంచినీరు కావాలంటే అక్కంపల్లి నుండే రావాలి. అక్కంపల్లి నా కానిస్టిట్యూయెన్సీలో ఉంది. అక్కంపల్లిలో 300 ఎకరాల భూమి ఎక్విజిషన్ చేయబడింది. శంకుస్థాపన కూడా జరిగింది. దాన్ని పున: ప్రారంభిస్తామని గౌరవ మంత్రి శ్రీ మోహన్‌రెడ్డిగారు ఈనాడు చెప్పినందుకు, మొన్న సి.యం.గారు చెప్పినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. కోదండపురం నుండి హైదరాబాదుకు డైరెక్టుగా పైప్‌లైన్ ద్వారా నీరు తీసుకువస్తామని వారన్నారు. అందుకొరకు 366 ఎకరాల భూమి ఎక్వయిర్ చేయబడింది. అక్కంపల్లిలో 300 ఎకరాలు మాత్రమే ఎక్వయిర్ చేశారు. ప్రాజెక్టుకు శంకుస్థాపనచేసి, ఆల్‌రెడీ ల్యాండ్ ఎక్వయిర్‌చేస్తే, అప్పుడు నిపుణులు కానివ్వండి. ప్రపంచ బ్యాంక్ కానివ్వండి ఎందుకు అడ్డం రాలేదనే ఉద్దేశంతో నేను అన్నాను. ఆనాడు సి.యం.గారు చెప్పినట్లు ఈనాడు మీరు వ్రాతపూర్వకంగా చెప్పినట్లు మూడు దశలు, మొదటిదశ హైదరాబాదుకు మంచినీరు తీసుకురావడం, నల్గొండ జిల్లాలో శాశ్వత కరువుకు గురి అయ్యే ప్రాంతానికి లక్ష ఎకరాలకు సాగు నీరు తీసుకురావడం, సాగునీరు యిస్తూ హైదరాబాదుకు మంచినీరు తీసుకురావడం, మీరు ప్రకటించిన దీన్ని యుద్ధప్రాతిపదిక మీద అమలు చేయవలసిందిగా కోరుతున్నాను. హైదరాబాదు నాలుగువైపులా విపరీతంగా పెరిగిపోతోంది. అందువల్ల హైదరాబాదు నగర ప్రజల దాహార్తిని తీర్చవలసిందే. దీనితో నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ వున్న గ్రామాలకు - 65 గ్రామాలు - వాటికి సాగునీరు, త్రాగునీరుకూడా యిస్తామన్నారు. ఆ విధంగా యివ్వవలసిందిగా కోరుతున్నాను. అలా యిస్తూ హైదరాబాదుకు త్రాగునీరు యివ్వవలసిందిగా నా ప్రజల తరఫున కోరుతున్నాను. మొదటి ఫేజ్‌కు ప్రపంచబ్యాంకు ఒప్పుకున్నట్లుగా ఈ నోట్‌లో చెప్పారు. మిగతా రెండు ఫేజులకు ప్రపంచ బ్యాంకు నుండి అయినా, లేదా బడ్జెట్ ద్వారా కేటాయించి అయినా సరే, రాష్ట్రానికి కేంద్రంగా వున్న మన రాజధాని నగరానికి త్రాగునీరు యివ్వవలసిందిగా కోరుతున్నాను. హైదరాబాదు కూడా మహానగరంగా మారుతోంది. కాలయాపన చేయకుండా, ఏవైనా క్లియరెన్సులు అవసరం అయితే శాసనసభలోనే అన్ని పార్టీలవారం, కేంద్రప్రభుత్వం దగ్గరకు ఢిల్లీకి వెళ్లి క్లియరెన్సులు తెచ్చుకొని అయినాసరే, అక్కంపల్లి రిజర్వాయర్ ప్రారంభించవలసిందే.

కాలయాపన చేసినట్లయితే దాహార్తితో నోళ్ళు ఎండుతున్న వారికి, కరువుకాటకాలతో కడుపులు నకనకలాడుతున్న వారికి అన్యాయం చేసినట్లవుతుంది. కోదండపురం కార్యక్రమంలో ఎంత బ్రహ్మాండంగా ప్రజలు సత్కారం చేశారంటే — గౌరవసభ్యులు నాగేశ్వరరావుగారు చెప్పారు. ఆ టైమ్‌లో ముఖ్యమంత్రిగారు, ముగ్గురు మంత్రులు, నేను కూడా వున్నాము సభలో. ఒక యస్.ఐ.ని హొట్టన పెట్టుకున్నారు. నా ఏటర్లలో ముగ్గురు తుపాకీ గుండ్లకు గురి అయినారు. యస్.ఐ. చనిపోయారు. తుపాకి గుండ్లకు గురి అయినవారిలో ఒకరికి పక్షపాతం వచ్చింది. ఒకరికి కాలు విరిగిపోయింది. ఈ రకంగా 1994 సెప్టెంబరు 15వ తేదీనాడు కోదండపురంలో అనవసరంగా ఫైరింగ్ చేసారు. వారికి నష్టపరిహారం యివ్వాలని కోరుతున్నాను. కోదండపురం ఘటనలో కేసులు కూడా నమోదు చేశారు. ఆ కేసులన్నింటినీ విత్‌డ్రా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, హైదరాబాదు నగర ప్రజలకు మంచినీటిని ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా తీసుకురావాలసిన అవసరం వున్నది. ఆ విషయంలో నేను ఏకీభవిస్తున్నాను. మిత్రులు జనార్ధనరెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. 'మేము క్లియరెన్సు తెచ్చాము. ప్రపంచ బ్యాంకుకు వ్రాశాము. ఐదేళ్ళ కాలంలో ఎంతో చేశాము' అని వారు చెప్పారు. క్లియరెన్స్ లేకుండా ఎన్నో ప్రాజెక్టులను మొదలు పెట్టాము. సింగూరు ప్రాజెక్టుకు తెలుగుదేశం పీరియడ్‌లో క్లియరెన్సు వచ్చింది. అంతకు ముందే మొదలుపెట్టాము. దీన్ని మొదలు పెట్టి చేయడానికి ఏమి అడ్డం వచ్చింది?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— స్థల సేకరణ చేశాము. మేము చేసినవి చెప్పాలి కదా.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మేము ప్రధానమంత్రికి ఉత్తరం వ్రాశాము. ప్రధాన మంత్రి మాకు ఉత్తరం వ్రాశారు. అది చేశాం. ఇది చేశాం, అనేది కాదు కావలసింది. కాగితాల మీద చేశారనేది కాదు. ఆచరణలో చేసింది ఏమిటి? ఒక ఏడాది రు. 20 కోట్లు కేటాయించారు. తమరికి తెలుసు. శాంక్షన్ లేకుండానే తెలుగు గంగ పని నడుస్తోంది. శాంక్షన్ లేకుండానే వంశధార పని నడుస్తోంది. శాంక్షన్ లేకుండానే వేరే పనులు నడుస్తున్నాయి. సింగూరు పని క్లియరెన్స్ రాకుండానే నడుస్తోంది. అది మాజీమంత్రిగారికి తెలియనందుకు విచారంగా ఉంది. ముందు మొదలు పెట్టి చేయవచ్చు. అటువంటి పని చేస్తే బాగుండేది. 20 కోట్లు ఒక సంవత్సరం, 15కోట్లు ఒక సంవత్సరం, 5 కోట్లు ఒక సంవత్సరం కేటాయించినట్లు వారు చెప్పారు. రు. 5 కోట్లతో స్థలసేకరణ చేశామని అన్నారు. మిగతా కోట్ల రూపాయలు ఎందుకు ఖర్చు కాలేదు. పైప్‌లైన్ ఎందుకు పూర్తి కాలేదనేది ప్రశ్న. నేను అధ్యయనం చేసినంత

7.00 సా. వరకు మార్పు ఏమీ లేదు. ఇప్పుడు స్కీమ్‌లో మారింది ఒక్కటే, కోదండపురంలో ఉన్న ఫిల్టర్ బెడ్ మళ్ళీ అక్కంపల్లిలో పెట్టబడుతున్నది. స్కీమ్ మాత్రం "యాజ్ ఇట్ ఈజ్"గా ఉంది. మీరు (కాంగ్రెస్) అక్కంపల్లిలో పెట్టిన దానిని కోదండపురానికి మార్చారు. వాళ్ళు (తెలుగుదేశం) కోదండపురంలో పెట్టిన దానిని ఇప్పుడు అక్కంపల్లిలో పెడుతున్నారు.

మిగతా అంతా అదే ప్రపంచ బ్యాంక్ సహాయం, అదే పద్ధతి. ఇందాక జనార్ధన్‌రెడ్డి గారన్నారు. లిఫ్టు ఇరిగేషన్ ద్వారా నీళ్ళు నల్గొండ వరకు తేవాలంటే 200 మె.వా. విద్యుచ్ఛక్తి అవసరం. అది ఎట్లా వస్తుందని. మరి మీరు మూడు లిఫ్టు ఇరిగేషన్స్ పెడతామన్నారు. ఇప్పుడు నల్గొండ అనేసరికి విద్యుత్ కావాలంటారా? ఫ్లోరైడ్‌తో బాధ పడుతున్న నల్గొండ జిల్లాలోని 500 గ్రామాలకు మంచినీటి వసతికోసం నెదర్లాండ్ ప్రభుత్వం 200కోట్ల రూ.లు ఉచితంగా ఇస్తామని వారు వ్రాస్తే, ఈ అయిదు సంవత్సరాల్లో మీరు ఏమైనా చేశారా? మీరు ఎందుకు చేయలేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- రాఘవరెడ్డిగారూ మీరు పెద్దలు, ఆ విధంగా మాట్లాడ కూడదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- నేను అదే చెబుతున్నాను. మీరు ఒక్క ఊరుకైనా నెదర్లాండ్ స్కీమ్ క్రింద నీళ్ళు ఇచ్చారా? ఒక దిక్కు కరవు వచ్చింది. మరొక దిక్కు ఫ్లోరీన్ సమస్యతో ఎముకలు విరిగిపోయి నల్గొండ ప్రజలు ఏడుస్తూంటే, కనీసం వారు ఆ స్కీమునైనా చేపట్టారా? మీరు పెద్ద కబుర్లు చెబితే ఎట్లా?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- వాళ్ళకంటే ఎక్కువ శ్రద్ధ మాకు ఉంది. మేము కూడ కేంద్రప్రభుత్వంతో కొట్లాడి ఎక్కడయితే ఫ్లోరీన్ ఉందో ఆ గ్రామాలకు నీళ్ళు ఇవ్వమని చెప్పి, బోర్లు వేయించమని చెప్పాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- మీ అయిదేళ్ళ కాలంలో కేవలం కాగితాల మీదే నడిచింది. ఆ స్కీం ఏ మార్పులు జరగలేదు. నేను వట్టిగా చెప్పడం లేదు. మీరు (కాంగ్రెస్) ఏది అయితే ప్రపంచ బ్యాంక్‌కు పంపామని చెప్పుతున్నారో, అదే ప్రపంచ బ్యాంక్ నుండి ఇప్పుడు కూడ సహాయం తీసుకొంటారు. హైదరాబాద్‌కు 16 1/2 శ.కో.ఘ.అ.ల నీరు మీరు కావాలన్నారు. మీరు కేంద్రప్రభుత్వంతో ఏమి చెప్పారు. అయ్యా, మేము ఒక శ.కో.అ.ల.నీరు మాత్రమే తీసుకొంటాము, నాలుగు శ.కో.ఘ. అడుగుల నీటిని పునరుత్పత్తి ద్వారా తీసుకొంటామని చెప్పారు. మరి మిగతా 10 శ.కో.ఘు.ల నీటి గురించి మీ ప్లాన్‌లో ఏమి లేదు. మీరు ప్రపంచ బ్యాంక్‌కు కూడ 5 శ.కో.ఘ.ల. నీరు గురించి మాత్రమే చెప్పారు. మీరు చూపించింది కూడ సుంకేశుల అనే. ఇప్పుడు కూడ సుంకేశుల నుండే వస్తుంది. కాకపోతే ఫిల్టర్ బెడ్‌ను మాత్రం అక్కంపల్లికి మారుస్తున్నారు. అదే మూడేళ్ళ కాలంలో, అదే ఆ ప్రపంచ బ్యాంక్ సహాయంతో పూర్తి చేయాలని మాత్రం నేను ఈ ముఖ్యమంత్రిని కోరుతున్నాను. ప్రభుత్వాన్ని కూడ కోరుతున్నాను. ఇంతదానికి మీరు ఎందుకు ఆరాటపడుతున్నారు. మీది ఏమి పోయింది? మీరు పునాదులు వేశారు. మీకు బాధ. వాళ్ళు పునాదులు వేశారు కాబట్టి వాళ్ళకు బాధ. కృష్ణా లేక గోదావరి అనే వాదనలో మీ పాత్ర లేదా? దానికి నేను ఇక్కడ ప్రత్యక్ష సాక్షిని. శాసనసభ రికార్డులు తెప్పించి చూడండి. ఆ విధంగానే వాదించి అప్పుడు అయిదేళ్ళు గడిపారు. మీరు చేసింది కేవలం కాగితాల మీదే. హైదరాబాద్ ప్రజల దాహార్తిని ఎవరూ పట్టించుకోలేదని మనవిచేస్తున్నాను.

ఇకపోతే నల్గొండ జిల్లాకు ఎస్.ఎల్.బి.సి.ని తెచ్చేందుకు 50 కోట్ల రూ.లను ఖర్చు పెట్టి కాలువ చేసిన తరువాత ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉంది. ఈ శాసనసభలో గతంలో నేను ఎన్నోసార్లు లేవదీసినా దానిని గురించి పట్టించుకోలేదు. ఆనాడు ఏమి చెప్పారు. మూడేళ్ళలో ఈ స్కీంను కంప్లీట్ చేస్తామన్నారు. తరువాత మీకు తెలుసు. ఏడాది గడిచిపోయింది. రెండేళ్ళు గడిచిపోయాయి. మరి మీ (కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుద్దేశించి) ముఖ్యమంత్రి ఏమి చేశారో చెప్పండి. చిటికెన వేలు కూడ కదలించలేక పోయారు. అందుకే ప్రజలు మిమ్మల్ని ఏ విధంగా సత్కారం చేయాలో ఆ విధంగానే సత్కారం చేశారు. అటువంటి సత్కారం మీకు జరిగింది.

(ట్రెజరీ బెంచ్‌ల నుండి హర్షధ్వానాలు.)

దానిని మీరు (కాంగ్రెస్ పార్టీనుద్దేశించి) వినయపూర్వకంగా స్వీకరించి అనవసరమైన వివాదాల్లోకి వెళ్ళకండి.

ఇప్పటికైనా మీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ స్కీంను కాంట్రావర్శీలోకి తీసుకొని వెళ్ళకుండా ప్రపంచ బ్యాంక్ నిధులతో వెంటనే ఎస్.ఎల్.బి.సి.ని పూర్తి చేయండి.

(ఈ దశలో శ్రీ గాదె వెంకటరెడ్డి అంతరాయం కల్గిస్తూ ఉండగా...)

వెంకటరెడ్డిగారూ, మీరు రన్నింగ్ కామెంటరీ ఎందుకు చేస్తారు? సీనియర్ సభ్యులు. మొన్నటి దాకా మంత్రిగా ఉన్నారు. నలభై ఏళ్ళుగా హైదరాబాద్‌కు నీళ్ళు కావాలంటే మీకు తెలేదా? మీరు ఎందుకు మాట్లాడుతున్నారు. మేము ప్రభుత్వాన్ని కోరుతున్నది ఒక్కటే - ఏది అయితే ఇంతవరకు ప్రజలు ఆశిస్తున్నారో దానిని అమలుచేయండి. మూడేళ్ళుకాదు నాలుగేళ్ళు అని ఇప్పుడు అన్నారు. ఆ నాలుగేళ్ళలో అయినా హైదరాబాద్‌కు మంచినీళ్ళు అందించవలసిన బాధ్యత మీమీద ఉంది. నాలుగేళ్ళలో మీరు అందించలేకపోతే, తప్పకుండా తిరిగి వారికి జరిగిన సత్కారమే మీకు కూడ జరిగే ప్రమాదం ఉంది. అలాగే ఇంకొకటి. నల్గొండ జిల్లాకు నాలుగేళ్ళలో మీరు నీళ్ళు ఇస్తామన్నారు. నిన్న మీరు చెప్పారు. సొరంగం ద్వారా అయితే సమయం పడుతుంది. క్లియరెన్స్ రాదు. కాబట్టి అక్కంపల్లి వద్ద బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌ను కట్టి నల్గొండ జిల్లాకు నీళ్ళు ఇస్తామన్నారు. ఇప్పుడు అక్కడి ప్రజలు చాల తీవ్రమైనటువంటి కరువు పరిస్థితుల్లో ఉండి, మంచినీళ్ళ కోసం 150 ఫీట్ల వరకు బావులు త్రవ్వుకొని త్రాగవలసి వస్తున్నది. ఆ సమస్యను తీర్చి, ప్రజల దాహార్తి తీర్చడానికి తాత్కాలికంగా లిఫ్ట్ పెట్టండి. చెరువులన్నింటిని నింపండి. నేను అందుకే ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రపంచ బ్యాంక్ నుండి వచ్చే నిధులలో ఎస్.ఎల్.బి.సి.కి తగినంత డబ్బు కేటాయించండి. రేపు రాబోయే బడ్జెట్‌లో అక్కంపల్లి రిజర్వాయర్‌కు కనీసం 20 కోట్ల రూ.లు. కాలువకు 20 కోట్ల రూ.లు అయినా కేటాయిస్తేనే ప్రజలకు మీపై విశ్వాసం కలుగుతుంది. అదేవిధంగా హైదరాబాద్ వరకు నీళ్ళు వచ్చేందుకు కావలసిన పైపులు మొదలైన వాటికి వెంటనే నిధులు కేటాయించండి. వాళ్ళు (కాంగ్రెస్ పార్టీ) చెప్పినదానిని బట్టి, ల్యాండ్ అక్విజిషన్ జరిగి పోయిందన్నారు. అక్కంపల్లిలో కూడ ల్యాండ్ అక్విజిషన్ జరిగిందన్నారు. ప్లానుల అన్నీ

స్పిల్‌వే అయి ఉన్నాయన్నారు. కాబట్టి పనులను తొందరగా ప్రారంభించి బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌ను ప్రారంభించి, అట్లాగే ఫిల్టర్ బెడ్‌ను, హైదరాబాద్ కొరకు పూర్తి చేయాలని కోరుతున్నాను. రిజర్వాయర్‌కు, ఫిల్టర్ బెడ్‌కు సంబంధం లేదు. నాకు తెలిసినంతవరకు, రిజర్వాయర్ వేరు, ఫిల్టర్ బెడ్ వేరు. అట్లాగే ఒకవేళ ఏ కారణం చేతనైనా సుంకేశుల వద్ద లిఫ్ట్ ఆగిపోతే, రిజర్వాయర్ ద్వారా నీళ్ళు వచ్చే విధంగా, తూములు పెట్టాలనేది అత్యవసరంగా కనిపిస్తున్నది. ఇది ఆనాటి ప్లానే కాని ఈనాటిది కాదు. ఇది అర్థం చేసు 7·10
కోవాలి. కోదండరెడ్డిగారు ఆనాడు సభలో లేరు. మేమంతా దీనిని గురించి చర్చించాం. రా. వినండి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, once again, I request through you all the Hon'ble Members not to waste the time of this House. Yesterday, 160 minutes of our working time was wasted. We had not counted it today. So, please co-operate and let us not interfere with each others work. Let us allow the debate to go on properly, so that you get different points of view. It is in the overall interest.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నేను సబ్జెక్టును దాటిపోవడం లేదు అధ్యక్షా. మా పార్టీ తరపున మా డెప్యూటీ లీడర్‌గారు మొదటనే స్పష్టంగా చెప్పడం జరిగింది అధ్యక్షా. రాజకీయాలకు అతీతంగా చెబుతూ, ఆలస్యం జరిగిందనీ, త్వరగా జరగాలనీ, తొందరగా జరగడానికి మార్గాలు వెదకాలనే అన్నారే గాని మరేమీ కాదు. గౌరవసభ్యులు పెద్దలు రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని అన్నారు. నేను వారిని చాలా గౌరవిస్తాను. మేము హైదరాబాదుకు నీళ్ళు కావాలనే వాళ్ళమే కాదు. హైదరాబాదు సిటీతోబాటు, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు కూడా త్రాగునీరు, వ్యవసాయానికి నీరు కూడా కావాలని కోరుకునే వాళ్ళం. మాది జాతీయపార్టీ. అధ్యక్షా, రాఘవరెడ్డిగారన్న మాటల జోలికి పోను గాని, గౌరవ మంత్రిగారు నోట్ ఇచ్చారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కోదండరెడ్డిగారూ, ఆ విషయం ఇప్పుడు కాదు. దయచేసి కూర్చోండి. రామస్వామిగారూ...

శ్రీ పి. రామస్వామి:- అధ్యక్షా, 1956 నుంచి ఈ యొక్క సిటీ పాపులేషను పెరుగుతూ వస్తోంది. ప్రతిసారి ప్రభుత్వంలోకి వచ్చిన పార్టీలు ఈ సిటీయొక్క పరిస్థితి, యిది ఏ విధంగా పెరుగుతూ వస్తోందో అనే ప్లానింగు లేకుండా పెరగడానికి దోహదం చేసి, డెవలప్ చేస్తామని చెప్పి, సిటీ చుట్టుపక్కల ప్రాంతాల కాలనీలకు పర్మిషన్లు యిచ్చి, నీళ్ళు, విద్యుత్తు, సివరేజి లైన్లు యివ్వగలమో లేదో అని కూడా చూడలేని పరిస్థితిలో అది జరిగింది. ఈ రోజు ప్రభుత్వంలో ఉన్న వారిని మేము అడిగేది ఏమంటే, మా ప్రజానీకానికి రోజు విడిచి రోజు అయినా నీళ్ళు యివ్వగలరా అని. ప్రజలు అడుగుతూ బాధను వ్యక్తం చేస్తున్నారు. 16 టి.ఎం.సి. నీళ్ళు సిటీకి ఇస్తామని, నల్గొండకు యిస్తామని ఈ నోట్‌లో రాశారు. ట్విన్ సిటీస్‌లో ఇంతవరకూ పర్మనెంట్ సర్వేలు వేయలేదు. 40-50 ఏళ్ళ క్రితం వేసిన పైపుల ప్రక్కనే మంచి నీళ్ళ పైపులు వేయడంవల్ల నీరు కలుషితం

అవుతోంది. ఈ నీళ్ళను సక్రమంగా వాడకపోవడంవల్ల వర్షాకాలంలో కూడా రెండు రోజుల కొకసారి నీళ్ళు యివ్వాల్సిన పరిస్థితి వచ్చింది. కాని వాటర్‌వర్క్సువాళ్ళు కేవలం జీతాల కోసమే పని చేస్తున్నారా అని అనిపిస్తోంది. నీళ్ళు భూమిలోకి వేస్టుగా పోతున్నాయి. ఏ ఇంజనీరు, సూపర్‌వైజరు, చీఫ్ ఇంజనీరు శ్రద్ధ తీసుకోవడం లేదు. ఉన్న నీళ్ళను సంరక్షణ చేసి యివ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. త్రాగే నీరు అక్కంపల్లి నుంచి యిక్కడకు వచ్చినపుడు వస్తుంది. అది కూడా ప్రజలు చూస్తారు. పైపులైతే జవాబు చెబుతారు. కాని, భూమిలోపల నీరు 250 నుంచి 350 అడుగుల లోతుకు పోయాయి. బోరువెల్సు వేశారు కాని అవి పనిచేయడం లేదు. ఆడపడుచులు, పిల్లలు అంటూ ముఖ్యమంత్రిగారు స్లోగన్సు యిచ్చారు. బోరువెల్సు పనిచేయక, నీళ్ళకోసం యిబ్బంది పడుతున్నారు. వాటర్ వర్క్సువారు, సివరేజి డిపార్టుమెంటువారు పనిచేస్తున్నారా లేదా? ఎడ్మినిస్ట్రేషను విషయాలు ప్రభుత్వం చూడకపోతే ఎలా? ఆడవారు మంచినీళ్ళు యివ్వమని, బోరువెల్సు సరిచేయమని అడుగుతున్నారు. వారికి ఏమి సమాధానం చెప్తారు? మంత్రిగారు రాబోయే మంచి నీరు గురించి చెప్పారు. ఉన్న నీళ్ళు అయినా సరిగా యిస్తారా? త్రాగడానికి కాదు, డొమెస్టిక్ పనులకు, అన్నిటికీ నీరు కావాలి. బోరువెల్సు అనిస్సెన్సుగా ఉన్నాయి. అవి కూడా సరిగ్గా పనిచేయడం లేదు. నీటి మట్టం చాలా లోతుకు పోయింది. రాబోయే కాలంలో బోరువెల్సు అన్నిటినీ సక్రమంగా ఉపయోగించుకోవాలి. సిటీలో త్రాగేనీరు అంతా పొల్యూషన్‌తో వస్తోంది. దురదృష్టవశాత్తు ఈ నీటిని త్రాగుతూ ప్రజలు బాధలు పడుతున్నారు. అధికారులకు, మంత్రులకు తెలియజేస్తున్నాను,
7-20 ఇమ్మీడియెట్‌గా వీటి గురించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.
రా

شری محمد امان اللہ خان (چندرائن گٹہ) :- جناب ڈپٹی اسپیکر صاحب۔ شہر حیدرآباد کے پینے کے پانی کے تعلق سے ۱۹۷۸ء سے اس اسمبلی میں بحث ہورہی ہے۔ ایک زمانے سے آج تک شہر حیدرآباد کو پانی کرشنا سے لایا جائے یا گوداوری سے لایا جائے۔ اسکے لئے ایک اکسپرٹ کمیٹی بنائی گئی تھی کمیٹی نے رپورٹ دی تھی کہ پانی کرشنا سے لایا جائے۔ ابھی میرے پیشرو مقرر مسٹر این راگھوا ریڈی صاحب نے کہا کہ نلگنڈہ کو بھی پانی ملنا چاہیئے۔ کوئی اختلاف نہیں کررہے ہیں۔ نہ صرف نلگنڈہ ضلع بلکہ ہر ضلع کو پانی ملنا چاہیئے لیکن تعجب کی بات ہے کہ ہر شخص شہر حیدرآباد میں رہنا چاہتا ہے یہاں پر رہنے کیلئے کالونیاں بنائی جارہی ہیں۔ یہ بڑے تعجب کی بات ہے کہ شہر حیدرآباد کیلئے پانی کے انتظام کیلئے کوئی سنجیدگی سے سوچ نہیں رہے ہیں۔ ابھی جانا ریڈی صاحب نے تفصیلی حالات ایوان میں پیش کئے ہیں۔ اس سے کسی کو انکار نہیں ہے۔ اس سے پہلے جب وہ اپوزیشن میں تھے انھوں نے پانی کیلئے آندولن چلایا تھا۔ وہ منسٹری میں رہنے کے باوجود چیف منسٹر صاحب سے نمائندگی کرتے رہے۔ کانگریس حکومت سنجیدہ نہیں تھی شہر حیدرآباد کو پانی لانے کیلئے۔ وہ برابر فیصلہ نہیں کرسکی شہر حیدرآباد میں ۴ سو سالہ جشن تو منارہے ہیں۔ قلی قطب شاہ نے ۴ سو سال پہلے یعنی ۱۵۹۱ء میں اس شہر کو قائم کیا تھا۔ نظام کی حکومت کے زمانے میں ۱۹۰۸ء میں ایک مرتبہ طغیانی آئی تھی۔ حمایت ساگر ۱۹۲۰ء اور عثمان ساگر ۱۹۲۷ء میں بنایا گیا تھا۔ اسوقت شہر حیدرآباد کی آبادی صرف ۵ لاکھ تھی آج آبادی

بڑھ کر ۵۰ لاکھ ہوگئی ہے۔ مانجرا کا پہلا فیس ۱۹۶۵ء میں مکمل ہوا۔ دوسرا فیس ۱۹۷۲ء، تیسرا ۱۹۸۰ء میں چوتھا فیس ۱۹۹۰ء سے چل رہا ہے تو پانچواں فیس کب شروع ہوگا۔ پہلے پانی گراویٹی کے ذریعہ لیا جاتا تھا۔ اب پمپنگ کے ذریعہ پانی آرہا ہے۔ آنیوالے پانی کے موسم میں اگر بارش نہیں ہوئی تو میں سمجھتا ہوں کہ شہر حیدرآباد کو مانجرا سے پانی ملنے کی توقع نہیں ہے۔ یہ صورتحال سامنے ہے۔ خود میرے حلقہ کے اندر ۸، ۱۵ روز سے پانی نہیں مل رہا ہے۔ کوڈنڈاپور یا اکمپلی سے پانی لانے کے تعلق سے جھگڑا کرنے سے کوئی فائدہ حاصل ہونے والا نہیں ہے۔ شہر حیدرآباد کو پانی لائیں چاہے وہ اکمپلی ہو یا کوڈنڈاپور۔ فوری جنگی خطوط پر پانی لانے کا انتظام کیا جائے۔ ورلڈ بنک سے کلیرنس لیں۔ ۱۹۸۸ء میں چیف منسٹر مسٹر این ٹی راما راؤ صاحب نے اکمپلی میں سنگ بنیاد رکھا تھا۔ ۱۹۹۱ء میں کانگریس پارٹی برسراقتدار آنے کے بعد کوڈنڈاپور میں سنگ بنیاد رکھا۔ پھر تیسری حکومت آئیگی تو تیسرے مقام پر سنگ بنیاد رکھیگی۔ ایسا نہیں ہونا چاہیئے۔ جب سنگ بنیاد رکھا گیا وہاں پر پیسہ بھی خرچ کیا گیا۔ ہر حکومت ایسا طریقہ کار رکھے گی تو شہر حیدرآباد کو پینے کے پانی کا مسئلہ حل نہیں ہوگا۔ حکومت کو چاہیئے کہ فوری کوئی فیصلہ کر کے کام کرنا شروع کردینا چاہیئے۔ ٹائم باؤنڈ پروگرام رکھنا چاہیئے۔ میونسپل منسٹر اور چیف منسٹر صاحب کو چاہیئے کہ وہ لوگ جواب دیں۔ ۱۹۷۸ء سے ہم لوگ اس مسئلہ کے تعلق سے حکومت کو یاد دلا رہے ہیں۔ ابھی راگھوا ریڈی صاحب کہہ رہے تھے کہ نلگنڈہ کو پانی دینے سے کچھ ایکڑ زمین کو فائدہ ہو سکتا ہے۔ ہمیں کوئی اعتراض نہیں ہے آپ ضرور دیں۔ انھیں بھی ضرور پانی ملنا چاہیئے۔ شہر حیدرآباد میں اب ۵۰ لاکھ کی آبادی ہوگئی ہے۔ یہاں پر پانی مساوی طریقہ سے سپلائی نہیں کیا جارہا ہے۔ آفیسرس پر کوئی کنٹرول نہیں ہے کسی گلی میں ۲ گھنٹہ پانی ملتا ہے تو کسی گلی میں آدھا گھنٹہ بھی پانی نہیں ملتا ہے۔ بعض محلوں میں ۶، ۶ دن سے پانی نہیں مل رہا ہے۔ بارکس کے اندر ۶ دن سے پانی نہیں مل رہا ہے۔ جب ہم متعلقہ آفیسرس سے بات کرتے ہیں تو وہ ہمیں جواب دیتے ہیں کہ بوسٹر خراب ہوگیا ہے۔ الکٹریسٹی کا کام ہورہا ہے۔ بارکس کے اندر سلالہ علاقہ میں ۱۵ روز سے پانی نہیں مل رہا ہے۔ بوروبلس کے اندر پانی نہیں آرہا ہے۔

پانی کی سطح زمین کے اندر بہت ہی نیچے ہوگئی ہے۔ کم سے کم ۱۲۰ فٹ اندر بوروبلس کا پائپ ڈالنا ضروری ہے۔ شہر حیدرآباد کو پانی لانے کیلئے بہت جلد فیصلہ کریں کہ آپ چاہے اکمپلی سے لائیں یا کوڈنڈاپور۔ بوروبلس اگر ٹھیک طریقہ سے کام کرتے رہیں تو ۵۰ فیصد ریلیف مل سکتا تھا لیکن ۸۰ فیصد بوروبلس کام نہیں کررہے ہیں۔ ہم جب بھی آفیسرس سے بات کرتے ہیں تو وہ ہمیں جواب دیتے ہیں کہ پائپ نہیں ہے۔ ایم ایل ایز کو پیروی کرنا پڑتا ہے۔ شہر حیدرآباد میں تقریباً بوروبلس برابر کام نہیں کررہے ہیں۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ فوری شہر حیدرآباد کے ایم ایل ایز کی میٹنگ رکھیں۔ پائپ ہے میکانک نہیں ہے الکٹریسٹی برابر سپلائی نہیں کی جارہی ہے۔ اس تعلق سے غور کرنے کیلئے ایک میٹنگ طلب کیجائے۔ نلکا، بوروبلس کو جنگی خطوط پر بنایا جائے۔ میں سمجھتا ہوں کہ معزز منسٹر صاحب کوئی بھی فیصلہ کرنے کے موقف میں ہیں یا نہیں معلوم نہیں۔ میرا حکومت سے مطالبہ ہے کہ ہر ایم ایل اے کے حلقہ میں کم سے کم ۵۰ بوروبلس ڈالنے کی ضرورت ہے ورنہ تو پانی کی وجہ سے گڑبڑ ہوجائیگی یعنی تو بڑا اندولن شروع ہوجائیگا۔ اسمیں پارٹی کا بھید بھاؤ نہیں ہونا چاہیئے۔

شری پی اندرا ریڈی :- یہاں پر ٹرانسلیشن نہیں ہو رہا ہے اسلئے اس طرف سے کوئی ری ایکشن نہیں ہے ۔

شری محمد امان اللہ خان :- ۵۰ بورویلس ہر حلقہ میں ڈالنا ضروری ہے ۔ پانی مساوی طریقہ سے سپلائی نہیں ہو رہا ہے ۔ کہیں پانی زیادہ سپلائی کیا جا رہا ہے کہیں پانی بالکل کم سپلائی کیا جا رہا ہے ۔ کالونیاں بنتی جا رہی ہیں ۔ حیدرآباد ڈسٹرکٹ سے باہر پانی دیا جا رہا ہے ۔ رنگاریڈی میں بھی پانی یہاں سے دیا جا رہا ہے ۔ پنچایت راج اور میونسپلٹی کیلئے تو فنڈ ہے وہاں پر پانی دیا جا رہا ہے ۔ آج پانی کے مسئلہ پر بحث کر رہے بیٹھے ہوئے ہیں ۔ گورنمنٹ کو چاہئیے کہ کوئی پالیسی فیصلہ کریں ۔ جنگی خطوط پر آپ پانی چاہے اسمبلی سے لائیں یا کوڈنڈاپور سے لائیں ۔ بجٹ میں اس کیلئے کتنا روپیہ رکھے ہیں اپنے جواب میں کہیں ۔ ورلڈ بینک سے تو پیسہ آگیا ہے ۔ نا امید ہوا ہے مت دیں ۔ پانی ایک پرسٹیج مسئلہ بنا ہوا ہے میں سمجھتا ہوں کہ موسیٰ ریڈی صاحب کیلئے عزت کا مسئلہ ہے ۔ شہر حیدرآباد کے پینے کے پانی کیلئے اسے پیدا ہو یا پارٹی کا مسئلہ مت بنائیے ۔ وجئے بھاسکر ریڈی صاحب اسمبلی میں بنیاد رکھیں یا کوڈنڈاپور میں رکھیں کام تو شروع ہونا ہے ۔ پی جناردھن ریڈی صاحب کہہ رہے ہیں کہ اس کام کیلئے کروڑوں لاکھوں روپیہ خرچ کئے ہیں ۔ ۳ سو مواضعات بھی حاصل کر لئے گئے ہیں ۔ کام شروع ہو چکا ہے ۔ پارٹی کا بھید بھاؤ بنائے بغیر فیز وار پر کام شروع کر دینا چاہئیے ۔ سنگور اور مانجرا سے جو پانی آرہا ہے اسکے لئے ایک علیحدہ سیل بنانے کی ضرورت ہے ۔ اس سیل میں ایک ایس ای یا ای ای آفیسر کو انچارج بنایا جائے تاکہ عوام کی شکایات کو سنکر اس کام کی تکمیل کریں ۔ پالیوشن کی شکایات بہت وصول ہو رہی ہیں ۔ دو سو سالہ پائپ لائن پڑے ہوئے ہیں ڈپارٹمنٹ کے پاس فنڈ نہیں ہے فوری ڈپارٹمنٹ کو فنڈ جاری کیا جائے ۔ ورلڈ بینک نے جو روپیہ دیا اسکو فوری خرچ کیا جائے ۔ شہر حیدرآباد میں ڈرینیج سسٹم بہت ہی خراب ہو گیا ہے اسکو درست کرنے کی فوری ضرورت ہے ۔ چیف منسٹر صاحب ہم سے مشورہ کیلئے ایک میٹنگ بلوائیں تو اچھا ہوتا نہیں تو چیف منسٹر صاحب خود فیصلہ کر سکتے ہیں ۔ انکو اختیارات ہیں ۔ میں حکومت سے پھر ایک بار مطالبہ کرتا ہوں کہ فوری ۵۰ بورویلس ہر اسمبلی حلقہ کیلئے منظور کریں ۔

7.30 రా. Sri Asaduddin Owaisi(Charminar):- Sir, Talking about the scarcity of water in twin cities is an under statement. We should solve the problem which the people are facing right now. I request the Hon'ble Minister to come out with constructive proposal. Sir, In my constituency there is heavy pollution of water. The drainage lines and the water pipe lines have joined and the people are getting polluted water. Sir, In many parts of the city, the people have dug holes in front of their houses. They have cut the water pipe lines. The water falls in that hole and they collect water from that hole., Sir, As this the way human beings should live? The water so collected contains insects and dirt. Sir majority of

Bore wells are not working and the answer we get from the Water Works Department if that they do not have experts who can do the repair work. What I am telling is that they are there to provide the services. They should make sure that the bore-wells are working properly. The other problem is that in this month of January itself if we have scarcity of water then what is going to happen in the months of summer? Next month we are having the festival of Ramzaan. As a Muslim, we have to fast the whole day and if we are not given sufficient water, then what is the point of having these people? The files worth Rs. 40.00 lakhs are pending with the Executive Engineer and I met him several times and asked him to forward the files to the Superintending Engineer. There is no action taken on that. Another point is that bills are collected regularly even though there is no water supply. The minimum charge collected is Rs.50/- Sir, you make sure that the money should not be collected from the tax payer if water is not provided. In places like Hasan Nagar and Kishen Bagh there is no water at all. In some other places, water pipe lines are there but water is not supplied.

Sir, I want to remind that during the IX Assembly, a Committee was appointed in 1992 and that Committee recommended that water should be supplied through Krishna River and the scheme was also approved by the World Bank. According to that scheme, water was proposed to be brought from Kodandapur to the City. The land was also acquired at Hayathnagar and the World Bank specifically said that this project is approved on the basis that this is for drinking water. Now, the Hon'ble Minister comes up with the proposal and says that only 16.5 TMC of water will be brought to Hyderabad. Sir, if you don't quench the thirst of human beings, then what is the point of having it for irrigation purpose? Sir, already the project at Kodandapur was approved by the World Bank and now we do not know whether the World Bank is going to sanction this project or not. The Hon'ble Minister says that it is in advance stage of discussion. I do not understand what is meant

by advance stage of discussion. Sir, we have a scheme which is being sanctioned by the World Bank and also sanctioned by the Department of Environment and Forestry, Public Health, Sir, I don't mind which Minister lays the foundation stone. What the people of Twin Cities need is water. The other point I suggest is that for the purpose of raising revenue we can float Water Bonds. We can give incentives to those who buy the Water Bonds.

Sir, at the present moment, water is supplied from Singur Project to the Twin Cities. It is released at the rate of 77 cusecs per day and that comes to yearly 27.72 TMC which is insufficient for Twin Cities.

Sir, we have water tankers, but half of the water in the water tanker falls on the road because the water tankers themselves have holes in it. So, we need more water tankers, we need extra supply of water to the areas where water is really needed.

Sir, one more thing I want to state is that since last 10-15 years various Governments in power have falsely assured that they were supply water. Sir, I don't mind whether you bring water from Akkampally or Kodandapur. The people of Twin Cities require water.

Lastly, I need assurance from the Hon'ble Minister that he is not going to charge Rs. 50/- minimum charge if water is not supplied to the people of that area. Thank you, Sir.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. కాబట్టి మీరు దయతో ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. మొన్నటివరకు మా పార్టీ అధికారంలో ఉన్నది. ఒక నెల 15 రోజులు అయింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి. మేము వాళ్ళను ఇబ్బంది పెట్టాలనో, మరొక రకమో కాదు, మా ఆరాటం అంతా మాకు కొన్ని డౌట్స్ ఉన్నాయి. క్లియర్ చేయమని చెప్పాము. (1) మా పార్టీ తరపున జనార్ధనరెడ్డిగారు కేంద్రం నుంచి, వరల్డ్ బ్యాంకునుంచి, ప్లానింగ్ కమీషన్ నుంచి, హైదరాబాద్ వాటర్ వర్క్స నుంచి లెటర్ రిఫరెన్సెస్ చెప్పడం జరిగింది. మాకు వచ్చిన

అనుమానం ఏమిటంటే, గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. వరల్డ్ బ్యాంకునుంచి డబ్బు తెమ్పుకోవడానికి, టెక్నికల్ క్లియరెన్సు తెమ్పుకోవడానికి ఎంత టైమ్ పట్టింది? మీరు ప్రయత్నం చేసినా, నేను ప్రయత్నం చేసినా, స్టేట్ గవర్నమెంట్ ఎంత డబ్బు పెట్టాలి, కేంద్రం నుంచి కాని, వరల్డ్ బ్యాంకు నుంచి కాని ఎంత డబ్బు తీసుకురావాలని– దాంట్లో కృతకృత్యులయ్యాము. అది రావడానికి సిద్ధంగా ఉంది. ఇక్కడ మంత్రిగారు చేసిన ప్రకటనలో అన్నారు. 16.5 టి.ఎం.సి.ల నీరు తీసుకురావడానికి ఈ పథకం మూడు దశలలో ఉంది అని. ఒరిజినల్‌గా 5.5 టి.ఎం.సి.ల నీరు తీసుకురావడానికి ఉద్దేశించిన పథకం. సర్‌ప్లస్ నీరు 2,000 సంవత్సరంలోగా వినియోగంలోకి తీసుకోవాలి.

ఇప్పుడు దీనికి వరల్డ్ బ్యాంకు ఇప్పటికే శాంక్షన్ చేసిన డబ్బుకంటే అదనంగాఅయ్యే ఖర్చును కేంద్రప్రభుత్వం భరిస్తుందా? మీరు భరిస్తారా అనే మాట క్లియర్‌గా చెప్పాలి. ఒకవేళ కనుక మీరు మొదటి నుంచి ప్రయత్నం చేస్తే, ఈ ప్లాన్‌ను అంతా మారిస్తే, మీ విధానం అంతా మారిస్తే, ఎప్పటికి క్లియరెన్సు వస్తుంది? ఎప్పటికి నీళ్ళు వస్తాయి అనేది అనుమానం. వీటిని క్లియర్‌గా చాలా వివరంగా పరిశీలించాలి. మంత్రిగారు అవసరమైతే మీ దగ్గర సమాచారం లేకపోతే వరల్డ్ బ్యాంకునుంచి కాని, కేంద్రం నుంచి కాని తెప్పించు కుని చూడండి. దీంట్లో అనుమానాలకు తావులేదు. మేము 5 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు చాలా కృతనిశ్చయంతో కేంద్రప్రభుత్వాన్ని వరల్డ్ బ్యాంకును, ప్లానింగు కమీషన్‌ను ఒప్పించి, ఎంతవరకూ శ్రమ చేశామో, పని చేశామో, మేము అంతకంటే గొప్పలు చెప్పుకోడానికి తయారుగా లేము. ఆ స్థల సేకరణ కూడా జరిగింది. మేము చాలా శ్రమించి, రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాజక్టు రావాలి అనే కృషిచేశాము. మేము ఎప్పుడూ కూడా నల్గొండ జిల్లాకు త్రాగునీరు కాని, సాగు నీరు కాని ఇవ్వాలనే అభిప్రాయంలోనే ఉన్నాము. అంతే కాదు. పెద్దలు రాఘవరెడ్డిగారు అన్నారు. నెదర్‌లాండ్ ప్రభుత్వంనుంచి ఉచితంగా కొంత డబ్బు తీసుకుని – రంగారెడ్డి, నల్గొండ జిల్లాలలో ఫ్లోరిన్ వాటర్ ఉంది. దీనివల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దానికి నిర్ణయం తీసుకోమని అన్నారు. కేంద్రం నుంచి పార్లమెంటరీ కమిటీ వచ్చింది. దానికి ఏదయిన 7.40
త్వరితగతిన నిర్ణయం తీసుకోమని చెబితే ఒక పార్లమెంటరీ కమిటీ వచ్చింది. చొక్కా మ.
రావుగారు, వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు వారికి చెప్పి ఆ పథకాన్ని ఒప్పించడం జరిగింది. మా అభిప్రాయం ఏమంటే, నల్గొండ జిల్లాకుగానీ, రంగారెడ్డి జిల్లాకుగాని లేకపోతే హైదరాబాదుకు గానీ ఈ ప్రాజెక్టు అన్ని విధాలా అందరికీ పనికివచ్చే విధంగా ఉండాలి. అప్పటికే ఈ ఫ్లోరిన్ నీరు త్రాగి చాలామంది ఇబ్బంది పడుతున్నారు. అందులో మన రాఘవరెడ్డిగారు కూడా బాధితులని అనుకుంటున్నాను. ఇక సింగూరు ప్రాజెక్టు గురించి కూడా తమకు తెలియనిది కాదు. ఇది మంజూరు లేకుండా తీసుకొని వచ్చారని రాఘవరెడ్డిగారు అన్నారు. ఇది తీసుకొనిరావచ్చు. కానీ వరల్డ్ బ్యాంక్‌తో ఇది సంబంధం ఉన్న సమస్య. అందువల్ల దీనిప్పై మాకొక అనుమానం కలుగుతోంది. ఇంత పెద్ద చర్చలో గౌరవ మంత్రిగారు మేము తప్పకుండా ఉదార స్వభావంతో చేస్తామని చెప్పారు. దీనిమీద మాకున్న అనుమానాలు ఈ స్టేట్‌మెంట్‌ద్వారా నివృత్తి కాలేదు. కాబట్టి తమద్వారా మంత్రిగారిని కోరేదేమంటే రిప్లయిలో అయినా దయచేసి మా అనుమానాలను నివృత్తి

చేయవలసిందిగానూ, వరల్డ్‌బ్యాంక్ ఈనాడు ఇచ్చిన డబ్బు కాకుండా అదనంగా అయ్యే ఖర్చుకిగాను పథకాన్ని ఏ విధంగా అయినా మార్చమనండి. తొందరగా రావడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మీరు ఖర్చు పెడతారా అనేది స్పష్టం చేయవలసిందిగానూ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇక్కడ మనము ఆలోచించవలసిన విషయం ఏమిటంటే, 1988లో అక్కంపల్లి రిజర్వాయరు శంకుస్థాపన ఎన్.టి. రామారావుగారు చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్‌ద్వారా మన నగరానికి నీళ్ళు ఇచ్చేందుకూ, నల్గొండ జిల్లాలో 50,000 ఎకరాలకు నీళ్ళు ఇచ్చేందుకు ఇవి ప్రారంభించారు. తరువాత 1989లో తెలుగు దేశ ప్రభుత్వంపోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. ఈ 5 సంవత్సరాలలో ఈ రాజధానికి నీరుఇచ్చే పథకం ఎందుకు మార్పు చేయవలసిన అవసరం వచ్చింది? అసలు అది ఏ పార్టీ స్వార్థం కాదు. ఏ ప్రభుత్వ స్వార్థం కాదు. అసలు ప్రజలయొక్క బాధలు తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంది? ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడయినా ముఖ్యమంత్రిగారు శంకుస్థాపనచేసి ప్రారంభిస్తే దానిని ఇంకో ప్రభుత్వం వచ్చి మార్పుచేసే ప్రయత్నం చేయడం సమంజసం కాదు. దానిని ఇంప్లిమెంట్ చేయాలి. త్వరితగతిన సాధించ డానికి ప్రయత్నం చేయాలని తమద్వారా మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ మిత్రులకూ, మా సోదరులకు మనవిచేస్తున్నాను. ఇప్పుడు పెట్టుకొన్న స్కీమ్ తాత్కాలికంగా ఈ సిటీకి నీరు ఇవ్వాలనేది, అంతేకాకుండా అక్కడ 50,000 ఎకరాలకు నీరు ఇవ్వాలనేది ప్రధానమయిన ధ్యేయం. రెండవది ప్రపంచ బ్యాంక్‌నుండి లోన్ వస్తుందో లేదో అనే అనుమానాన్ని వ్యక్తపరుస్తున్నారు. ప్రపంచ బ్యాంక్ లోన్ ఎందుకు రాదు. ఈ స్కీమ్ గత ప్రభుత్వం ప్రారంభించిన స్కీమే కదా. ఇంకొక విషయం ఏమిటంటే అక్కంపల్లి వద్ద ట్రీట్‌మెంట్ ప్లాంట్ కడుతున్నారు. దూరంగా ఏమీ కట్టడం లేదు. అక్కడి సేద్యానికి నీరు ఇచ్చేది, అక్కడే కడుతున్నారు కాబట్టి వెంటనే హైదరాబాదు రాజధానికి నీరు ఇవ్వవలసిన బాధ్యత ఉంది. ఈ రాష్ట్రప్రభుత్వం దీనిని చేపట్టవలసిన బాధ్యత ఉంది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఏ విధంగా అయినా వాటిని పరిష్కరించి ముందుకువెళ్ళితే రాజధానికి వెంటనే 15 టి.ఎం.సి. నీరు ఇస్తే, 15 టి.ఎం.సి. నీరు నల్గొండకు సేద్యంకొరకు ఇవ్వ వలసిన బాధ్యత ఉంది. అంతేగాక ఫ్లోరిన్ వాటర్ ఎక్కడయితే ఉందో అక్కడంతా ఈ త్రాగునీరు కూడా సప్లయి చేయవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉంది. దీనిమీద మంత్రిగారు స్పష్టంగా తమ అభిప్రాయం చెప్పాలి. నాకు తెలిసినంతవరకు ఈ స్కీమ్‌ని 4 సంవత్సరాలలో పూర్తి చేస్తామని అంటున్నారు. 4 సంవత్సరాలలో కాదు, నిధులు సేకరించి యుద్ధప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి. అవసరమయితే ప్రపంచబ్యాంక్ నుండి కూడా ఆర్థిక సహాయం పొంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించవలసిందిగానూ గౌరవ నీయులైన ముఖ్యమంత్రిగారికి బాధ్యత ఉంది కాబట్టి వారు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తమద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:- అధ్యక్షా, 1988లో తెలుగుదేశ ప్రభుత్వంవారు శంకు స్థాపన చేసినప్పుడు దీనిని ఏ విధంగా చేయాలని అనుకున్నారో, ఆ తరువాత గత సంవత్సరం

కాంగ్రెస్ ప్రభుత్వం కోదండాపురం నుండి తీసుకురావడానికి ఏ విధంగా ఆలోచన చేశారో అనే వాటికి మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఈ వివరాలు కొంత కంపారిటివ్‌గా చెప్పి ఉంటే బాగుండాది. కానీ కంపారిటివ్‌గా ఎటువంటి ఫిగర్స్‌లేవు. ఏ విధంగా చేయగలుగుతామనేది ఒకటోది. రెండవది టైమ్ ఫ్రేమ్ అనేది. Because of the urgency of the water problem. I think these two factors are very important -- What are the ways and means? And what is the time frame? If the Hon'ble Minister is kind enough to call for a meeting of all the concerned city M.L.A's and clarify these things that they have the ways and means to execute the Project that they have been talking about and set a time frame. If this is going to satisfy us. I think there is no need to stand on prestige as to whose foundation-stone should see the light of the day. I think on that basis things are done. Thank you, Sir.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది జంటనగరాల నీటి ఎద్దడి సమస్య. దయచేసి మాకు సమయం ఎక్కువ ఇవ్వాలని కోరుతున్నాము. ఈ జంట నగరాలకు శాశ్వతంగా నీటి ఎద్దడి నిర్మూలించడానికి సంబంధించిన అంశం. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఆటుతర్వాత తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ఇది సమస్యగా మారుతోంది. దీనిని రూపుమాపడానికి అందరూ సహకరిస్తామని చెబుతున్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 48 సంవత్సరాలయినా జంటనగరాలకు నీటి ఎద్దడి శాశ్వతంగా నిర్మూలించ లేదు. 30 సంవత్సరాల క్రితం ఈ కృష్ణా జలాలను తరలించే బాధ్యత ప్రభుత్వంపై ఉండింది. ఆనాడు తీరని అన్యాయం జరిగింది. ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత వర్షాలు లేకుండా నీటి ఎద్దడి తీవ్రంగా ఏర్పడినప్పుడు కృష్ణ నీరా, గోదావరి నీరా అని 7 సంవత్సరాలు కాలయాపన జరిగింది. ఈ రోజు ఒక పార్టీని నిందించడం అనేది కాదు. వీరు ఆ రకంగా 7 సంవత్సరాల కాలయాపన చేశారు. ఎన్నికలు వస్తున్నాయని ఆనాడు అక్కంపల్లివద్ద శంఖుస్థాపన చేయడం జరిగింది. అదే పద్ధతిలో కృష్ణానది నీటి గురించి వారు అన్ని క్లియరెన్స్‌లు తెచ్చి అన్ని డిపార్ట్‌మెంట్స్ అభిప్రాయాలను స్వీకరించిన తర్వాత కేంద్రం ఈ స్కీమ్ విషయంలో శాంక్షన్ చేసిన తర్వాతే ఫౌండేషన్ స్టోన్ వేయడం జరిగింది. ఇక్కడే అంతా గొడవ వస్తుంది. ఈ రోజు నల్గొండ జిల్లాకు త్రాగునీరు కానీ, సాగునీరు గానీ ఇవ్వడానికి మేము వ్యతిరేకం కాదు. 30 టి.ఎం.సి. వారు తీసుకోవలసిన బాధ్యత ఉంది. కానీ 16.5 టి.ఎం.సి. నీరు జంటనగరాలకు బచావత్ అవార్డు ప్రకారం నిర్ణయించిన దానినిబట్టి ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ ఒప్పందంలో ఇది ఉంది. 5.5 టి.ఎం.సి. నీరు గురించి ఈనాడు పని ప్రారంభించేందుకు గాను రు. 640 కోట్లకి ఈ స్కీమ్ శాంక్షన్ అయింది. దీనిని ప్రపంచ బ్యాంక్ అంగీకరించినది అని గతంలో ఎలక్షన్ ముందు మునిసిపల్ శాఖామాత్యులు నరసింహారెడ్డిగారు చెప్పారు. త్వరలో పని పూర్తిచేస్తామన్నారు. కానీ ఈనాడు ఈ ప్రభుత్వం

వచ్చిన తర్వాత ప్రపంచ బ్యాంక్‌తో చర్చలకి కోరుతున్నాము. వారి అనుమతి కావాలని అంటున్నది. ఇలా తిరిగి దేనిని త్రిప్పుతున్నారు. ఎంతవరకు వారిని నమ్మాలి? అసలు గతంలో ఉన్న పరిస్థితి ఏమిటి? ఈ రోజు ఉన్న పరిస్థితి ఏమిటి? మద్రాసుకి నీరు ఆనాడు ఇస్తామని తెలుగుగంగ పేరుతో అందిస్తామన్నారు. ఇప్పటివరకూ వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఇలా ఖర్చుపెట్టి తెలుగుగంగకి ప్రాధాన్యత ఇచ్చినంతగా జంట నగరాలకి ప్రాధాన్యత లభిస్తుందా? ఈనాడు ఇంత ప్రధానమయిన చర్చ జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు ఉండవలసిన అవసరం ఉండింది. కానీ ఈనాడు ఆయన ఇక్కడ లేరు. అయినా చర్చలు కొనసాగిస్తున్నాము. ఈ జంట నగరాల నీటి ఎద్దడి గురించి గతంలో ఎనిమిది, పది గంటలవరకూ, ఈ చర్చ సాగించడం జరిగింది. ఇది ఒక్కసారే కాదు. అసెంబ్లీ జరిగినప్పుడల్లా చివరి రోజున రాత్రిపూట ఈ చర్చ కొనసాగుతుంది. ఇది మా దురదృష్టం. ప్రతిసారి దీని గురించి మాట్లాడాలంటే మమ్మల్ని తొందర పెడుతూనే ఉంటారు. ఈనాడు ఇక్కడ త్రాగేనీరు లేని పరిస్థితి ఉంది. స్లమ్ ఏరియాస్‌లో 15 రోజుల కోసారి నీరు వచ్చేరాని పరిస్థితి ఉంది. ప్రజలంతా ఎంతో ఇబ్బందికి గురవుతున్నారు. దీని కోసం చేస్తున్న ప్రయత్నాలు తమకు తెలుసు. 150మిలియన్ల గ్యాలన్ల నీరు అవసరం ఉంటే ఈనాడు రెండు రోజులకోసారి 75 మిలియన్ గ్యాలన్ల నీరు మాత్రమే ఇవ్వడం
7.50 జరుగుతోంది. అందులో నేను కోరేది ఏమంటే నల్లగొండ రంగారెడ్డి జిల్లావారికి,
రా. హైదరాబాదు వారికే కొట్లాటలు పెట్టకుండా మేము స్పష్టంగా కోరుతున్నాము. ఆనాడు కాంగ్రెస్ వారు తప్పులు చేసి ఉంటారని అనుకొంటున్నారు. ఆ తప్పులను వదిలేయండి. వారిప్పైన కక్ష సాధింపు చర్యలు ఎందుకు. కోదండపురం నుంచి నీరు అందిస్తామని ఇంజనీర్లు అన్నారు. మరి ఈనాడు అదే ఇంజనీర్లు తప్పుగా రిపోర్ట్ ఎందుకు ఇచ్చినట్లు. కోదండపురం పనికి రాదనా? ఆనాడు ఇచ్చిన అక్కంపల్లి పనికి రాదనా? నేను అనేది ఏమంటే ఇద్దరికి మధ్య కొట్లాటలు పెట్టి నీటిని హైదరాబాద్‌కి రానీయకుండా చేయడానికి కుట్ర పన్నుతున్నారు. ఇది ఎక్కడి న్యాయం. గత కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణానది నీరు ఇవ్వడానికి 5.5 టి.ఎం.సి.ల క్రింద కేంద్రప్రభుత్వం, వరల్డ్ బ్యాంక్ ఏదైతే సహాయం చేయడానికి సిద్ధంగా ఉందో ఆ స్కీమ్‌ని తప్పకుండా చేయడానికి యుద్ధప్రాతిపదికపై వచ్చే బడ్జెటులో సంవత్సరానికి రెండువందల కోట్ల రూపాయలు, శాంక్షన్ చేసి పనులు వెంటనే పూర్తిచేయాలని కోరుతున్నాను. లేకపోతే హైదరాబాదు ప్రజలు మిమ్మల్ని క్షమించరని హెచ్చరిస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఈనాడు కృష్ణానదీ జలాలను హైదరాబాద్ వారికి తేవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు ముఖ్యమంత్రిగారికి హైదరాబాదు సిటీ ప్రజల తరఫున, నిజామాబాద్ రైతాంగం కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ జేస్తున్నది. హైదరాబాదుకి నీరు ఇచ్చే విషయం ఏ విధంగా రాజకీయమౌతోందో అందరికీ తెలుసు. గతంలో గోదావరీ జలాలకు లింక్ పెట్టారు. తరువాత మంజీర నుండి నీరు తీసుకొంటున్నారు. మళ్ళీ సమస్యలలోకి పోకుండా, ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో మూడు లక్షల ఎకరాలు బీడుగా మారే పరిస్థితి ఉంది. ప్రస్తుతం ఉన్న ప్లాన్ ప్రకారం 80 లక్షల మందికి నీరు అనే కార్యక్రమాన్ని పెట్టారు. మీద్వారా మంత్రిగారికి తెలియజేసేది ఏమంటే

మీరు సింగూరు నుండి కూడా లెఖ్ఖ పెట్టుకొని ఈ లెఖ్ఖలు ఇచ్చినట్లు కనిపిస్తోంది. సింగూరు నుంచి కాకుండా పెరిగిపోతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని మంచినీరు అక్కడి నుండే తేవాలని కోరుతున్నాను. ప్రత్యేకించి మెగా సిటీగా హైదరాబాద్‌ని పెంపొందించాలన్న ఆలోచనలు ఉన్నాయి. అటువంటి పరిస్థితులలో ఖచ్చితంగా కృష్ణానది నుంచి నీరు తేవాలి, కానీ మంజీర జలాలను వదిలి పెట్టాలి. దీనిని నిజామాబాద్ జిల్లాకి వ్యవసాయానికి వదలాలి.

شری ممتاز احمد خان (یاقوت پورہ) :۔ جناب اسپیکر صاحب شہر حیدرآباد کیلئے پینے کے پانی کا ایک برننگ مسئلہ بنا ہوا ہے۔ منسٹر صاحب سے درخواست ہے کہ آپکا پروجکٹ ۴ سال میں مکمل ہونیوالا نہیں ہے۔ موسم گرما آرہا ہے۔ ابھی تو الیکشن ہوکر صرف ڈیڑھ مہینہ ہی ہوا ہے۔ میرے حلقہ کے اندر ۸۵ پاکٹ ایسے ہیں جہاں پر ۱۵ دن ۔ ۱۰ دن سے پانی نہیں مل رہا ہے اور کئی مقامات پر پولیوشن ہو رہا ہے۔ کئی ایسے محلے ہیں جہاں پر پینے کا پانی نہیں مل رہا ہے۔ جہاں کہیں پر بورویل ہیں وہ ناکارہ ہوگئے ہیں۔ اسمیں خرابیاں آگئی ہیں۔ اسکو بنانے کیلئے جب بھی اگزیکٹیو انجنیر کو کہتے ہیں تو وہ ہمیں جواب دیتے ہیں کہ ہمارے پاس بجٹ نہیں ہے۔ میں منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ ہر ایک حلقہ میں پانی کیلئے ۲ انچ کے بورویل ڈالنے کا انتظام کیا جائے۔ پرانے سٹی کے اندر نظام کے زمانے کے پائپ لائین پڑے ہوئے ہیں۔ ان پائپوں میں سے پانی نکل جارہا ہے کیونکہ وہ بہت ہی پرانے ہوگئے ہیں۔ انھیں بدلا جائے۔ پرانے شہر کے اندر بہت سارے مقامات پر ایسی باؤلیاں ہیں جہاں کا پانی استعمال کیا جاسکتا ہے۔ خود میرے حلقہ سنتوش نگر کے اندر ایک باؤلی ہے جسمیں سے روزآنہ ۱۰۰ اسٹیکرس پانی نکل سکتا ہے۔ میں منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ اب موسم گرما آنیوالا ہے پرانے شہر کے اندر پانی کی بہت ہی قلت ہے اسکو دور کیا جائے۔

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ రెండవ పేరాలో హైదరాబాద్ సిటీకి 15.5 టి.ఎం.సి. నీరు తెస్తామని ఒకటి. మూడవ పేరాలో It is stated as follows: "Along with the drinking water scheme to Hyderabad, our Government is determined to take up an irrigation scheme to supply 30 TMC of water to Nalgonda District benefitting 3 lakh acres in 3 phases via Akkampalli Balancing Reservoir. In each Phase, 1 lakh acre will be irrigated. We will be commencing the Akkampalli Balancing Reservoir work shortly. నేను వేరే విషయాలలోకి పోకుండా నల్గొండ జిల్లాకి సంబంధించినవి మాట్లాడతాను. నల్గొండ జిల్లాకి సంబంధించిన వారు మాట్లాడుతూ ఏదో కాంగ్రెస్‌వారు నల్గొండజిల్లా వారికి నీరు ఇవ్వవద్దన్న దురుద్దేశ్యంతో వున్నారు అని మాట్లాడడం నిజంగా శోచనీయం. నల్గొండజిల్లాకే కాక హైదరాబాదుకి కూడా మంచినీరు ఇప్పించే బాధ్యత మాపై ఉంది. హైదరాబాద్ నగరంలో ఉండే మంత్రులందరికీ తెలుసు. ఇక్కడ నీరు సరైన పద్ధతిలో సప్లయి కావడంలేదనీ. ఎక్స్‌పర్ట్స్ కమిటీవారు ఏదైతే రిపోర్టు ఇచ్చారో అప్పుడు ఉన్న అధికారులే ఇప్పుడూ ఉన్నారు. కాబట్టి వేరే ఎక్కువ చెప్పకుండా హైదరాబాదులో వున్న ఎం.ఎల్.ఏ.లను, అన్ని పార్టీల వారిని సంప్రదించి సంబంధిత అధికారులు ఎవరైతే

ఉన్నారో ఇంతకు ముందు వారిని పిలిచి కోదండపురంలో పనులు మొదలుపెట్టినాక సుమారు అయిదు, ఆరు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. మరల ఆ అధికారులేమో ఇప్పుడు అక్కంపల్లి అంటున్నారు. ఇలా అక్కంపల్లి నుండి కోదండపురం, కోదండపురం నుండి అక్కంపల్లి అంటూ కూర్చొంటే మన ప్రభుత్వం డబ్బు ఎంతవరకూ మిస్‌యూజ్ అవుతోందో అర్థమౌతోంది. ఈ ప్లేస్ మనం డీవియేట్ చేసినట్లయితే వరల్డ్ బ్యాంక్ వారు
8·10 వెనుకకు పోయే పరిస్థితి ఉందని గౌరవ మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఏ ప్రాంతానికి
రా· ఏ నియోజకవర్గానికి పోయినా కూడా అక్కడ నీటి ఎద్దడి అగుపిస్తూను ఉంది. ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది. మరి ఈ విషయాన్ని ఒకసారి పరిశీలించాల్సి ఉంది. ఇవివరకు మంత్రిగారి యింటికి కూడా రోజు విడిచి రోజు నీరు సప్లై చేయబడుతోంది. ఈ విషయమై మా నియోజకవర్గమే కాకుండా హైదరాబాదులోని మొత్తం 13 నియోజకవర్గాల ప్రజలు కూడా వేలెత్తి చూపుతున్నారు. మంత్రులు ముఖ్యమంత్రులు ప్రతివాళ్ళు వస్తూ పోతూ ఉన్నారు. మరి ఆ పదవులు శాశ్వతం కాదు. హైదరాబాదు నగరానికి ఈ నీటి సమస్యను తీర్చడం ముఖ్యం. కనుక మంచినీటికోసం వార్ ఫుటింగ్‌గా వర్క్ చేసి సమస్య పరిష్కరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. కృష్ణయాదవ్:- అధ్యక్షా, హైదరాబాదుకు మంచినీరు తొందరలో తీసుకు రావాలన్నదే మా ఉద్దేశ్యం. ధ్యేయం. హైదరాబాదుకు మంచినీరు కావాలని గతంలో 1988లో అక్కంపల్లి రిజర్వాయరు దగ్గర శంకుస్థాపన చేసి, కొంత బడ్జెటు కూడా కేటాయించడం జరిగింది. అయితే 1989 తరువాత ప్రభుత్వం మారింది. ఈ కాంగ్రెసు ప్రభుత్వం 5 సంవత్సరాల పాలనలో ఈ విషయమై ఎటువంటి రూపకల్పన చేయలేదు. బడ్జెటు యివ్వకుండా పథకాన్ని ఆపివేయడం జరిగింది. వారు తమ మంత్రుల్ని, ముఖ్యమంత్రుల్ని మార్చుకునేందుకు చూశారు తప్ప జంటనగరాలకు మంచినీరందించే ప్రయత్నాలను చిత్తశుద్ధిలో జరుపలేదు. ఈ రోజు గవర్నర్‌గారి ప్రసంగంలో ముఖ్యమంత్రిగారు ఈ మంచినీటి సమస్య గూర్చి చెప్పడం జరిగింది. జంటనగరాలకు కృష్ణా జలాలను అక్కంపల్లి రిజర్వాయరు ద్వారా అందించాలన్నదే అన్న ఎన్.టి. రామారావుగారి ధ్యేయం. ఈ విషయమై అందరూ సహకరించాలని కోరుతున్నాను. మరి ప్రపంచ బ్యాంకు ఈ విషయమై డబ్బులు యివ్వదు అంటున్నారు. అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించడంతోబాటు, మనం అందరం కూడా జంటనగరాలకు మంచినీరందించే విషయమై కృషిచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. సాయన్న (సికిందరాబాద్ కంటోన్మెంట్):- అధ్యక్షా, మన జంటనగరాలకున్న ప్రధాన సమస్య మంచినీరు. ప్రపంచంలో ఏ దేశంలో అయినా ఎక్కడైనా ఆహారపు అలవాట్లు మారవచ్చు గానీ, నీరు మాత్రం అందరికీ అవసరం. అలాగే మనకు కూడా మంచినీరు చాలా అవసరం. అన్నం లేకపోయినా ఫరవాలేదు. నీరు మాత్రం కావాలి. అందుకొరకే అన్న రామన్న అక్కంపల్లి రాజర్వాయరు వద్ద 1988లో శంకుస్థాపన చేసి జంటనగరాలకు నీరు తేవాలనుకున్నారు. అయితే దురదృష్టవశాత్తూ యిది కాంగ్రెసు ప్రభుత్వ పాలనలో అమలుకాలేదు. ఈ రోజుల్లో మాత్రం తప్పనిసరిగా దీనిని అమలుచేసి 2, 3 సంవత్సరాలలో కార్యరూపంలోకి తేవడం జరుగుతుంది. సీనియర్ శాసనసభ్యులు

కాంగ్రెసు పార్టీన జనార్ధనరెడ్డిగారు యిందుకోసం కుండల ప్రదర్శనను నిర్వహించి చాలా కష్టపడ్డారుకానీ, ప్రభుత్వం మాత్రం స్పందించలేదు. ఈ 5 సంవత్సరాలూ ముఖ్య మంత్రుల్ని మార్చడానికే సరిపోయింది. ఈ విషయమ్మై జాప్యం జరిగింది. కనుక భవిష్యత్తులో నీటి ఎద్దడి తీవ్రతరంగా కాకుండా గమనించి, జంటనగరాలకు నీటిని అందించాలని మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, ప్రాజెక్టును గురించి గతంలో విన్నాం. ఇప్పుడు వింటున్నాం. మరి ఎంతకాలం యిది వినాలో? ఎవరు దీనిని చేస్తారో అన్న మీమాంశ అక్కర లేకుండా, నాకు తెలసినంతవరకూ 1988లో ఏదో ఒక ఉద్దేశ్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని వెంటనే వచ్చిన ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్వహిస్తే బాగుంటుంది. డబ్బు ఎక్కువ, తక్కువనీ, దగ్గర, దూరం అంటూ కూర్చుంటే పనులు కావు. ధరలు పెరిగాయని ఈ 5 సంవత్సరాలలో పూర్తి కావలసిన దానిని వెనక్కు నెట్టారు. అందువల్ల యిప్పుడే విపత్తు వచ్చింది. కనుక అవన్నీ ఆలోచించకుండా, వారా, వీరా అనకుండా ప్రస్తుతం వచ్చిన ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, తమ చిత్తశుద్ధిని ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి:- అధ్యక్షా, జనార్ధనరెడ్డిగారు, రంగారెడ్డిగారు, చౌహాన్‌గారు, రాఘవరెడ్డిగారు, నాగేందర్‌గారు, కోదండరెడ్డిగారు, విఠల్‌రెడ్డిగారు, నరసింహారెడ్డిగారు, సాయన్నగారు, రామస్వామిగారు, చినమల్లయ్యగారు, అమానుల్లా ఖాన్‌గారు, అసదుద్దీన్ ఒవైసీగారూ, కృష్ణ యాదవ్‌గారు, శశిధర్‌రెడ్డిగారు, బాల్‌రెడ్డిగారు, వెంకటేశ్వరరావుగారు, ముంతాజ్ అహమ్మద్ ఖాన్‌గారూ, వీరందరూ కూడా ఒకటి, రెండు అంశాలు అడిగారు. ఎక్కువ భాగం జంటనగరాలకు నీటిని తొందరగా తేవాలని సూచించారు. రామస్వామిగారు, అమానుల్లాఖాన్‌గారు, ఒవైసీగారు, బాల్‌రెడ్డిగారు దీనితోబాటు హైదరాబాదు నగరానికి డ్రింకింగ్ వాటర్, డ్రైనేజ్, పొల్యూషన్ వంటి మిగతా అంశాలను కూడా ప్రస్తావించారు. అధ్యక్షా, ఒకటి మాత్రం నేను చిత్తశుద్ధితో చెపుతాను. ఏది ఏమైనా సరే. ముఖ్యమంత్రి అయిన వెంటనే రామారావుగారు 16 వ తేదీన మీటింగు పెట్టి మొట్టమొదటగా జంటనగరాలకు నీటిని తెచ్చే విషయం గూర్చి చర్చించడం జరిగింది. అంటే ఆయన ముఖ్యమంత్రిగా 12వ తారీఖున ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 4 రోజులలో మొదటగా చర్చించిన విషయం యిదే. ఆయన "మోహన్‌రెడ్డిగారూ, ఏది ఏమైనా జంట నగరాలకు 4 సంవత్సరములలో నీటిని యివ్వాలి" అన్నారు. ఈ రోజు ఉదయం కూడా ఈ విషయమ్మై అధికారులతో అంటే చీఫ్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ, ఇరిగేషన్ సెక్రటరీ, మరియు సంబంధిత అధికారులతో చర్చలు జరిపారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రిగారి వాగ్దానాన్ని పాలసీ మేటరు – కనుక నేను యిక్కడ చెపుతున్నాను. వారు 4 సంవత్సరాలలో జంటనగరాలకు నీరు తెస్తానని వాగ్ధానం చేశారు. ముఖ్యమంత్రిగారి తరపున నేను మీకు సభాముఖంగా ఈ విషయమ్మై చెపుతున్నాను. ఇక్కడున్న వారు అనేక అంశాల మీద చర్చలు జరిపారు. ఒకటి 36 సంవత్సరాలుగా సెంట్రల్‌లో కూడా పరిపాలన జరుపుతున్న మీరు...

(అంతరాయం)

కోపానికి రాకండి. నేను చెప్పేది వినండి. నేను పొరపాటు మాట్లాడను. ఇరిటేషను వద్దు. నేను చెప్పే మాటలు వినండి. నేను చెప్పేదానిలో తప్పు ఉంటే చెప్పండి. 36 సంవత్సరాలుగా కేంద్రంలో పాలించారు. రాష్ట్రంలో పాలించారు....

(అంతరాయం)

శ్రీ ఎం.బి. చౌహాన్:- 43 సంవత్సరాలు.

శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి:- అధికారంలో వున్నారు. నూరేళ్ల పార్టీ మీది.
రాజకీయాల్లో నూరేళ్ళు నిండిన పార్టీ మీది. ఎంతో అనుభవం కలిగిన వారు. 36
సంవత్సరాలు పరిపాలించిన తరువాత కూడా హైదరాబాద్ నగరానికి డ్రింకింగ్‌వాటర్‌ను యివ్వ
డానికి ఆలోచించలేదు. ఒక్క ఎన్.టి.రామారావుగారు, ఒక్క టి.డి.పి. ప్రభుత్వం
మాత్రమే తాము పాలనలోకి వచ్చిన తరువాత అక్కంపల్లి రిజర్వాయరు వద్ద శంకుస్థాపన
8·10 చేసి జంటనగరాలకు నీరివ్వాలని ప్రయత్నించారు. ఈ స్కీమ్ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన
రా. తరువాత నేను ఎప్పుడైనా సరే ఉన్నసంగతి ఫ్రాంక్‌గా చెబుతాను. మాకు చిత్త శుద్ధి ఉంది,
జంటనగరాలకు నీరుకావాలి. ఎక్కడ నుంచి వచ్చింది ఎటుపోయింది అన్నది సమస్యకాదు.
ఫండమెంటల్ ప్రిన్సిపుల్ మాత్రమే చెబుతున్నాను. ఎవరి ఫీజిబులిటీ ఎవరి ప్రిన్సిపుల్,
ఎవరి ధోరణులు వారివి వుంటాయి. మీరు 36 సంవత్సరాలలో చేయలేకపోతే శ్రీ ఎన్.టి.
రామారావుగారు అక్కంపల్లిలో ఫౌండేషన్ వెంటనే వేయడం జరిగింది. ఆ రోజు టెక్నికల్
పీపుల్ ఉన్నారు. ఇంజనీర్లు ఉన్నారు, చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు ఉన్నారు. ఆ రోజు
అందరి అధికారులను పిలిపించడం జరిగింది. అందరు అధికారులు ఆ రోజు అక్కంపల్లి
ఫీజిబుల్ అని చెప్పడం జరిగింది. వెనుకబడ్డ నల్గొండ జిల్లాకు కూడా 3 లక్షల
ఎకరాలకు సాగునీరు నాగార్జునసాగర్ ద్వారా అక్కంపల్లి అక్కడ నుంచి పైపులైన్ను
ద్వారా జంట నగరాలకు నీరు ఇవ్వాలనే సదుద్దేశ్యంతో నిర్ణయించడం జరిగింది. అక్కడ
ల్యాండు ఎక్విజిషన్‌లో అనేక కొట్లాటలు వస్తాయని, తగాదాలు వస్తాయని, కోర్టు
కచ్చేరీకి పోవలసి వస్తుందని ఆ రోజు అధికారులు చెప్పడం జరిగింది. నాకు జ్ఞాపకం ఉంది. ఆ
గవర్నమెంటులో ప్రధానమంత్రి ఉన్నాడు. సెంట్రులో పెద్దలు ఉన్నారు. 3 నిముషములలో
సాల్వ్ అవుతుంది. 3 సంవత్సరాలలో నీరు తేవచ్చునని చెప్పడం జరిగింది. ప్రభుత్వాలు
మారుతూ ఉంటాయి. టెక్నికల్స్, అభిప్రాయాలు మారవచ్చు, ఎవరి అభిప్రాయాలు వారికి
ఉంటాయి. రోడ్డు వెంబడే, పైపులైను ద్వారా నీరు త్రాగేందుకు అదే పథంగా వెనుకబడిన
నల్గొండ జిల్లాలో 3 లక్షల ఎకరాలకు నీరు ప్రతి సంవత్సరం లక్ష ఎకరాల చొప్పున 3
సంవత్సరాలలో 3 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని కూడా చెప్పడం జరిగింది. టన్నల్
అంటారు, టన్నలు కావాలని మేమే కోరుకుంటున్నాము. తరువాత పైపు లైను ద్వారానే
ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుందనే ఉద్దేశ్యంతో 65కోట్ల రూపాయలు ఎస్.ఎల్.బి.సి.కి ఖర్చు
పెట్టడం జరిగింది. శ్రీ ఎన్.టి.రామారావుగారు ఖర్చు పెట్టారు. ఆ విధంగా ఎవరూ ఖర్చు
పెట్టలేదు. మీరు 6 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టారు. అది వేరే సంగతి. చిత్తశుద్ధితో
స్మిమల్‌టేనియస్‌గా నీరు తేవాలని నిర్ణయం తీసుకొన్నాము. ఎందుకు స్కీమ్ ఫేంజి కావలసి
వచ్చింది? మీరు చిత్తశుద్ధితో చేసివుంటే ఈ హౌస్‌లోనే నేను మెచ్చుకొనేవాడిని. ఆ స్కీమ్

కంటిన్యూ చేసి ఉంటే ఇంత తతంగం ఉండేది కాదు. బహిరంగంగా దండవేసేవాడినని ఈ సభా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. పాలసీ మారవచ్చు. ప్రభుత్వాలు మారవచ్చు కానీ స్కీమ్‌కు మొండిచేయి చూపించి 5 సంవత్సరాలు కాలయాపన చేశారు. అక్కడ సెంట్రల్ గవర్నమెంటలో ప్రధానమంత్రి ఉన్నాడు, సెంట్రలులో పెద్దలు ఉన్నారు, 5 నిముషములలో ఎడమచేత్తో విసిరిపారవేయవచ్చు, ఈ స్కీమ్ తేవాలంటే, మీరు 5 సంవత్సరాలు ఏమి చేయ గలిగారని మీద్వారా గౌరవ సభ్యులను అడుగుతున్నాను. కాబట్టి జరిగింది ఏదో జరిగింది చిత్తశుద్ధితో చెబుతున్నాను. మా ప్రభుత్వం వచ్చిన తరువాత అధికారులకు మా అభిప్రాయాలు చెబుతూ ముఖ్యమంత్రిగారి ఉద్దేశ్యం వాళ్ళకి చెప్పాము. ఇంకో డౌట్ వచ్చింది మీకు. వరల్డు బ్యాంకు సూత్రప్రాయంగా అంగీకరించిందని ఫ్లోర్ ఆఫ్‌ది హౌస్‌లో చెబుతున్నాను. ఈ స్కీమ్ తప్పకుండా రావడానికి వరల్డు బ్యాంకు డబ్బు కూడా ఇస్తుంది. 4 సంవత్సరాల టైము చెబుతున్నాను. టైముబౌండు ప్రోగ్రాం ప్రకారం పూర్తి కాకపోతే మీరు నా చెవి పట్టుకోండి అని ఫ్లోరులో చెబుతున్నాను. 4, 5 సంవత్సరాలు ఉంటాము, కాబట్టి చెబుతున్నాను. మనకు కావలసింది అక్కడ నుంచి వచ్చిందా ఇక్కడ నుంచి వచ్చిందా అని కాదు. మీ ప్రభుత్వంలోనే చేసి ఉంటే సంతోషపడేవాడిని. మీరు చేసుకోలేదు. 5 సంవత్సరాలలో చేసుకొంటూ ఉంటే ఆ స్కీమ్ ఎట్లా అయ్యేదో మీరు ఆలోచన చేసుకోలేకపోయారు. మేము అధికారంలోకి వచ్చినాము, మా ఆలోచనలు కొన్ని ఉంటాయి. ఒక ఆలోచనతో వేశాము. ఆలోచన ఖచ్చితంగా అమలుచేయాలి. తెలుగుదేశం సిద్ధాంత రీత్యా ఆలోచనలు జరిగాయి అని చెప్పి గౌరవనీయులైన సభ్యులకు హృదయపూర్వకంగా తెలియజేస్తున్నాను. మీరు అనవచ్చు, 30 టి.ఎం.సి. వాటరు ఎక్కడ నుంచి వస్తుంది అని 16.5 టి.ఎం.సి. ఎక్కడ నుంచి వస్తాయి అని అనవచ్చు. ఎస్యూర్డ్ వాటర్ నాగార్జునసాగర్ నుంచి వస్తుంది. ఇప్పుడు తెలుగుగంగ తవ్వారు. ధైర్యంగా ఎక్కడ నుంచి వచ్చినాయి. పర్మిషన్ వచ్చింది తెలుగుగంగకు. కాని రాయలసీమకు నీళ్ళు ఎట్లా వస్తాయి అని అన్నారు. మద్రాసుకు నీరు ఎక్కడ నుంచి వస్తుంది, పిచ్చి పట్టింది శ్రీ ఎన్.టి. రామారావుగారికి అని కాంగ్రెస్ పెద్దలే అన్నారు. ఎవరికైనా చిత్తశుద్ధి ఉండాలి. ధైర్యం ఉండాలి. ఆ యొక్క మొండి ధైర్యం శ్రీ ఎన్.టి. రామారావుగారికి ఉందని చెబుతున్నాను. ధైర్యంగా ఉన్నప్పుడే ఏమైనా చేయగల్గుతాము, చేస్తామని చెబు తున్నాను ఈ హౌస్‌లో, కాబట్టి దయచేసి ఒకటి అర్థం చేసుకోండి. మనకు కావలసిం[illegible] కొట్లాటలు తగాదాలు కాదు. నేను మంత్రిగా చిత్తశుద్ధితో 4 సంవత్సరాలలో ఖచ్చితంగా శ్రీ ఎన్.టి. రామారావుగారి నాయకత్వం క్రింద పూర్తి చేస్తాను. ఇది నా మాట కాదు ముఖ్యమంత్రి ఈ మాట ప్రొద్దున చెప్పినాడు కాబట్టి ఈ హౌస్‌లో చెబుతున్నాను. నేన కూడా అంత అవివేకంగా లేనని చెబుతున్నాను. ఆయన పర్మిషన్ తీసుకొనే అధికారులత గట్టిగా మీ దుంపతెంపుతానని చెప్పినాను. ఏ మాట అయినా కరెక్టుగా చెప్పండి. ఆ టెక్నికల్ ఆ టెక్నికల్ అని చెప్పవద్దు అని వారితో అన్నాను. ఆ టెక్నికల్ అని చెప్పి వాళ దగ్గర ఒక మంత్రం మా దగ్గర మరో మంత్రం ఊదితే బాగుండదని గట్టిగా చెప్పాను మీ టెక్నికల్ ఏదో గట్టిగా చెప్పండి, ప్రొద్దున మీటింగులో ముఖ్యమంత్రిగారు గట్టిగా వాళ్ళతో చెప్పించినారు. దయచేసి టెక్నికల్‌గా పోవద్దని మీ అందరిని విజ్ఞప్తి చేస్తున్నాను

4 సంవత్సరముల తరువాత పనికాకపోతే ఆ రోజు శ్రీ జనార్దనరెడ్డిగారిని నా చెవి పట్టుకోమని విజ్ఞప్తి చేస్తున్నాను. దానిమీద వర్కవుటు చేశాం. దబ్బు గురించి భయపడ వద్దు అని. వరల్డు బ్యాంకు సూత్రప్రాయంగా అంగీకరించింది. వరల్డు బ్యాంకు నుండి ఏదైనా ఇబ్బంది వస్తే కూడా ఏదైనా సరే శ్రీ ఎన్.టి. రామారావుగారు దానికి కావలసిన ఏర్పాటు చేస్తున్నారని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. వరల్డు బ్యాంకు సూత్రప్రాయంగా అంగీకరించింది కాబట్టి అందరూ కలసి త్రాగునీరు తెద్దాము. మీ హయాములో మీరు చేయలేదు. కాబట్టి బాధ ఉండవద్దు. మీరు చేసిన స్కీమువల్ల ప్రజలందరూ ఎంత ఇబ్బంది చేశారో తెలుసు. నల్గొండలో ఎలాంటి బెనిఫిట్ లేదు. సైమల్టేనియస్‌గా పోవలసిందేనని మేము ఆలోచిస్తూ ఉంటే ఈ రోజు లెఫ్ట్ కెనాలు అంటే దానికి సంబంధం ఉండదు. మా ఆలోచన ఏమిటంటే ఇరిగేషన్‌కు 3 లక్షల ఎకరాలకు నల్గొండ జిల్లాలో నీరు ఇవ్వాలని రోడ్డు వెంబడినే పైపులైను ద్వారా నీరు తేవాలని. మీరు అనుకొన్న కోదండపురం స్కీములో మొత్తం ఫారెస్టు ల్యాండు ఉంది. ఇంకో ల్యాండు ఉంది. దానికోసం కోర్టుచుట్టూ తిరిగి తిరిగి 10 సంవత్సరాలకు కాని కాదు. కాంపెన్‌సేషన్ ఇవ్వాలి కాబట్టి నేను జనార్దన రెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దీనమీద ఖచ్చితంగా పట్టుపట్టకండి. మనమందరం కూడా కలసి చేసుకొనిపోతే బాగుంటుందని చెప్పి సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతిపక్షాలు ఇచ్చే సలహాలు వినే మంత్రిని మీరు ఏమి చెప్పినా వినాలి, దానిని గమనించాలి. దాని ప్రకారం నడుచుకొనే వ్యక్తిని నేను. మీ మెజారిటీ మీకు ఉంటుంది. మా అధికార హోదాలో ఎక్కడో ఉంటాము. కాని వినే దాంట్లో కొన్ని ఖచ్చితంగా వింటాము. పూర్తిగా దానికి విరుద్ధంగా ఉంటే మేము ఏమీ చేయలేము. ఖచ్చితంగా చిత్తశుద్ధితో అందరం కలసి చేస్తామని ఈ సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. డ్రింకింగ్ వాటర్ గురించి ఆపోహ పడవద్దు. పెద్దలు శ్రీ కోదండారెడ్డిగారు చాలా డీసెంటుగా మాట్లాడినారు. చాలా చక్కగా మాట్లాడే వ్యక్తి పాయింటువారీగా సబ్జెక్టు మీద మాట్లాడరారు. వారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. త్రాగునీటి సమస్యల గురించి చెప్పారు. ఇప్పుడు అధికారులను ఆదేశించాము. ఏడుమందితో విజిలెన్సు కమిటీ వేస్తున్నాము. ఆ టీము సిటీలో ఎక్కడైనా సరే లీకేజి జరిగినా, పైపులైన్‌కి ఏమైనా జరిగినా కట్టుదిట్టం చేయమని ఇప్పుడే అధికారులకు ఆదేశాలు ఇస్తున్నాను. విజిలెన్సు కమిటీలు రేపటి నుంచి రాత్రి పగలు పనిచేస్తాయి. ఎక్కడైనా పైపులైను పగిలి లీకేజి అయినా దొంగతనాలు జరిగినా వాటిని కట్టుదిట్టం చేస్తారు. అదే విధంగా ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లును వేస్తున్నాము. రేపటి నుంచి మావాళ్ళు అదేపనిగా ఎక్కడైతే డ్రింకింగు ప్రాబ్లమ్ వస్తాయో అక్కడ వాళ్ళు అది చెక్ చేసుకొంటూ పోతారు. అదే విధంగానే ఇద్దరు, ముగ్గురు డి.ఇ.లతో కంప్లెంటు సెల్ పెడుతున్నాము. 10 వార్డులకు ముగ్గురు డి.ఇ.లను పెట్టి ఎక్కడ వాటర్ లేదో, ఎక్కడ ఏ ప్రాబ్లమ్స్ వున్నాయో అవి అన్నీ కూడా చూసుకొని వచ్చి మంత్రిగారికి లేకపోతే ఎం.డి. గారికి చెప్పినట్లైతే వెంటనే యాక్షన్ తీసుకొంటాం.

8.20 రా.

(సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

అట్లా ఎవరికైనా సరియైన ట్రీట్‌మెంట్ లేకుండా పోతే సి.ఎం.గారి ఆర్డర్ తీసుకొని చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సభాముఖంగా తెలియజేస్తున్నాను. వాళ్ళు ఎంత

పెద్దవారయినా సరే కఠిన చర్యలు తీసుకుంటామని వాగ్దానము చేస్తున్నాను. పొల్యూషన్ గురించి రామస్వామిగారు చాలా చెప్పారు. దీనికొరక పథకము ఏర్పాటు చేస్తున్నాము. ఏ విధంగా చేస్తే పొల్యూషన్‌ని కంట్రోల్ చేయవచ్చునో - పొల్యూషన్ ఓల్డ్ సిటీలో ఎక్కువగా ఉంది. దేనికేదయినా చేయాలనే ఆలోచనలో మేమున్నాము. అమానుల్లాఖాన్‌గారు బోర్స్ గురించి అడిగారు. సంబంధించిన అధికారులను పిలిపించుకొని - దానిమీద మీకు తెలుసు. ఓల్డ్ సిటీకి కొందరిని రప్పిస్తాను. అమానుల్లాఖాన్‌గారు నవ్వుతున్నారు. కానీ, తెలుసు కొలేకపోయారు. నేను ఇదివరలో మంత్రిగా వున్నప్పుడు 6కోట్లు వారు అడిగితే ఇచ్చాను. కనుక ఎవరు పనిని చిత్తశుద్ధితో చేస్తారో, ఎవరు చేయరో ఆలోచన చేయాలి. మేము గట్టిగా పని చేస్తాము. దేనిమీద వెనక్కి పోయేది లేదు. ముఖ్యమంత్రిగారు చాలా గట్టిగా వున్నారు. చిత్తశుద్ధితో పని చేస్తున్నారు. త్రాగునీటి విషయంలో చాలా పట్టుదలగా వున్నారు. దీన్ని తీరగ తోడవద్దండి, 15 రోజులలోనే కార్యక్రమం మొదలవుతోంది. 3-4 నెలలలోపల ప్లాన్ స్కీములన్నీ తయారు చేయాలని సంబంధిత అధికారులకు చెప్పాము. చాలా మంది సభ్యులు అడిగారు. ముఖ్యంగా త్రాగునీరు గురించి, పోలింగ్ గురించి, పొల్యూషన్ గురించి అడిగారు. ఇవన్నీ కూడా దృష్టిలోకి తీసుకుంటాను. ఎవరికయినా సభ్యులు అడిగిన దానికి జవాబు రాకపోతే దయచేసి వేరేవిధంగా అనుకోవద్దని కోరుతున్నాను. మా అధికారులు వింటున్నారు. వారు అన్నిటిని నోట్ చేసుకుంటున్నారు. నేను సెక్రటేరియట్‌కు పోయిన తరువాత అన్ని స్క్రీమ్‌లైన్ చేసుకొంటాను కాబట్టి వాటిపై పట్టుబట్టకుండా, మేము చేశాము కాబట్టి మా స్కీమ్‌ని, మీరు చేశారు కాబట్టి మీ స్కీమ్‌నే దేనిలోకి పోవద్దు. అది మంచి పద్ధతి కాదు. మనకు కావలసింది నీరు. ఇక్కడ నీరు కావాలా, స్కీము కావాలా, ఆ రెండు తెల్సుకొన్న తరువాత నేను జవాబు చెప్పగలుగుతాను. ఆ విషయంలో మాత్రం వెనక్కి పోను.

(ఇంటరప్షన్)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- నీరే కావాలి.

శ్రీ పి.వి. మోహన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు, నేనూ నేరిపే మనుషులం కానీ, స్కీములిచ్చే మనుషులం కాము. ఈ అవకాశమిచ్చినందుకు సభాముఖంగా అందరికి ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

(Interruption by Sri P. Janardhan Reddy).

Mr. Speaker:- Enough time has been given to you. Most of the Members have spoken on this subject. There is no need for any clarification please.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను చెప్పిన దానికి మంత్రిగారి జవాబు అయోమయంగా వుంది. మేము చేయకపోతే చెప్పు. నాలుగేండ్లవరకు నాతో మాట్లాడకండి." అని ఏదో మాయమంత్రంలాగా అల్లాడ్దీన్ అద్భుతదీపం లెక్కలో అన్నీ నాతో మార్చేస్తానని సినిమాలో అన్నట్లుగా అంటే లాభం లేదు.

శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి:– నేను చెప్పేది మాయమంత్రం కాదు.

మిస్టర్ స్పీకర్:– దయచేసి క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఏదయినా ప్రాజెక్టు అమలుచేయాలంటే, ప్రపంచబ్యాంకు లోను కావాలంటే – అన్ని క్లియరెన్స్‌లుంటేనే లోను ఇస్తారు. వారేమీ తెలుగుదేశం క్లియరెన్స్ తీసుకోలేదు.

(ఇంటరప్షన్స్)

మనకు ఫండ్సు అంటూ వుంటే ఏదయినా పని చేసుకోవచ్చు. తెలుగు గంగకు ప్రపంచబ్యాంక్ లోను ఇచ్చిందా? ఇస్తే హైదరాబాదుకు త్రాగునీటి కొరకు ఎందుకు ప్రయత్నించలేదు? ఏమి మాట్లాడుతున్నారు?

మిస్టర్ స్పీకర్:– మోహన్‌రెడ్డిగారూ మాట్లాడండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి:– మీరు ప్రపంచ బ్యాంక్‌ని అంగీకరింప చేశారా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ప్రపంచ బ్యాంక్ సూత్రప్రాయంగా అంగీకరించింది. మేము అంగీకరింపచేశాము, అన్నీ తీసుకొని వచ్చి ...

శ్రీ కె. విద్యాధరరావు:– ఇప్పుడే చెప్పారు. ఈవాళ స్కీము గురించి వారెంతో సవివరంగా క్లారిఫికేషన్ చెప్పారు. తెలుగు గంగకు ఏమి చేశారు? ప్రపంచ బ్యాంక్ లోను ఇచ్చిందా అని అంటున్నారు. మిత్రులు మరచిపోయారేమో. ఆ రోజు ఇదేవిధంగా అస్యూర్డ్ వాటర్, అస్యూర్డ్ వాటర్ కావలెనని చెప్పి, ప్రతిపక్షములో వుండి ఎంత గందరగోళము సృష్టించారో తమరికి తెలుసు. తమరు కూడా సభలో వున్నారు. అటువంటి వ్యక్తులు ఇటుపక్కకు వచ్చి, ఆ అస్యూర్డ్ వాటర్ ఏమయిందో ఆ సంగతే మరచిపోయారు. కానీ మేము మరచిపోలేదు. అస్యూర్డ్ వాటర్ వున్నా లేకపోయినా, తెలుగు గంగ పేరుతో రామారావుగారు ధైర్యంగా ఆనాడు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఆ తెలుగు గంగ వల్ల ఎంత ప్రతిఫలం పొందుతామోనని రాష్ట్రమంతా ఎదురుచూస్తున్నదనేది వారు తెలుసుకోవాలి. అందుచేత, ఈనాడు ప్రపంచబ్యాంక్ అప్రూవల్ వచ్చిందా లేదా అనేది క్వశ్చన్‌కాదు. ఈనాడు ప్రభుత్వము చిత్తశుద్ధితో వుందా లేదా అనేది ఆలోచించండి. ఈ ప్రభుత్వము వచ్చిన నెల రోజుల్లోనే ఈ కార్యక్రమాలు చేపట్టి ముందుకు వెళ్ళుతున్నాము. వారు 5 సంవత్సరాలలో ఏమి చేశారో ప్రజలు చూశారు. దాని గురించి మాట్లాడితే ప్రయోజనం లేదు. ఈనాడు మంత్రిగారు చక్కటి సమాధానము చెప్పారు. ఆరు నెలలు వెయిట్ చేసి చూడండి. ఏమి చేశారో అప్పుడు అడగండి. ప్రజలే సంతోషిస్తారు.

మిస్టర్ స్పీకర్:– జనార్ధన్‌రెడ్డిగారూ, క్లారిఫికేషన్ మాత్రమే అడగండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— తెలుగుగంగ ప్రాజెక్టుకు లోను లేదు. మా వాళ్ళు వచ్చిన తరువాతనే పనినీ మొదలు పెట్టారు. అప్పుడే ప్రపంచబ్యాంకు లోనుకు అప్లయి చేయడం జరిగింది. ఇరిగేషన్‌తో, డ్రింకింగ్ వాటరుతో సంబంధముండవద్దని చెప్పిండ్రు. దానికెళ్ళి సుంకేశుల నుంచి ఆఫ్‌టేక్ పాయింట్ తీసుకోవడం జరిగింది. అక్కడి నుంచి ఇక్కడ కోదండపురం వెళ్ళాలని, తరువాత సాహెబ్‌నగర్, బి.ఎస్.రెడ్డి నగర్ దగ్గర ల్యాండ్ అక్వయిర్ చేయడం జరిగింది. సుమారు 761 ఎకరాల స్థల సేకరణ చేశారు.

మిస్టర్ స్పీకర్:— క్లారిఫికేషన్ మాత్రమే అడగండని అంటున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— దీనితోపాటుగా పారెలెల్‌గా మంజీరా ఫేజ్ 3, ఫేజ్ 4 ద్వారా జంటనగరాల ప్రజలకు నీరు 5 సంవత్సరాల కాలములో మేము తీసుకొని రావడం జరిగిందని మీ దృష్టికి తెస్తున్నాను. మంత్రిగారు, నేను అధికారులతో మాట్లాడాను. వీళ్ళతో, వాళ్ళతో మాట్లాడాను అని అంటున్నారు. ఇది న్యాయం కాదు. నా దగ్గర ప్రెస్ కటింగ్ కూడా వుంది. ఆ డిటెయిల్స్‌లోకి వెళ్ళడం లేదు. నేను మనవిచేసేది ఏమంటే మీరు సిటీ ఎం.ఎల్.ఏ.లను పిలవండి. నల్గొండ వాళ్ళతో మాట్లాడించండి. నల్గొండవాళ్ళకు వ్యవసాయానికి నీరు ఇవ్వడంలో మేము అడ్డురాము. 57 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారని అంటే – ఎస్.ఎల్.బి.సి. క్రింద ఎత్తిపోతల పథకము క్రింద మీరు ఏమీ డబ్బులు ప్రొవయిడ్ చేయకుండా శంకుస్థాపన చేశారు. దాని తరువాత మేము డబ్బులు, క్లియరెన్సులు అన్నీ తీసుకొని వచ్చాము. నిముషాల్లో పని అయ్యేది కాదు. మీరు ఏ విధంగా కార్యక్రమాలు తీసుకొని వస్తున్నారో అధికారులతోపాటు మమ్ములను కూడా పిలవండి. మేము కూడా మాట్లాడతాము. మీరు తీసుకొన్న కార్యక్రమం మంచిదని మాకు తెలియజేయండి. లేకపోతే మేము చెప్పింది అయినా మీరు వినండి. మీరు ప్రజాస్వామ్యాన్ని నమ్ముకొని వున్నప్పుడు, మేము 13 ఎం.ఎల్.ఏ.లము జంటనగరాలకు సంబంధించి వున్నాము. రంగారెడ్డి జిల్లా ఎం.ఎల్.ఏ.లు వున్నారు. నల్గొండ ఎం.ఎల్.ఏ.లున్నారు. మాకు మీరు తీసుకొన్నది కరెక్టని...

(ఇంటరప్షన్స్)

శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి:— నేను ఎంతో క్లియర్‌కట్‌గా చెబుతున్నాను. నాకు జనార్ధనరెడ్డిగారు మిత్రులు, అధ్యక్షుల వారూ, మీరు చెప్పండి. నేను 'నీరు' అని అంటూ, మీకు నీరునా, స్కీమా అని అన్నాను. అంతకన్నా నేను ఏమీ చెప్పను. స్కీమో స్కీమో అని వారంటూ ఉంటే నేను 'నీరు, నీరు' అని అంటూ వున్నాను. ఇంతకన్నా నేనేమి చెప్పాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— మీకు చిత్తశుద్ధి ఉంటే, జంటనగరాల ఎం.ఎల్.ఏ.లను పిలవండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:- మరల చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు దీని విషయంలో చాలా పట్టుదలగా వున్నారు. ఆ ధైర్యముతో నేను ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో చెబుతున్నాను. వారు అంత గట్టిగా వున్నారు. మొత్తం అనేక స్కీములున్నాయి. ఈ స్కీముకు మొదటి ప్రియారిటీ ఇస్తున్నామని చెబుతున్నాను.

8.30 రా. (ఇంటరప్షన్స్)

ఇదేకాదు. ఎన్నో స్కీమ్స్ ఉంటాయి. అయినా దీనికే ఫస్ట్ ప్రియారిటీ ఇస్తున్నామని చెబుతున్నాను.

(Interruption by Sri P. Janardhan Reddy).

Mr. Speaker:- There is no question of giving time for further clarifications.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్. 1988లో ఫౌండేషన్ స్టోన్ వేశాక అప్పటినుంచి ఈ రోజు వరకు ఎంత ఖర్చుపెట్టారో చెప్పగలుగుతారా? 1992-93లో 10 కోట్లు, 1993-94లో 15 కోట్లు, 1994-95లో 20 కోట్లు ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వమే చెప్పింది...

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:- ఎవరు ఇచ్చారు?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- బడ్జెట్ పాసయిందండీ. అక్కంపల్లి కోదండాపురం అనేది కాదు సమస్య. కృష్ణా జలాలను తరలించడానికి ఇంతవరకూ ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? ఇక మరొక విషయం ఏమిటంటే జంటనగరాలు, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు చెందిన అన్ని పార్టీల సభ్యులతో కమిటీని ఏర్పాటుచేసి, ముఖ్యమంత్రిగారే దానికి ఛైర్మన్‌గా ఉండి మమ్ముల్ని, అధికారుల్ని రెండు రోజులపాటు నాగార్జునాగర్‌లో కూర్చోబెట్టి మమ్ముల్ని ఎడ్యుకేట్ చేయండి. ఈ పని ఎప్పటికి చేస్తారు; 5.5 టి.ఎం.సి.ల గురించి చర్చించడానికి మాకు అవకాశం ఇవ్వండి....

Mr. Speaker:- That has been suggested by another Member also.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సమావేశాన్ని ఏర్పాటు చేయమనండి.

Mr. Speaker:- I will ask him about that. Please resume your seat.

Sri Asaduddin Owaisi:- Sir, I requested the Hon. Minister to let the House know as to what he is going to do with regard to collection of water cess in respect of houses to which water is not supplied, but demand is regularly raised.

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:- నీళ్ళు ఇవ్వనిచోట కలక్ట్ చేస్తే రేపటినుంచి రద్దు చేస్తానని సభాముఖంగా మనవిచేస్తున్నాను. నీళ్ళు ఇవ్వని చోట డబ్బు కలక్ట్ చేయడం జరగదు. మా డిపార్ట్‌మెంట్ తరఫున పొరపాటు జరిగితే ఆ డబ్బును మాఫీ చేస్తాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సమావేశం ఏర్పాటు చేయమనండి.

మిస్టర్ స్పీకర్:- చెప్పారు కదా, కూర్చోండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్(చాంద్రాయణగుట్ట):- అధ్యక్షా, నేను గట్టిగా అడిగానండి. మా దగ్గర 50 బోర్‌వెల్స్ అయినా శాంక్షన్ చేయండి అని అడిగితే రెండు, మూడు రోజుల తరువాత చెపుతానన్నారు. త్రాగునీటికి చాలా ఇబ్బందిగా ఉంది. ఇప్పటికైనా దాని గురించి ప్రకటించాలి. ఇక సిటీ ఎం.ఎల్.ఏ.లతో మీటింగ్ పెట్టండి. అక్కంపల్లి, కోదండాపురం మొదలైన ప్రాంతాలు చూపించండి. మమ్మల్ని సాటిస్ఫై చేయండి. సిటీ ఎం.ఎల్.ఏ.ల మీటింగ్ ఏర్పాటుచేస్తే గవర్నమెంట్ కొంప మునిగిపోతుందా?

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:- ఒక నెల లోపల పనిని మొదలు పెడుతున్నాం. మాకు చిత్తశుద్ధి ఉందని చెపుతోంటే మళ్ళీ మీటింగ్ పెట్టండి అంటే ఎట్లా? నీళ్ళు రాకూడదంటే ఇక మీ ఇష్టం. ఆల్‌రెడీ ఎస్యూరెన్స్ ఉంది, స్కీమ్ మొదలుపెట్టడానికి చిత్తశుద్ధి వుందని చెపుతుంటే మీటింగ్ అంటే ఎట్లా? మీరు లేనిపోనివి పెడుతున్నారు. బోర్‌వెల్స్ విషయం చూస్తాను.

(శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, శ్రీ ఎం. కోదండరెడ్డి, శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి, శ్రీ పి. నాగేందర్, శ్రీ బద్దం బాల్‌రెడ్డి, శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ మొదలైన వారి నుంచి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీటింగ్ పెట్టమనండి...

Mr. Speaker:- Please resume your seats. He has already expressed his opinion. You cannot demand.

(Interruptions)

షార్ట్ నోటీస్ డిస్కషన్ అంటే యాక్చువల్‌గా పోఫెన్ అవరే ఉంటుంది. కాని నేను రెండున్నర గంటల సమయం ఇచ్చాను. అందరు మెంబర్స్ మాట్లాడారు. మినిస్టరుగారు సఫిషియంట్‌గా ఆన్సర్ చేశారు, క్లారిఫికేషన్స్‌కు కూడా సమాధానం చెప్పారు. ఇక మీటింగ్ విషయంలో మినిస్టరుగారు తన ఒపీనియన్‌ను ఎక్స్‌ప్రెస్ చేశారు. కాబట్టి ఇంతటితో క్లోజ్ చేయండి. ఇప్పటికే దాదాపు 13 గంటలు కూర్చున్నాం. He has already expressed. Please cooperate with the Chair.

## గణాంక వివరములు

జనవరి 11 నుంచి 25 వరకు జరిగిన మొదటి సమావేశం వివరములు

Mr. Speaker:-

| | | |
|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | 10 days |
| 2. | No. of Hours for which the Assembly worked. | 46 hrs. 30 mts. |
| 3. | No. of Speeches made by the Members. | 181 |
| 4. | No. of Speeches made by the Ministers. | 49 |
| 5. | No. of Bills introduced. | 17 |
| 6. | No. of Bills passed. | 16 |
| 7. | No. of Short Discussions discussed. | 2 |
| 8. | No. of Statements made by the Ministers. | 4 |

**PARTY POSITION IN THE ASSEMBLY AS ON 25.1.1995**

| | | |
|---|---|---|
| 1. | Telugu Desam Party | 213 |
| 2. | Indian National Congress. | 26 |
| 3. | Communist Party of India. | 19 |
| 4. | Communist Party of India (Marxist) | 15 |
| 5. | Bharatiya Janata Party | 3 |
| 6. | Majlis Batchao Tahreek | 2 |
| 7. | A.I.M.I.M. | 1 |
| 8. | Independents. | 12 |
| 9. | Vacant | 4 |
| | Total: | 295 |

Mr. Speaker:- I adjourn the House sine die with the consent of the House.

(The House then adjourned at 8.35 p.m. sine die.)

పేజీ నెం.

3. 1995 ఆంధ్రప్రదేశ సహకార సంఘాల (సవరణ) బిల్లు (1995 సం. పు 13వ నెం. ఎల్. ఎ. బిల్లు) .. 452

(ఆమోదించబడినది)

4. 1995 ఆంధ్రప్రదేశ విశ్వవిద్యాలయ చట్టముల (సవరణ) బిల్లు (1995 సం. పు 17వ నెం. ఎల్. ఎ. బిల్లు) .. 487

(ఆమోదించబడినది)

5. 1995 ఆంధ్రప్రదేశ చిన్న తరహా పరిశ్రమల (అమ్మకముల పన్ను వసూలు విరమణ కాలనిర్బంధ) బిల్లు. (1995 సం. పు. 16వ నెం. ఎల్. ఎ. బిల్లు) .. 503

(ఆమోదించబడినది)

6. 1995 ఆంధ్రప్రదేశ వెనుకబడిన తరగతుల కమీషన్ (సవరణ) బిల్లు (1995 సం. పు. 11వ నెం. ఎల్. ఎ. బిల్లు) .. 510

(ఆమోదించబడినది)

7. 1995 శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (విశ్వవిద్యాలయంగా భావింపబడు) బిల్లు. (1995 సం. పు. 14వ నెం. ఎల్. ఎ. బిల్లు). .. 515

(ఆమోదించబడినది)

8. 1995 ఆంధ్రప్రదేశ చెఱకు (సరఫరా మరియు కొనుగోలు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు. (1995 సం. పు. 8వ నెం. ఎల్. ఎ. బిల్లు) .. 541

(ఆమోదించబడినది)

పంచాయతీరాజ్ శాఖామాత్యుల ప్రకటన .. 554


(తరువాయి 4వ కవరులో

పేజీ నెం.


8. ప్రకటనలు: .. 555

1. అర్జీల సమితి ఏర్పాటు గురించి.
2. విశేషాధికారాల సమితి ఏర్పాటు గురించి.

9. లఘు చర్చ: .. 556

జంటనగరాలకు కృష్ణానది నుండి త్రాగునీరు సరఫరా చేయుటపై.

10. జనవరి 11 నుండి 25 వరకు జరిగిన మొదటి సమావేశపు గణాంక వివరములు. .. 596